A=000383

Vol. VII
No. 1

23rd September. 1985
(Monday)
1 Asvin, 1908 S.E.

THE ANDHRA PRADESH Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

			Pages
1.	Oral Answers to Questions	...	1
2.	Short Notice Questions and Answers	...	27
3.	Resolution re : Suspension of Sri Y.S. Rajasekhara Reddy from the House – Not pressed.	...	49
4.	Short Notice Questions and Answers	...	52
5.	Petition re ; Grievances of Toddy Tappers–Presented	...	55
6.	Business of the House	...	55
7.	Matters under Rule 304 re : Murder of M. Raji Reddy by extremists Ogulapoor village. Huzurabad Taluk, Karimnagar District.	...	56
	re · Conversion of Chenchu Tribals into Christianity by District Tribal Welfare Officer in Achampet area of Mahboobnagar District.	...	64

(To be carried on IIIrd Cover Page)

Printed at Keerthi Art Printers, Himayath Nagar, Hyderabad-500 029
by the Director of Printing, Government of Andhra Pradesh

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri G. Narayana Rao

Deputy Speaker : Sri A. V. Suryanarayana Raju

Panel of Chairmen :
1. Smt. Y. Sita Devi
2. Sri M. Rajaiah
3. Sri H. B. Narse Goud
4. Sri K. Yerram Naidu
5. Sri D. Sripada Rao
6. Sri C. Narsi Reddy

Secretary : Sri E. Sadasiva Reddy

Deputy Secretaries :
1. Sri A. V. G. Krishna Murthy
2. Sri C. Venkatesan

Assistant Secretaries :
1. Sri P. Bashaiah
2. Sri N. Pattabhirama Rao
3. Sri P. Satyanarayana Sastry
4. Sri P.V.K.L.N.V. Raghava Sarma
5. Sri V.V. Subrahmanyam
6. Sri K. R. Gopal
7. Sri T. Muralidhara Rao
8. Sri V. V. Bhaskara Rao
9. Sri S. Suryanarayana Murthy

Chief Reporter : Smt. M.V.S. Jayalakshmi

(Contd. from Ist Cover Page)

8. Calling Attention to Matters of Urgent Public Importance

re : Pollution of Drinking Water due to release of effluents from Kolleru Paper Mills etc. causing dangers to the public, cattle and fish in the surrounding villages. ... 70

re : Incomplete work of Pedderu Project in Tamballapalli Taluk, Chittoor District ... 77

re : Illegal sale of Wakfs property of Bachelor Quarters at Mozamjahi Market to the Housing Board. ... 79

9. Papers Laid on the Table ... 89

10. Annual Financial Statement (Budget) for 1985-86
Demands for Grants
Minor Irrigation
Power Development
Multipurpose River Projects
Irrigation (Voted)
Co-operation
Agriculture
Animal Husbandry
Dairy Development
Fisheries
Forests
Medical and Health Services (Voted) ... 91

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES OFFICIAL REPORT

Twenty Eighth Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday the 23rd September, 1985.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

ALLOTMENTS TO GUNTUR WATER SUPPLY SCHEME

1345-W--Q.-Sarvasri Md. Jani (Guntur-I) Ch. Jayarambabu untur-II) and N. Krishnamurthy (Macherla) : Will the Minister Municipal Administration be pleased to state :

a) the amount sanctioned for the Guntur City Protected Water Supply scheme during 1985-86 ; and

b) the steps proposed to be taken to complete the said scheme ?

మున్సిపలు పరిపాలనశాఖ మంత్రి శ్రీ కె. కళావెంకటరావు :

ఎ) 1985-86 బడ్జెటు అంచనాలలో రూ. 124.38 లక్షలు కేటాయించాం.

బి) ఫిల్టరేషను ప్లాంటు, రిజర్వాయర్లు, గ్రావిటీ మెయిను వంటి ఉపపనులు పూర్తి కావస్తున్నాయి. వీటిని ఉపయోగించుకోడానికి, ఈ పథకం పాక్షికంగా పనిచేయడం ప్రారంభించడానికి వీలుగా మిగిలిన ఉపపనులు అంటే పి.ఎస్.సి పైపింగు మెయిను, అఫ్ టేక్ చాంబర్ మొదలైనవాటిని చేపట్టడం జరుగుతున్నది.

An asterisk before the name indicates Confirmation by the member.

శ్రీ మహమ్మద్ జానీ : గుంటూరు పట్టణ మంచినీటి [illegible] మినీ స్కీము ఏమైనా ప్రభుత్వ ఆలోచనలో వుందా. వుంటే [illegible] ఎంత ఇచ్చారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ కె. కళావెంకటరావు : గుంటూరు పట్టణానికి నీటి సరఫరాకు 1984లో ఒక స్కీమును తీసుకొనడం జరిగింది. దానికి 9 కోట్ల 4 లక్షల 93 వేల రూపాయలు అంచనా వేశారు. దానిలో గవర్నమెంటు గ్రాంటుగా రు. 3.92 లక్షలు, ఎల్.ఐ.సి నుంచి రు. 3.56 లక్షలు మొత్తం 9 కోట 4 లక్షల 93 [illegible] తో ఒక పథకాన్ని రూపొందించారు. ఇంతవరకు మునిసిపాలిటీ రు. 60 లక్షలు, ఎల్.ఐ.సి. 110 లక్షలు, గవర్నమెంటు 209 లక్షలు విడుదల చేశాయి.

శ్రీ మహమ్మద్ జానీ : ఈ స్కీము 1989-90 వరకు [illegible] మినీ స్కీమును చేపట్టె ప్రతిపాదన ఏమైనా వుందా? దానికి [illegible] ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ కె. కళావెంకటరావు : తక్కెళ్లపాడు దిగువ [illegible] రు. 3.10 లక్షలతో నీరు అందించడానికి ఒక పథకాన్ని [illegible] అందులో ఎల్.ఐ.సి. ఇచ్చిన 60 లక్షలు, గవర్నమెంటు [illegible] 124 [illegible] మొత్తం 184 లక్షలతో 1.7 కి.మీ. దూరం వున్న ఈ చానెల్ నుం [illegible] వేయడం, తక్కెళ్లపాడు దగ్గర వున్న ఫిల్ట్రేషన్ పాయింటు [illegible] రు 3 కోట్లలో 1.84 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ ఏడాది [illegible] వచ్చే సంవత్సరానికి మిగతా సొమ్ము ఖర్చు చేసి నీటి సమస్య [illegible] జరుగుతుంది. రు. 3.10 కోట్లు ఈ 2 సంవత్సరాలలో [illegible] ఆశిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు : గుంటూరు పట్టణంలో 5 లక్షల [illegible] వుంది. తొందరగా పథకాన్ని పూర్తి చేయాలంటె [illegible] ఇంతకుముందు యిచ్చిన డబ్బుతో రిజర్వాయరు కట్టడం జరిగింది. [illegible] కావలసిన 150 ఎస్.వి. మోటార్స్ కు ఆర్డర్ యివ్వాలి ఆ ఆర్డర్ [illegible] సదా లేదా?

శ్రీ కె. కళావెంకటరావు : గుంటూరు చానెల్ నుంచి నీరు [illegible] గురించి మనవిచేశాను. 1.7 కి.మీ. దూరం వుంది. దానిని పూర్తి చేయడానికి మొన్న మార్చిలో రు. 60 లక్షలు, 1985-86లో రు. 124 లక్షలు గవర్నమెంటు రిలీజ్ చెసి 100 లక్షల గాలన్ల నీరు సప్లయి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. మోటార్స్ కి సంబంధించి ప్రత్యేక ప్రశ్న వేయాలి. ఫిల్ట్రేషన్ పాయింటు [illegible] యిస్తే బాగు చేసి పని చేసేవిధంగా చేశారు. మునిసిపాలిటీవారు చర్య తీసుకోవాలి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) : తీవ్ర మంచి నీటి కొరత దృష్ట్యా అదనంగా వాటర్ ట్యాంకులు ప్రొవైడ్ చేసి యిబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకొంటారా?

శ్రీ కె. కళావెంకటరావు : ఇప్పటికే సీనియర్ ఆఫీసర్స్‌ని ప్రతి జిల్లాకు పంపాము. వారు నివేదిక తయారు చేసి యిస్తూనే కరువుకు సంబంధించి, మంచి నీటి విషయంలోను ప్రభుత్వం చర్య తీసుకొంటుంది.

శ్రీ ఎస్. కృష్ణమూర్తి : గుంటూరు జిల్లా కేంద్రం 0 5 లక్షల పైన జనాభా వుంది. మంచినీటికి ప్రజలు బాధ పడుతున్నారు. మాచర్ల మునిసిపాలిటీ బోర్ వెల్స్ త్రవ్వారు. మాచర్ల జనాభా 50 వేలు బోర్ వెల్స్ ఫెయిల్ అయినాయి. ఏమి చర్యలు తీసుకొంటారు?

శ్రీ కె. కళావెంకటరావు : మాచర్ల విషయం గౌరవ సభ్యులు నాతో ప్రత్యేకంగా మాట్లాడాలని కోరుతున్నాను.

COMPENSATION TO RYOTS OF FAMINE AREAS

272—

443-Q.-Sarvasri M. V. Mysura Reddy (Kamalapuram), R. Chenga Reddy (Nagari), G. Pratap Reddy (Allagadda) and M. Rami Reddy (Tirupathi) : Will the Minister for Revenue be pleased to state

whether there are any proposals before the Government to compensate the loss sustained by the ryots due to severe famine as was done in the case of ryots who sustain loss on account of natural calamities like cyclone in the State?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి) :

ఎ) లేదండీ.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి : తుఫాను వచ్చినప్పుడు రైతులు నష్టపోయిన పంటకు సహాయ కార్యక్రమాలు చేస్తున్నారు. అటువంటివి కరువు పరిస్థితులలో కూడా సహాయ చర్యలు తీసుకొంటారా లేదా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి : తుఫాను సంభవించినపుడు ఫిషర్‌మన్ బోట్స్ పోతే వారికి బోట్స్ యివ్వడం జరిగింది. డబ్బు యివ్వడం జరిగింది. అటు వంటి [illegible]వు విషయంలో యివ్వడం కష్టము కరువు విషయంలో యివ్వాలంటే

రు. 388 కోట్లు పంట నష్టానికి ఇవ్వవలసి వుంటుంది. దీని రాష్ట్ర ప్రభుత్వం భరించే పరిస్థితులలోలేదు. అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి : తుఫాను వచ్చి యిల్లు కోల్పోతే ఇంటికి రు. 250 లు యిస్తున్నారు, పూర్తిగా యిల్లు పోయినవారికి రు. 350 లు యివ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారా? దాని ప్రకారం 1983 లో వచ్చిన తుఫానులో నష్టపోయిన వారికి కేంద్రం రు. 350 లు చొప్పున మంజూరు చేసిందా? నేషనల్ డిసాస్టర్ మిటిగేషన్ కమిటీ సిఫార్సులను అమలుచేస్తారా? 1983 సైక్లోను తరువాత ఎన్ని సైక్లోన్ షెల్టర్స్‌ని కట్టారు? దుర్భిక్ష ప్రాంతాలలో 8వ ఫైనాన్సు కమిషన్ సిఫార్సులను అమలుపరుస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : సైక్లోన్ షెల్టర్స్‌కి దీనికి సంబంధంలేదు. కరువువల్ల నష్టపోయినవారికి కాంపెన్సేషన్ యిచ్చే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం ముందు ఏమిలేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాదు) : గౌరవ సభ్యులు స్పెసిఫిక్ ప్రశ్న అడిగారు. ఇల్లు నష్టపోయినవారికి కేంద్ర ప్రభుత్వం రు. 350 లు యిస్తే దాని నుంచి రు. 250లు మాత్రమే యిచ్చి మిగతా డబ్బు ఏమి చేశారు? హౌసింగ్ పర్పసుకు తరలించారా? ఇంకా రు. 2 కోట్ల చిల్లర ఏమైంది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : క్వశ్చన్ కరువుకు సంబంధించింది. గౌరవ సభ్యులు సైక్లోన్ విషయం అడిగారు. నాకు జ్ఞాపకమున్నంతవరకు చెబుతాను. చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో సైక్లోన్ వచ్చిన సందర్భంలో మిగతా డబ్బు పెర్మనెంటు హౌసింగ్ కాలనీలు కట్టడానికి యిచ్చినట్లుగా జ్ఞాపకము.

శ్రీ ఎం. బాగారెడ్డి : గవర్న్‌మెంటు ఆఫ్ ఇండియా ఒక పర్టిక్యులర్ పర్పస్ కోసం డబ్బు యివ్వడం జరుగుతుంది. ఆ డబ్బును అదే పర్పస్‌కోసం ఖర్చు పెట్టవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వుంది. దానికోసం ఖర్చు పెట్టకుండా డైవర్ట్‌చేస్తే సమాధానం చెప్పవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వుంటుంది. కేంద్రం పెర్మిషన్ తీసుకొని డైవర్ట్ చేశారా? లేకుండా చేశారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : అదే పర్పస్‌కోసం వాడుతున్నాం. ఇళ్లు కోల్పోయినవారికి డబ్బు యివ్వగా కొంత మిగిలితే సైక్లోన్ రిలీఫ్ స్కీము క్రింద పెర్మనెంట్ హౌసెస్ కట్టడానికి యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి : రు. 350 లు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం యిచ్చినపుడు రు. 250లు మాత్రమే యిచ్చి 100 రూపాయలు వుంచుకొనడం ఏమి న్యాయం?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : అటువంటిది ఏమీలేదు. రు. 350 లు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించలేదు. ఇచ్చిన డబ్బు పోను మిగతా డబ్బు పెర్మనెంటు హౌసింగ్ కాలనీలకు నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో యివ్వడం జరిగింది. అసలు ప్రశ్నకు సంబంధించక పోయినా చెప్పాను.

శ్రీ డి. ప్రతాపరెడ్డి : 2 సంవత్సరాల కొకసారి తుఫానులు వస్తున్నాయి. అదే విధంగా దాదాపు ప్రతి సంవత్సరం కరువుకు లోనవుతున్న ప్రాంతాలున్నాయి. ఆ ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఒక లిస్టుని తయారు చేశారు. దాని ప్రకారం 50 తాలూకాలు ఎప్పుడూ కరువును ఫేస్ చేస్తూంటాయి. వాటిల్లో దాదాపు 35 తాలూకాలు పెర్మనెంటుగా కరువును ఫేస్ చేస్తున్నవి వున్నాయి. శాశ్వత కరువు నివారణకు సహాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. దీనికి రు. 350 కోట్లు వరకు ప్రభుత్వం భరించవలసివస్తుంది. ప్రభుత్వం పంచవలేద మంత్రిగారు సమాధానం చెప్పడం సబబుకాదు స్పెషల్ ప్రోగ్రామ్ క్రింద ఆర్థిక సహాయం చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : ఏ పరిస్థితులలోను కరువుకు సంబంధించి కాంపెన్సేషన్ యిచ్చే అవకాశం లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : తుఫాను బాధితులకు యిచ్చే పద్ధతిలో కరువు బాధితులకు సహాయ చర్యలు తీసుకొనే ఆలోచన లేదని అన్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి కరువు నివారణ పథకాలకు కేటాయింపులు చేసి శాశ్వత కరువు నివారణకు చర్యలు తీసుకొనడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : తప్పక ఆలోచించడం జరిగింది. ప్రాజక్టుల నిర్మాణం చేపట్టాలి. కరువు నివారణ చర్యలలో భాగంగా ఇర్రిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ గ్రౌండ్ వాటర్‌ను టాప్ చెయడం జరిగింది. మైనర్ ఇర్రిగేషన్ సోర్సెస్ కొత్తవి తయారుచేయాలి. వున్నవి ఇంప్రూవ్ చేయాలి. వీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటోంది.

శ్రీ ఎం. బాగారెడ్డి : వర్షాభావంవల్ల కరువు పరిస్థితులు ఏర్పడినాయి. మహారాష్ట్ర గుజరాతు వంటి రాష్ట్రాలలో పెర్మనెంటు వాటర్ సోర్సెస్ లేని చోట పెర్కొలేషన్ ట్యాంకులు కాంటూర్ బండింగ్, ఎఫోర్‌స్టేషన్ టేక్ అప్ చేయడం జరిగింది. అవసరమైతే ప్రపంచ బ్యాంకు సహాయం తీసుకొని అటువంటి కార్యక్రమాలు చేపట్టే ఆలోచన వుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : ఇప్పటికే రాయలసీమలో చాలచోట్ల పెర్కొ-

లేషన్ ట్యాంక్స్ టేక్ అప్ చెయడం జరిగింది. ప్రొటెక్షన్, కాంటూర్ బండింగ్ జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్)· తుఫానుకు పనికిపిల్లు పెరుపు సందర్భంలో చేయితెమంటున్నారు. అప్పులు తెచ్చుకొని పెట్టుబడి పెడుతున్నారు. పైర్లు ఎండి పోతున్నాయి. రైతులు నష్టపోతున్నారు. వచ్చే సంవత్సరం మరల పెరుపు సంభవిస్తే రైతుకు భారమయిపోతోంది. క్రాప్ లోన్స్ అయినా మాఫీ చేస్తారా? పెర్కొలేషన్ ట్యాంక్స్ ఎక్కడో ఒక చోట కడుతున్నారు. ఇప్పుడున్న మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌లో వాటర్ టేబుల్‌ని నిలబెట్టడానికి ఉపయోగిస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి : ఇంట్రెస్ట్ సబ్సిడీగా ప్రభుత్వం ఒకసారి రు. 4 కోట్ల 60 లక్షలు, ఒకసారి రు. 2 కోట్ల 20 లక్షలు విడుదల చేయడం జరిగింది

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : పెట్టుబడిగా రైతులకొచ్చే లోన్స్ రైట్ ఆఫ్ చేయడానికి వీలులేదు. ఇంట్రెస్టు సబ్సిడీ యివ్వడం జరిగింది. చాలవరకు రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటున్నది. లోన్స్ విషయంలో గట్టిగా పట్టుబట్టవద్దని చెప్పడం జరిగింది. రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధించిన లోన్స్, సెస్సులు మరల ఆదేశాలు జారీ చేసేవరకు వసూలు చేయవద్దని చెప్పాం. రేపు 4 గంటల నుంచి 6 గంటలవరకు డ్రాట్ మీద చర్చ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుర్దాతో వుంది. 12వ తేదీన ప్రధాన మంత్రిగారికి ముఖ్యమంత్రిగారు లెటరు వ్రాశారు. అడ్వాన్స్‌గా రు. 20 కోట్లు విడుదల చెయాలని వ్రాశారు. మూడవ రిపోర్టు ప్రభుత్వం పంపించేవరకు ఎదురు చూడకుండా రు. 20 కోట్లు విడుదల చెయాలని ప్రధాన మంత్రిగారికి లెటర్ వ్రాశారు. 14 మంది సీనియర్ ఆఫీసర్లను జిల్లాలకు పంపించి కలెక్టర్ల నుంచి రిపోర్టులు తెప్పించడం జరిగింది అవి పరిశీలనలో వున్నాయి. కేంద్రానికి నివేదిక పంపడం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చాల పట్టుదలగా వుంది.

INCLUSION OF BENTHU ORIAS IN S C LIST

273—

1672-Q-Sri T. Seeta Ram (Amadalavalasa) Will the Minister for Social Welfare and Tourism be pleased to state .

(a) Whether the caste called 'Benthu Oria' in Srikakulam District notified by the Government is included in the Scheduled Castes List ; and

(b) if so, whether the Government have issued orders to all District Collectors in this regard?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి)

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ టి. సీతారాం : సర్టిఫికెట్స్ యిచ్చే విషయంలో యిబ్బంది లేకుండా యిచ్చే చేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి : అధ్యక్షా దీనికి సమాధానం చెప్పవలసింది ట్రయిబల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు అయినా నేను శ్రద్ధ తీసుకొని సమాధానం చెబుతున్నాను. చెంతు ఒరియా ట్రయిబ్ శ్రీకాకుళంకు సంబంధించి ఉన్నారు కాబట్టి శ్రీకాకుళంనుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న యీ ట్రయిబ్‌వారికి సర్టిఫికేట్లు యివ్వవలసిందిగా ఆదేశాలు యిచ్చాము. 1984లో యీ విషయంలో ఎస్యూరెన్సు యిచ్చి నమీదట ఆదేశాలు జారీ చేసాము. ఎక్కడయినా, ఎవరికైనా సర్టిఫికేట్లు యివ్వలేదని తెలియపరిస్తే వారికి సర్టిఫికేట్లు యివ్వడం జరుగుతుంది,

శ్రీ టి. సీతారాం : శ్రీకాకుళం జిల్లాలో సర్టిఫికేట్లు తహశిల్‌దార్లు, కలక్టరు యివ్వడంలేదు. 1981 లోనే యీ విషయం తెలియజేసాము. దానిగురించి కలక్టరుకు స్పెసిఫిక్‌గా ఇనస్ట్రక్షన్స్ యిచ్చారా ? ఇస్తే కలక్టరు, తహశిల్‌దారులు యీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి : కలక్టరుకు ఆదేశాలు యివ్వడం జరిగింది. సర్టిఫికేట్లు కూడా యిస్తామన్నారు. మరల ఒకసారి కలక్టరకు ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. ఇవ్వకపోతే యాక్షన్ తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

Consumption Of Dusty Food By Boys In Kandukur Scheduled Caste Hostel

274–

*1348-X-Q–Sarvasri Ch. Vidyasagar Rao, (Metpally) A. Narendra (Himayatnagar) and Baddam Bal Reddy (Karwan) :— Will the Minister for Social Welfare and Tourism be pleased to state :

(a) whether it is a fact that 30 students belonging to Scheduled Caste Hostel, Kandukur of Prakasham District were admitted in Hospital after taking Dusty food in the hostel ; and

(b) if so, the action taken by the Government for the mis-management of the hostel?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :

ఎ) వాస్తవం ఏమిటంటే 1985, ఆగష్టు 7వ తేదీ 10వ తేదీల మధ్య విరోచనాలు, అతిసారం, తలనొప్పి, జ్వరంతో బాధపడుతున్న 18 మంది బోర్డర్లకు అవసరమైన చికిత్స చేయించడం జరిగింది. వారిలో ఎవ్వరిని ఆసుపత్రిలో చేర్చలేదు. బయటిరోగులుగా మాత్రమే వారికి చికిత్స చేయించడం జరిగింది.

బి) హాస్టలు వార్డెను, వంటమనిషి, పనిమనిషి నిర్లక్ష్యం కారణంగా బోర్డర్లు అనారోగ్యానికి, అస్వస్థతకు గురి అయ్యారు. అందుచేత వారిని సస్పెన్షనులో వుంచడం జరిగింది. నిందితులైన ఉద్యోగులపై క్రమశిక్షణా చర్య ఖరారు చేయడానికిగాను కందుకూరు సబ్ కలెక్టరును విచారణాధికారిగా నియమించడం జరిగింది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : మంత్రిగారు సమాధానంలో ప్రకాశం జిల్లా కందుకూరు షెడ్యూలు కులాల హాస్టలు వార్డెనును సస్పెండు చేస్తామన్నారు. అంతేకాకుండా 3వ హాస్టలు వార్డెను తన విధులు సరిగా నిర్వర్తించనందువల్ల, ధూళితోకూడిన ఆహారం యివ్వడం జరిగింది కాబట్టి విద్యార్థులు రోగగ్రస్తులు అయ్యారని మంత్రిగారే ఒప్పుకున్నారు కాబట్టి అక్కడ ఉన్న సబ్ కలెక్టరు అసలు హాస్పటలుకు పోయి తనకీ చేసారా ? 3వ నెంబరు హాస్టలు వార్డెనును సస్పెండు చేసారా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి : వెంకటేశ్వరరావు, చలపతిరావు కుక్ దీనికి బాధ్యులు అంటున్నారు. కాబట్టి వారిమీద కేసు పెట్టడం జరిగింది. దోషులెవరో తేలిన తరువాత తప్పక సస్పెండు చేస్తాము. తరువాత, మూడవ హాస్టలు వార్డెను సంగతి గౌరవసభ్యులు ప్రత్యేకంగా చెబుతున్నారు. ఆ విషయాన్ని పరిశీలన చేస్తాము. మా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం 18 మంది బోర్డర్సుమాత్రమే అస్వస్థులైనారని ఉన్నది. కాని గౌరవసభ్యులు 33 మంది అని చెబుతున్నారు కాబట్టి దానిని కూడా పరిశీలిస్తాము.

శ్రీ ఏ. నరేంద్ర : ఇపుడు బోర్డర్సు హాస్పటల్ పాలు అయినారు. బియ్యంలో పురుగులు ఉన్నాయి కాబట్టి ఆ బియ్యాన్ని ఉపయోగించి వండిన ఆహారం కలుషితమై పిల్లలు అస్వస్థులు అయినారు. అసలు ఆ బియ్యం ఎవరు సప్లయి చేసారు ? దానిమీద అధికారులు తీసుకున్న చర్యలు ఏమిటి ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి : ఈ బియ్యాన్ని సప్లయి చేసినవారు 3-6-1985వ తేదీన సూపర్‌బజారు వారు ఆ బియ్యాన్ని శుభ్రంచేయకుండా వండడంవల్ల ఆ విధంగా జరిగింది. ఆ బియ్యాన్ని వాడిన మిగతా హాస్టల్సులోని బోర్డర్సు అస్వస్థులు కాలేదు.

అందువల్ల బియ్యాన్ని శుభ్రంచేయని అమాలీని, చూసుకోకుండా వంటచేసిన కుక్‌ను సస్‌పెండు చేసాము.

శ్రీ ఏ. సురేంద్ర : బియ్యం బాగుచేయకపోవడంవల్ల అస్వస్థులు అయ్యారని అంటున్నారు. కాబట్టి అవి మంచి బియ్యం కాని మాట వాస్తవం. దీనికి బాధ్యులు వంటవాడు, అమాలీ, వార్డెను. కాబట్టి వారిని వెంటనే సస్‌పెండు చేస్తారా ? లేదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : వారిని సస్‌పెండు చేయడం జరిగిందని వారి మీద ఎంక్వయిరీ సబ్ కలక్టరు చేస్తున్నారని యిదివరకే చెప్పడం జరిగింది.

శ్రీ కె. పి. కొండారెడ్డి : (మార్కాపూర్) : ఇపుడు బియ్యం సరిగా లేనందువల్ల బోర్డర్సు అస్వస్థులై హాస్పటల్ పాలు అయినారు. కాబట్టి బియ్యం సప్లయి చేసిన వారిమీద ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : అన్ని విషయాలు పరిశీలించడానికే సబ్ కలక్టరుగారిని ఎంక్వైరీకి వేసాము. అన్ని విషయాలు తేలిన తరువాత దోషులైనవారి మీద చర్యలు తీసుకుంటాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : సబ్ కలక్టరు ఎంక్వయిరీచేసి 18 మంది మాత్రమే అస్వస్థులైనారని అంటున్నారు. ఈ హాస్టలులో ఆ రోజు సప్లయిచేసినవి మామూలుగా యిచ్చే బియ్యమా లేక వేరొకచోటనుంచి తెచ్చి వార్డను యిచ్చారా అనేది పరిశీలించరా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : మంచి బియ్యం సరఫరా అయ్యేటట్లు చూస్తాము. సబ్ కలక్టరును ఎంక్వైరీ ఆఫీసరుగా వేసాము. వారు తమ రిపోర్టును పంపిన తరువాత దానిని పరిశీలించి చర్యలు తీసుకుంటాము. తరువాత బోర్డర్సు 18 మంది అని నాకు ఇన్‌ఫర్‌మేషన్ ఉంది. 33 మంది అని గౌరవ సభ్యులు అంటున్నారు వాటి విషయంలో కూడా ఎంక్వయిరీ జరుగుతుంది. తరువాత మూడవ వార్డెను, బాధ్యత అని అంటున్నారు. అది కూడా ఎంక్వయిరీలో రుజువైతే వారిని కూడా సస్‌పెండు చేస్తాము. తరువాత సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటునుంచి నేరుగా బియ్యాన్ని యీ హాస్టల్సుకు సప్లయి చేసేలా చూస్తాము.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : మంత్రిగారివద్దనుంచి సరైన సమాధానం లేదు. 35 మంది హాస్పటల్‌లో ఉన్నారు. సబ్ కలక్టరు అసలు హాస్పటల్‌కు పోయి చూడలేదు. వారు నిర్లక్ష్యం చేసినారు. కాబట్టి మంత్రిగారు కలక్టరుద్వారా స్వయంగా ఎంక్వయిరీ చేయిస్తారా ? సబ్ కలక్టరుగారి రిపోర్టుమీదనే యాక్షన్ తీసుకుంటారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : ఇపుడు కలక్టరుగారినే ఎంక్వయిరీ ఆఫీసరుగా వేయడం జరిగింది.

శ్రీ వడ్డె రంగారావు (బందరు): మా జిల్లాలో హాస్టల్స్ పరిస్థితి కూడా అదే మాదిరిగా ఉంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి : గౌరవసభ్యులు వివరాలు వ్రాసి పంపితే దాని మీద యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ వడ్డె రంగారావు: యాక్షన్ తీసుకోవడానికి చాలాకాలం పడుతుంది కాబట్టి నేరుగా మంత్రిగారికి చెబుతున్నాను దానిమీదనే మంత్రిగారు యాక్షన్ తీసుకుంటారని ఎసంబ్లీలో రైజ్ చేస్తున్నాను.

Universalisation of Elementary Education

275—

*237-Q-Sarvasri K. Nageswara Rao (Kothagudem) and R. Changa Reddy :-Will the Minister for Education be pleased to state :

a) whether the Government are aware of the fact that the literacy percentage of the State is only 29 94 as against the national average of 36.23 ; and

b) if so, the steps initiated for achieving universalisation of elementry education and for eradication of illiteracy ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :

ఎ) అవునండి.

బి) ప్రాథమిక విద్యను సార్వత్రికం చేసే పథకం క్రింద అక్షరాస్యత రేటును పెంపొందింపజేసే ఉద్దేశంతో, పాఠశాలలు లేని నివాసప్రాంతాల్లో వాటిని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. 1990 చివరినాటికి 6-11 సంవత్సరాల వయస్సుగల అర్హులైన బాలలందరిని పాఠశాలల్లో చేర్చుకోవాలని సంకల్పించాము. అనియత విద్యాపథకం క్రింద, 1.93 లక్షలమంది బాలలను చేర్చుకోవడానికి వీలుగా 7,720 అనియత విద్యా కేంద్రాలను ప్రారంభించాలన్న ఆలోచన వుంది. అంతేకాక వయోజన విద్యా పథకం క్రింద, 1985-86లో నిరక్షరాస్యులైన 2.86 లక్షల మంది వయోజనులకు విద్య బోధించాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ కె. నాగేశ్వరరావు : వయోజన విద్య గురించి మంత్రిగారు చెప్పారు. కాని అది ఏ జిల్లాలోను సరిగా జరగడం లేదు. ఏజన్సీ ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలు చాలా పెట్టాము. అక్కడ కూడా విద్యాబోధన సరిగా జరగడం లేదు. ప్రభుత్వం డబ్బు ఖర్చు అవుతున్నది కాని ఫలితం లేకుండా పోతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది. 9-00 A.M

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : వయోజన విద్యా కేంద్రాలు పటిష్ఠంగా పని చెయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నాము. అట్లాగే ఆశ్రమ పాఠశాలలు కూడా పటిష్ఠంగా పని చేయడానికి అన్ని చర్యలు తీసుకొనడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : సెవెంత్ ఫైవ్ ఇయర్ ప్లాను మొదటి సంవత్సరంలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 59 లక్షల 78 వేల మందిని ఎన్‌రోల్ చేసారు. దానిలో 97.43% వరకు బాయిస్, 71.93% వరకు గరల్సును ఎన్‌రోల్ చేయడం జరిగింది. ఇంత వ్యత్యాసం రావడానికి కారణం ఏమిటి? అదేవిధంగా 6వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 56.30% బాయిస్‌ను, 38.73% గరల్సును ఎన్‌రోల్ చేయడం జరిగింది. ఇది నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషను. కాన్‌స్టిట్యూషనులో ఆర్టికల్ 45 ప్రాథమిక విద్యను-ఫ్రీ అండ్ కంపల్సరీగా రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలని ఉంది. మధ్యాహ్న భోజన పథకం లేకపోవడంవల్ల, దానిని అబాలిష్ చేయడంవల్ల కొంతమంది పేదపిల్లలు చదువుకోలేకపోతున్నారు. ఆడపిల్లలకు ఆర్థికంగా సహాయం చేస్తే వారు చదువుకొనడానికి వీలుంటుందని ప్రభుత్వం గుర్తిస్తుందా? వారికి ఆర్థిక సహాయంచేసి గరల్సును ఎన్‌రోల్‌చేసి 97% రావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : గరల్సులో ఎన్‌రోల్‌మెంటు తక్కువగా ఉన్న మాట వాస్తవమే. దానికి కూడా అనియత విద్యాకేంద్రాలు గరల్సు కోసం 2040 ప్రారంభించడం జరుగుతుంది. గరల్సుకు స్కూల్సు కూడా ప్రత్యేకంగా ఇస్తున్నాము. వారికి ఆర్థికసహాయం చేస్తారా అని అన్నారు. అటువంటి ఉద్దేశం ఏమీ లేదు.

శ్రీ కె. నాగేశ్వరరావు : అధ్యక్షా, నేటి వరకు వయోజన విద్యా కేంద్రాల సంఖ్య ఎన్ని? వాటికి అయిన ఖర్చు ఎంత?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఇప్పటివరకు 41 ప్రోజక్టులు ఉన్నాయి. దాదాపు 12 లక్షల మందిని మనం ట్రెయినప్ చేసాము. ఖర్చు గురించి నా దగ్గర ఇన్‌ఫర్మేషను లేదు. ఈ సంవత్సరం 32 ప్రోజెక్టులు కొత్తగా ఏర్పాటు చేస్తున్నాము. ఈ సంవత్సరం 6.3 లక్షల మందిని ఎన్‌రోల్ చేస్తున్నాము.

శ్రీ టి. నాగేశ్వరరావు (సత్తుపల్లి) : నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషను టీచింగ్ స్టాఫ్‌కు 5,6 మాసాల నుంచి జీతాలు రావడం లేదనే విషయం ఉంది. దానిని గురించి ప్రభుత్వం తగు చర్య తీసుకొంటుందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అది మా దృష్టికి రాలేదు. ఒకవేళ ఇవ్వని పరిస్థితి ఉండి స్పెసిఫిక్‌గా చెబితే ఇచ్చేటట్లు చూస్తాము.

శ్రీ టి. నాగేశ్వరరావు : వయోజన విద్యా కేంద్రాలు ఒక్కొక్క సమితిలో, ఒక్కొక్క ప్రాంతంలో ఒక సంవత్సరం వరకు కొనసాగించి తరువాత అక్కడి నుంచి తీసివేసి ఇంకొక ప్రాంతంలో ప్రారంభించడమనేది నిజమా? ఒక సంవత్సరం పాటు మాత్రమే ఉండడంవల్ల ఫలితాలు చేకూరడం లేదని మనవి చేస్తున్నాను. అవి సక్రమంగా నడపడానికి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అడల్టు ఎడ్యుకేషనులో ఎన్‌రోల్ అవుతారు. ఒక సంవత్సరం ట్రెయినప్ చేస్తారు. దానితరువాత కోర్సు మెటీరియల్సు క్రింద కొన్ని సెంటర్సు ఉంచుతారు. 2, 3 సంవత్సరాలు ఉన్న తరువాత మారుతూ ఉంటుంది.

శ్రీ ఎన్. రంగస్వామినాయుడు (కుప్పం) : 1984-85వ సంవత్సరంలో వయోజన విద్యా కేంద్రాలకు ఎంత డబ్బు కేటాయించారు? 1985-86వ సంవత్సరానికి ఎంత డబ్బు కేటాయించారు? కొన్ని వయోజన విద్యా కేంద్రాలలో చదువు చెప్పకుండా అక్కడ పనిచేస్తున్నటువంటి వారందరూ ఉచితంగా జీతాలు తీసుకొంటున్నట్టు ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : అటువంటి రిపోర్టులు అప్పుడప్పుడు వస్తున్నాయి. వారిమీద చర్యలు తీసుకోవాలని మేము ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అటువంటివారి మీద తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషనుకు కేంద్ర ప్రభుత్వంనుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత వస్తున్నది ? రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తున్నది ? కొన్ని మాసాల నుంచి వారికి జీతాలు దొరకడం లేదనే మాట వాస్తవమా ? మన రాష్ట్రంలో డిస్ట్రిక్టువైజు పర్సంటేజి ఆఫ్ లిటరసీ ఏవిధంగా ఉంది ? ఎక్కడైతే తక్కువ ఉందో అక్కడ హయ్యర్ ఎడ్యుకేషను కాని హైస్కూలు ఎడ్యుకేషను కాని ప్రయిమరీ ఎడ్యుకేషను కాని పెంచడానికి ప్రభుత్వం ఏమైనా సైంటిఫిక్ ఎప్రోచ్ తీసుకొంటుందా? లేకపోతే వెయ్స్ అండ్ మీన్స్‌పైన ఎక్కడ డబ్బు వస్తే అక్కడ కాలేజి తెరుస్తారా ? అవిధంగా చేస్తే ఆర్థికంగా బాగున్న ప్రదేశాలకు ఎక్కువ కాలేజిలు వచ్చే అవకాశం ఉంటుంది. సైంటిఫిక్‌గా మీరు ఏ ఏరియాలో

హయ్యర్ ఎడ్యుకేషను, హైస్కూలు ఎడ్యుకేషను, ప్రయిమరీ ఎడ్యుకేషను అవసరమో సర్వే చేసారా ? లేకపోతే చేయబోతున్నారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : అడల్టు ఎడ్యుకేషను సెంటర్సుకు కాని నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషనుకు కాని 50% కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది, 50% మనం పెట్టుకుంటాము. ఒక ప్రోజక్టు మనం పెట్టుకుంటే, ఒక ప్రోజక్టు వారు ఇస్తారు. శ్రీ బాగా రెడ్డిగారు బ్యాక్‌వర్డు ఏరియాల గురించి అడిగారు. 29.94% కూడా లేని జిల్లాలు మన రాష్ట్రంలో 18 ఉన్నాయి, అక్కడ ఈ సంవత్సరం స్కూల్సు లేనిచోట 3670 ఎలిమెంటరీ స్కూల్సు ఏర్పాటు చేసాము. అక్కడ వయోజన విద్యా కేంద్రాలు ఎక్కువ ప్రారంభిస్తున్నాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 120 కాలేజీలు ఇవ్వడం జరిగింది. 75 ఇటువంటి బ్యాక్‌వర్డు ఏరియాలలో ఇవ్వడం జరిగింది, అటువంటిచోట డబ్బు కట్టినా, కట్టకపోయినా అక్కడ అవసర ఉందనుకుంటే అక్కడ ఇవ్వడం జరిగింది. బ్యాక్‌వర్డు ఏరియాలో హైస్కూల్సు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : 50% కేంద్ర ప్రభుత్వం, 50% రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నాయని అన్నారు, కేంద్ర ప్రభుత్వం నుంచి 50% వచ్చిందా ? వస్తే రాష్ట్ర ప్రభుత్వం కూడా 50% ఖర్చు చేసిందా ? ఒకవేళ ఖర్చు చేస్తే జీతాలు ఎందుకు ఇవ్వలేదు ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు ; వారు ఎంత ఇస్తే అంత మనం ఇస్తున్నాము. జీతాలు 1,2 మాసాలకు ఆగి ఉంటే తప్పకుండా ఇప్పిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ రాఘవరెడ్డి : ఆల్ ఇండియా యావరేజి కన్నా మన రాష్ట్రం ఈ విద్యలో వెనుకబడి ఉండడానికి కారణాలేమిటి ? దీనిని అధిగమించడానికి మేము వయోజన విద్య మొదలైనటువంటి ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రిగారు అన్నారు. పోయిన సంవత్సరం మీరు అనియత, వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసారు. 1984-85వ సంవత్సరంలో ఆల్ ఇండియా యావరేజి ఎంత పెరిగిందో ఆ ఇన్‌క్రీజు ఇక్కడ వుందా ? ఇంకా తక్కువ ఉండడానికి కారణం ఏమిటి? అంతకు ముందు తక్కువ ఉండడానికి కారణాలేమిటి ? ఇప్పుడు అన్ని చేసినా దానిలో ఎందుకు వెనక్కు ఉన్నాము .

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : నేను నా బడ్జెటు స్పీచ్‌లో చెప్పాను 1980-81 లో ఎడ్యుకేషను బడ్జెటు రూ, 180 కోట్లు. ఇప్పుడు అది రూ. 580 కోట్లు చేసాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ఆల్ ఇండియా యావరేజి కన్నా మనం వెనుకబడి ఉండడానికి కారణాలేమిటి ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : ఎక్కువ స్కూల్సు లేవు, ఎక్కువమంది టీచర్సు లేరు కనుక తక్కువ రేటుగా ఉంది. మన ఎడ్యుకేషనుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేదని చెబుతున్నాను, 1980-81 లో ఎడ్యుకేషను బడ్జెటు రూ. 190 కోట్లు ఉండేది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అది రూ. 320 కోట్లు అయింది. ఇప్పుడు దానిని మేము రూ. 530 కోట్లు చేసాము. గ్రాడ్యువల్‌గా అది ఇంక్రీజు అవుతున్నది. మనం కొన్ని సంవత్సరాలలో తప్ప కుండా లిటరసీ పర్సంటేజి నేషనల్ యావరేజిని మీట్ అవుతామని మనవి చెస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) : ఆలిండియాతో పోల్చి మన రాష్ట్రంలో అక్ష రాస్యత చాలా తక్కువ ఉంది అన్నారు మంత్రి. మన రాష్ట్రంలో 29.94 శాతం ఉంటే ఇతర జిల్లాలతో పోలిస్తే మహబూబ్‌నగర్, ఆదిలాబాదు జిల్లాలలో ఇంకా తక్కువ—14 శాతం మాత్రం ఉంది. ఇలాంటి జిల్లాలలో ప్రత్యేకమయిన పథకాలు రూపొందించి అక్కడ నిరక్షరాస్యత తగ్గించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలో చిస్తుందా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : తప్పకుండా ఇటువంటి జిల్లాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. సెపరేట్ స్కూల్సు, నాన్‌ఫార్మల్ స్కూల్సు ఎక్కువ పెడుతున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి : స్పెషల్ కాన్సన్‌ట్రేషన్ చేస్తే తప్ప ఇతర జిల్లాలతో సమానంగా తీసుకురావడానికి వీలు ఉండదు—స్పెషల్ కన్సిడరేషన్ ఇవ్వాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : తప్పకుండా :

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : రాజ్యాంగంలో నిర్దేశించినప్పటికీ- కోట్ల రూపా యలు ఖర్చుపెట్టినప్పటికి ఇంకా 30 శాతమునకు చేరుకోలేదంటే ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టలేకపోవడం కాకుండా మన ప్రజలు తమ బిడ్డల శ్రమ శక్తిని ఉపాధి కల్పనకు మారుస్తున్నారనే వాస్తవాన్ని ఒక కారణంగా ప్రభుత్వం గుర్తించిందా ? అయితే దానిని వారించడానికి ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అది కూడా ఒక కారణం. ఇప్పుడు ప్రజ లలో చైతన్యం ఎక్కువ అయింది. ఎక్కువ పిల్లలను చదివించాలని ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ. జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) : ఎడల్ట్ ఎడ్యుకేషన్‌లో స్కూలు ప్రారంభించిన రోజున సంఖ్య ఎక్కువ ఉంటోంది. ఒకవారం తరువాత అయిదు

శాతం రెండో వారంలో క్లోజ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వ రికార్డ్సులో స్కూలు జరుగుతున్నట్లె, విద్య గరుపుతున్నట్లు ఉంటున్నది. కాని అది జరగడం లేదు. అక్కడ ఉన్నవారికి ఇబ్బంది ఉండడంవల్ల అది జరగడంలేదు. వారికి ఇన్సెంటివ్స్ ఏమన్నా ఇస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అటువంటిది ఏమీ లేదు. సంఘంలో వారికి చదువు నేర్చుకోవాలని ఉంటేనే ఇది సక్సెస్ అవుతుంది.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : వారికి ఇన్సెంటివ్స్ ఇస్తేనే తప్ప వెనుకబడిన ప్రాంతాలలో వారు రావడానికి సిద్ధంగా లేరు. ఒకటి, రెండు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఇన్సెంటివ్స్ ఇవ్వడానికి ప్రభుత్వం పరిశీలిస్తే ఇది సక్సెస్ అవుతుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : వారికి స్లేట్స్, పుస్తకాలు ఇస్తున్నాము.

Schools By Private Organisations

276—

*599-Q.-Sri Md. Rajab Ali (Shujathanagar); Will the Minister for Education be pleased to state :

a) whether the Government have decided not to permit private organisations to start schools without the permission of the Government ; and

b) if so, the action proposed to be taken against private organisations which have started schools without permission ?

(శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :

ఎ) ఆంధ్రప్రదేశ్ విద్యాచట్టంలోని 20వ విభాగపు నిబంధనల ప్రకారం, సమర్థ అధికారినుండి పూర్వానుమతి పొందకుండా ఏ విద్యాసంస్థను గానీ ఏర్పాటు చేయరాదు. సమర్థ అధికారినుండి పూర్వానుమతి పొందకుండా ప్రయివేటు యాజమాన్యం వారు ఎవరైనా విద్యాసంస్థను ఏర్పాటు చేసినట్లయితే, వారు చట్టంలోని 87వ విభాగపు నిబంధనల క్రింద శిక్షార్హులు.

బి) నిబంధనలను ఉల్లంఘించిన యాజమాన్యం వారిపై చర్య తీసుకోవలసిందిగా జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ప్రయివేటు టి.టి.ఐ.లు చాలా నడుపుతున్నారు. వాటి మీద ఎలాంటి చర్య తీసుకోలేదు. సెక్షన్ వర్తించడం లేదు. ప్రభుత్వ టి.టి.ఐ.లు కూడా పరీక్షలు మానివేస్తున్నాయి. ప్రయివేటు వారి మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు? మోసం చేసి ప్రజల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : వారు కోర్టుకు వెళ్లారు-స్టే మీద నడుపుతున్నారు. అది కూడా పరిష్కారం అయింది. 390 టి.టి.ఐ.లు వ్యాపారం చేసుకుని బ్రతకాలని స్థాపించారు. ప్రభుత్వానికి గట్టిగా కర్బ్ చేయాలని ఉంది. వారు ఏ కండిషన్సు ఫుల్‌ఫిల్ చేయలేదు. ప్రభుత్వ టి.టి.ఐ.లకు పరీక్షలు నిర్వహిస్తాము. కోర్టు కూడా నిర్ణయం ఇచ్చింది. మేము సెప్టెంబరు 15 లోపల షోకాజ్ నోటీసు ఇవ్వాలని అన్నారు. హియరింగ్ జరిగింది. డిస్‌పోజ్ చేశాము. వాటికి లెటర్స్ ఇచ్చేస్తున్నాము. త్వరలో పూర్తవుతుంది.

శ్రీ మహమ్మద్ రజబలీ : ప్రయివేటు సంస్థలు ఇల్లీగల్‌గా కొనసాగించడం జరుగుతున్నది. వాటిని రద్దు చేయడానికి ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : డి.ఇ.ఓ.లకు ఆదేశాలు ఇచ్చాము-పర్మిషన్ తీసుకోకుండా ప్రారంభించినవారిపై చర్య తీసుకోమని. వారు వెరిఫయ్ చేస్తున్నారు. ప్రజలు కూడా సహకరించాలి. వారు ట్యూషన్ చెపుతున్నాము అని అంటున్నారు.

శ్రీ మహమ్మద్ జానీ : ప్రాథమిక విద్య - ప్రభుత్వానికి తెలియకుండా లాభసాటి వ్యాపారంగా చేసుకుని అనేక విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి. గుంటూరులో చాలా ఉన్నాయి. వాటిని రద్దు చేయడం విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? లేదా వాటిని స్వాధీనం చేసుకోడానికి ప్రతిపాదన ఏమన్నా ఉందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : వాటిని స్వాధీనం చేసుకోవడం అనేది లేదు. వారిపై చర్య తీసుకుంటాము

శ్రీ మహమ్మద్ జానీ : 1990 నాటికి పూర్తిగా అందరికీ ప్రాథమిక విద్య ఇస్తామని లక్ష్యం ఉంది. దానికి చర్య తీసుకోకుండా ఎలా చేస్తారు? 75 శాతం పాఠశాలలు అనుమతి లేకుండా పనిచేస్తున్నాయి. స్త్రీలలో ఇంకా విద్య తక్కువగా ఉంది. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందా? లేకపోతే మనం లక్ష్యం సాధించలేము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఎక్కడయితే స్కూల్స్ లేవో అక్కడ ప్రభుత్వం స్టార్ట్ చేస్తున్నామని చెప్పినాను. యిల్లీగల్‌గా పెట్టుకున్న సంస్థలను స్వాధీనం చేసుకోవలసిన అవసరం లేదు. ఎక్కడయితే స్కూల్స్ లేకుండా

ఉన్నాయో అక్కడ మేము అటువంటి స్కూల్స్‌ని స్టార్ట్ చేస్తున్నాము కనుక అటువంటి అవసరం లేదు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ (కాకినాడ) : అధ్యక్షా, ప్రభుత్వం ఓపెన్ యూనివర్శిటీని యింట్రడ్యూస్ చేసిందని, కనుక ప్రయివేటు యినిస్టిట్యూషన్స్ అవసరం లేదని, యే పరీక్షకు అయినా హాజరు కావచ్చునని అన్నప్పుడు మన ప్రభుత్వం యొక్క పర్మిషన్ యే విధంగా ఉపయోగపడుతుంది? ఎవరయినా ట్యుటోరియల్స్ పెట్టి వారు విద్యార్థులను పరీక్షలకు పంపిస్తున్నారు. అటువంటి పరిస్థితులలో మీరు యిచ్చే పర్మిషన్ యే విధంగా ఉపయోగపడుతుంది?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : రెగ్యులర్ కాలేజీలో చదవని వారికి ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీలో చేరుటకు ఎంట్రెన్సు పరీక్షకు అపియర్ కావడానికి ప్రొవిజన్ కల్పించబడింది. కనుక ఓపెన్ యూనివర్శిటీకి వాటి పర్మిషన్‌కు సంబంధం లేదు.

శ్రీ పి. వి. కృష్ణారావు (కొవ్వూరు) : ఈ ప్రయివేటు స్కూల్సు యెన్ని రికగ్నైజ్ అయినాయి? ఎన్ని రికగ్నైజ్ కాకుండా స్టార్ట్ చేసినారు? తర్వాత యీ స్కూల్స్ ప్రభుత్వం పెట్టలేని పరిస్థితిలో, యీ విద్యార్థులు యెక్కడ చదువుకోవాలి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అవి యెన్ని ఉన్నాయని అంటే మా దగ్గర సరియైన సమాచారం లేదు. అవి యిన్ని, అన్ని అని అంటే వారి మీద చర్య తీసుకుంటాము కదా. ప్రభుత్వ అనుమతి లేకుండా యెన్ని పెట్టుకున్నారనేది చెప్పడం కష్టం.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషిరాబాద్) : అధ్యక్షా, మంత్రిగారు, ప్రభుత్వ అనుమతి లేకుండా ఓపెన్ చేసిన స్కూల్స్ మీద యాక్షన్ తీసికుంటామని అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా యే యే జిల్లాలో యెన్ని ఉన్నాయో మంత్రిగారు చెప్పగ్గలుతారా? అంతకన్నా మంచి స్కూల్స్ పెడితే వాటికి పర్మిషన్ యిస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయిడు : ఆ స్కూల్స్ యెన్ని ఉన్నాయో మా దగ్గర యిన్ఫర్మేషన్ లేదు. మంచి స్కూల్స్ ఉంటే వారు పర్మిషన్‌కు అప్లయి చేసుకుంటే పర్మిషను యిస్తాము. వారు రూల్స్ ప్రకారం నారమ్స్ ఫుల్‌ఫిల్ చేస్తే పర్మిషన్ యిస్తున్నాము కదా. కనుక దానికి యిబ్బంది లేదు.

శ్రీ ఎం. గోపాలక్రిష్ణ : ప్రాథమిక స్థాయిలో యీ విద్యా సంస్థలు పర్మిషన్ తీసికొని నడుపుతున్నారా? పర్మిషన్ లేకుండా నడుపుతున్నారా అనేది సమస్య కాదు. పర్మిషన్ తీసికొని యెక్కడయితే ప్రయివేటు స్కూల్స్ నడుపుతున్నారో వారు ఆ చుట్టుప్రక్కల అవసరం ఉన్నా కూడా పంచాయితీ సమితి స్కూల్స్,

మున్సిపాలిటీ స్కూల్స్ పెట్టుకుంటే వారి స్కూల్‌లో స్ట్రెంగ్త్ తగ్గిపోతుందని అవి పెట్టకుండా ఉండడానికి ఆటంకపరుస్తున్నారు. కనుక ఆ ప్రయివేటు స్కూల్స్ లేకుండా ప్రభుత్వం వాటిని తీసికొనే ప్రతిపాదన ఉందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అటువంటి ప్రతిపాదన యేమీ లేదు.

శ్రీ ఎం. మల్లేశ్ (మైదారం) : విద్యా వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం గట్టి ఆలోచన చేస్తుందా? ప్రాథమిక స్థాయిలో పర్మిషన్ లేకుండా నడిపే టటువంటి ప్రయివేటు పాఠశాలలను రద్దు చేసే ప్రతిపాదనలు ఉన్నాయా? మన రాష్ట్రంలో యిటువంటి పాఠశాలలు యెన్ని నడుస్తున్నాయి? వీటి నివారణకు యెటు వంటి చర్యలు తీసుకుంటారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : నేను చెప్పినాను. విద్యను వ్యాపారంగా చేసుకొని బ్రతుకుదామనుకొనే వారిని యీ ప్రభుత్వం విడిచిపెట్టే ప్రశ్న లేదు. అటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసికుంటాము. అన్‌రికగ్నైజ్డ్ యినిస్టిట్యూషన్స్ ఉంటే చట్టపరంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. మల్లేశ్ : అట్లా యెన్ని పాఠశాలలు ఉన్నాయో ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వీటిని యే విధంగా రద్దు చేసే ఆలోచన వచ్చింది మంత్రిగారు చెప్పాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అవి యెన్ని అనేది యింకా రాలేదు. డి.ఇ. ఓస్‌ను వెరిఫై చేయమన్నాము. చర్య తీసుకుంటున్నాము. ఇంకా అన్‌రికగ్నైజ్డ్ స్కూల్స్ యెన్ని ఉన్నాయనేది మాకు లెక్కలు రాలేదు.

Tail End Lands of Raju Bangaru Channel

277—

*1348-U-Q.—Dr. Sajja Chandra Mouli (Chirala) : Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) whether it is a fact that about 3000 acres of wet land at tail end of the area under Raju Bangaru Channel are not getting water from the above channel due to unauthorised drawing of water through the pumpsets by some ryots after 3 M. area;

b) if so, is there any proposal to undertake lift irrigation to supply water from nearby Romperu Right Arm Drain to the affected tail end lands ; and

c) if not, the reasons therefor ?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖామాత్యులు (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :

ఎ) ఎగువ రీచ్‌లలో సుమారు 600 ఎకరాల ఆయకట్టును అనధికారికంగా అభివృద్ధి చేయడంవలన రాజుబంగారు పాలెం కాల్వ నుండి ఆ కాలువ కొననున్న 692 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే తగినంత నీరు లభించడంలేదు. నీరు లభించని ఆయకట్టు ప్రశ్నలో పేర్కొన్నట్లు 3,000 ఎకరాలుకాదు.

బి) పై ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యాలు కల్పించేందుకు రొంపేరు రైటు ఆర్మ్‌డ్రైను నుండి చినగంజాం గ్రామం వద్ద ఎత్తిపోతల నీటి పారుదల పథకాన్ని చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ సంకల్పించింది.

సి) ఈ ప్రశ్నకు తావులేదు.

డా. ఎస్. చంద్రమౌళి : నేను యీ ప్రశ్న వేసి దాదాపు 2 నెలలు అయింది. దీనికి ఎన్.ఎన్.క్యు యిచ్చినాను. ప్రయోజనం కనపడలేదు. ఈ రాజు బంగారు పాలెం ఛానల్ గురించి యెన్నోసార్లు ఫిర్యాదులు యివ్వడం జరిగింది. పందెళ్లపల్లి, కడవకుదురు చినగంజాంలకు సంబంధించి స్మాల్‌ఫార్మర్స్, మార్జినల్‌ఫార్మర్స్, వున్నారు. ఎగువ ప్రాంతంలో ఉన్నటువంటి వారు 25 పంపుసెట్స్ పెట్టుకొని అనాధరైజ్డ్‌గా యీ నీరు లాక్కొని వారి పొలం సేద్యం చేసుకుంటున్నారని మంత్రి గారు చెప్పినారు. యీ టైలెండ్‌లో 600 ఎకరాలకు మాత్రమే నీరు లభిస్తున్నదని చెప్పినారు. కాని యాక్చువల్‌గా అక్కడ 2,000 ఎకరాలకు పైగా భూమి ఉంది. ముఖ్యంగా అక్కడ అనాదరైజ్డు పంపుసెట్స్ పెట్టిన వారిని తొలగించి ఆ టైలెండ్ వారికి న్యాయం కలుగజేస్తారా? రెండవది లిఫ్ట్ యిరిగేషన్ ప్రాజక్టు పెట్టినామంటు న్నారు. దాని ఎస్టిమేటెడ్ కాస్టు యెంత? ఎప్పటిలోగా దానిని చేపడతారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, యీ రాజుబంగారుపాలెం ఛానల్ క్రింద ఉన్న ఆయకట్టు 2,200 ఎకరాలు. కాని వారు 3,000 ఎకరాలు అంటున్నారు. అది నిజం కాదు. అక్కడ ఉన్నటువంటి మార్జినల్, స్మాల్‌ఫార్మర్స్‌ను కాపాడ డానికి గవర్నమెంటు సిద్ధంగాఉంది. వారడిగిన లిఫ్టు యిరిగేషన్ ప్రాజక్టు ఎస్టిమే టెడ్ కాస్ట్ రు. 78.94 లక్షలు అవుతుందని చెబుతున్నాను.

Removal of Weed From Irrigation Sources

278—

*1375-Q.–Smt. Yerneni Sita Devi (Mudinepalli) Sarvasri K. Venkata Rao, (Malleswaram) D. Veeraiah Choudary, (Ponnur)

U. Venkateswarulu, (Bapatla) M. Balakrishna Rao, (Gannavaram) A. Ramanarayana Reddy (Rapur) and J.R. Pushpa Raj (Tadikonda) Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) whether there is any proposal before the Government to remove water weed and other water plants in all irrigation and drainage canals and water tanks :

b) whether there is any proposal to use any pesticides to stop spreading further ; and

c) if so, the action taken thereon ?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల, శాఖామాత్యులు (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :

ఎ) అవునండీ.

బి) లేదండీ.

సి) ఈ ప్రశ్నకు తావులేదు. కలుపు మొక్కలను తొలగించే పని గ్రామ పంచాయితీలకు, జాబ్ వర్కర్లకు అప్పగించడం జరుగుతున్నది.

శ్రీమతి వై. సీతాదేవి : ఈ కలుపు మొక్కలు తీయడానికి యెంత యిస్తున్నారు? తర్వాత అవి యింకా వ్యాపించకుండా రైతులు కెమికల్స్ వాడడానికి వాటిని సబ్సిడీ మీద సప్లయి చేస్తారా? లేకపోతే వాటిని తొలగించేందుకు అవకాశం లేదు. ఆ విధంగా సప్లయి చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఇప్పుడు ప్రస్తుతం 100 ఫీటుకు ఒక రూపాయ చొప్పున యివ్వడం జరుగుతోంది. దీనిని త్వరలోనే 2 రూపాయలు చేయదలచుకున్నాము. తర్వాత వీటిని నిర్మూలించడానికి కెమికల్స్ వాడితే కొంత ప్రయోజనం ఉంది కాబట్టి అక్కడి రైతులు యెవరయినా వాటిని వాడడానికి ముందుకు వస్తే వారికి తగినంత సబ్సిడీ యిచ్చి, యీ కార్యక్రమం చేపట్టడానికి గవర్నమెంటు సిద్ధంగా ఉంది.

శ్రీ కె. వెంకట్రావు : కాంగ్రెసు మొక్కలు, కలుపు మొక్కలు అనేక ప్రాంతాలలో ప్రబలంగా ఉన్నాయి. వాటిని నిర్మూలించడానికి ప్రభుత్వం యేమైనా చర్యలు తీసికున్నదా? ఇది ఆరోగ్యానికి హానికరం అని బంగారురాజుపాలెం ప్రాంతంలో ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టినారా? ఈ కాంగ్రెసు కలుపు మొక్కలను నిర్మూలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఇప్పుడు నాలుగు రకాలయిన మొక్కలు మాత్రమే ఉన్నాయి. కాని సభ్యులు చెప్పే కాంగ్రెసు మొక్కలు మా దృష్టికి రాలేదు. ఇటువంటి కాంగ్రెసు మొక్కలు ఉంటే సంపూర్ణంగా నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. వెంకట్రావు : చెరువు గర్భాలలో ఫారమ్ ఫారెస్ట్రీ అని పెట్టినారు. వారు ఆ చెట్లు నాటుటవల్ల సక్రమంగా పైర్లకు నీరు అందించడంలేదు. ఈ ఫారమ్ ఫారెస్ట్రీవల్ల చెరువు గర్భాలలో చాలా యిబ్బందులు అవుతున్నాయి. నీరు పైర్లకు అందడంలేదు. ఆ యిబ్బందులు నివారించడానికి ఆలోచన చేస్తున్నారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఇది డ్రైనేజ్‌కు సంబంధించిన ప్రశ్న. చెరువు దగ్గర కూడా మొక్కలు ఉన్నాయి. ప్రభుత్వము దాని విషయం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుంది. 9-30 A.M.

శ్రీ యు. వెంకటేశ్వర్లు : వీడింగు కొరకు ప్రతి గ్రామానికి రెండు వేల రూపాయలు యిస్తున్నారు 100 కట్టలకు రెండు రూపాయలు యిస్తున్నారు. దీని వలన యిప్పుడు యిస్తున్న కూలి రేటు పెంచడానికి యిబ్బందిగా ఉంటున్నది. ఆగస్టు, సెప్టెంబరు నెలలో వీడింగు పని జరుగుతున్నది. జూన్, జూలై నెలల్లో ఆంధ్ర ప్రాంతములో వర్షాలు పడుతాయి కాబట్టి అక్కడ జూన్, జూలై నెలలలోనే వీడింగు పని ప్రారంభించేటట్లు చూస్తారా? యిప్పుడు ప్రతి గ్రామానికి యిస్తున్న ఎమౌంట్‌ను పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? వారి కూలి పెంచే ప్రతిపాదన నేదైనా ప్రభుత్వము వద్ద ఉన్నదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ప్రస్తుతము 100 వీడింగు కట్టలకు ఒక రూపాయి యిస్తున్నారు. రెండు రూపాయలకు పెంచాలని అనుకుంటున్నాము. యన్ యం ఆర్ స్ ను పెట్టి ఎక్స్‌పరిమెంటల్‌గా చేయమని చీఫ్ ఇంజనీరుకు ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చాము. దాని ప్రకారం రెండు రూపాయలు చేశాము.

శ్రీ యు. వెంకటేశ్వర్లు : రెండు రూపాయలు చాలా తక్కువ. దానిని పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

(సమాధానం లేదు)

గౌరవ సభ్యులు : సేద్యపు నీటి వసర్లు లేనందువలన మెట్ట ప్రాంతాలలో లేటుగా సాగు అవుతున్నది. మెట్ట తామర, పిచ్చి ఆకు, గుర్రపు డెక్క గ్రామాలలో పెరిగి వరి పైరును దారుణంగా నాశనము చేస్తున్నవి. అట్లాగే డ్రింకింగు వాటరు టాంక్సులో కూడా వీడ్ డెవలప్ అవ్వడం జరుగుతున్నది. ఆ గ్రామాలలోని

ప్రజానీకము ఈ నీరు త్రాగడము వలన వ్యాధులకు లోను అవుతున్నారు. కాబట్టి ప్రభుత్వము సత్వరమే చర్యలు తీసుకునే ప్రతిపాదనేమైనా ఉందా?

(మంత్రి సమాధానం లేదు)

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ : పర్టిక్యులర్‌గా కోస్టల్ వరియాలో ఐపోమియా, కార్నియా అనే తూడుకాడ ప్రబలంగా వ్యాపిస్తున్నది. ఇవి ప్రబలంగా వ్యాపించడం వలన నీరు ఎవాపరేట్ అయ్యే ప్రమాదం ఉంది. యన్ యమ్ ఆర్ రేట్స్ పెంచ వలసిన అవసరం ఉంది. ఆ వీడింగు మొక్కల నిర్మూలన కోసము కెమికల్స్ పెరాక్విన్ వైరాన్, గెనాక్సిన్ లిక్విడ్ 2-డి కెమికల్సు ఇంట్రడ్యూస్ చేసే ప్రతి పాదనలేమైనా ప్రభుత్వము దగ్గర ఉన్నాయా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : మేన్యుయల్ మెకానికల్, కెమికల్, బయలాజి కల్ పద్ధతులద్వారా ఈ వీడింగు కార్యక్రమము జరుగుతున్నది. ప్రస్తుతం మేన్యు యల్ ద్వారా వీడింగు పద్ధతి కొనసాగుతున్నది. కెమికల్స్‌వలన కంటామినేట్ అయి కొంత రిన్స్ జరుగుతున్నది. ఈ పద్ధతి చెక్ అప్ చేయడంలేదు. యన్ యమ్ ఆర్ రేట్సు త్వరలో ఇంక్రీజ్ చేయడం జరుగుతున్నది. ఐపోమియా, కార్నియా కొన్ని బ్రాండ్సు మొక్కలు మొలుస్తున్నవి. వీటివలన వాటరు ఫ్లో తగ్గిపోతున్నది. తెలంగా ణాలో ఈ మొక్కలను బేషరమాని అని అంటారు. అంటే సిగ్గు లేనిది అని అర్థము. ఈ మొక్క లను నిరోధించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.

శ్రీ కె. వెంకట్రావు : మా మల్లేశ్వరము నియోజకవర్గములో కూడా ఈ కలుపు మొక్కల బాధ ఉంది. మైనరు ఇరిగేషను, మేజరు ఇరిగేషనుకు గ్రాంట్లు లేవు. రైతులు అందరూ ఇబ్బంది పడుతున్నారు. అక్కడ సత్వరమే చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారు సూచనలు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యు. వెంకటేశ్వర్లు : సేద్యపు నీటి కాలువల ద్వారా సాగు అయ్యే చోట ఐపోమియా, కార్నియా నిరోధించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రిగారు శల విచ్చారు. వారు బయలాజికల్ మెజర్సు తీసుకునే దాంట్లో వ్యవసాయ విశ్వవిద్యా లయంతో సంప్రతించి చర్యలు తీసుకుంటారా? ఐపోమియా కార్నియా తీయడానికి ఉపయోగించండి. నాగజెముడు చెట్లు పెరగకుండా నిరోధించడానికి ఒక రకమైన పురుగునువాడి వాటిని నిరోధించారు. అట్లాగే ఐపోమియా, కార్నియా మొక్కలను చంపడానికి కూడా అటువంటి పద్ధతులు గూర్చి వ్యవసాయ విశ్వవిద్యాలయం వారితో సంప్రదించే ప్రతిపాదన చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : వీడింగు విషయములో 40 లక్షల రూపాయలు బడ్జెట్‌లో ఎలోకేట్ చేయడం జరిగింది. గౌరవసభ్యులు చేసిన సూచనను దృష్టిలో

ఉంచుకుని వ్యవసాయ విశ్వవిద్యాలయంతో సంప్రదించేందుకు తగిన చర్యలు తీసుకుంటాము.

(చైర్మన్ శ్రీ హెచ్. బి. నరసేగౌడు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

SALE OF MOLASSES

279—

*583—Q.–Sri C. Vittal Reddy (Naraspur) : Will the Minister for Excise be pleased to state :

a) whether the Government will reconsider the Co-operative Societies and Khandasari Industries, which are producing Molasses to sell the 60% of Molasses on levy and the remaining 40% in the open market as is done in other States like Maharashtra and Uttar Pradesh : and

b) whether the Government will take a decision after reconsidering the matter to provide the said facility to the said industries as the same will enable them to pay the arrears to the Sugar cane growers and to pay them at higher rates and also it will prevent the industries running bankrupt ?

అబ్కారీ శాఖామాత్యులు (శ్రీ యం. పద్మనాభం) :

ఎ) అటువంటి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదు.

బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

Delegation of Powers to Director of Tribal Welfare

280—

*1346-C–Sarvasri Ch. Jogarao, (Yellavaram) L. B. Dukku, (Srungavarapukota) K. Chittinaidu (Paderu) and M. V. V. Satyanarayana (Chintapalli) : Will the Minister for Tribal Welfare be pleased to state :

a) whether the Tribal Welfare Director is empowered to punish the false certificate holders after finalisation of enquiries : and

b) if not, why the power should not be delegated to Tribal Welfare Director ?

గిరిజన సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ జి. రామారావు) :

ఎ) లేదండి.

బి) ఇప్పుడున్న నియమ నిబంధనల ప్రకారం, కులానికి సంబంధించిన దొంగ సర్టిఫికెట్లను పరిశీలించిన తర్వాత, అడ్మిషన్లను రద్దుచేయడం, సర్వీసు నుండి సస్పెండు చేయడం, బర్తరఫ్ చేయడం వంటి చర్య తీసుకోడానికి సందర్భాన్ని బట్టి ఆయా సంస్థల అధిపతులకు, నియామకపు అధికారులకు మాత్రమే అధికారం వుంది. ఇంతేకాకుండా, నిందితుడు నివసించే ప్రాంతం ఏ క్రిమినలు కోర్టు అధికార పరిధిలో ఉందో, ఆ క్రిమినలు కోర్టులో సంస్థ అధిపతిగాని, నియామకపు అధికారిగాని ఇండియను పీనలు కోడు క్రింద ఫిర్యాదు చేసినప్పుడు ఆ కోర్టు విచారించి, నిందితుడు దోషిగా రుజువయితే ఆ కోర్టు అతనిని తగువిధంగా శిక్షించవచ్చు. గిరిజన సంక్షేమ డైరెక్టరు క్రమశిక్షణ విషయాలకు సంబంధించిన అధికారి కాదు గనక, ఇప్పుడున్న నియమ నిబంధనల ప్రకారం కులానికి సంబంధించి దొంగసర్టిఫికేట్లు ఉన్న వారిని శిక్షించే అధికారం, ఆయనకు ఇవ్వడానికి వీలులేదు.

L. A. Qs Postponed from 12-9-1985

220—

Enhancement of Bus Fares.

*1346-I Q :—Sri Chikkala Ramachandra Rao

Will the Minister for Transport, Roads & Buildings be pleased to state :

a) whether it is a fact that the private city bus owners in East Godavari District have increased the city bus fares by 8% without the permission of the Government and earned huge profits ; and

b) if so, the action taken against them ?

రవాణా, రోడ్లు, భవనాల శాఖామాత్యులు (శ్రీ కె. జానారెడ్డి) :

ఎ) మరియు (బి) : యటీవల బస్ చార్జీలు పెంచడం జరిగింది. వచ్చినటువంటి అర్జీలను ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకుని రేట్ను తగ్గిస్తూ ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆర్.టి.సి. వారు వసూలు చేస్తున్నట్లుగా ప్రయివేటు బస్సు వారు రేట్లు వసూలు చేయడం లేదని తెలిసినది. ఆర్.టి.సి వారు వసూలు చేస్తున్న విధంగానే వసూలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ సి హెచ్. రామచంద్రరావు : ఇప్పుడు సిటి బస్సు రేటు పెంచినది తగ్గిస్తున్నామని మంత్రిగారు చెప్పినారు. అది యెప్పుడు తగ్గిస్తారు?

శ్రీ కె. జానారెడ్డి : ఎమెండ్‌మెంట్స్ కొరకు ఆదేశం యివ్వడం జరిగింది. అది వెంటనే కొన్ని రోజులలో అమలుపరుస్తాము.

శ్రీ సి హెచ్. జయరాంబాబు : ఇప్పుడు మిత్రులు సిటీ బస్సు రేటు పెంచినదాన్ని గురించి చెప్పినారు. అట్లాగే గుంటూరులో యీ సిటీ బస్సు రేట్స్ పెంచడం జరిగింది. ఆ సిటీ బస్సు ఓనర్స్‌ను అడిగితే ఆర్.టి.ఏ. నుంచి రేట్స్ పెంచమని ఆర్డరు వచ్చిందని అంటున్నారు. ఇదీ నిజమా? కాదా?

శ్రీ కె. జానారెడ్డి : ఇది అంతటికీ వర్తించేటట్లుగా ముందు ఎమెండ్ చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) : అధ్యక్షా, ఈ ఆర్.టి.సి. బస్సులకు ఓవర్‌లేపింగ్ వస్తుందనే ఉద్దేశ్యంతో రాజమండ్రి, గుంటూరు, కాకినాడ పట్టణాలలో క్రొత్తగా సిటీ బస్సు సర్వీసును పెంచడానికి అవకాశం లేదన్న విషయం మీ దృష్టిలో ఉందా? ఆ బస్సు సర్వీసు పెంచడానికి వీలుగా జి.ఓ.ను తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారా?

చైర్మన్ : ఇది పర్టిక్యులర్‌గా బస్సు రేట్స్‌కు సంబంధించిన ప్రశ్న.

శ్రీ మహమ్మద్ జానీ : ఈ ప్రయివేటు సిటీ బస్సులు రేట్స్ పెంచడానికి కారణం అడిగినప్పుడు ప్రభుత్వం ఆర్డర్స్ యిచ్చినారు కాబట్టి పెంచినామని చెప్పే వారి వాదన వాస్తవమా? తెలియజేయాలి. ఈ సందర్భంగా మా పట్టణంలో దీన్ని గురించి విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. ఇది చాలా ఆందోళనకరంగా ఉంది. దీన్ని గురించి మంత్రిగారు క్లియర్ చేస్తేనే గాని వారికి సమాధానం చెప్పుకోవడానికి లేదు.

(జవాబు లేదు) :

(యింటరప్షన్) :

శ్రీ మహమ్మద్ జానీ : నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

Chairman : You will get the answer.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి : అధ్యక్షా. ప్రయివేటు బస్సు ఓనర్స్ తమ యిష్టం వచ్చినట్లు రేట్స్ పెంచుతూ రన్ చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం రేట్స్ అధికంగా పెంచకుండా వెంటనే చర్యలు తీసికుంటారా? ఆ రేట్స్ పెంచకుండా స్పెసిఫిక్ ఆర్డర్స్ యిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి : మఫిసిల్ సర్వీసుల్లో కిలోమీటరుకు 2 పైసలు చొప్పున, పట్టణ ప్రాంతాంలో కిలోమీటరుకు సుమారు 3 పైసల చొప్పున పెంచడానికి ఒక నిర్ణయం తీసుకొని ఆర్డరు యివ్వడం జరిగింది. వెంటనే సభ్యులనుంచి, ప్రజలనుంచి వచ్చిన అర్జీలను, సూచనలను బట్టి యెక్కువ రేట్లు అయితే యిబ్బంది అనేది దృష్టిలో పెట్టుకొని వెంటనే వాటిని సగానికి తగ్గిస్తూ యిన్స్ట్రక్షన్స్ జారీ చేసింది. ఆ విధంగా వెంటనే ఆర్.టి.సి.లో అమలులోకి వచ్చింది. ఆర్.టి.సి.ది ఆ విధంగా ఉంది. కాని మొదట చేసిన ఉత్తర్వు మూలంగా కొంతమంది యిచ్చిన యిన్స్ట్రక్షన్స్‌ని పాలో కాకుండా ఆ రేట్స్ పెంచుకోవడం జరిగింది. కొంతమంది మాత్రం తగ్గించడం జరిగింది. అందువల్ల యీ ప్రశ్న మా దృష్టికి రాగానే అన్ని విషయాలు తెలుసుకొని ఆ ఉత్తర్వును ఎమెండ్మెంటు చేస్తూ మొత్తం ఆర్.టి.సి.తో సమానంగా యెక్కువ రేట్లు లేనివిధంగా ఉండడానికి వీలుగా ఉత్తర్వులు చేయడానికి ఆదేశాలు యిచ్చినాము. వారం రోజులలో యిది పూర్తి అవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.... ...

Chairman : What is that point of order ?

శ్రీ యం. దామోదరరెడ్డి (కమలాపూర్) : క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీయవచ్చునా? ఆ పాయింట్ clarify చేయాలి.

Research on Mango Kernel by OTRI Anantapur.

215—

*790 Q : Sri Gangineni Venkateswara Rao (Vinukonda) : Will the Minister for Youth Services, Sports and Technical Education be pleased to state :

a) whether it is a fact that the Oil Technology Institute (OTRI) at Anantapur conducted research on the Mango Fruit Kernel and found ten percent fat :

b) whether the OTRI also estimated that Revenue worth Rupees Forty Five Crores could be earned in every mango season by extracting mango Kernel fat : and

c) if so, the steps taken by the Government to set up extraction factories in our State ?

యువజన సేవలు, క్రీడలు, సాంకేతిక విద్యాశాఖామాత్యులు
(శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు:)

ఎ) అవునండీ.

బి) అవునండి. అఖిలభారత ప్రాతిపదికపై ఈ అంచనా వేశారు. ఆంధ్ర ప్రదేశ్‌కు అంచనా వేసిన మొత్తం సుమారు రూ. 7 కోట్లు ఉంటుంది.

సి) మన రాష్ట్రంలో ఎక్కువ్ర టాక్షను ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి అయిలు టెక్నాలాజికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారు సిఫారసు చేయలేదు.

(సప్లిమెంటరీలు లేవు)

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

280--A

Problems of Rayalaseema Employees

SNQ. 1359-U : Sarvasri Y.S. Rajasekhara Reddy (Pulivendula) M.V. Mysoora Reddy, V. Rambhupal Chowdary, (Kurnool) · R Changa Reddy and J.C. Diwakar Reddy : Will the Chief Minister be pleased to state :

a) Whether it is a fact that the public and employees of Rayalaseema are agitating about their problems which are pending since a long time :

b) Whether it is also a fact that the Rayalaseema Joint Council of Action Committee has submitted a representation containing their demands :

c) If so, the action taken by the Government ?

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు :

ఎ) అవునండి.

బి) అవునండి.

సి) ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు సభా సమక్షంలో వుంచడమయింది.

శ్రీ డి. రెడ్డప్పరెడ్డి అధ్వర్యాన రాయలసీమ ఐక్య కార్యాచరణ సంఘం, 6-9-1984వ తేదిన అప్పటి ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది. విజ్ఞాపన పత్రం తెలుగులో వుంది. ఈ విజ్ఞాపనా పత్రంలో పేర్కొన్న తీర్మానాలు, వాటిని అనుసరించి, ఒక్కొక్క దానిపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఈ క్రింద తెలియజేయడమయింది.

1వ తీర్మానం :

రాయలసీమ ప్రాంతానికి నీటికోటాను నిర్దిష్టపరచాలి. తుంగభద్రా డాం నుండి 150 టి.ఎం.సిల నీటిని, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కేటాయించవలసి వుంది. శ్రీశైలం, లింకుకాలువ నుండి వచ్చే కృష్ణానది నీరు, మిట్టకొండయు డీవ కట్ వద్దవున్న హెడ్ రెగ్యులేటరు నీటి నిలుపు పరిమాణాన్ని పెంచి రాయలసీమ ప్రాంతానికి 35వేల హ్యాకెక్కుల మేరకు మళ్లించేందుకు వీలుగా తెలుగు గంగ కుడికాలువను తిరిగి రూపొందించాలి.

తీసుకొన్న చర్య :

కృష్ణానదీ జల వివాదాల ట్రిబ్యూనలు ఇచ్చిన తీర్పు ప్రకారం, ఏదైనా జల సంవత్సరంలో, తుంగభద్రా రిజర్వాయరు ద్వారా సుమారు 230 టి.ఎం.సి.ల నీటిని క్రమబద్ధికరించాల్సి వుంది. ఈ నీటిలో, ఆంధ్రప్రదేశ్ వాటా 78.51 టి.ఎం.సిలు. మిగిలిన, 151.49 టి.ఎం.సి.ల నీరు కర్నాటకకు చెందుతుంది. పోగా మిగతా నీరు నది దిగువన, ఆంధ్రప్రదేశ్ వైపు ప్రవహిస్తుంది. ఈ నీటిని, దిగువ ప్రవాహపు సేద్యపునీటి పారుదల వాటాక్రింద వినియోగించుకొనవచ్చును. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, తుంగభద్రా సబ్ బేసిన్‌లోని నీటిని వినియోగించుకొనడంపై కూడా కృష్ణానదీ జలవివాదాల ట్రిబ్యునలు నిర్బంధాలు విధించింది. ఈ నిర్బంధాల ప్రకారం, తుంగభద్రా సబ్ బేసిన్‌లో, ఆంధ్రప్రదేశ్‌కు చేసిన మొత్తం కేటాయింపులు, 126.26 టి.ఎం.సిలు (తుంగభద్రా రిజర్వాయరు నుండి పొందే 78.51 టి.ఎం.సిలు కూడా ఇందులో చేరి వున్నాయి) కాగా, ఏదేని జల సంవత్సరంలో 127.5 టి.ఎం.సిల గరిష్ఠ పరిమాణం మేరకు నీటిని పొందవచ్చును. తుంగభద్రా డాం రిజర్వాయరు నుండి పొందే నీటితోసహా సాధ్యమైనంత ఎక్కువగా కృష్ణాజలాలను పొందడానికి వీలుగా కర్నాటక ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ, ప్రభుత్వం కృషిచేస్తోంది. కె.సి. కాలువలోని 10 టి.ఎం.సిల నీటిని, ఎగువ కాలువ గుండా పెన్నార్ అహోబిలం రిజర్వాయరు ఆనకట్టలోకి, దానికి సమాంతరంగా వున్న ఎగువ కాలువ, మొదలగు వాటిలోకి పంపడానికి ప్రభుత్వం కృషి సలుపుతున్నది. మిగులు నీరు లభించే కాలాల్లో, శ్రీశైలం రిజర్వాయరు నుండి మద్రాసు నగరానికి నీటిసరఫరాతోబాటు తెలుగుగంగ ప్రాజెక్టుకు కుడికాలువకు అవసరమైన నీటి సరఫరా చేయాలని ప్రతిపాదించడమయింది. అన్ని అంశాలను పరిశీలించిన తరువాత, రెగ్యులేటరు, కాలువల రూపకల్పన చేయడం జరిగింది. ప్రస్తుతం సమకూర్చిన నీటి పరిమాణం సేద్యపు నీటి పారుదల, మద్రాసు నగరానికి నీటిసరఫరా అవసరాలను తీర్చేవిధంగా వుంది. అయినప్పటికి, శ్రీశైలం కుడికాలువ క్రింద, ఇకముందు ఏర్పడే అవసరాలను దృష్టిలో వుంచుకొని, సాధ్యమైనంతమేరకు, ప్రధాన కాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటరు నీటిపరిమాణం పెంచడం జరిగింది.

2వ తీర్మానం :

రాయలసీమ నీటి అవసరాలను తీర్చేటంతవరకు, రాయలసీమలో ప్రారంభించిన నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి అయ్యేటంత వరకు కృష్ణానదిపై నీటి పారుదల ప్రాజెక్టులను వేటిని గాని చేపట్టరాదు.

తీసుకొన్న చర్య :

కృష్ణానదిపై ఇదివరకే చేపట్టిన ప్రాజెక్టులు అయిన తెలుగు గంగ ప్రాజెక్టు, శ్రీశైలం కుడికాలువ, శ్రీశైలం ఎడమకాలువ, జూరాల ప్రాజెక్టుల పనులు కొనసాగుతున్నాయి. నీరు, నిధుల లభ్యతనుబట్టి, ఇకముందు క్రొత్తగా ప్రాజెక్టులను చేపట్టే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

3వ తీర్మానం :

శ్రీశైలం కుడి కాలువను, కడపలోని తెలుగుగంగ కాలువలో కలపాలి. ఈ రెండు కాలువల పనుల కోసం కడపలో చీఫ్ ఇంజనీరు కార్యాలయం వుండాలి. చీఫ్ ఇంజనీరు కార్యాలయం. కడప నుండి మద్రాసు నగరానికి నీటిని సరఫరా చేసే నిర్మాణపు పనిని పర్యవేక్షిస్తున్నది. ఈ కార్యాలయాన్ని శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం వున్న చీఫ్ ఇంజనీరు శ్రీ పి. రామకృష్ణయ్యను బదిలీచేసి, ఈ స్థానంలో, రాయలసీమకు చెందిన ఇంజనీరును నియమించాలి.

తీసుకున్న చర్య :

శ్రీశైలం కుడి కాలువ పనిపై అజమాయిషీ వహించే చీఫ్ ఇంజనీరుకు, తెలుగుగంగ ప్రాజెక్టుకు అజమాయిషీ వహించే చీఫ్ ఇంజనీరుకు పనుల కేటాయింపులు, పరిపాలన సౌలభ్యం, ప్రతి ఇంజనీరుకున్న పని భారం ఆధారంగా జరుగుతుంది. పెన్నార్ దక్షిణం వైపు పనుల కోసం తెలుగుగంగ ప్రాజెక్టు ప్రత్యేక విధి నిర్వహణాధికారి కార్యాలయాన్ని శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేయడం ద్వారా మద్రాసు నగరానికి నీటి సరఫరా పథకంకోసం శ్రీ కాళహస్తిలో చీఫ్ ఇంజనీరు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే కోర్కెను ఇదివరకే తీర్చడం జరిగింది. తెలుగు గంగ ప్రాజెక్టు ప్రత్యేక విధి నిర్వహణాధికారి రామకృష్ణయ్య, ఇప్పుడు శ్రీకాళహస్తిలో పనిచేస్తున్నారు. అతనిని ఇటీవల కడపలో చీఫ్ ఇంజనీరు పోస్టులో అడిషనల్ ఛార్జిగా మాత్రమే వుంచడం జరిగింది.

45 నెం. తీర్మానం :

రాయలసీమలో చేపట్టనున్న ప్రాజెక్టుకు సంబంధించి, వాటిపనులను వెంటనే చేపట్టేందుకుగాను అవసరమయిన నిధులను విడుదల చేయాలి.

తీసుకున్న చర్య :

రాయలసీమలో ఏర్పాటుచేయదలచిన పనులకుగాను అవసరమైన నిధులను కేటాయించేందుకు కృషి చేయడం జరుగుతుంది.

6వ నెం. తీర్మానం :

ఆరు సూత్రాలు పథకాన్ని రద్దు చేయాలన్న భావనకు ప్రాముఖ్యం ఏమి ఇవ్వకుండా, ఈ పథకం అమలులో ఉత్పన్నమయిన వ్యాజ్యాలను సరిదిద్దడానికి కమిటీలను ఏర్పాటు చేయడంతో అమూల్యమైన సమయాన్ని వృధాచేయడంకన్నా రాయలసీమేతరులను, వారివారి జోన్లకు తరలించవలసినదిగా ప్రభుత్వం శాఖాధిపతులకు వెంటనే ఆదేశాలు జారీచేయాలి.

తీసుకున్న చర్య :

ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి, ఆరు సూత్రాల పథకాన్ని అమలు పరచడంలో అనేక లోపాలు జరిగాయని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చినందు వల్ల వాటిని పరిశీలించి తన్నివారణకు తగు సిఫారసులు చేయడానికి ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన శాసనసభలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష కమిటీ నొకదానిని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సిఫారసుల ఆధారంగా ఆఫీసర్ల కమిటీ నొకదానిని ఏర్పాటు చేయడం జరిగింది. ముగ్గురు సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారులు అంటే సర్వశ్రీ కె. జయభారత రెడ్డి, సి. ఆర్. కమలనాథన్, కె. ఉమాపతిగార్లతో ఈ కమిటీ ఏర్పడింది. ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయడంలో ఏమయినా పొరపాటు జరిగిఉంటే వాటిని పరిశీలించేందుకు ఈ కమిటీ ఏర్పడింది. అంతేకాకుండా ప్రభుత్వ పదవీ విరమణ చేసిన ఐ.ఏ.ఎస్. ఆఫీసరు శ్రీ వి. సుందరేశన్‌గారితో ఏకసభ్య సంఘాన్ని కూడా నియమించింది. ఆఫీసర్ల కమిటీ నివేదికను ఏకసభ్య సంఘానికి పంపగా ఆ సంఘం, దానిమీద తన అభిప్రాయాలను వ్యక్తం చేసింది.

రాయలసీమేతరులను, వారి వారి జోన్లకు పంపివేయవలసినదిగా కోరుతూ రాయలసీమ ఉద్యోగుల సంఘం, ఏకసభ్య సంఘానికి వినతి పత్రం సమర్పించింది. దానిమీద ఏకసభ్య సంఘం తన అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ, రాష్ట్రపతి ఉత్తరువు అమలు కావడానికిముందు, ఆంధ్రప్రాంతంలోని (రాయలసీమతోసహా) నివాసానికి సంబంధించి సర్వీసు నిబంధనల్లో ఎలాంటి అర్హతలు నిర్ణయించలేదని పేర్కొనింది. చారిత్రిక కారణాల దృష్ట్యా, తెలంగాణా ప్రాంతానికి కొన్ని రక్షణలు మంజూరు చేయటం జరిగింది. ఇవి ఆరు సూత్రాల పథకం, రాష్ట్రపతి ఉత్తరువు ప్రారంభం అయ్యేదాకా అమలులో వున్నవి. కాని రాయలసీమ విషయానికి వస్తే ప్రభుత్వ ఉద్యోగాల నియమకాలకు సంబంధించి అలాంటి ప్రత్యేక నిబంధనలు

ఏవీ లేవు. ఏ స్థానిక కేడరుకయినా ఒక ప్రభుత్వోద్యోగిని కేటాయించడానికి, అతని నివాసాన్ని' ఒక ప్రధాన అర్హతగా రాష్ట్రపతి ఉత్తరువుతో నిర్ణయంలేదు. రాష్ట్రపతి ఉత్తరువు ప్రకారం, 18-10-1975 నాటికి సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులనందరిని వారి సొంత నివాసప్రాంతాలతో నిమిత్తం లేకుండా, ఒకేమాదిరిగా పరిగణించడం జరిగింది. అంతేకాకుండా, రాష్ట్రపతి ఉత్తరువులలో పేర్కొన్న కారణాల ఆధారంగా వారిని వారి వారి స్థానిక కేడర్లకు, కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రపతి ఉత్తరువు జారీకావడానికి ముందు, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో, రాయలసీమకి చెందినవారే ఎక్కువగా ప్రభుత్వ సర్వీసులో వుండటానికి అవకాశం ఉంది. 4వ జోను వెలుపల ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగాల కంటే వారు ఎక్కువగా ఉండవచ్చు. మరోవిధంగా చెప్పాలంటే స్థానిక కేడర్లను వ్యవస్థీకరించేటప్పుడు రాయలసీమకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, ఆ ప్రాంతంలోని పదవులకంటె తక్కువ సంఖ్యలో ఉండవచ్చు. అందువల్ల అట్టివారిని 'బయటివారుగా' వ్యవహరించడం పొరపాటని ఏకసభ్య సంఘం పేర్కొంది. అంతేకాకుండా వారిని రాయలసీమ ప్రాంతానికి కేటాయించడం వల్ల, రాష్ట్రపతి ఉత్తరువును ఉల్లంఘించినట్టయిందని చెప్పడం కూడా సరికాదని, అట్టి 'బయటివారిని' వారి జోన్లకు తిరిగి పంపే ప్రసక్తే లేదని........ఆ సంఘం అభిప్రాయపడింది. ఆఫీసర్ల కమిటీచేసిన సిఫారస్సులను ఏకసభ్య సంఘం అభిప్రాయాలతోపాటు తిరిగి ఏర్పాటు చేసిన అఖిలపక్ష సంఘం ముందు ఉంచగా ఈ క్రింది 3 ముఖ్య అంశాలను తదుపరి పరిశీలనకు ఆ సంఘం అంగీకరించింది :—

1) రాష్ట్రపతి ఉత్తరువుల క్రింద జరిగిన కేటాయింపులను తిరిగి ప్రారంభించడం.

2) అంతర్ స్థానిక కేడరు బదిలీ విధానాన్ని సరళీకరించడం.

3) ప్రాంతీయ ప్రాతిపదికపైన సచివాలయం ఇతర రాష్ట్రస్థాయి కార్యాలయాలకు నియామకాలు చేయడం.

ఈ అంశాలను సర్వీసు సంఘాలతో చర్చించడం జరిగింది. తదుపరి చర్యలను తీసుకోవటం జరుగుతున్నది.

6వ తీర్మానం :—

వరదలు, ఉప్పెనలు సంభవించినప్పుడు కోస్తా జిల్లాలలోని ప్రజలకు సహాయాన్ని అందించి, ప్రభుత్వం ఆదుకుంటున్న విధంగానే కరువు, అనావృష్టి పరిస్థితులకు గురి అయినపుడు రాయలసీమ ప్రాంతపు ప్రజలకు కూడా ఇటువంటి సహాయాన్ని అందించాలి.

తీసుకొన్న చర్య :—

తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టపడిన రైతులను నష్ట పరిహారం చెల్లించేవిధంగా తీవ్ర అనావృష్టివల్ల నష్టపడిన రైతులకు నష్టపరిహారం చెల్లించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వంవద్ద లేదు. అయితే, అనావృష్టి పీడిత ప్రాంతాల లోని రైతులను, వ్యవసాయ కూలీలను, చేతిపనివారలను, బలహీన వర్గాల వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలను తీసుకొంటున్నది. కలెక్టర్ల నుండి నివేదికలు అందిన వెంటనే, ప్రభుత్వం ఆయా ప్రాంతాలను అనావృష్టి పీడిత ప్రాంతాలుగా ప్రకటించి, భూమిశిస్తు, రుణాలు సెస్సులు, మురుగు పారుదల సెస్సు, ప్రత్యేక భూమిపన్ను, వాటిపైన బకాయిల వసూలును నిలిపివేయడం లేదా వాయిదా వేయడానికి ఉత్తరువు చేస్తుంది. భూమి శిస్తు మాఫీని కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుంది. అనావృష్టి పీడిత ప్రాంతలలోని భూమిలేని పేదలు మొదలైన వారికి అర్థ నోపాయాన్ని, జీవనోపాయాన్ని కల్పించడానికి వీలుగా, రాష్ట్ర ప్రభుత్వం స్వం తంగాను, కేంద్ర ప్రభుత్వ సహాయంతోను, నేరుగా లేదా ఆర్థిక సంస్థలద్వారా ఆర్థిక మద్దతు పథకాలకు, వ్యవసాయక తదనుబంధ కార్యకలాపాలకు, కుటీర గ్రామీణ పరిశ్రమలకు నూతనకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. అంతేకాక వ్యవసాయ రుణాలు, ఇతర స్వల్పకాలిక రుణాల గడువును తిరిగి నిర్ణయించడంద్వారా ఆ ప్రాంతాల్లోని సన్నకారు, పేద రైతులకు తోడ్పడుతుంది. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు రెండింటిలోను నీటి ఎద్దడికి గురియైన ప్రజలకు ఎటువంటి అంత రాయం లేకుండా తగినంత మంచినీరు సరఫరా అయ్యేటట్లు చూడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. పశువులను అయినకాడికి అమ్మడాన్ని నివా రించడానికి, సబ్సిడీ ధరలకు పశుగ్రాసాన్ని కూడా సమకూరుస్తున్నది. ఖరీఫ్ కాలంలో ఉత్పత్తిలో ఏర్పడిన లోటును భర్తీచేయడానికి వీలుగా, రబీ కాలంలో అదనపు ప్రాంతాలను సాగుచేయడానికి వ్యవసాయ ఆగంతుక ఉత్పత్తి ప్రణాళికను రూపొందించింది. దీనికి తోడు సబ్సిడీ ప్రాతిపదికపై విత్తనాల కొనుగోలు, పంపిణీ, ఉమ్మడి సస్యరక్షణ చర్యలు అవసరవస్తువులు కొనుగోలు చేయడానికి రైతులకు సల్పకాలిక రుణాలు సమకూర్చడంవంటి చర్యలు కూడ చేపట్టింది.

ప్రజారోగ్యం కోసం తగు సౌకర్యాలు కల్పించడంతోపాటు, అనావృష్టి పరి స్థితులు ఏర్పడినప్పుడు అంటువ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.

7వ తీర్మానం :

. రాయలసీమలోని తుంగభద్ర ఎగువ కాలువ ప్రధానంగా మూడు జిల్లాలలో అంటే అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలే కాకుండా మరికొన్ని జిల్లాలలో

కూడా ప్రవహిస్తుంది. ఈ కాలువను వెడల్పుచేశారు. కాగా, కర్నాటక ప్రాంతం నుండి రాయలసీమకు వచ్చే కాలువను వెడల్పు చేయలేదు. ఈ కాలువ గట్లను కూడా సక్రమంగా పరిరక్షించలేదు. ఆ ఫలితంగా రాయలసీమ ప్రాంతానికి రావలసిన పూర్తి వాటా అంటే 32.5 టిఎంసిల నీరు ఆ ప్రాంతానికి పూర్తిగా అందటంలేదు. కాబట్టి, ప్రతి సంవత్సరం ఈ నీటికొరతవల్ల పంటలు దెబ్బతింటున్నాయి, నష్టం వాటిల్లుతున్నది. కాబట్టి. ఈ కాలువను వెడల్పుచేసి, గట్లను పరిరక్షించవలసిందిగా కోరడమయింది.

తీసుకున్న చర్య :

ఎగువ కాలువలోని 105 కి.మీ.ల పెక్షరీచ్ కర్నాటక రాష్ట్రంలోవుంది. ఎగువ కాలువలోని మిగిలిన భాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుంది. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ 2వ దశ క్రింద ఆంధ్రప్రదేశ్ కర్నాటకలలో ఎగువ కాలువను వెడల్పుచేసి, రైసింగు చేశారు. కేటాయించిన 32 5 టి ఎం.సి.ల నీటిని తీసుకోవడం జరుగుతున్నది. పూర్తిగా స్థిరీకరించిన ఆయకట్టు ఇంకా అభివృద్ధి చెందనందున, ఎగువ కాలువలోని నీటిని తీసుకోవడంపై ఇంతవరకు ఎట్టి పిర్యాదు అందలేదు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : అధ్యక్షా, Point of order, మేము అడిగిన ప్రశ్నవేరు. వారు సమాధానం యిచ్చిందివేరు. మేము బి. ప్రశ్నకు రాయలసీమ జాయింట్ యాక్షన్ కమిటీ ఒక తీర్మానాన్ని ముఖ్యమంత్రిగారికి ఆగస్టు నెలలో అందిచేసిందా అని అడిగినాము. కాని యిది యే తీర్మానమో నాకు తెలియదు కాని 6-9-1984న యిచ్చిన తీర్మానాల మీద ముఖ్యమంత్రిగారు ఒక వివరణ యిచ్చినారు. ఎందుచేతనంటే యీ జాయింట్ యాక్షన్ కమిటీ యిచ్చిన తీర్మానాలలో మన రాష్ట్రంలో లభించే నదీ జలాల్లో మొత్తం 2,746 టి.ఎం.సి.లలో కోస్తా ఆంధ్రా ప్రాంతం, తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతం వాడుకుంటున్న నీటిని పునర్విభజన చేయాలని కోరడం జరిగింది. మన రాష్ట్రానికి 75 పర్సంటు డిపెండబుల్ ఎస్యూర్డ్ వాటర్ అంటే 2,746 టి.ఎం.సి.లు లభిస్తున్నది. కృష్ణానదిలో 811 టి.ఎం.సి.లు గోదావరి నదిలో 1496 టి.ఎం.సి.లు తర్వాత 10 యింటర్ స్టేట్ రివర్స్‌లో 199 టి.ఎం.సి.లు రాష్ట్రంలోనే ఉండే నదులలో 241 టి.ఎం.సి.లు దాదాపు 2,746 టి.ఎం.సి.లు ఉంది. అందులో కోస్టల్ ఆంధ్రలో 1564 టి.ఎం.సి.లు వాడుకుంటున్నారు. తర్వాత ఎల్జిబిల్టి సాగుదలబట్టి 870 టి.ఎం.సి.లు అంటే 694 టి.ఎం సి.లు యెక్కువ వాడుకుంటున్నారు. తెలంగాణా ప్రాంతంలో 925-టి.ఎం.సి.లు యీ ఎస్యూర్డ్ వాటర్‌లో వాడుకుంటున్నారు. వారికి రావలసిన 1153 టి.ఎం.సి.లు అంటే యిన్నూట యిరువది ఎనిమిది టి.ఎం.సి.లు యెక్కువగా

రావలసిఉంది. అట్లాగే రాయలసీమ యిప్పుడు యిన్నూట ఏబది ఏడు టి.ఎం.సి.లు ఎస్యూర్డ్ వాటర్ వాడుకుంటున్నారు. వారికి రావలసింది 723 టి.ఎం.సి.లు ఉంది. యింకా నన్నూట అరువది ఆరు టి.ఎం.సి.లు ఎస్యూర్డ్ వాటర్ రావలసి ఉంది. సాగుదల యేరియాను పంచితే ఆ సాగుదల యేరియానుబట్టి నీటి పంపిణీ జరగాలని కోరుతూ ఒక డిమాండు అడిగితే దానికి వివరణలేదు. ఈ సాగుదల యేరియానుబట్టి నీటి పంపిణీ జరగాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆగస్టు నెలలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి మైసూరారెడ్డి, ఆర్. వెంకట్రామయ్యగారు, సి.హెచ్ చంద్ర శేఖర్‌రెడ్డిగారు చాంబర్‌లో కలిసి ఒక మెమొరాండంను సబ్‌మిట్ చేయడం జరిగింది. ఆ మెమోరాండంలో సబ్‌మిట్ చేసిన తీర్మానాలు వేరు. ఇక్కడ వచ్చిన సమాధానాలు వేరుగా ఉన్నాయని మనవిచేస్తున్నాను.

Chairman : This is the Question Hour. You cannot raise any point of order in the Question Hour. You can ask for any clarification.

Sri C. Ananda Rao ; Sir. Rule 51 (7) reads as follows ;

"(7) In other respects, the procedure for short notice questions shall be the same as for questions for oral answer, with such modifications as the Speaker may consider necessary or convenient.'

Then, we have to see the relevant rule, i.e. 43, which deals with deals with the conditions of admissibility of questions. Rule 43 (xvi) reads as follows :

"(xvi) It shall not raise matters under the control of bodies or persons not primarily responsible to the State Government. :"

Under this sub rule, any supplementary cannot be asked within the ambit of the main question. The supplementary question raised relates to the matter with regard to some body who is not under the control of the State Government. So, the supplementary cannot be asked. I have also many more qnestions to be asked if allowed. If that supplementary is allowed, I may be given opportunity to raise supplementaries over the injustice that is going to be done to Telangana.

(Interruptions)

Chairman : I am here to answer. I request all the Members to resume their seats.

శ్రీ ఎం. బాగారెడ్డి : ఎన్నో సంవత్సరాలనుండి ఈ శాసన సభలో ఒక వెల్ సెటెల్డ్ ప్రిన్సిపుల్, ఒక ట్రెడిషన్ ఉన్నది. ఆ ట్రెడిషను ప్రకారం క్వశ్చన్

అవరులో పాయింట్ ఆప్ ఆర్డరు రెయిజు చేయకూడదు అని. ఇప్పుడు ఆనరబుల్ స్పీకరుగారు పాయింట్ ఆప్ ఆర్డరు ఏక్సెప్ట్ చేశారు. దీనిమీద టైము వేస్టు చేయకుండా రూలింగు ఇచ్చి తొందరగా చేయమని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటరామ జోగయ్య (నరసాపూర్) : క్వశ్చన్ అవరులో మనం అనవసరంగా లేనిపోనివన్ని తీసుకునివచ్చి క్వశ్చన్ అవరుని పెంచేసి మిగతా వాటికి టైమ్ లేకుండా చేసుకునే కన్న దీనిని లిమిట్ చేయవలసిన అవసరం ఉన్నది. మనం పెట్టుకున్న రూల్సు మనం ఫాలో అవ్వాలి. పెద్దపెద్ద పోలసీ మేటర్సు క్వశ్చను రూపముగా వేయకూడదు. ఒక్కొక్క సప్లిమెంటరీ వేయడానికి ఒక్క గంట తీసుకుంటే దానికి జవాబు చెప్పడం కష్టమవుతుంది.

Chairman : At the time of admission, we have to examine these things. The question has been admitted as the Short Notice question. After admission, it has to be discussed in the House. Once it was admitted and came for discussion, we have to carry on the discussion. So, do not raise any clarifications or point of orders on this in the Question Hour.

(Interruptions)

Dr. Y S. Rajasekhara Reddy : Sir, let me inform you.

(Interruptions)

Chairman : I have admitted. Why you are shouting, I am not understanding.? For every thing, you are shouting. There are some principles.

(Interruptions)

Let the Hon'ble Chief Minister speak,

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు): అధ్యక్షా. గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు ఇది కేవలము ఐదు నిమిషాలు పది నిమిషాలలో ముగిసేది కాదు నా సమాధానం. ఈనాడు ఎంతో మంది గౌరవనీయ సభ్యులు మన విధాన సభ సభ్యులు ఎన్నో వ్యవస్థలు, ఎంతో మంది వ్యక్తులు, ఎంతోమంది రాజకీయ వేత్తలు ఎంతో మంది ప్రజలు, తరువాత నేను స్వయంగా చూచిన విషయాలు, నేను అవగాహన చేసుకున్న విధానాలు ప్రభుత్వ పరంగా చేస్తున్నటువంటి కార్యక్రమాలు అన్నీ చెప్ప వలసిన అవసరం ఈ సందర్భంలో 'ఉంది కాబట్టి నేను నాకు వలసినంత కాలము తీసుకుంటాను. ఎవరూ నన్ను ఇంటరప్టు చేయకుండా అనుమతించాలని దీనికి నేను ముఖ్యంగా మిమ్ములను దయచేసి ఇది అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం ఒక ప్రాంతానికి ఒక కులానికి ఒక మతానికి సంబంధించిన వ్యవస్థ కాకుండా పూర్తిగా సంపూర్తిగా మన ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి, సర్వజన సంక్షేమానికి పాటుపడే వ్యవస్థగా రూపొందించబడింది అని మీకు నేను సవినయంగా ప్రప్రథమంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పటినుంచి తీసుకున్న కార్యక్రమాలు చేస్తున్నటువంటి కార్యక్రమాలు అవలంబిస్తున్నటువంటి విధానాలు అందరు ప్రజలకు అన్ని ప్రాంతాలకు ముఖ్యంగా వెనుకబడి ఏ ప్రాంతాలయితే ఉన్నాయో, ఏ ప్రాంతాలైతే సామాజిక పరమైనటువంటి సంక్షేమం అందకుండా ఈనాడు వెనుకబడి ఉన్నాయో, మాకు అభివృద్ధి జరగడంలేదు స్వాతంత్రం మాకు సరి అయినటువంటి నిర్వచనాన్ని ఇవ్వలేదు ఈ 35 సంవత్సరాలనుంచి కూడా మాకు తగినటువంటి కార్యక్రమాలు అందించబడడంలేదు అని ఏ ప్రజలైతే అసంతృప్తితో ఉన్నారో, ఎవరైతే కుంగిపోతున్నారో వారికి అందరికి సరిఅయినటువంటి అభివృద్ధి జరపాలి అన్నదే మా ప్రభుత్వం యొక్క ఆదర్శం, ధ్యేయం అని తమకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ విధానాన్ని అనుసరిస్తున్నాను. ముఖ్యంగా ఈ విషయంలో చూస్తే ఈనాడు ఏ ప్రాంతానికి అని కాకుండా వెనుకబడినటువంటి ప్రాంతాలు వారు తీసుకున్నట్లయితే-ఇదివరకు మన రాయలసీమకు ఏడున్నర శాతము ప్లానింగులో అభివృద్ధి పథకాలకు కేటాయింప బడితే ఈ రోజున 22.46 శాతము వారికి కేటాయించబడ్డాయని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఇకపోతే సర్వీసెస్ విషయంలో ప్రెసిడెన్షియల్ ఆర్డరు 18 అక్టోబరు 1975 వ సంవత్సరంలో వచ్చింది అన్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఈ సందర్భంలో ముఖ్యంగా ఇప్పటికి ఉన్నటువంటి అవకతవకలు సరిచేయడానికి ఆ ప్రెసిడెన్షియల్ ఆర్డరు అనుసరించి ఇప్పటికిప్పటికి ఒక ఆచరణ ప్రారంభం అయింది. అందులో 92 వేలమంది ఉద్యోగస్తులకు ఎలాట్‌మెంటులు జరపవలసి వచ్చినప్పుడు 63 వేల మందికి ఎలాట్‌మెంటు చేయడం జరిగింది. మిగిలిన వారికి ఏదైనా అసంతృప్తి ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ద్వారా వారికి ఉన్నటువంటి సమస్యలు సంక్షిప్తముగా పరిష్కరించుకోవచ్చు ననేటువంటి అవకాశము కూడా వారికి కలిగించబడింది అని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

10-00 A.M. డా. ఎం. వి. మైసూరారెడ్డి : ముఖ్యమంత్రిగారి వద్దనుండి నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

చైర్మన్ : మైసూరారెడ్డిగారూ. కూర్చోండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : నా ప్రశ్నకు స్పెసిఫిక్ జవాబు ముఖ్యమంత్రిగారిని యివ్వమనండి. నేను అపుడు కూర్చుంటాను.

(చాలామంది సభ్యులు లేచారు. ముఖ్యమంత్రిగారిని సరైన సమాధానం యివ్వమని లేచి అడిగారు.

శ్రీ ఎన్. టి. రామారావు : ఈ ఉద్యోగస్తుల సమస్యను పరిష్కారం చేయడానికి ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని జైభారతరెడ్డి, ఉమాపతిరావు మొదలైన వారితో వేసి వారిని రిపోర్టు అడగడం జరిగింది. వారు రిపోర్టు యిచ్చారు. దానిమీద అందులో ఏవి ఆచరణయోగ్యమైన అంశాలు అనేవి పరిశీలించడానికిగాను సుందరేశన్ అనే ఆయనను వన్‌మేన్ కమిటీగా వేయడం జరిగింది. వారి రిపోర్టు ప్రకారంగా 18-10-1975 న ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు ముందు ఉన్న పేనల్‌ను పరిశీలించవలసిన అవసరంలేదు అన్నారు. ఇక ముందు మాత్రం ఏమైనా లోపాలు జరిగితే పరిశీలన చేయవచ్చును అన్నారు. సుమారు దీనిమీద 554 రిప్రజెంటేషన్స్ రాగా అందులో 160 కేసులు డిస్పోజ్ చేసారు. ప్రభుత్వ పరిశీలనలో 8 కేసులు ఉన్నాయి. మిగిలిన కేసుల విషయంలో వన్‌మేన్ కమిటీవారి రిపోర్టు అందిన తరువాత ఉద్యోగస్థులకు న్యాయం చేయడం జరుగుతుందని మనవిచెస్తున్నాను. దీనిమీద అఖిలపక్ష కమిటీని కూడా వేసారు. ప్రభుత్వం అంటేనూ, ప్రజా ప్రతినిధులు అంటేను, నాకు గౌరవం ఉంది. ఏవో అన్యాయాన్ని సహించాలని కాని, అవకతవకలు చేయాలని కాని ప్రభుత్వ ఉద్దేశ్యంకాదు. రెండు వందల తొంబై నాలుగు మంది శాసనసభ్యులలోనుండి అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వారు యీ విషయాన్ని సమగ్రంగా చర్చించి ఒక వైట్ పేపరు యిచ్చారు. ఒక మెమోరాండం కూడా యిచ్చారు. వారు సమీక్షించి సరైన అవగాహనకు రాగలరని ఆశిస్తున్నాను. తరువాత వ్యవసాయానికి సంబంధించిన యిరిగేషన్ ప్రోజెక్టుల విషయంలో ఈ తెలుగుదేశం ప్రభుత్వం యిపుడు తెలుగుగంగ ప్రోజెక్టుకు రు. 480 కోట్లు ఖర్చుతో యింతవరకూ 80 కోట్ల రూపాయలవరకూ ఖర్చు చేసాము. ఈ స వత్సరం బడ్జటులో 75 కోట్ల రూపాయలు యీ తెలుగుగంగ ప్రోజెక్టు కొరకు కేటాయించడం జరిగింది. అందులో రైట్ బ్యాంకు కెనాల్‌కు 390 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ధర్మవరం హైలెవల్ కెనాల్‌కు యీ సంవత్సరం 6 కోట్ల రూపాయలు కేటాయించాము. అదే విధంగా యిపుడు 10 టి.ఎం.సి. కె.సి. కెనాల్ తుంగభద్ర కెనాల్స్ మీద పనులకు గాను చర్యలు తీసుకోవాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మిడ్ పెన్నార్ నుంచి మైలవరం ప్రోజెక్టుకు 4 టి.ఎం.సి. ని అనంతపురం జిల్లాకు యివ్వాలనేదే యీ ప్రభుత్వ విధానంగా ఉందని స్పష్టం చేస్తున్నాను. తరువాత యీ రైట్ కెనాల్ కేవలం ఇదివరకు ఉన్న చోట కాకుండా మైలవరం రిజర్వాయర్‌ద్వారా ఒక లక్ష ఎకరాలకు సరిపోయే నీరు వదలడంద్వారా కడప జిల్లా సస్యశ్యామలం అవుతుంది. ఈ విషయంలో

కర్నాటక ప్రభుత్వంతో నెగోషియేషన్స్ జరుపుతున్నాము. అదనంగా తుంగభద్ర కెనాల్‌నుంచి పోయే నీరును అనంతపురం జిల్లాలో ఉపయోగించుకోవాలని కర్నాటక ప్రభుత్వంతో సంప్రదించాలని చూస్తున్నాము. ఇకపోతే పరిశ్రమల స్థాపన విషయంలో ఎక్కడైతే ఇరిగేషన్ అవకాశాలు ఉంటవో ఆ ప్రాంతాలను పారిశ్రామికవంతం చేయాలని వాటికి పథకాలు వేయాలని యీ తెలుగుదేశం ప్రభుత్వం యోచిస్తున్నది. ఇపుడు తెలుగుదేశం ప్రభుత్వం మునుగూరు థర్మల్ విద్యుత్ కేంద్రము 200 కోట్ల రూపాయల ఖర్చుతో 250 మె. వా. విద్యుచ్ఛక్తి తీయడానికి నిర్ణయం తీసుకున్న విషయం అందరికి తెలుసు. దీనివల్ల ఎక్కువగా రాయలసీమ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. ఇపుడు గౌరవనీయులైన సభ్యు లందరూ కూడా ఒకే ప్రాంతానికి చెందినవారుకాదు. ఏ పరిశ్రమలు వారి జిల్లాలలో ఏర్పాటు చేయాలి, ఏ పరిశ్రమ ఆ ప్రాంతానికి అనుగుణంగా ఉంటుంది, అక్కడ ఏ ముడిపదార్థము ఎక్కువగా లభ్యం అవుతుంది వీటన్నింటినీ అంచనా వేసుకొని ప్రభుత్వం యీ సంక్షేమ కార్యక్రమం ప్రజలకోసం వేసుకొంటున్నది. ఈనాడు బాగా వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్న అనంతపురం, ఆదిలాబాదు, శ్రీకాకుళం జిల్లాలలో ఎక్కువగా పరిశ్రమలు స్థాపించాలని యిక్కడ చాలామంది గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. కాబట్టి యీ మూడు జిల్లాలను ఏవిధంగా అభివృద్ధిలోకి తీసుకురావాలి. ఏ సంక్షేమ కార్యక్రమాలు జరపాలి, ఏ పరిశ్రమలు స్థాపించాలి అనేది పరిశీలన చేస్తున్నాము. రాయలసీమలోని తిరుపతిలో, తెలంగాణాలోని వరంగల్‌లోనూ, కోస్తా జిల్లాలకు విజయవాడలోనూ ఎలక్ట్రిసిటీకి సంబంధించిన కార్పొరేషన్స్ ఏర్పాటు చేస్తున్నాము.

1500 టన్నుల ప్లాంట్ రాయలచెరువులో రు. 65 కోట్ల వ్యయముతో నిర్మాణం చేయడానికి ఆలోచన జరిగిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అంతేగాకుండా ఈనాడు హిందూపూర్‌లో మోపెడ్ మేన్యుఫాక్చరింగ్ యూనిట్ రు. 30 కోట్లతో నిర్మించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇంటిగ్రేటెడ్ సిల్క్ యూనిట్ ప్రత్యేకంగా ఒక 500 టన్నుల కెపాసిటీది 2500 స్పిండిల్ కెపాసిటీది రు. 8 కోట్ల వ్యయముతో అనంతపురం జిల్లాలో స్థాపించడం జరుగుతుందని వ్యక్తం చేస్తున్నాను. ఈ సందర్భములో రా సిల్క్‌కు సంబంధించినంతవరకు ఎక్కడైతే సరయిన నీరు అవసరం లేదో, తక్కువ నీరు వినియోగం ఉన్న చోట ఎక్కువ పారిశ్రామిక అభివృద్ధి జరిపించాలని రా సిల్క్ అభివృద్ధి కోసం అనంతపురం, మదనపల్లి ప్రాంతలలో పరిపూర్ణమైన కృషి జరుగుతున్నది. ఒక కార్పొరేషన్ ప్రారంభించడం జరుగుతుంది. మార్కెటింగ్ విధానాలు, సౌకర్యాలు, సలహాలు ఉత్పత్తిదారులకు కలిగించడం జరుగుతుంది. ఫ్యాక్టరీలు నిర్మించడం జరుగుతుందని మీకు సవినయముగా వ్యక్తం చేస్తున్నాను. ఆటోఎలక్ట్రికల్ ప్లాంట్ ఒకటి 3.5

లక్షల మెంబర్స్‌కి అవకాశం కలిగించే విధానముగా రు. 5 కోట్లతో నిర్మించబడుతున్నదని మనవి చేస్తున్నాను. అలాగే క్రాంక్ షాఫ్ట్ యూనిట్ రిపబ్లిక్ ఫోర్జ్ వారితో 25 వేల మంది శ్రామికులకు ఉపాధి కల్పించే విధానములో సుమారుగా రు. 11 కోట్ల వ్యయముతో నిర్మించబడుతున్నదని సవినయముగా మనవి చేస్తున్నాను. స్టార్చ్ బేస్ట్ ఇండస్ట్రీస్ ఏవైతే రావాలో వాటికి ఎక్కడ ఉత్పత్తులు పెంచాలో వాటికి సమగ్రమైన అభివృద్ధి పథకాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని సవినయముగా మనవి చేస్తున్నాను. ఇక ఫ్లోరసెంట్స్ ట్యూబ్ ప్రాజక్టు ఒకటి రు. 4 కోట్ల వ్యయములో నిర్మించబడుతున్నది. సోడా వాటర్ ప్రాజక్టు ఒకటి 4 కోట్ల వ్యయములో నిర్మించబడుతున్నది. కడప జిల్లాలో 4 లక్షల మెంబర్స్‌కి ఉపాధి కల్పించేటటువంటి కార్బొరేటర్ ప్రాజక్టు ఒకటి రు. 4 కోట్ల వ్యయముతో నిర్మించబడుతున్నది. పిస్టన్ రింగ్స్ అండ్ పిష్టన్ పిన్స్ ప్రాజక్టు ఒకటి రు. 8 కోట్ల వ్యయముతో అక్కడ నిర్మించబడుతున్నది. కాస్టిక్ సోడా ప్రాజక్టు రు. 28 కోట్ల వ్యయముతో కర్నూలు జిల్లాలో నిర్మించబడబోతున్నది. ఇవి అన్నీ ఒక ప్రాంతానికి ఎందుకు అంటున్నారు. ఎవరో కొంతమంది దీనిని ఒక సమస్యగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అందించడం లేదని ఉద్యమాలు లేవదీస్తున్నందుకు, ఆ ఉద్యమాలను సమర్థించే ఎవరైనా అమాయకులు ఉంటే వారికి సమాధానం చెప్పాలి. ప్రభుత్వ విధానాలు వారికి తెలియచేయడములో ఏవిధముగా తెలుగుదేశం ప్రభుత్వం సమగ్రతకు కృషి చేస్తున్నది అనేటటువంటి ప్రభుత్వ విధానం తెలియచేయాలనే భావముతో ఈ వివరాలు ప్రత్యేకంగా అందించడం జరుగుతోందని గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎడ్యుకేషన్‌కు సంబంధించినంతవరకు ఈనాడు విద్యావకాశాలు కల్పించడానికి, కాలేజీలు పెట్టడానికి వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలలోఉన్న వారికి సరయిన అవకాశాలు కల్పించాలన్న విధానాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అవలంబించబోతున్నది. క్యాంపస్ ఫండ్ కూడా అవసరమైన వాటికి రాయితీలు ఇచ్చి ఈ విధంగా విద్యాభివృద్ధికి కూడా తోడ్పాటు జరుగుతోందని మీకు నేను సవినయముగా మనవి చేస్తున్నాను.

ఈనాడు అధికార వికేంద్రీకరణే మన ఆదర్శము. కేవలం అధికారం అంటే హైదరాబాదులో ఉండకూడదు, ప్రతి పౌరుడు ఈ రాష్ట్రాభివృద్ధి కార్యక్రమములో పాల్గొనేటటువంటి అవకాశం కలుగచేయాలి, అధికార వికేంద్రీకరణ జరగాలి అనే భావముతో ప్రాంతాల అభివృద్ధి బోర్డులు అన్నీ సరిగా పని చేయడం లేదనే భావముతో, ఇంకా ఎక్కువ వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశముతో ప్రతి జిల్లాకు ఒక ప్లానింగ్ బోర్డు పెట్టి ప్రభుత్వ విధానంగా ఆ కార్యక్రమం జరుగుతున్నదని సవినయముగా మనవి చేస్తున్నాను. అభివృద్ధి కార్యక్రమాలు అంటే పారిశ్రామికంగా, వ్యవ

సాయపరంగా, విద్యాపరంగా, మన సంస్కృతిపరంగా ఏమైనా కార్యక్రమాలు కావలసినప్పుడు ఆయా డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డులు ప్రత్యేకముగా సమీక్షించుకోడానికి, వారి రికమండేషన్స్ ప్రభుత్వానికి ఇవ్వడానికి, ఏమైనా కొత్త కార్యక్రమాలు వెంటనే వారు చేపట్టి అమలుజరుపుకోడానికి వారికి సంపూర్ణమైన అధికారాలు ఇవ్వడం జరిగిందని, పూర్తిగా రెవ్యూయింగ్ పవర్స్ ప్రతి విషయములో ఈనాడు ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు ఏ విధముగా నిర్వర్తించ బడుతున్నాయో, వ్యవస్థలు ఏవిధముగా నడపబడుతున్నాయో విచారించి ఎప్పటికప్పుడు వారు సమీక్షించుకొనేటటువంటి అవకాశం ఈ డిస్ట్రిక్టు ప్లానింగ్ బోర్డులకు ఇవ్వడం కూడా జరిగింది. కాబట్టి ఎవరూ ఏమీ అనుమానపడవలసిన అవసరంలేదు. రాష్ట్రాభివృద్ధికి, 23 జిల్లాలతో కూడిన ఈ రాష్ట్రానికి 23 అభివృద్ధి మండలాలు ఏర్పరచి పూర్తిగా సమీక్షించుకొనే అవకాశం ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అందించే ప్రయత్నం చేస్తున్నప్పుడు వ్యక్తులుకాని, ఏ వ్యవస్థకాని అనుమానించవలసిన ఆవసరం లేదు. అన్ని గౌరవనీయమైన సభకు మనవి చేశాను, అఖిలపక్ష సమావేశం తిరిగి ఏర్పాటు చేస్తాము. వారికి ఇంకా ఏమైనా అనుమానాలు, ఇంకా సమస్యలు ఉంటే వాటిని సుహృద్భావముతో, సహోదరభావముతో, సరయిన అవగాహనతో మన మందరం పరిష్కరించుకోవచ్చును. ఎవరి మనస్సులోను ఏ విధమైన అనుమానాలకు అస్కారం ఉండకూడదు. లేదు అని తమరి ద్వారా నేను సవినయముగా మనవి చేస్తూ ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖ వికాసమే తెలుగుదేశం ఆదర్శమని మరొకసారి గౌరవనీయమైన సభకు తమ ద్వారా తెలియజేస్తూ నేను శలవు తీసుకుంటున్నాను - జై తెలుగునాడు - జైహింద్.

(ఇంటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : మైసూరారెడ్డిగారు అడిగిన సప్లిమెంటరీకి జవాబు ఇప్పించండి. ఉపన్యాసాలు కాదు ఇక్కడ కావలసింది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : నేను అడిగాను పారుదల ఏరియానుబట్టి ఈ రాష్ట్రములో లభించే 75 శాతం డిపెండబుల్ ఎస్యూర్డ్ వాటర్‌ను మూడు ప్రాంతాలకు పునర్విభజన చేస్తారా అని. కాని ఉపన్యాసం ఏదో ఇస్తే కాదు. దీనికే అసలు షార్ట్ నోటీసు క్వశ్చన్ వేసినది. దీనికి సమాధానం రాకుండా ఉపన్యసిస్తే మాకు ఏమి ఉపయోగం ? దీనికి సమాధానం చెప్పించండి.

చైర్మన్ : సమాధానం అడిగేదానికి మీకు అధికారం ఉంది, చెప్పవలసినదానిలో అనుమానంలేదు. కొన్ని విషయాలు బహిరంగముగా....

(యింటరప్షన్)

డా. ఎం.వి. మైసూరారెడ్డి : నేను వేరే రాష్ట్రాల సమస్యలు అడగలేదు. ఈ రాష్ట్రములో లభించేటటువంటి నదీజలాల గురించి అడిగాను. ఇది అంతర్ రాష్ట్ర సమస్య అయినా ఈ రాష్ట్రానికి సంబంధించి అడిగాను. ఈ రాష్ట్రములో లభించే కృష్ణానది నీరు 811 టిఎంసి, గోదావరి క్రింద వచ్చే 1595 టీఎంసీ, ఈ స్టేట్‌కు చిన్న రివర్స్‌ద్వారా వచ్చిన 199 టిఎంసి, మన రాష్ట్రములో పుట్టి సముద్రములో కలిసే నదులద్వారా వచ్చే ఇన్నూట నలభై టిఎంసి గురించి అడిగాను. వేరే రాష్ట్రాల గురించి నేను అడగలేదు. ఇది అంతర్ రాష్ట్ర వివాదం అయినప్పుడు, సెన్సిటివ్ ఇస్యూ చర్చించేదానికి లేదని చెప్పేదానికి లేదు. కోర్టుస్, ట్రిబ్యునల్స్ ద్వారా ఈ రాష్ట్రానికి లభించిన నీటిని వెనుకబడిన ప్రాంతాలకు ఇమ్మని అడిగాము. ఈ రాష్ట సమగ్రత కోసం, సమైక్యత కోసం వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ఈ ప్రభుత్వ ధ్యేయముడా ఉన్నప్పుడు వెనుకబడిన ప్రాంతాలకు అస్యూర్డ్ వాటర్‌లో నీరు పంపిణీ చేయకూడగా అని అడిగాను. కాని వేరే నేను ఏమి అడగ లేదు. సమగ్రత కోసం, సమైక్యత కోసం, ఈ రాష్ట్రాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద అడ్వాన్స్‌డ్ సెక్షన్ ఆఫ్ పీపుల్ మీద కూడా ఉందని నేను మనవి చేస్తున్నాను. నేనే బాగుపడతాను, నీవు అన్యాయమయిపో అని చెప్పే దానికి హక్కులేదని కూడా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : ఇది యథార్థానికి సర్వపక్ష సమావేశములో చర్చించవలసిన విషయం అయినప్పటికి నేను ఈనాడు సభ్యుల అనుమానాలు - తెలిసినంతవరకు వివరాలకు వెళ్లకుండా కూడా - తీర్చడం నా ధర్మముగా భావించి మనవి చేస్తున్నాను. 800 టిఎంసి మనకు రావలసిఉండగా, 700 టి ఎం సి కర్నాట కకు ఉండగా 560 టిఎంసి సుమారుగా మహారాష్ట్రకు ఉండగా ఈనాడు ఆ 800 టిఎంసి ఏ విధంగా విభజించాలి, ఏ ప్రాంతానికి ఎంత ఇవ్వబడింది. అన్నది మేము చేసినది కాదు. ఆరు కోట్ల తెలుగు ప్రజానీకం ఆనాడు ఆమోదించిన బచావత్ కమిషన్ ఇచ్చిన అవార్డు అని కూడా నేను సవినయముగా మనవి చేస్తున్నాను.

మనకు అది కాకుండా యింకా 300 టిఎంసిలు సుమారుగా అధిక జలం వున్నదని యీనాడు గేజ్ రీడింగువల్ల తెలిసింది. ఆ మూడు వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలోకిపోయే దానికంటే ఈనాడు మనకు వున్న హక్కు, అధికా రాన్ని, ఉపయోగించుకొని మన రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించాలనే భావంతో తెలుగు దేశం ప్రభుత్వం యీ సమస్య వెలికి తీసిందన్న విషయాన్ని తమకు నేను మనవి చేస్తున్నాను. ఆ సందర్భంలో యీఅదనపు నీటిని ది ఎస్యూర్డ్ టు దోజ్ ప్రాజెక్ట్స్ విచ్ వి ఆర్ స్టార్‌టింగు, లేకపోతే ఈనాడు రు. 480 కోట్ల వ్యయంతో తెలుగు గంగ నిర్మిస్తున్నాం అంటే నీరు లేక కాదు. నీరు యివ్వలేకకాదు. వాటర్ యీజ్

ఎస్యూర్డ్ వర్ దోజ్ ప్రాజెక్ట్సు. మనకు వున్నటువంటి మిగులు నీటిని మనం ఏవిధంగా వినియోగించాలనేటటువంటి విధానమేకాని, తిరిగి పాత సమస్యలు తోడడం కాని, 800 టిఎంసిలు ఏవిధంగా పంచిపెట్టబడిందనేది కాని ఈనాడు ప్రభుత్వం యొక్క అభిప్రాయంకాదు. ఎప్పుడో జరిగిన విధానం, ఆనాడు అందరూ అంగీకరించిన విధానం కాబట్టి దాని ప్రసక్తిరేదు. ఇంతవరకు మిగులుజలాలు మాత్రం అందరు వాడుకోవడానికి అవకాశం కల్పించబడుతుంది. వాటర్ యీజ్ ఎస్యూర్డ్ టు ఆల్ దోజ్ ప్రాజెక్ట్సు విచ్ గవర్నమెంటు యీజ్ ప్లానింగు. అది మాత్రం తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, ఎస్ఎన్క్యూ ప్రశ్న-యిది సార్వత్రికంగా వున్నది. ముఖ్యమంత్రిగారి సమాధానం అంతకంటే మించి సార్వత్రికంగా వుందని గుర్తిస్తున్నాను. అయితే, దీంట్లో స్పెసిఫిక్ సప్లిమెంటరీ ప్రశ్న వేసిన పద్ధతి చూస్తే, యిది జనాభా ప్రాతిపదికైనాలేక సాగుభూమి ప్రాతిపదికపైనా? కృష్ణానది జలాలు పంపకం జరగాలన్నది కోరడంజరిగింది. దానికి ముఖ్యమంత్రి గారు సమాధానం యిస్తూ ఎస్యూర్డ్ వాటర్ ఎంత జనరల్గా చెప్పారు. దయచేసి ముఖ్యమంత్రిగారు బచావత్ చెప్పిన భాషలో కాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టు కృష్ణానదీపై నిర్మాణం చేసినప్పటికీ దానికొరకు ఎన్ని టిఎంసిల నీరు కేటాయిస్తున్నాము? అన్ని టిఎంసిల నీరు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం కేటాయించ బడతాయా? ఆ విధంగా అవి ఏ ప్రాంతానికి ఆ ప్రాజెక్టుద్వారా ఎస్యూర్డ్ వాటర్ యీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని చెప్పగలుగుతారా?

శ్రీ ఎన్.టి. రామారావు అధ్యక్షా, గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను, మనకు ఎస్యూర్డ్ వాటర్ బచావత్ ఎవార్డు ప్రకారం యిచ్చినటువంటిది. ఓన్లీ 800 టిఎంసి. తరువాత మనం చేసుకున్న ప్రాజెక్ట్సు గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేశాను. వాటర్ ఎస్యూర్డు ఫ్రంది సర్ప్లస్ వాటర్ ఆఫ్ ది వాటర్ వి ఆర్ హెవింగ్, ఇన్స్టెడ్ ఆఫ్ గోయింగు యిన్ టు ది సీ వి ఆర్ ప్రొవైడింగు వర్ దట్ వాటర్ ఇన్ ఏన్ ఎస్యూర్డ్ వే టు ది ప్రాజెక్ట్సు విచ్ యీజ్ నౌ డిసైడెడ్.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : స్పీకర్ సర్, బచావత్ కమిటీ అవార్డు ప్రకారం ఆంధ్రప్రదేశ్కు కేటాయించబడిన నీటిలో వారు ఏ విధంగా రీ ఎలొకేట్ చేసుకున్నా అది ఏ బేసిన్కు తరలించినా పూర్తిగా అది రాష్ట్ర ప్రభుత్వ యిష్టం. రాష్ట్రప్రభుత్వానికి సంపూర్ణమైన అధికారం వుందన్నారు. వచ్చిన వాటర్ను రీ ఎలొకేట్ చేసుకోవడం యీ రోజు మేము అంతా అడిగేది ఏమిటంటే మొత్తం నదీ జలాలు ఉపరితలానికి సంబంధించిన, ఆంధ్రప్రదేశ్కు సంబంధించిన గోదావరి, కృష్ణా, మిగిలిన చిన్నచిన్న పెన్నా లాంటి నదులు, శ్రీకాకుళం ప్రాంతంలో వున్న

నదుల విషయంకూడా కలిపి యీ రాష్ట్రానికి 2,746 టిఎంసిల నీరు వుంది. యీ 2,746 టిఎంసిలలో రాయలసీమ ప్రాంతం అనేది - ఇట్ యీజ్ ఏ హిస్టోరికల్ ఫ్యాక్టు అధ్యక్షా, యీరోజు మేము ఏదో రీజినల్ ఫీలింగ్స్ పెట్టాలనే ప్రయత్నం లోనో యింకో రకమైన మేలు కోసమో పెడుతున్నామని చెప్పేది కానేకాదు. యీ రోజు రాష్ట్రం యొక్క సమగ్రత నిలపాలంటే, యిదే విధంగా ఆంధ్రప్రదేశ్ 6 కోట్ల ఆంధ్రులుగా వుండాలి అంటే, ప్రాంతీయ అసమానతలను తీసివెయ్యవలసిన అవసరంవుంది. యీ ప్రాంతీయ అసమానతలు తీసేయాలన్నా ఒక ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాన్ని క్వాంటిఫై చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. రాయలసీమకు నోడ్ ఏరియా ప్రకారం దాదాపు 750 టిఎంసిల, నీరు రావలసివుంటే, దాంట్లో కేవలం 225 టిఎంసి వస్తున్నాయి. యింకా 466 టిఎంసి నీరు రావలసిన అవసరం వుంది. నోడ్ ఏరియా బేసిస్ ప్రకారం యీ 466 టిఎంసి నీరు ఎస్యూర్డ్ వాటర్ యివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగావుందా? యీ 466 టిఎంసిల మేరకు ప్రతి తాలుకాకు మేలు పొందే విధంగా తగు విధమైన ప్రాజెక్ట్స్, స్కీమ్స్ రూపొందించి ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. దాని క్రింద ప్రభుత్వం ఏమి చేస్తారు? రాయలసీమలో ప్రతిరోజు ప్రతి సంవత్సరం తరిగిపోతున్న భూగర్భజల సంపద విషయంగా అసలు వారు ఏమి చేయదలచుకున్నారు? రాయలసీమలో రెండేరెండు ఆల్టర్‌నేటివ్స్ వున్నాయి. రాయలసీమలోవున్న ప్రజలను అక్కడ నీరు లేదు కాబట్టి, ఏమైనావేరే చోట్లకు తరలించే ప్రయత్నం చేస్తారా? లేకపోతే, ఆ ఏరియా ఎడారికాకుండా వుండడానికి తగువిధంగా 466 టిఎంసికి తక్కువ కాకుండా యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావుగారు : అధ్యక్షా, మనవిచేశాను ముందుగా, 75 శాతం డిపెండెబిలిటీ మీద బచావత్ కమీషన్ వారు యిచ్చినటువంటిది మనకు 800 టిఎంసిల నీరు. యధార్థానికి ఎప్పుడైనా వరదలు రానపుడు, సరియైన నీరు రాన పుడు నష్టపడేది ఆంధ్రప్రదేశ్ కాబట్టి వీటికి దిగువనవున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కాబట్టి, యీ మిగులు నీటిని ఏదైనా వుంటే, దానిని పూర్తిగా వాడుకొనేటటువంటి అధికారం ఆంధ్రప్రదేశ్‌కు సంక్రమించ బడిందని అవార్డులోనే సుస్పష్టం చేయ బడింది. ఆ వున్నటువంటి ఆ క్లాజులను తీసుకుని యీనాడు తెలుగుగంగ ప్రారం భించడం కాని, మొదలైన కార్యక్రమాలు చేపట్టడం కాని జరిగిందని కూడా మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఎస్యూర్డ్ వాటర్ యిట్ యీజ్ ఓన్లీ 800 దానికి పైన 300 టిఎంసి మనకున్నటువంటి నిర్ధారణ కాబట్టి అదనంగా వున్నటు వంటి ఆ నీటిని ది వాటర్ యీజ్ ఎస్యూర్డ్ ఫర్ అదర్ ప్రాజెక్టు విచ్ ది గవర్న

మెంటు యీక్వ్ ప్లానింగు, పోతే, ఆ నీరు యీక్వల్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ రిసోర్సెస్ త్రూఔట్ అవర్ స్టేట్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, యిపుడు అసలు యీ ప్రశ్న, ప్రశ్న రూపంలో రావడం విచారకరం. దీనికి చాల సమయం తీసుకోవలసిన అవసరం వుంది. ఎట్లా ఎడ్మిట్ అయిందో, విచారకరం. దీనిని ప్రశ్న రూపంలో అడగాలంటే యిది ఒక ప్రశ్న, సప్లమెంటరీతో పూర్తి అయ్యేది కాదు వాస్తవానికి. యిపుడు వున్న పోలవరం, పులిచింతల ప్రాజెక్టులు కట్టుకున్నాక అసలు జిల్లాల వారి, నోడ్ ఏరియా, పాప్యులేషన్, బాక్‌వార్డునెస్ వీటి అన్నిటితోబాటు జిల్లా వారిగా ఎంత వాటర్ వస్తుంది? జిల్లాలో వున్నటువంటి వాటర్ రిసోర్సెస్ మీద ఆధారపడి ప్రతి జిల్లాలో పంపకం కావలసిన అవసరం వుంది. రీజియన్ వారిగా, కాదంటే జిల్లా వారిగా కావలసిన అవసరంవుంది. ఆ విధంగా వచ్చినటువంటి పరిస్థితిని యిపుడు ప్రస్తుత ప్రాజెక్టులకు అడ్డం పెట్టుకోవలసిన అవసరం లేదు. ప్రస్తుతం రాయలసీమ ప్రజలలో ఉన్న అసంతృప్తిని తీర్చడానికిగాను ఏ జిల్లాకు ఎంత నీరు కేటాయించాలి అనేది వెంటనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే అపోహలు తొలగిపోతాయి. ఇపుడు కాంగ్రెసు సభ్యులు అందరూ కూడా దీనిని రాజకీయంగా తీసుకురావడం చూస్తే యిదేదో ఒక కుట్రగా నాకు అనిపిస్తున్నది.

10-30 A.M. డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : మేము ఏమీ కుట్రలు చేయడంలేదు. ఈ రెండు సంవత్సరాల పాలనలో తెలుగుదేశం ప్రభుత్వమే ఊసరవిల్లిలా గుడ్డలు మార్చుకుంటూ ౩౫ సంవత్సరాల కాంగ్రెసు పరిపాలననే ఎంతసేపూ ఎత్తిపొడుస్తూ ఉన్నది.

(Intertuptions)

Chairman : Mr. Rajasekhara Reddy, please sit down. No, this is not good.

(Interruptions)

I am not going to here you. I will have to give chance to others also. Please, take your seat. No, please take your seats. Please obey me. I am asking you to take.

(Interiuptions)

Your seat. No, Mr. Rajasekhara Reddy, do not shout. Being a senior Member what is it you are doing? Behave properly. I say, please take your seat.

(Interruptions)

Whatever Mr. Rajasekhara Reddy says should not go on record.

(Interruptions)

ఒక గౌరవసభ్యుడు : రాయలసీమకు చాలా అన్యాయం జరిగింది, ఇక్కడ ఉన్న శాసన సభ్యులు అందరూ కూడా "మా రాయలసీమ ఇంటరెస్టును ఏమీ పట్టించుకునేందుకు పూనుకోవడంలేదు, మా ఏరియాను కుదువపెట్టి వారి ఏరియాలను బాగుచేసుకుంటున్నారు" అని అనడం జరుగుతోంది. కాని యిక్కడ రాయలసీమ వ్యవహారాలు మాట్లాడేందుకు వేరే సమయం యివ్వవచ్చును. ఇక్కడ ఉన్న కాంగ్రెసు, ప్రభుత్వాలు ఇదివరకు రాయలసీమకు ఏమీ చేసారో రాయలసీమ ప్రజలకు తెలుసు. కాబట్టి వారికి కాంగ్రెసు వారిమీద సానుభూతిలేదు.

(డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు మైకును కోపంతో లాగివేయగా దానిని సెక్రటరీగారి టేబుల్ వద్ద జాగ్రత్తపరిచినారు)

(At this stage Sri Y.S. Rajasekhara Reddy was seen waving his hand with the wrenched mike) Cries of shame, shame.

చైర్ మెన్ : రాజశేఖరరెడ్డిగారూ మీకు టైము యిచ్చాను. మాట్లాడారు. కాబట్టి యింక మీరు కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : రాయలసీమకు నీరు యిస్తారా లేదా? దానిని డిస్కషన్ యిక్కడ ఎసంబ్లీలో ఎలా చేస్తారా లేదా అది చెప్పండి.

చాలామంది తెలుగుదేశం సభ్యులు లేచారు.

Sri P. Siva Reddy (Jammalamadugu) : Hon. Speaker has convened a meeting in the evening.

Chairman : Yes, I know.

Sri P. Siva Reddy : It is only a short notice question that is admitted in the House, Sir.

Chairman : Yes, yes. It is a short notice question. I know it. Please take your seat.

(Sri Mohd. Jani was seen saying something which was not heard)

Chairman : Do not teach me. I know my behaviour. Please take your seat.

శ్రీ మహమ్మద్ రజబాలి : మాకు కూడా మా అభిప్రాయాలు చెప్పడానికి అవకాశం యింతవరకూ యివ్వలేదు. ఇక్కడ సభ్యులు అందరూ అన్ని పార్టీల తరపున చెప్పినదంతా చెప్పారు.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker : Silence. Please Maintain silence.

(Interruptions)

I will give you a chance please. I thought that to-day things will go on smoothly, I had some urgent work and I returned from the house. One hour is taken for a short notice question, This House will not permit such a long time to discuss this since there are other important subjects. If you go on pondering over one question and that too, for a short notice question, what should happen to other business. Short notice question is only a question and does not bare significance.

(Interruptions)

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) : ఈ సమస్య ఇంటర్‌స్టేట్ సమస్య అని మీరు ఆ రోజు చాలా జాగ్రత్తగా చెప్పి అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజెలా చేశారు. ఆరోజు అంతా ఎంతో హంగామ అయింది, హవుస్ కార్యక్రమాలు నిల్చిపోయాయి. దీని విషయములో శాసనసభ్యులతో, నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తాము, క్లారిఫై చేస్తామని మీరే చెప్పారు. తరువాత ఈ క్వశ్చన్ ఎట్లా ఎలా అయింది. ఎట్లా అడ్మిట్ చేశారు? ఇది అనవసరముగా హవుస్‌లో ఒక ప్రాబ్లమ్ క్రియేట్ చేసింది. దీనిని చాలా సీరియస్ ఇస్యూగా మేము తీసుకుంటున్నాము. మేము చాలా క్వశ్చన్స్ వేస్తున్నాము. ఎలా చేయడంలేదు. ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టగూడదని మనమందరము అనుకున్నాము. ఈనాడు రాయలసీమకే కాదు, తెలంగాణాకు కూడా చాలా అన్యాయం జరిగింది. కాని అ సమస్యను ఇక్కడ సభా ముఖంగా చర్చించడం కాదు. ముఖ్యమంత్రిగారు, ప్రతి పక్ష నాయకులు కూర్చుని డిస్కస్ చేయాలి. రాయలసీమ సమస్య అలాగే, ఏ విధంగా వెనుకబడ్డ ప్రాంతాల గురించి చేయాలి ఇనే దాని విషయం ముఖ్యమంత్రిగారు చాలా చక్కగా చెప్పారు. వారితో ఫైట్ చేస్తాము. వారితో సమస్యను పరిష్కరించుకొనే రైట్ మాకు ఉంది. కాని సమస్య క్రియేట్ చేసింది మీ ఆఫీసు. ఈ క్వశ్చన్ ఎలా వచ్చింది? ఇది చాలా సీరియస్ సమస్య. దీనిని ఇంతటితో ముగిస్తే బాగుంటుంది. ప్రాంతీయ విబేధాలు రెచ్చగొట్టే పద్ధతిగా కాకుండా దీనిని ఇంతటితో ముగించాలని నేను కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

(కొందరు గౌరవ సభ్యులు నుంచుని మాట్లాడడానికి ప్రయత్నం చేశారు)

(Interruptions)

Mr. Speaker : Unless I permit, nobody is going to stand. We have to conduct the House in a very dignified way as per the procedure and rules. Every body can get time. Please sit down. Unless I ask nobody should stand up and just interrupt the proceedings of the House. Now as Mr. Narasimha Reddy has said.

An Hon. member; How to attract the attention of the Speaker?

Mr, Speaker : You have to catch the eye of the Speaker. Just raise your hand. That is all. There is no other Parliamentary procedure except raising your hand. If he permits you, you stand. Otherwise, you will not be allowed to say anything.

An Hon. Member : Sir, the Leader of the Opposition is on his legs.

Mr. Speaker : Nobody need advise me on this count. When the Leader of the Oppcsition is on his legs, there is no need for some Members to give me suggestions, They have no business to do that. I will give opportunity to Mr. Baga Reddy garu. Just take one minute and you might say what you want to say and then I will proceed to the next question,

శ్రీ ఎం. బాగారెడ్డి : నేను ఒక సెకండ్ తీసుకుంటాను. ప్రశ్న వేసిన రాంభూపాల్ చౌదరి గారు క్వశ్చన్ అడుగుతారట, వారికి పర్మిషన్ ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి,హెచ్. విద్యాసాగరరావు : మేము ఈ క్వశ్చన్ చూసినప్పుడే ఈ క్వశ్చన్ రావడంవల్ల కొన్ని అస్యూరెన్సెస్ ముఖ్యమంత్రిగారి దగ్గర నుంచి రావడం అది అమలుకావడం జరుగుతుందని అనుకున్నాము, మంచిదే. రాయలసీమ గురించి అందరికి బాధ ఉంది. కాని క్వశ్చన్ ఇంత కాంప్రహెన్సివ్‌గా ఉంది అంటే ఈ క్వశ్చన్ ఆధారం చేసుకొని రాయలసీమ పైన ప్రతి ఇంచ్ కొరకు కూడా సప్లిమెంటరీ వేసే అవకాశం ఉంది. ఇది అసలు ఎలా కావడం చాలా బాధాకరముగా ఉంది. దీనిని మేము చూసినప్పుడే అనుకున్నాము మైకులు విరుగుతాయని, అల్లరి జరుగుతుందని. ఆ విధమైన అప్రహెన్షన్ మాకు అప్పుడే కలిగింది. కాబట్టి వెంటనే మీరు వేరే క్వశ్చన్‌కి పోతే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అంటే రాయలసీమ సమస్యలను ఈ హౌస్ మాట్లాడకూడదు అనుకుంటోందా ?

(ఇంటరప్షన్స్)

(Interruptions)

Mr. Speaker : Mr. Rajasekhara Reddy, I do not allow you. Nothing to go on record what Mr. Rajasekhara Reddy says. Nothing to go on record, Mr. Baga Reddy, please advice your Members just to listen to the Speaker. Mr. Rajasekhara Reddy, you have been responsible to interrupt the House, responsible for the interruptions in the House every time. That is too much. You are not the only person to monopolise the proceedings of the House. What are you after all ? You are only a Member, Why do you hold the entire House to ransom. I condemn your attitude.

(Interruptions)

No, sit down.

(Interruptions)

Nothing will go on record what Mr. Rajasekhara Reddy has stated.

(Interruptions)

To-day I name Sri Rajasekhara Reddy to come out. He has to behave properly. Mr. Amarnatha Reddy, his behaviour is condemnable. When all the Members have taken their seats, he has no business to say, Sit down. Do not talk. Nothing to go on record what Rajasekhara Reddy says.

(Interruptions)

Mr. Speaker : (Looking to the Home Minister & Legislative Affairs) You move the resolution for suspension from the House.

Resolution re : Suspension of Sri Y.S. Rajasekhara Reddy from the House.

శ్రీ వసంత నాగేశ్వరరావు : రాజశేఖరరెడ్డిగారు మిమ్ములను ఉద్దేశించి తీవ్రమైన పదజాలముతో విమర్శించిన దానికి ఆయనను సభ నుంచి సస్పెండ్ చేయవలసిందిగా నేను మూవ్ చేస్తున్నాను.

(Interruptions)

Mr. Speaker : Now the resolution is moved by the Hon. Home Minister. The resolution is that Sri Rajasekhara Reddy should be suspended from the House.

Sri Amarnatha Reddy (Vayalpad) : No Sir, No.

Mr. Speaker : Unless I ask nobody should stand, please.

(Interruptions)

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి : ఈ సందర్భం ఎరైజ్ కావడానికి కారణం ఏమిటంటే ఎవరైతే క్వశ్చన్ వేసారో వారికి సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వలేదని. తమరు రాకముందు ఎవరైతే క్వశ్చన్ వేశారో వారందరికి సప్లిమెంటరీకి అవకాశం రాని సందర్భముగా ఇది ఎరైజ్ అయింది. తమకు స్పీకరుగా ఇవ్వవలసిన గౌరవం కన్నా వ్యక్తిగతముగా ఇంకా ఎక్కువగా ఇస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

Sir, I am not going to the other things.

Mr. Speaker : Please sit down.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి : ఒక ఇస్యూకి సంబంధించి సభ ఆందోళనగా మాట్లాడేటప్పుడు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి : ఆ సందర్భముగా తమరు ఏ విధంగా ఉచ్చరించారో గాని 'ఆఫ్టర్ ఆల్ యు ఆర్ ఎ మెంబర్' అన్నారు.

Mr. Speaker : I will not answer it, please.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి : గౌరవసభ్యులు కూడా ఆ సందర్భముగా వచ్చిన ఆందోళనలో అందరూ సమానమైన మెంబర్లే ఒకరు ఆఫ్టరాల్ అయితే మిగతా వారు కూడా ఆఫ్టరాల్ మెంబర్సే అనే సందర్భముగా చెప్పడం జరిగింది.

(Interruptions)

Sri T. Sitharam : He mentioned Speaker's name.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి : అధ్యక్షా, ఈ సందర్భంగా సభలో ఏమి జరిగిందనేది అందరికీ తెలుసు. చెప్పవలసిన పనిలేదు. ఈ లోగా తొందరపాటుగా మంత్రి వసంత నాగేశ్వరరావు గారు సభ్యుడిని సస్పెండ్ చేస్తామని చెప్పడం పద్ధతికాదు.

(ఇంటరప్షన్స్)

(అధికార పార్టీ సభ్యులు కొందరు సస్పెండ్ చేయాలి అంటూ కేకలు వేశారు).

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి : అధ్యక్షా, ఈ కార్యక్రమం ఇంతటితో విరమింప చేసి సస్పెండ్ చేస్తామనే మాటను విరమించుకోకుంటే, ఒక మెంబరుతో పాటు మమ్మల్ని కూడా సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. దాంతోపాటు రాయలసీమ సభ్యులను మిగతా వారిని కూడా చేయాలి. లేకపోతే మెంబర్‌ని సస్పెండ్ చేయడం విరమించుకోవాలని కోరుతున్నాను.

Mr. Speaker :-Nothing will go on record. There will not be any discussion. Nothing to go on record whatever Mr. Amarnatha Reddy has stated.

శ్రీ ఎం. బాగారెడ్డి : అధ్యక్షా, 29 సంవత్సరాలుగా నేను శాసన సభలో సభ్యుడిగా ఉంటూ వచ్చాను. ఎప్పుడూ కూడా ఒక గౌరవ సభ్యుని మీద ఈ రకంగా....

(ఇంటరప్షన్స్)

అటువంటి రెజల్యూషన్ మూవ్ కాలేదంటున్నారు కనుక మాట్లాడే అవసరం లేదు. తమరు సస్పెండ్ చేయాలన్నారు. కనుక మిగతా కార్యక్రమాలు నడిపించు కోవచ్చును.

Mr. Speaker : It is allright. The Member has been requested repeatedly to take his seat. How long is he going to treat this House like this ? How much time is he consuming, I cannot understand.

(Interruptions)

Please sit down. Unless I ask you, do not say anything.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, ఒక సజెషన్. ఈ రాయలసీమ ప్రశ్న పైన ముందే మనవి చేశాను. బృహత్తరమైన, సార్వత్రికమైన ప్రశ్న ఎలా వచ్చిందో వచ్చింది. దానికి ముఖ్యమంత్రిగారు తగిన సమర్ధులు కనుక చాలా పెద్దఎత్తున సమాధానం చెప్పి సమస్యకు పరిష్కారం చెప్పారు, తరువాత జరి గిందేమో జరిగింది. తరువాతి కార్యక్రమం ఉపక్రమించుకోవాలి. ఇంతకంటే ఎక్కువ పట్టుపట్టరాదు. హోం మంత్రిగారు తమ తీర్మానంపట్ల పట్టుపట్టరాదని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి : అధ్యక్షా, రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా దానిపై వత్తిడి తేరాదు. అయిందేదో అయింది. మిగతా కార్యక్రమం తీసుకోవడం మంచిది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : స్పీకరు గారిని రాజశేఖరరెడ్డిగారు ఎన్ని రోజులు అంటారో నిర్ణయం కావాలి కదా?

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : అధ్యక్షా, "ఆఫ్టరాల్ యూ ఆర్ ఎ స్పీకర్" అని పదేపదే రాజశేఖరరెడ్డిగారంటూంటే ఆ పదాన్ని అయినా ఉపసంహరించుకోవాలి. లేకపోతే ఈ సభకు ఏ మాత్రం మర్యాద ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్షా, ఈ జరుగుతున్న, జరిగినటువంటి విదానంపట్ల నా యొక్క బాధను వ్యక్తం చేస్తున్నాను. ప్రత్యేకంగా ఒక సభ్యుని మీద, కాని ఎవరి మీద కాని ఏ విధమైన చర్య తీసుకున్నా మనలను మనమే అవమానం చేసుకొన్నట్లు అవుతుంది. అదే విధంగా మన సభా గౌరవాన్ని మనమే కించపరచుకున్నట్లు అవుతుంది కనుక ముఖ్యంగా మా ఉద్దేశం ఏమంటే ఎవరి మీదా చర్య తీసుకోవాలనికాదు. సభా గౌరవాన్ని అందరూ పాటించి అందరికి గౌరవ ప్రదమైన విధానంలో అందరూ నడుచుకోవడమే మన ధ్యేయం కావాలి. కేవలం ప్రత్యేక విషయంలో, ఇటువంటి విధానాలను అవలంబించడం మన గౌరవానికి, సభా గౌరవానికి మంచిది కాదు అనేది మా పార్టీ భావన అని వ్యక్తం చేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారి మీద ఏ విధమైన చర్య తీసుకోనడం మా ఆదర్శంకాదు. తిరిగి అటువంటి విధానాన్ని జరగకుండా చూడాలని తమరికి సవినయంగా విజ్ఞప్తి చేస్తూ, ఇటువంటి క్రమ శిక్షణారహిత విధానాలు ఇక ముందు జరగకుండా చూడాలని ప్రతిపక్ష నాయకులను తమ ద్వారా అభ్యర్థిస్తూ, నా యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : ప్రతిపక్ష నాయకులు బాగారెడ్డిగారు దీని గురించి చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎవరి పైనా కక్ష సాధించాలనేది కాదు కాని ఈ సభను ఉన్నతంగా నడిపించాలనేది మా భావన. అది మా ముఖ్యమంత్రిగారికి, మిగతా సభ్యులకి ఉంది. 20 సంవత్సరాలుగా బాగారెడ్డిగారు సభ్యుడిగా ఉన్నానన్నారు. నేను కూడా 1972 నుంచి శాసన సభ్యుడినే. ఈ రకంగా మైకులు విరిచిన సందర్భాలులేవు. ఈ పరిస్థితులలో తమరు ఇచ్చిన డైరెక్షనును, సభానాయకుడు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని తీర్మానం పైన వత్తిడి తేవడంలేదు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : అధ్యక్షా, ప్రశ్న వేసిన వారిలో నేను కూడా ఉన్నాను. ఇన్నాళ్లకు నేను వేసిన ప్రశ్న ఎసెంబ్లీకి వస్తే దానికి కూడా సమాధానం రాకపోతే ఏమి చెయాలి?

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

280–B

MISAPPROPRIATION In Laying H.T, Line Between Lower Sileru and Rajahmundry

SNQ. 1364–Z : Sarvasri R. Ravindranath Reddy, (Alampur) Vannala Sreeramulu (Wardhannapet) and Baddam Bal Reddy : Will the Minister for Finance and Power be pleased to state :

a) Whether it is a fact that huge amounts were misappropriated during the laying of H.T. line between Lower Seeleru and Rajahmundry in the year 1983 :

b) Whether it is also a fact that electricity board has constituted a commission to go into the fraud and irregularities ; and

c) If so, the findings of the Commission and the action taken thereon ?

11-00 A.M. శ్రీ పి. మహేంద్రనాథ్ :

ఎ) అంచనాలకు మించి అధిక మొత్తం ఖర్చు చేయబడిన విషయం నిజమే.

బి) బోర్డువారు విచారణాధికారిని నియమించిన విషయం కూడా వాస్తవమే.

సి) అధికారులపై చేయబడిన కొన్ని ఆరోపణలు రుజువు కాబడియున్నట్లు విచారణాధికారి నిర్ధారించినారు. సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. తుదినిర్ణయం బోర్డువారి పరిశీలనలో వుంది.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి : అంచనాలకు మించి ఎంత ఖర్చు అయింది? కమీషన్‌వారు ఇచ్చిన రిపోర్టులో దోషులని ఎవరిని ఫిక్స్ చేశారు. ఆ రిపోర్టు టేబుల్ మీద పెడతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ : కమిటి రిపోర్టు బోర్డు వారి పరిశీలనలో వుంది. వారు పరిశీలించిన తరువాత ప్రభుత్వం తెప్పించుకుని అవసరమైతే అప్పుడు నిర్ణయించడం జరుగుతుంది. బోర్డు తీర్మానం చేస్తే గాని మిగిలిన కార్యక్రమం ప్రభుత్వ పరంగా చేపట్టటం సాధ్యంకాదు.

శ్రీ ఆర్. రవీంద్రనాధరెడ్డి : నేరం మేనేజిమెంటుపై ఫిక్స్ చేశారా లేక టెక్నికల్ పీపుల్‌పై ఫిక్స్ చేశారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఈ కార్యక్రమం నిర్వహించిన అధికారులది నేరం

కాదు. ఇక్కడ కొన్ని సీరియస్ లాప్సెస్ జరిగాయి. అని బోర్డు నిర్ణయానికి వచ్చింది. దానిమీద సస్పెన్షన్‌లో పెట్టింది.

శ్రీ ఆర్. రవీంద్రనాధరెడ్డి : యూనిట్ కాస్ట్ నాలుగు రెట్లు పెరగడంవల్ల ఈ నష్టం బోర్డుకు వచ్చినట్లు తెలుస్తున్నది. అందువల్ల కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. దానికి మేనేజిమెంట్ బాధ్యత అని చెప్పినట్లు తెలుస్తోంది. అది యధార్థమా ?

శ్రీ పి. మహేంద్రనాద్ : మేనేజిమెంట్ బాధ్యత అని చెప్పలేదు. అధికారులు తమ కార్యనిర్వహణలో దృష్టిలో వుంచుకోవలసిన నియమ నిబంధనలు దృష్టిలో వుంచుకోలేదనే నిర్ణయానికి కమీషన్ వచ్చింది.

శ్రీ ఆర్. రవీంద్రనాధరెడ్డి : బిల్ మేనేజిమెంటు ముందుకు వెళ్లిన తరువాతనే పాస్ కావలసివుంది. మేనేజిమెంటు దృష్టికి పోకుండా జరగటానికి వీలు లేదు కనుక అక్కడకు పోయిన తరువాతనే నష్టం వాటిల్లింది. దీనిని మంత్రిగారు కాదంటారా?

శ్రీ పి. మహేంద్రనాద్ : ఇంతకు పూర్వం స్వయంగా బోర్డు కమిటీని వేసింది. కమిటి విచారణ జరిపింది, ఆ విచారణ ఫలితంగా విచారణాధికారిని నియమించారు. వారు కూడా విచారించి చెప్పిందేమిటంటే ఈ కార్యక్రమాన్ని అమలు జరిపిన అధికారులు నియమ నిబంధనలను అవసరమైనంత దృష్టిలో వుంచుకోనందు వల్ల కొన్ని లోపాలు జరిగాయి అని.

శ్రీ ఆర్. రవీంద్రనాధరెడ్డి : కమిటిని ఎప్పుడు కాన్‌స్టిట్యూట్ చేశారు? దాని హెడ్ ఎవరు? వారు రిపోర్టు ఎప్పుడు సబ్‌మిట్ చేశారు?

శ్రీ పి. మహేంద్రనాద్ : విచారణాధికారిని 21-5-1983 న నియమించారు.

The Andhra Pradesh State Electricity Board constituted the Committee consisting of Member (Accounts) Member (Technical) and Member-Secretary, in July, 1982.

శ్రీ బి. బాల్‌రెడ్డి : ఒరిజినల్ ఎస్టిమేషన్ ఎంత? ఓవర్ ఎస్టిమేషన్ ఎంత? అధికారులు ఎంత దుర్వినియోగం చేశారు.

శ్రీ పి. మహేంద్రనాద్ : దుర్వినియోగం ప్రశ్న ఇక్కడ లేదు. ఎస్టిమేటెడ్ కాస్టు రు. 535 లక్షలు. తరువాత అది రు. 1470 లక్షలకు పెరిగింది అని రిపోర్టు ఇవ్వబడింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి : దుర్వినియోగం కాకపోతే ఎందుకు సస్పెండ్ వేయవలసి వచ్చింది? పూర్తిగా విచారించి సమాధానం చెప్పాలి.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి : హెచ్.టి. లైన్ వేయడంలో మిస్ ఎప్రాప్రియేషన్ జరిగిందని గత శాసన సభాసమావేశంలో చర్చకు వచ్చింది. దీనిపై విచారణ జరిగిన రిపోర్టు టేబుల్ మీద పెట్టటానికి అభ్యంతరం ఏమిటి? బోర్డు వేసిన కమీషన్ ఇచ్చిన రిపోర్టును బోర్డే విచారించడం బాధగా వుంది. రిపోర్టును సభాసమక్షంలో వుంచుతారా ?

శ్రీ పి. మహేంద్రనాద్ : ఇదివరకు జరిగిన విచారణలో ఎక్కడా బోర్డు బాధ్యత వహిస్తుందని చెప్పబడలేదు. ఇప్పుడున్న రూల్స్ ప్రకారం బోర్డు రిపోర్టును పరిశీలిస్తున్నది. అది పూర్తి అయిన తరువాత ప్రభుత్వ స్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. బోర్డు విచారణ పూర్తి కావాల్వుండి. తరువాత చూద్దాము.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి : బోర్డు కూడా దీనిలో కుమ్మక్కు అయినదని ఆ రోజు చెప్పడం జరిగింది. దానిపై కమీషన్ వేయడం జరిగింది. కమీషన్ ఇచ్చిన రిపోర్టును ఆ బోర్డే పరిశీలించడం ఎంతవరకూ న్యాయమో తమరే ఆలోచించండి. రిపోర్టును సభ ముందు వుంచడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ పి. మహేంద్రనాద్ : గౌరవసభ్యుల ఆందోళనతో నేను ఏకీభవిస్తున్నాను విచారణలో బోర్డుది బాధ్యత అని చెప్పినట్లులేదు. బోర్డు వారు శాసనపరంగా తమకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని విచారణాధికారిని నియమించారు. వారు నియమించిన ప్రకారం విచారణాధికారి విచారణ జరిపి నివేదిక ఇచ్చారు. అది బోర్డు పరిశీలనలో వుంది. అది పూర్తయిన తరువాత మిగిలిన చర్యలు అవసరమయితే ప్రభుత్వ పరంగా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) : రాజమండ్రి నుండి సీలేరుకు దూరం 120 కిలోమీటర్లు. ఆ లైన్‌ను ఎస్టిమేట్ వేసేటప్పుడు తోపోషిట్ సర్వే ప్రకారం చేశారా లేక మొత్తం ఏ ట్రాక్‌లో వెడుతుందో దానిని పరిశీలించి వేశారా? రివెటింగ్, మిసిలేనియస్ వర్క్‌కు రు. 10 లక్షలు అంచనా వేయగా హిల్‌ట్రాక్‌ను దృష్టిలో వుంచుకోకుండా ఎస్టిమేట్స్ వేసిన కారణంగా ఆ అంచనా రు. 649 లక్షలకు పెరిగిన మాట వాస్తవమా? ఇకముందు వేయబోయే లైన్స్ పాతపద్ధతి తోపోషిట్ సర్వే ప్రకారం కాకుండా టోపోగ్రాఫికల్ సర్వే ప్రకారం చేసి ఎస్టిమేట్స్ వేయించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. మహేంద్రనాద్ : గౌరవసభ్యులు వ్యక్తం చేసిన విషయాలను కూడ ఎంక్వయిరి ఆఫీసర్ విచారణలోకి తీసుకుని కొన్ని నియమాలను పాటించనందు

వల్ల పొరబాట్లు జరిగాయని తన నివేదికలో తెల్పారు. అది బోర్డు వారి పరిశీలనలో వుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాధరెడ్డి : మూడు నాలుగు జనరేటర్స్ ఇన్‌స్టాల్ చేయడానికి బి.హెచ్.ఇ.ఎల్ కు ఆర్డర్ ఇచ్చారు.

Have these generators been fixed and installed at a cost of Rs. 6 crores ?

Sri P. Mahendranath : That is a separate question.

PETITION

e : Grievance of Toddy Tappers-Presented.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : అధ్యక్షా, రూల్ 144 క్రింద ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం వారు కొన్ని వేల సంతకాలతో సమర్పించిన ఒక మహజరును తమకు సమర్పిస్తున్నాను. తమకు మూడు రకాల వున్న పన్నులను తీసివేసి ఒకేరకమైన పన్ను వేయాలనీ, వేలం పద్ధతి రద్దు చేసి గీసే వానికే చెట్టు ఇవ్వాలనీ, ప్రతిసారీ మామూలు చెల్లించే పద్ధతి పోవాలనీ, తాటిచెట్లు, ఈతచెట్లు రిజర్వేషన్ రద్దు చేయాలని, కొత్తగా గీసే తాళ్లకు మూడు సంవత్సరాల వరకూ పన్ను విధించరాదనీ, కల్లుగీత కార్మికులకు ఈనాటి జి.వో. ప్రకారం కనీస వేతనాలు నిర్ణయించాలనీ, ప్రతి గ్రామంలో 5 ఎకరాల స్థలం సేకరించి చెట్లు పెంచాలని, గుడి, బడి వున్నచోటు తప్ప చెట్లక్రింద అమ్ముకొనే రూల్ వుండాలని, తాడిచెట్టు పైనుండి పడి మరణిస్తే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 55 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలనీ, ఇటువంటి కోర్కెలతో వారు ఒక పిటిషన్ దాఖలు చేశారు. దానిని తమకు అందచేస్తున్నాను.

(మహజరును స్పీకర్‌గారికి అందజేసిరి).

BUSINESS OF THE HOUSE

శ్రీ పి. జనార్ధనరెడ్డి : అధ్యక్షా, కారంచేడు సంఘటనకు సంబంధించిన కిషోర్ అనే వ్యక్తికి సంబంధించి కొంతమందిని సస్పెండ్ చేసినట్లు పత్రికలలో వచ్చింది. దానికి సంబంధించి మేము నోటీసు ఇచ్చాము....

మిస్టర్ స్పీకర్ : ఎడ్మిట్ అవుతుందా లేదా అన్నది మాకు వదిలిపెట్టండి.

శ్రీ ఎ. నరేంద్ర : ఒక ప్రశ్నకు సంబంధించి మంత్రి యతిరాజారావుగారు రికార్డ్స్ తెచ్చి తమకు చూపిస్తామన్నారు........తాము వాటిని వెరిఫై చేయాలి.

మిస్టర్ స్పీకర్ : నేను అడుగుతాను.

MATTERR UNDER RULE 304

re : Murder of M. Raji Reddy by extremists, Ogulapoor Village, Huzurabad Taluk, Karimnagar District.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి): అధ్యక్షా, ది. 15-9-1985 రోజున తెల్లవారు జామున అయిదున్నర గంటలకు ఒగులాపురం సర్పంచు, గత 40 సంవత్సరాల నుండి ప్రజా సేవకు అంకితం అయిన ఆదర్శ కమ్యూనిస్టు, కరీంనగరం జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా రైతుసంఘ కార్యదర్శి అయిన శ్రీ యం. రాజిరెడ్డిగారిని, ఇందుర్తి, ఒగులాపురం గ్రామాల్లోని కిరాతక గూండాలు, అరాచకవాదులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కొరకు కొంత మంది అవకాశవాదులను వుపయోగించుకొని చింతపూల బాలయ్య, గున్నకుల ఎల్లారెడ్డి తదితరుల నాయకత్వములో 15 మంది తీవ్రవాదులు, వారి గ్రూపులను కలుపుకుని పిస్తోళ్లతో, బాంబులతో, గొడ్డళ్లతో దాడి చేసి ఆయన భార్యాపిల్లలు విలపిస్తున్నా, దారుణంగా కసాయి హృదయముతో, రాక్షసత్వముతో హతం చేశారు. ఈ హత్య వెనుకాల వున్న ఒకటి రెండు విషయాలను చెప్పవలసిన అవసరంవుంది. ఒక విధమైనటువంటి కుట్ర సాగుతూ వస్తున్నది. ప్రధానంగా పైన తెలిపిన యిద్దరు అంటే బాలయ్య అండ్ గ్రూప్‌వారు గతములో కమ్యూనిస్టు పార్టీలో వున్నటువంటివారు. వారు ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడి, ప్రజా వ్యతిరేకమైనటువంటి కార్యకలాపాలు చేసినందువల్ల, ప్రభుత్వ కార్యకలాపాలలో కూడ పోలీసుల మీద దాడి చేయడం, ఊళ్ల మీద దాడి చేయడం యితరత్రా కార్యకలాపాలు చేసినందువల్ల క్రమశిక్షణ చర్యగా వారిని మా పార్టీ నుండి 1977, 78 ప్రాంతములో బహిష్కరించడం జరిగింది. ఆ బహిష్కరించినటువంటి వారు, ఇందుర్తికి, ఇందుర్తికి చుట్టుప్రక్కల వున్న గ్రామాలన్నింటిని కూడ కమ్యూనిస్టులకు కంచుకోటగా వున్న గ్రామాలను ఛేదించుటకు యితరత్రా ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీని వుపయోగించుకొని, కాంగ్రెస్‌వారి సహాయముతో ఆనాడు జరిగినటువంటి సమితి ఎన్నికలలో బాలయ్యను మెంబరుగా ఎన్నిక చేసిన సందర్భములో యీ బాలయ్య అండ్ గ్రూప్ వారు ఇందుర్తిలో మా పార్టీని పతనం చేయడానికి హత్యారాజకీయాలకు పూనుకున్నారు. 25-8-1985 నాడు మా పార్టీ నాయకుడు అయిన చక్కని రైతు అయిన స్థానిక మాజీ సర్పంచు అయినటువంటి గునుకుల జనార్దనరెడ్డిగారికి దారుణంగా నాగిరెడ్డిపల్లెలో హత్య చేశారు. ఆ హత్య తరువాత కోర్టులో ఏమి జరిగిందో ఏమో గాని జమానతు మీద వారు బయటకు వచ్చి అక్కడ వుండే గ్రామాల్లో అనేకమైనటువంటి అల్లర్లు, దాడులు, విపరీతంగా మా కార్యకర్తలను కొట్టడం, చిత్రహింసలపాలు చేయడం జరిగింది. ఇదంగా కూడ వెంట వెంటనే పోలీసువారి

దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అయినా వారి అఘాయిత్యాలు ఆగలేదు. ఆ తరువాత కాంగ్రెస్‌ను వదలుకొని తెలుగు దేశములో ఆనాడు వున్నటువంటి జీవన్‌రెడ్డి తదితరులను వుపయోగించుకొని తెలుగు దేశము పార్టీని ఆసరగా తీసుకొని మళ్లీ వారి దురుద్దేశపూరితమైనటువంటి కార్యక్రమాలను ప్రారంభించారు. నేను జీవనరెడ్డిగారి దృష్టికి తీసుకువెళ్లాను. అయ్యా, మిమ్ములను ఆసరాగా తీసుకొని మా కార్యకర్తలను చంపి మా పార్టీని చిత్రహింసల పాలు చేయడానికి పూనుకుంటున్నారని చెప్పడం జరిగింది. అటువంటి వారి మీద ఎంక్వయిరీ చేసి తగిన చర్య తీసుకోవాలని కోరాము. అది జరుగకపోగా, యీ మధ్యన ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో వాతావరణం మరొక విధంగా మారిపోయింది. ఆ తరువాత వారు చేసింది ఏమిటీః నిన్నగాక మొన్న ఆ జనార్ధనరెడ్డిగారి కేసు ట్రయల్‌కు వచ్చిన సందర్భములో - 16 నాడు కేసు ట్రయల్‌కు వస్తూ వుంది - యీ లోపల అనేకమైనటువంటి క్రూర కృత్యాలు చేశారు. నా యింటి మీదకు కూడ వెళ్లారు. ఈ కేసును నీ భర్త నడుపుతున్నాడు, దీని వెనుకాల నాయకుడుగా యీయన ఏదో పైరవి చేస్తున్నాడు, ఒకవేళ ఎవరిచేతనైనా బయాన యిప్పిస్తే చంపిస్తామని ముగ్గురు గుర్తు తెలియనటువంటి కిరాతకులు నా యింటి మీదకు వెళ్ళి చంపుతామని నా భార్యాబిడ్డలను బెదిరించి వచ్చారు. ఆ విషయం కూడ ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఆ తరువాత రాజిరెడ్డిగారికి కూడ రహస్య లెటర్స్ వ్రాయడం, రహస్యంగా వ్యక్తులను పంపించడం, రాజిరెడ్డిగారిని, యీ కేసులో మీరు యిన్‌వాల్వ్ అయితే చంపుతామని బెదిరించడం జరిగింది. అంతేగాకుండా జనార్ధనరెడ్డికి మొదటి గవాయి అయినటువంటి బాల్‌రెడ్డిగారిని తిరుమలగిరిలో ఎటాక్ చేసి చంపడానికి ప్రయత్నం చేశారు. అది కూడ పోలీసువారి దృష్టికి వెళ్ళింది. ఆ తరువాత రెండవ గవాయి అయినటువంటి ఇందుర్తి ముస్లిం కార్యకర్తపైన దాడి చేశారు. వారి అన్న యింటికివెళ్ళి, మీ వాడు గవా యిచ్చినట్లయితే మిమ్ములను మీవాడిని కూడ చంపిస్తామని బెదిరించారు, 16 నాడు ఆ కేసు ట్రయల్ వుంది. 15 నాడు యిక గత్యంతరం లేదనుకొని రాజిరెడ్డిగారిని చంపడానికి దారుణమైనటువంటి కుట్ర పన్ని యీ విధమైనటువంటి బాంబులు, పిస్తోళ్లు వుపయోగించి, అయిదున్నర గంటలకు ఆయన భార్య తలుపు తీసి పాలు పిండి, యింటిలో పని చేస్తూ వుండగా, ఆకస్మాత్తుగా వచ్చి బిడ్డలను అడ్డం పెట్టి పిస్తోళ్ళతో కాల్చి దారుణంగా హత్య చేయడం జరిగింది. అటువంటి క్రూరులు ఒక హత్య నుండి బయట పడడానికి రెండవ హత్య చేయడం, రెండవ హత్య నుండి బయట పడడానికి మూడవ హత్య చేయడం ఎంత రాక్షసత్వమో కిరాతకత్వమో, అటువంటి దానికి ఏ పేరు పెట్టాలో తెలియడంలేదు, ఒకవైపు అట్టుడికినట్లుగా వుడుకుతున్న కరీంనగరం జిల్లా వాతావరణములో, యితరత్రా

యీ ప్రాంతాలలో అటువంటి వాతావరణాన్ని సృష్టించడానికి యీ కిరాయకుక్కలు, కిరాతకులు అరాచకులు రెండవ హత్య కూడ చేశారు. మరో హత్య చేస్తామని బెదిరిస్తున్నారు. ఈ హత్యలవల్ల తమ పబ్బం గడుపుకుందామని చేస్తున్నటువంటి ఆ దుర్మార్గుల ఆట కట్టించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ గూండాలకు, హత్యారాజకీయాలు చేసే యీ కిరాతకులకు సరైన శిక్ష యిచ్చే విధంగా ఈనాడున్న ప్రభుత్వం కట్టుదిట్టమైనటువంటి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మరొక విషయం. అటువంటి అరాచకులు ఏ పార్టీలోవున్నా - మా పార్టీ గాని మీ పార్టీ గాని-అలాంటి పార్టీ పిరాయింపుదారులు, అవకాశవాదులు, గూండాలు, అవసరం వచ్చినప్పుడు ఒకసారి కాంగ్రెస్ ప్రక్కన చేరడం, అధికారం మారితే తెలుగుదేశం ప్రక్కకు రావడం వీరిద్దరితో సాధ్యం కానప్పుడు ఉగ్రవాదులతో చేతులు కలిపి బాంబులు, బరిసెలు, ఈటెలు, యివి అన్నీ వుపయోగిస్తున్న కిరాతకులను యీనాడున్న అన్ని రాజకీయ పార్టీలవారు ఏకకంఠముతో ఖండించి తీరాలి. తగిన విధంగా ఈనాడున్న ప్రభుత్వం చర్య తీసుకోకుండా, మేము తెలుగు దేశం సభ్యత్వం తీసుకున్నాము. మేము తెలుగుదేశం సభ్యులము, కమ్యూనిస్టులు మాపైన ఏదో చేస్తున్నారని దురుద్దేశముతో మొరపెట్టుకుంటున్నారు, వారు యిక్కడే వున్నారు. యింకా ముఖ్యులను పట్టుకోలేదని తెలుస్తున్నది. నేను ఒక విజ్ఞప్తి చేస్తు న్నాను. తెలుగుదేశము వారికి - వారు యిటువంటి వాటిని సహించరు. వారు నిజంగా మిమ్ములను వాడుకోజూస్తున్నారు. వారు వాడుకోకుండా వారి మీద తగిన చర్య తీసుకొని సరైన మరణ దండన విధించే కార్యక్రమం చేపట్టాలని మీ ద్వారా ప్రభు త్వానికి మంత్రివర్యులకు సవినయముగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి : అధ్యక్షా, కొద్ది రోజుల క్రితం యీ హౌస్‌లో మన గౌరవనీయ హోం మినిస్టరుగారు "I am not a coward to go back" అన్నారు. ఎందుకంటే, యీ యాక్టివిటీస్‌ను కర్బ్ చేస్తానన్నారు. ఆవేశంగా చెప్ప డం జరిగింది. కాని యాక్చువల్‌గా ఏమి జరుగుతున్నదో ఒకసారి ఆలోచించండి. ఆ రోజు హోం మినిస్టరుగారు ఐ యామ్ నాట్ ఎ కవర్డ్ అన్నది ఓన్లీ ప్రకటన చేసేంతవరకేనా ?

Sri Vasanta Nageshwara Rao : Still I stand by what I have already stated.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి : శ్రీ రాజిరెడ్డిగారి దారుణ హత్య తరువాత వరంగల్‌లో ఒక కానిస్టేబుల్‌ను చంపడం జరిగింది, మరొక కానిస్టేబుల్‌ను గాయ పరచడం జరిగింది. రాష్ట్రములో రోజు రోజుకు ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీస్ ఎక్కువ

అవుతున్నాయి. వాటిని కర్బ్ చేయడానికి యిన్‌కెమెరా మీటింగులాంటిది పెట్టి డిస్కస్ చేస్తే బాగుంటుంది. ఈ సందర్భములో ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. హోం మినిస్టరుగారు వాటి మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రములో తెలంగాణ జిల్లాల్లోని యింటర్‌స్టేట్ బోర్డర్సును సీల్ చేయాలి. ఎందుకంటే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సాల నుండి అమునెషన్ గాకుండా కొంత మంది మనుష్యులు యిన్‌ఫిల్ట్రేట్ అవుతున్నారు యీ ఎక్స్‌ట్రీమిస్ట్ యాక్టివిటీస్ కొరకు. వాటిని చెక్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అసలు యీ యాక్టివిటీస్ ఎందుకు జరుగుతున్నవి? ఎకనామిక్ రీజన్స్ ఓన్లీ. ట్రయిబల్స్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు కొంత మంది స్వార్థపరులు. ట్రయిబల్ విమెన్‌ను కూడ మేరేజ్ చేసుకొని వారి ఆస్తులను కైవసం చేసుకుంటూ ఆ ట్రయిబల్స్‌లో ఒక విధమైనటువంటి నిరాశ, నిస్పృహలను సృష్టించారు. కాబట్టి యీ యాక్టివిటీస్ ఎక్కువ అవుతున్నాయి. ప్రభుత్వం యివి అన్నీ గమనించి, ఆ ట్రయిబల్స్‌కు ఏదైనా చేయూత యిచ్చి ఎకనామిక్ ప్రోగ్రామ్స్ తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అందులో భాగంగా ప్రభుత్వం ముఖ్యంగా రివర్ బెల్ట్స్‌లో విజిలెన్సును యింటెన్సిఫై చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

ముఖ్యంగా గోదావరి ప్రాంతాలకు సంబంధించినటువంటి ఏటూరునాగరం, **11·30 A.M.** పాడేరు, అరకు, బూరుగుపాడు, ఇల్లందు మొదలైన ప్రాంతాలలో ఇంటెన్సిఫైడ్ విజిలెన్సు పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. అవసరమైతే మనం హెలికాప్టర్స్ కూడా ఉపయోగించవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాలలో తరచుగా తిరగడం చాలా అవసరం. ముఖ్యమంత్రిగారు వెళ్లిన ప్రతి మీటింగుకు దాదాపు 2 వేల మంది పోలీసు పర్సన్స్ ఉంటారు కనుక ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాలకు విజిట్సు ఎక్కువ చేయాలని మనవిచేస్తున్నాను. పోలీసు సిబ్బందికి వైర్‌లెస్ సెట్సు యుద్ధప్రాతిపదిక మీద ఇవ్వాలి. ముఖ్యంగా ఇన్‌టెన్సివ్ సెర్చి చేయవలసిన అవసరం ఉంది. వారు ఎక్కడ ఉన్నా సెర్చి చేసి అరెస్టు చేయవలసిన అవసరం ఉంది. అరెస్టు చేయమనేటప్పుడు ఒక ప్రికాషనరీ మెజర్ తీసుకోవలసిన అవసరం ఉంది. అమాయకులను ఏ పరిస్థితులలోను హెరాస్ చేయకూడదు. పోలీసులకు అధునాతనమైన వైర్‌లెస్ సెట్సు అన్ని సమకూర్చి వీలైతే రివర్, ఫారెస్టు బెల్టులో విజిలెన్సు పెట్టి వారి చర్యలను అణచాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. ఎస్. చంద్రమౌళి : ఈ రాజిరెడ్డిగారు కరీంనగర్ జిల్లాలో ప్రముఖమైన కమ్యూనిస్టు కార్యకర్తగా పేరు పొందారు. ఆయన ప్రజాస్వామ్యంలో నమ్మకం

ఉన్నటువంట వ్యక్తి. వారిని 15వ తేదీన దారుణంగా కాల్చి చంపడం జరిగింది. ఈ చర్యను ఎవరూ హర్షించరు. నేను బాధ పడుతున్నాను. మనకు పోలీసు యంత్రాంగం ఉంది, మనకు ఇంటిలిజెన్సు డిపార్టుమెంటు ఉంది. అయినప్పటికి ఇటువంటి ఘాతుకమైనటువంటి కృత్యాలను మనం నివారించలేకపోతున్నాము. ఈ సమావేశం అవుతున్న రోజులలో ఎన్నో హత్యలు జరిగాయి. శ్రీ రాజిరెడ్డిగారిని రాజకియ విభేదాలవల్లనే చంపారనే విషయం మనం గమనించవలసిన అవసరం ఉంది. రాజకియ విభేధాలవల్ల మనిషి మనిషిని చంపుకునే విధంగా ప్రవర్తిస్తే సమాజం ఎక్కడికి పోతుందో మనం అర్థం చేసుకోలేకుండా ఉన్నాము. ఈ హింసావాదానికి, ఈ ఘాతుక చర్యలకు పాల్పడేవారు మామూలు మనుషులు కూడా కాదు, బాగా చదువుకున్న వారు ఉన్నారు. వారు ఇటువంటి ఘాతుక కృత్యాలకు ఎందుకు పాల్పడుతున్నారని మనం చూస్తే మానవ ప్రవృత్తిలో, మానవ నైజంలో మార్పు రావాలని మనం ఆశించవలసిన అవసరం ఉంది. మానవ ప్రవృత్తిలో మార్పు రాకుండా హింసకు హింస, కాలుకు కాలు, చేయికి చేయి అనె వాదం ఏదైతే ఉందో అది ప్రబలితే, అది ఒక ఉద్యమంగా ఉంటే దానిని ప్రజలు సహించరని మనవిచేస్తున్నాను. ప్రజలకు సన్నిహితం కావాలనుకుంటే ఇటువంటి కార్యక్రమాలు కాకుండా ప్రజలకు భూములు పంచే కార్యక్రమంలో పాలు పంచుకొని దానికోసం పోరాటం చేయవచ్చు. లేదా పేద ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు - ఇటువంటి వారికి సహాయం చేయడానికి ఏమైనా పోరాటం చేసారంటే అర్థం ఉంది. అటువంటి దానికి కాకుండా కేవలం వారు రాజకియంగా విభేధించినంత మాత్రాన ఇటువంటి ఘాతుకాలు చేస్తున్నారంటే ప్రభుత్వం తీవంగా ఆలోచించి కఠినమైన చర్యలు తీసుకోవాలి. పోలీసు యంత్రాంగం యొక్క విఫలతవల్ల కూడా ఇవి జరగడం లేదని మనవిచేస్తున్నాను. మనం ఎన్నో రకాలైన కార్యక్రమాలు చేస్తున్నాము. ప్రజలకు సేవ చేయాలి, పోలీసు యంత్రాంగం బాగా పని చేయాలని మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నా ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం. మానవ ప్రవృత్తిలో మార్పు రావాలనేది నిర్వివాదాంశమని మనవిచేస్తున్నాను. అనేక రకాలైన సోషల్ వెల్ఫేరు ఆర్గనైజేషన్సు కాని అనేక రకాలైన నీతిబోధక సెంటర్సు కాని ఓపెన్‌చేసి వారికి శిక్షణ ఇస్తే మనుషులలో మార్పు వస్తుంది. రాజకీయ సిద్ధాంతాలనుబట్టి కాని ఇటువంటి కార్యక్రమాల వల్ల కాని మార్పు రాదు. అదీగాకుండా సోషల్ ఎకనామిక్ యాస్పెక్టు కూడా మనం ఆలోచించాలి. సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడినవారు ఇటువంటి దురాగతాలకు పాల్పడే అవకాశం ఉంది. ప్రభుత్వం పేదవారికి సాంఘిక సంక్షేమ పథకాలు, చదువుకున్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే పరిస్థితి కలుగజేసి ఇటువంటి సంఘ వ్యతిరేక శక్తులను

రూపుమాపవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. శ్రీ రాజిరెడ్డిగారి మరణానికి తీవ్ర సంతాపాన్ని ఈ సభాముఖంగా వ్యక్తంచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : వారిని ఐడెంటిఫై చేయుటకు 30, 40 గ్రామాలను ఒక బ్లాక్‌గా చేసి ఇంటెన్సివ్ సెర్చి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇది నా సలహా.

(Sri H. B. Narsegowd in the Chair)

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి : అధ్యక్షా, ఈ నెల 15వ తేదీ ఉదయాన స్థానిక భూస్వాములయొక్క ప్రోద్బలంతో కొంతమంది గూండాలు శ్రీ రాజిరెడ్డిగారిని హత్య చేయడం జరిగింది. స్థానిక భూస్వాములు కాంగ్రెస్ హయాములో కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ పేరుతో చెలామణి అవుతున్నారని వినికిడి. శ్రీ రాజిరెడ్డిగారు 15వ తేదీకన్నా ముందు 11, 12 తేదీలలో అసెంబ్లీ ఆవరణలోకి వచ్చి మమ్ములను కలసి వెళ్లారు. ఆయనను క్రూరంగా హత్య చేయడం జరిగింది. భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా లంచగొండితనానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజాస్వామ్యం కాపాడడానికి పెద్దఎత్తున పోరాటం చేసాడు. తెలంగాణా పోరాటంలో కూడా నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్నాడు. తరువాత ఆంధ్రప్రదేశ్ సమైక్యత గురించి మాతోబాటు పోరాటంలో పాల్గొన్నాడు. ఆయన కమ్యూనిస్టు పార్టీ ముఖ్య కార్యకర్త. ఇంతవరకు ఈ హత్యలో కొంతమందిని అరెస్టు చేసారు. ఎవరైతే స్థానికంగా భూస్వాములు ఉన్నారో, ఎవరైతే ఈ హత్య వెనుక ఉన్నారో వారిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. దీనిని సిబిసిఐడి ద్వారా విచారణ చేయించాలి. ఈ హత్య వెనుక ఎవరెవరైతే ఉన్నారో వారందరినీ వెంటనే అరెస్టు చేయవలసిన అవసరం ఉంది. వారిపైన కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. హోం మినిస్టరుగారు గతంలో ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. ఎవరు హత్య చేసినా, ఎవరు హత్యలో పాల్గొన్నా - వారు ఏ పార్టీకి చెందినవారైనా వారిమీద చర్యలు తీసుకొనడానికి మేము వెనుకాడే ప్రసక్తి లేదని ప్రకటించారు. ఇప్పుడు ఈ హత్య వెనుక భూస్వాములు ఉన్నారు. వెంటనే వారిని అరెస్టు చేయవలసిన అవసరం ఉంది. గుండాలను అరెస్టు చేయించాలి సిబిసిఐడి ద్వారా ఎంక్వయిరీ చేయించి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. హోం మంత్రిగారు నిర్మొహమాటంగా, ఎటువంటి విచక్షణ లేకుండా ఈ సభలో స్టేట్‌మెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వసంతనాగేశ్వరరావు: అధ్యక్షా, 15-9-85 తెల్లవారుజామున 5-30 గంటలకు కరీంనగర్ జిల్లా ఇందుర్తిగ్రామ వాస్తవ్యులు చింతుప్పుల బాలయ్య యెల్లారెడ్డి,

భూమయ్య కొత్తపల్లి వాస్తవ్యులు బాలిరెడ్డి కాంచనపల్లి వాస్తవ్యులు రాజయ్య, మరి కొంతమంది కలసి తుపాకి, బాంబులు గొడ్డళ్లతో కరీంనగర్ జిల్లా సిపిఐ రైతు సంఘం కార్యదర్శి, ఓగులాపురం సర్పంచ్ అయిన మునుగు రాజిరెడ్డిగారి ఇంటిలో ప్రవేశించారు. వారిలో కొందరు సిపిఐ (ఎంఎల్) ప్రజా పోరాట వర్గానికి చెందిన వారు. వీరు రాజిరెడ్డి భార్యను కొట్టి 18 సంవత్సరాల వయస్సుగల ఆయన కుమార్తెను పట్టుకొని రాజిరెడ్డి బయటకు రాకపోతే ఆమెను చంపివేస్తామని బెదిరించారు. రాజిరెడ్డిగారు మరో తలుపు గుండా పెరటిలోకి ఆత్మరక్షణార్థం తప్పించుకొని వెళ్లారు. ఆయన కుమార్తెను చంపుతామని బెదిరించగా రాజిరెడ్డిగారు బయటకు వచ్చారు. అప్పుడు నిందితులు క్రూరలు, గొడ్డళ్లతో ఆయనను చంపేశారు. మరణించిన రాజిరెడ్డిగారి పిస్టలును ఎత్తుకుపోయారు. వారు పోతూపోతూ బాంబులు వేసి పారిపోయారు. ఐపిసి 149తో పాటు 148, 397 సెక్షన్స్ క్రింద, ప్రేలుడు పదార్థాల చట్టములోని 3, 5 సెక్షన్స్ క్రింద తరువాత ఆయుధాల చట్టములోని 25 (ఎ) సెక్షన్ క్రింద కొహెరా పోలీసు స్టేషన్‌లో 91/85గా కేసును నమోదు చెయడం జరిగింది. ఇదివరలో కార్యకలాపాలకు వ్యతిరేకించినందుకు గాను కొత్తపల్లి వాస్తవ్యులు సిపిఐ కార్యకర్త గుణకుల జనార్ధనరెడ్డిని రెండు సంవత్సరముల క్రితంపై నిందితులు హత్య చేశారు. ఈ నిందితులను అరెస్టు చేశాక బెయిల్‌పై విడుదల అయినారు. ఈ కేసులో నిందితులకు వ్యతిరేకముగా సాక్ష్యము ఇస్తున్న వారికి నాయకత్వం వహించి వారికి నైతికంగా ధైర్యం కోల్పోకుండా చెపుతూ ఉండడమే ఈ హత్యకు కారణం. ఈ కేసును 16-9-85కి కరీంనగర్ సెషన్ కోర్టు విచారణకు పోస్టు చేశారు. ప్రస్తుతం శాంతిభద్రతలు నిర్వహించడం కోసం ఓగులాపురం, ఇందుర్తి, గంగిరెడ్డివల్లి గ్రామాలలో పోలీసు దళాలను ఏర్పాటు చేయడం జరిగింది. పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతముగా ఉంది. ఈ కేసును తదుపరి దర్యాప్తుకోసం సిఐసిఐడికి బదిలీ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ సందర్భములో ఇక్కడ సిపిఐ శాసనసభపక్ష నాయకులు గౌరవనీయులైన రాజేశ్వరరావుగారు ఈ సంఘటన జరగగానే నా దగ్గరకు వచ్చి పూర్తి వివరాలు ఇచ్చి ఎంక్వాయిరీ చేయించమని చెప్పి ఆ సందర్భములో అక్కడ కొంతమంది కార్యకర్తలకు ప్రమాదం ఉందని చెప్పిన దానికి తగు ఏర్పాట్లు చేయడం జరిగింది. పోతే విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ఇందులో ఎవరికి సంబంధించి ఉన్నప్పటికి నేను ఈ శాసనసభా పక్షముగా చెపుతున్నాను. ఎంతటి వారికి, ఎటువంటి వారికి ఎక్కడయినా ఈ కేసుతో సంబంధము ఉంటే ఈ ప్రభుత్వం ఎవరిని ఉపేక్షించదు, నేను హోమ్ మంత్రిగా ఉన్నంత కాలం అది జరగదని హామీ ఇస్తున్నాను. ఇందులో భూస్వామ్య వర్గాలు ఉన్నా లేక అతివాద రాజకీయాలు ఉన్నా, లేకపోతే గతములో అవిభక్త

తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు జీవన్‌రెడ్డి ముసుగులో కొంతమంది వ్యవహారం చేసి ఉన్నటువంటి వారు ఉన్నా, ఏ రకంగా ఉన్నప్పటికి కూడా ఈ విషయము మొత్తం క్షుణ్ణంగా ప్రభుత్వ దృష్టిలో ఉంది. అది ఏమి చేయాలనేటటువంటిది కూడా ప్రభుత్వానికి తెలుసు. ఆ కార్యక్రమాలు తప్పకుండా చేస్తూ ఉంది. శ్రీ రాం భూపాల్‌చౌదరిగారు ఏడెనిమిది మంచి సూచనలు చేశారు. ప్రభుత్వం ఈ ఉగ్రవాద కార్యక్రమాలను అదుపు చేయడానికి అప్పుడే కార్యక్రమాలు చేపట్టింది. దీనిలో వెనుకాడే ప్రశ్న లేదు. అదేరకంగా వారు ఇచ్చిన సూచనలను మేము పూర్తిగా పరిశీలించి, ఈ తీవ్రవాద కార్యక్రమాలను అరికట్టేదానికి ప్రయత్నం చేస్తూ ఉన్నాము. ఇందులో గౌరవసభ్యులు చిన్నమల్లయ్యగారు ఇతర పెద్దలు చెప్పినట్లుగా అక్కడ ఉన్నటువంటి బీభత్సము, భయానక పరిస్థితి సృష్టించిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని దీనిలో పోలీసు తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్) : ఇది అతి దారుణమైన మర్డర్. ఇటువంటి సంఘటనలు రాష్ట్రములో అనేక ప్రాంతాలలో జరుగుతున్నాయి. ఈ నక్సలైట్స్ ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేకుండా ప్రభుత్వోద్యోగులను, పోలీసులను, ప్రజానాయకులను హత్య చేస్తున్నారు. రేపే రకంగా చేస్తారో చెప్పడానికి వీలులేదు. అయితే దీనిలో కొంతమంది భూస్వామ్య వర్గాలతో కలసి ఈ దారుణమైన హత్య చేశారు. ఇప్పటికి అక్కడ స్థానికంగా ఉండేటటువంటి భూస్వాముల కుటుంబాల మద్దతుతో ఇది జరిగింది. వారి ప్రేరేపణ దీని వెనకాల ఉంది. ఈ కేసులో నుండి తప్పించుకోడానికి వారు సంపూర్ణముగా ప్రయత్నాలు చేస్తున్నారు. అటువంటి వారిని విడిచిపెట్టకుండా శిక్షించాలి. సిబి సిఐడి చేత ఎంక్వయిరీ చేయిస్తామన్నారు, మంచిదే. రాష్ట్రములోని వెనకబడిన ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో, ఆదిలాబాదు జిల్లాలో కూడా ఇది ఉంది. కరీంనగర్, ఖమ్మం, అదిలాబాదు జిల్లాలలో తీవ్రంగా ఉంది. దీని మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో వ్యవహరించాలి. లేకపోతే ఇది మరింత ఉధృతం అవుతుంది. జిల్లాకు ఇద్దరు ఎంఎల్‌ఏలను చంపాలని హిట్ లిస్ట్ పెట్టుకున్నట్లు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. జిల్లాకు ఆ ఇద్దరు ఎంఎల్ ఏలు ఎవరు అనేటటువంటిది తెలియదు. ఎంఎల్‌ఏలను టార్గెట్‌గా చేస్తున్నారని పత్రికలలో వార్తలు చూస్తున్నాము. వీటిని అన్నిటిని ప్రభుత్వం పరిశీలించి మాటలతో కాకుండా చేతలతో, ఆచరణలో చూపి ఈ కార్యక్రమాలను అణచి వేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : ఈ ఉగ్రవాద కార్యక్రమాలు, ఇటువంటి దౌర్జన్యాలను కంట్రోల్ చేయడానికి మొత్తం పోలీస్ పెరసానెల్‌ను ఉపయోగిస్తున్నాము. ఒక సెన్స్ ఆఫ్ డివోషన్, డెడికేషన్ ఉన్న ఆఫీసర్స్ కానివ్వండి, పోలీస్ కానిస్టేబుల్స్ కానివ్వండి వారికి ప్రత్యేకంగా ఇన్‌సెన్‌టివ్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మీరు ఇచ్చేటటువంటి ఇన్‌సెన్‌టివ్స్ వెనువెంటనే ప్రకటిస్తే బాగా ఉంటుంది. అలా కాకుండా ఎప్పుడో నవంబర్ 1న, లేకపోతే జనవరి 26న కాకుండా బెనిఫిషియరీష్‌కి ఇమ్మీడియేట్‌గా ఇస్తున్నామని తెలియజేస్తే బాగుంటుంది. డిలే చేస్తే దాని వల్ల కొంత అసంతృప్తి రేంక్ అండ్ కేడర్‌లో ప్రబలుతుంది. కాబట్టి దీని గురించి ప్రత్యీక శ్రద్ధ తీసుకొని మీరు చేయదలచుకొన్నది వెనువెంటనే చేయమని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : గౌరవసభ్యులు మల్లేష్‌గారు, ప్రభాకరరావుగారు చెప్పిన సూచనలను దృష్టిలో పెట్టుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటాము. పోతే రాజేశ్వరరావుగారు అక్కడ గౌరవసభ్యులు చినమల్లయ్యగారి రక్షణార్థం గార్డును ఇవ్వాలని అదే రకంగా వెంకటరెడ్డిగారికి కూడా గార్డును ఇవ్వాలని చెప్పి అడిగారు. ఈ సభా సమక్షములో మనవిచేస్తున్నాను. చినమల్లయ్యగారి రక్షణార్థం ప్రభుత్వం గార్డును సమకూరుస్తుందని నేను ప్రకటన చేస్తున్నాను.

re : Conversion of Chenchu Tribals into Christianity by District Tribal Welfare Officer in Achampet area of Mahaboobnagar District.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) : అధ్యక్షా, మనది సెక్యులర్ కంట్రీ. ఎవరి మతం వారు అవలంభించవలసిందే. అలాగే మన రాజ్యాంగం నిర్ణయించింది. అయితే మత కన్‌వర్షన్స్ కూడా ఈ మధ్యలో ఎక్కువగానే అయ్యాయి. అయితే విదేశీ పెట్టుబడులో లేకపోతే ప్రలోభాలో లేకపోతే బెదిరించో ఈ విధముగా మత మార్పిడులు జరుగుతున్నాయి. ఇవి మామూలుగా జరిగిపోతున్నాయి, అది మనకు తెలిసినదే. కాని ఒక అధికార హోదాలో ఉండి, ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రభుత్వం యిచ్చిన హోదాను దుర్వినియోగ పరిచి అమాయక, దుర్భర దారిద్ర్యముతో బాధపడే చెంచు పిల్లలను క్రిష్టియన్స్‌గా మార్చడం ఎంత నీచమైన పనో మీరు ఒకసారి ఆలోచించాలి. డి.ఇ.వో జి.ఓ.ఆల్.టి.నం. (7036) వేర ఒక ప్రీమెట్రిక్ స్కూల్ వరకు ఫ్రీగా ఇంటిలిజెంట్ స్టూడెంట్స్‌ను ఒక మంచి కాన్వెంట్ స్కూలు - వాలంటరీ ఆర్గనైజేషన్ నడిపే స్కూలులో చేర్పించాలనే సాకుతో ఈ అదికారి నాగేంద్రకుమార్, మహబూబ్‌నగర్ జిల్లా ట్రయిబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈ కార్యక్రమాలకు పాల్పడుతున్నాడు. ఇది గత సంవత్సరం నుంచి

నిరాటంకంగా సాగుతూనే ఉంది. గత సంవత్సరం పేపర్స్‌లో కూడా వచ్చింది. కలక్టరుగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. మరి ఎటువంటి చర్య తీసుకోవడం జరగలేదు.

ఇంటెలిజెంట్ విద్యార్థులను సెలెక్టు చేసి, మంచి స్కూల్లో చేర్పించి, మంచి ట్రెయినింగ్ యిప్పించాలనేదే జి.ఒ. 7036 యొక్క ఉద్దేశము. దానికి కన్వీనర్‌గా జిల్లా కలెక్టరు వుంటారు. జిల్లా ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరు, డి.ఇ.ఒ. వీరిద్దరు మెంబర్సుగా వుంటారు. ఈ ముగ్గురు కలిపి, క్లాసులు తర్ఫీదుచేసి, పరీక్షలు నిర్వహించి, ఎవరయితే మంచి మార్కులు సాధిస్తారో వారిని మంచి స్కూల్లో చెర్పించాలని ఆ జి.ఒ.లో సూచించి వుంది. అందుకు భిన్నంగా ఈ అధికారి ఈ నెల 23వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట ట్రయిబల్ ఏరియా, అది చెంచు ప్రాంతం, అక్కడకు ప్రభుత్వపు జీపు నెం ఎ.పి.ఎం 6544లో వెళ్లారు. అతని వెంట ముగ్గురు నన్సును తీసుకొని వెళ్లారు. మన్ననూరు అనే గ్రామానికివెళ్లి, అక్కడ చెంచు స్కూలును తనిఖీ చేశారు. స్కూలులో ఎందరు పిల్లలున్నారో లేచి నిలబడమని కోరడం జరిగింది. వాళ్లనుద్దేశించి ఈ ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరు మాట్లాడుతూ, ఇక్కడ వుంటే తిండి లేదు, భోజనం సక్రమంగా వుండదు, సౌకర్యాలు సక్కగా లేవు, అదుగో అక్కడి (ప్రక్క క్రిస్టియన్ స్కూలును చూపుతూ) స్కూలుకు వెళ్లితే మంచి చదువు, మంచి తిండి, మంచి సౌకర్యము లభిస్తాయని చెప్పడం జరిగింది. కొంత మంది పిల్లలను పాటలు పాడమని కోరినారు. సాధారణంగా వాళ్లు వందేమాతరం, మా తెలుగు తల్లికి మల్లెపూదండ అనే పాటలు పాడారు. అపుడు ఆయన, అవి చండాలమైన పాటలు, ఇంత కంటేమంచి పాటలు పాడుదాము అని చెప్పి, క్రైస్తవ సంబంధమైన పాటలు పాడించారు. ఈ విధంగా మీరు పాఠాలు నేర్చుకోవాలని వారితో అనడం, ఆ పిల్లల హృదయాలలో ఇప్పటి నుంచే చిగురించేలా మతమార్పిడి గురించి ఆ ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరు చెప్పడం జరిగింది. పిల్లలను నిలబెట్టి, మీలో ఎంతమంది వస్తారని అడిగాడు. మహబూబ్‌నగరు జిల్లాలో ట్రయిబల్ సెక్షన్ క్రింద జి.ఒ. 7036 ప్రకారం మూడు స్కూళ్లను ఎంపికచేసి, 33 మంది బెస్ట్ పిల్లలను సెలెక్టు చేసి అందులో చేర్చాలని వారి ఉద్దేశము. కావలసిన బోర్డింగు, లాడ్జింగ్ మిగతా విషయాలు గాని ప్రభుత్వము ఖర్చు పెట్టుకోవలెనని వుంది. వీళ్లను సేంట్ కాన్వెంట్ ఎగ్నెస్ హైస్కూలు, జడ్చర్ల, భారతీయవిద్యా నికేతన్ కాన్వెంట్ స్కూలు బ్రాహ్మణపల్లి, కల్వకుర్తి ఈ మూడు స్కూళ్లలో చేర్పించడానికి వారిని బలవంతం చేశారు. కాని ఏ పిల్లవాడు ఒప్పుకోలేదు. మరో

రోజున ఇదె నన్ను తీసుకొని పోయారు, అపుడు కూడా ప్రక్కన డి.ఇ.ఒ. వున్నాడు. క్రితం రోజు మాదిరి రెండవ రోజు కూడా క్లాసులకు వెళ్లి క్రైస్తవ మతం గురించి చెప్పడం జరిగింది. అటువంటి వారిని ఆఫీసర్లుగా సెలెక్ట్ చేయడం జరిగింది. ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరుగా వుంటూ ఈ విధంగా మతమార్పిడికి ప్రయత్నించడం ఎంత నేరమో ఆలోచించాలని కోరుతున్నాను. దీనికి ప్రత్యక్ష సాక్ష్యము విద్యార్థులు, పిల్లలు వున్నారు. గత సంవత్సరం 60 మంది పిల్లలను మన్ననూరు, సిద్ధాపూరు, అప్పాయిపల్లె, అచ్చంపేట, రంగాపూర్, దానాల, చెంచు గూడెం, జంగారెడ్డిపల్లెల నుండి సెలెక్టుచేసి, భారతీయవిద్యానికేతన్ స్కూలు వదిలి వేసి, మిగతా రెండు స్కూళ్లలో చేర్పించారు. ఒక వారంరోజులు కూడా వుండ కుండా ఈ 60 మంది పిల్లలు పారిపోయి వచ్చారు. తల్లిదండ్రుల అనుమతి లేకుండా తీసుకొని వెళ్లారు. ప్రభుత్వ ఆఫసరే ఈ మత మార్పిడికి పాల్పడడం దురదృష్టకరం. వీరిమీద హైలెవెల్ ఆఫీసర్లచేత ఎంక్వయిరీ చేసి, కఠినమైనచర్య తీసుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : అధ్యక్షా, నాగేంద్రకుమార్ అనే ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరు, మహబూబ్‌నగరు జిల్లాలో అనేక పాఠశాలల్లో వున్న గిరిజన పిల్లలను వాళ్ల తల్లిదండ్రులయొక్క బలహీనతను ఆధారం చేసుకొని మత మార్పిడికి ప్రయత్నం చేస్తున్నాడు. ఇది ఇదివరకు పేపరులో కూడా వచ్చింది. ఇంతవరకు ఎంక్వయిరీ జరిగిందా? లేకపోతే ఇపుడయినా ఈ నాగేంద్రకుమార్ మీద వెంటనే తగినచర్యలు తీసుకోడానికి ప్రభుత్వము సిద్ధంగా వుందా? ఈ కన్‌వర్సన్ ఇంటూ క్రిస్టియానిటీ ఇది సీరియస్ ఇస్యూ. దీన్ని అపకపోతే అన్ని గిరిజన పాఠశాలలకు ప్రాకే అవకాశముంది. కలెక్టరు లెవెల్‌లో వెంటనే ఎంక్వయిరీ చేయించండి. విద్యార్థులను అడిగినచో మంచి సాక్ష్యం వస్తుంది. ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరును బదిలీచేసి, చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. వేణుగోపాలచారి (నిర్మల్) : అధ్యక్షా, ఇపుడు గౌరవ సభ్యుడు మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుచున్న మతమార్పిడి గురించి చెప్పారు. ఇది రెండు సంవత్సరాలుగా జరుగుచున్నది. ఆదిలాబాదు జిల్లాలో ఇటువంటిది జరగడం పేపర్లో కూడా చూశారు. ఇటువంటి మతమార్పిడికి డి.ఇ.ఒ; జిల్లా ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరు నాగేంద్ర కుమారుగారు పాల్పడడం చాలా దారుణమైన విషయం. వారు స్వామి అనే టీచరును విద్యార్థుల ముందే బెదరించి బెల్‌కొట్టమని చెప్పడం ఉపాధ్యాయ వృత్తికే అవమానం చేశాడు. ఆ అధికారులపై వేరే సెక్రటేరియట్

లెవెల్ నుండి హైలెవెల్ ఆఫీసర్లను పంపి ఎంక్వయిరీ జరిపి, వారిని బదిలీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : అధ్యక్షా, ఈ మతమార్పిడి విషయం చూస్తే, గిరిజనుల ఆర్థికపరిస్థితిని బట్టి, వారి పేదరికాన్ని బట్టి, ఇతర మతస్థులవారు వారి మతానికి తీసుకొని పోవడానికి ప్రయత్నం చేస్తూ వుంటే ప్రభుత్వము దాన్ని అరికట్టాలి గాని, ఇక్కడ శోచనీయం ఏమిటంటే, ఎవరయితే గిరిజనుల అభివృద్ధి ఆకాంక్షించి, వారికి తోడ్పడాలని ప్రభుత్వ అధికారులుగా నియమింపబడ్డారో, వారే మతమార్పిడికి పాల్పడితే, ఇక వారిని రక్షించేది ఎవరు? కంచే చేను మేసినట్లవుతుంది. గిరిజనులకు ఈ రకంగా చేస్తాము, ఆ రకంగా చేస్తామని ప్రభుత్వము చెబుతున్నప్పటికి, ఆ అధికారులు ఎందుకు పాల్పడ్డారు? వారు ఎవరి అధీనంలో వున్నారు? పేపర్లో వచ్చినా కూడా అటువంటి అధికారులపైన జిల్లా కలెక్టరు ఎందుకు చర్య తీసుకోలేదు? డి.ఇ.ఒ. మరియు ఈ ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసరు వెంట ఈ ముగ్గురు నన్స్ ఎందుకు వెళ్లినట్లు? దీన్నిబట్టి మతమార్పిడికనేది క్లియర్‌గా తెలుస్తున్నది. ప్రచారం చేసుకోడానికి వెళ్లారని రూఢి అవుతున్నది. ఒక స్కూలుతో సంబంధం వున్న వారు పరొక స్కూలుకు పోవలసిన బాధ్యత ఎవరు కల్పించారు? దీనిని వెనువెంటనే మాన్పించకపోతే చిన్న పిల్లలలో త్వరగా వంటబట్టే అవకాశం వుంది.

గిరిజన స్కూల్సుకు ముగ్గురు మహిళా క్రైస్తవ మత బోధకులు కూడా 12-00 Noon
వెంబడి వెళ్లారని అంటున్నారు. ఇది చాలా శోచనీయం. అధికారులే చెబుతున్నారు, ఇక్కడ మీకు తిండి దొరకడం లేదు. మిషనరీ స్కూల్సుకు వెళ్లితే అక్కడ అన్ని సదుపాయాలు దొరుకుతాయి అని చెప్పడం ఎంతవరకు సమంజసం? జాతీయ గీతాలు ఆలాపిస్తే ఈ పాటలు పాడడం ఎందుకు? అని ఇతర మతస్థులు అనడం, మన అధికారులు ఊరుకోవడం చూస్తే చాలా శోచనీయంగా ఉంది. అక్కడ రెండు రోజుల కార్యక్రమాలు ఎందుకు పెట్టుకున్నారో నాకు అర్థం కావడం లేదు. ఆగస్టు 21వ తేదీన అచ్చంపేట, అగస్టు 22వ తేదీన అచ్చంపేట. తాలూకాలో కార్యక్రమాలు జరిగాయి. ఒక రోజు జరుగవచ్చు రెండు రోజులుగా మత ప్రచారానికి, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు, గిరిజన అధికారి, వారి వెంబడి ముగ్గురు మత ప్రచారకులను తీసుకుని వెళ్లినందుకు కలెక్టరు గారు చర్యలు తీసుకోవాలి. మత మార్పిడులు గ్రామ స్థాయిలోనే కాదు పట్టణ, నగరాలలో కూడా జరుగుతున్నవి. మతంలో సంబంధము ఉన్న స్కూల్సులో జాతీయంగా కుల, మత బేధాభిప్రాయాలు పాటించుకుంటూ గాజులు, బొట్టు పెట్టుకుని వస్తే అట్లాగ పెట్టుకుని రాకూడదని

ఆంక్షలు విధిస్తున్నారు. కొన్ని పాఠశాలలలో జరుగుతున్నది. మా పాత బస్తీలో హరిజనులు, గిరిజనులు, దళిత వర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. మా ప్రాంతములో జానేమియా స్కూలు ఉంది. అందులో కొంతమంది మతస్థులకే అడ్మిషన్సు, హాస్టలు వసతి కల్పిస్తున్నారు. మతానికి బాగా ఎంపార్టెన్స్ యిస్తున్నారు. మత ప్రచారం కోసం ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. దీనికి పునాది కాంగ్రెసు ప్రభుత్వములో పడింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక దీనిని బాగా ప్రోత్సహిస్తున్నది. మతం మార్పిడికి పాల్పడ్డ అధికారుల మీద చర్యలు తీసుకొని శిక్షించాలని కోరుతున్నాను. మహబూబునగర జిల్లా కలెక్టరు ఆ జిల్లాలోని అధికారుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Mrs. Marjorie M. Godfrey (Nominated) : Chairman, Sir, I just came to understand the question that the Tribal Welfare Officer has been admitting certain children into Christian schools I think the question is framed wrongly by saying that they have been converted into Christianity by putting into the schools. Most of our people here have been educated in the Christian schools. I must say that the Christian schools do not try to convert anybody from their religion into christianity. If they want to join Christianity, it is at their own free will and pleasure. They are not forced By going to the Christian schools, you can be well assured that they are not being converted into christianity. That is what I wanted to make clear.

గిరిజన సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ జి. రామారావు)

అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీ పి. నాగేంద్ర కుమార్ పై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన విషయం ఇది. ఆయన తన అధికారాలను దుర్వినియోగపరుస్తూ మహబూబ్‌నగర్ జిల్లా, అచ్చంపేట తాలూకాలోని చెంచుబాల బాలికలను క్రైస్తవులుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని, హిందూ చెంచులలో భయాందోళనలు కల్గిస్తున్నారని ఆ ఆరోపణలలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలను 2-9-1985 తేది 'ఉదయం' దిన పత్రికలో ఒక వార్తగా ప్రచురించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి 21-8-1985 తేదీన అచ్చంపేట తాలూకాలోని మన్ననూరులోగల గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలను సందర్శించారని, ఆయనతోపాటు జిల్లా విద్యాశాఖాధికారి. జడ్చెర్లలోని సెయింట్ అగ్నెస్ బాలికొన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు మహిళా క్రైస్తవ మత బోధకులు కూడా

వెళ్లారకి, ఆ వార్తలో పేర్కొన్నారు. అవే పాఠశాలలో చదువుకుంటున్న చెంచు విద్యార్థులను ఆ పాఠశాలను వదిలివేసి ఇంతకంటె మంచి విద్యా సదుపాయాలు, సౌకర్యాలు ఉన్న సెయింట్ ఆగ్నేస్ బాలికోన్నత పాఠశాలలో చేరవలసిందిగా వారిని ప్రోత్సహించినట్లు కూడా ఆవార్తలో పేర్కొన్నారు. క్రైస్తవ గీతాలను ఆలపించవలసిందిగా వారిని బలవంతం చెసినట్లు కూడా అందులో పేర్కొన్నారు. మరుసటి దినం కూడా అదే బృందం అచ్చంపేటలోని ఉన్నత పాఠశాలను సందర్శించి అదే విధంగా ప్రవర్తించినట్లు పేర్కొన్నారు.

ఈ కేసుకు సంబంధించిన వాస్తవ విషయాలు ఈ క్రింది విధంగా వున్నాయి: జిల్లాలోని ఉత్తమ విద్యా సంస్థలను ఎంపిక చేయవలసిందని ఆ విద్యా సంస్థలలో ప్రవేశం కోసం ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపికచేస్తూ వారిలో ఏటా ఒక్కొక్క విద్యార్థికి రూ. 2.500/- చొప్పున ప్రత్యేక స్కాలరు షిప్పులు మంజూరు చేయడానికి జిల్లా గిరిజన సంక్షేమ అధికార్లకు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరు 17-5-1985 తేది నాటి పమ సర్క్యులరు ద్వారా ఆదేశాలను జారీ చేశారు, మహబూబ్‌నగరు జిల్లాకు 34 సీట్లు కెటాయించారు. దీనిని పురస్కరించుకొని. మహబూబ్‌నగరు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూడు ఉత్తమ పాఠశాలలను అంటే మహబూబ్‌నగర్‌లోని భారతీయ విద్యా నికేతన్ హై స్కూలు, బ్రాహ్మణపల్లిలోని సెయింట్ గిటన్స్ అప్పరు ప్రయిమరి స్కూలు. జడ్చెర్లలోని సెయింట్ అగ్నెస్ బాలికల హై స్కూలును ఎంపిక చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి. పై మూడు పాఠశాల అధిపతులతో ఒక కమిటీ ఏర్పాటు అయ్యింది. 21-8-1985 తేదీన ఆ కమిటీ మన్ననూరులోని ఆయుర్వేద ఆసుపత్రి సంచార వైద్య యూనిటు కార్యాలయ ఆవరణలో షెడ్యూలు తెగల విద్యార్థులను ఇంటర్వ్యూచేసి, మెరిట్ ప్రకారం 34 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపిక కార్యక్రమం అయిపోయిన తరువాత జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అ ప్రాంతానికి చెందిన ఇద్దరు లంబాడీలకు రుణం మంజూరు లేఖలను ఇవ్వడానికి స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచికి వెళ్లారు. కాగా, జిల్లా విద్యాశాఖ అధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయినులు కరస్పాండెంట్లు మన్ననూరులోని గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. విద్యాశాఖ అధికారి విద్యార్థుల విద్యా ప్రమాణాన్ని తెలుసుకోడానికి వారిని కొన్ని ప్రశ్నలు అడిగారు.

జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బ్యాంకునుండి తిరిగి వచ్చాక వారు అందరూ

అదే రోజున అంటే 21-8-1985 న తమ తమ ప్రధాన కార్యాస్థానాలకు వెళ్లిపోయారు. అందుచేత, మహబూబ్ నగర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చెంచు విద్యార్థులకు క్రైస్తవ మతాన్ని బోధించారన్న ఆరోపణ నిజంకాదు. 22-8-1985 న వారు అచ్చంపేటకు వెళ్ళలేదు. గౌరవ సభ్యులు తగు చర్యలు తీసుకోవాలి అని కోరినారు. వారు వ్రాతపూర్వకంగా వ్రాసి యిస్తే తగు చర్యలు తీసుకుంటానని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి: ఈ గిరిజన సంక్షేమ అధికారి నాగేంద్ర కుమార్ ఎవరైతే దీనికి కారకుడో ఆయనను ట్రాన్స్ఫర్ చేయండి. మత మార్పిడులకు ప్రోద్బలం జరుగుతోంది.

శ్రీ జి. రామారావు: ఎంక్వయిరీచేసి తగిన చర్య తీసుకుంటానని సభ ద్వారా మనవి చేస్తున్నాను

శ్రీ ఆర్. రవీంద్రనాదరెడ్డి: మూడు స్కూల్స్ సెలక్ట్ చేశారు అన్నారు, ఒకటి సెంట్ ఎగ్నేస్ గరల్స్ హై స్కూల్, జడచర్ల. భారతీయ విద్యా నికేతన్, మహబూబ్ నగర్, గిటన్స్ కాన్వెంట్ స్కూల్, బ్రాహ్మణపల్లి. ఏ ఏ స్కూలులో ఎంతమంది పిల్లలను సెలక్ట్ చేశారో మంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ జి. రామారావు: లిస్ట్ ప్రస్తుతం ఇక్కడ లేదు. 8, 10 మంది షరీక్ అయినారని నాకు తెలిసింది. ఆ లిస్ట్ తప్పకుండా ఇప్పిస్తాను.

ఛైర్మన్: వారికి తెలపండి.

శ్రీ జి. రామారావు: తెలుపుతాను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Pollution of Drinking Water due to release of effluents from Kolleru Paper Mills, Rajarajeswari Paper Mills, Kalivaraprasad Chemical Industries causing dangers to the public, cattle and fish in the surrounding villages.

లఘు పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి)

1. కొల్లేరు పేపరుమిల్స్:-

re : Pollution of Drinking Water due to release of effluents from Kolleru Paper Mills etc. causing dangers to the public, cattle and fish in the surrounding villages.

కొల్లేరు పేపరుమిల్స్‌లో రోజుకు 20 టన్నుల కాగితం ఉత్పత్తి అవుతుంది. ఈ ఫ్యాక్టరీ రోజుకు 0.5 మిలియను గ్యాలన్ల పనికిరాని రంగునీటిని, ఒకు మిలియన్ను గ్యాలన్ల తెల్ల నీటిని విడుదల చెస్తుంది. ఫ్యాక్టరినుండి వచ్చే ఈ రెండు రకాల నీటిని రెండు వేర్వేరు కాలువలద్వారా ట్రీట్‌మెంట్ ప్లాంటు సైటువద్ద ఉన్న గుంటలో వదులుతారు. ఆ రెండు కాల్వలకు లైనింగుగాని, పైరప్పుగాని లేవు, ఆ గుంట నుండి వాటిని ట్రీట్‌మెంట్ ప్లాంటులోకి పంపుచేస్తారు. అక్కడ వాటిలో కొంతవరకు కాలుష్యాలులేకుండా చేస్తారు. అయినప్పటికి, వాటి రంగు, వాసన వల్ల ఇబ్బంది ఏర్పడుతున్నది. ఫ్యాక్టరీవారు నీటిని 5 కి. మీ. ల పొడవుగల కాలువ ద్వారా రామిలేరు మురుగు కాలువలోకి వదులుతున్నారు. అవి ఆ తరువాత కొలేరు సరస్సులో కలుస్తాయి.

ఈ ప్రాంతంలో విరేచనాలు, అతిసారం: దురద మొదలైన వ్యాధులు వ్యాపించాయి. కాని ఆ వ్యర్థపదార్థాలవల్లే ఇవి వ్యాపించాయని చెప్పడానికి వీలులేదు, అయినప్పటికి, ఈ విషయంలో దర్యాప్తు జరిపి సత్వరంగా నివేదికలు ఇవ్వవలసిందిగా వైద్య, ఆరోగ్యశాఖను కోరడం జరుగుతున్నది.

ఈ ప్రాంతంలోని పశువులు ముఖ్యంగా గాళ్లవ్యాధికి గురి అవుతున్నాయి. ఇది అంటువ్యాధి. ఈ వ్యర్థపదార్థాలే ఇందుకు కారణం కాదు.

రామిలేరు మురుగు కాలువపైన, కాజీగూడెం గ్రామంవద్ద ఒక జలదారి (విమడు) వుంది. తరుచుగా ఈ మురుగు కాలువలోని నీటిని సేద్యపు నీటి అవసరాలకై, పొలాల బోదులలోకి మళ్ళిస్తుంటారు. వర్షాకాలంలోగాని, సేద్యపు నీటి అవసరాలకంటె ఎక్కువ నీరు ఉన్నపుడు ఈ బోదులలోని నీరు కొన్ని గ్రామాలకు చెందిన చెరువులలోకి వెళ్ళి కలుస్తుంటాయి. ఆయా గ్రామాల ప్రజలు ఆ చెరువులలోని నీటిని వివిధ ప్రయోజనాలకు వాడుతుంటారు.

కొల్లేరు పేపర్ మిల్లులనుండి వెలుపడే వ్యర్థపదార్థాలు, అనుమతించిన ప్రమాణాల మేరకు వున్నట్లు అయితే వాటిరంగు. వాసనవల్ల ఇబ్బంది కలుగుతున్నట్లు తెలుస్తున్నది. బొమ్మలూరువద్ద నీటినుండి వెలుపడే వాసన అనుమతించిన ప్రమాణాలకు మించి అంటే లీటరుకు 30 మిల్లీ గ్రాములకంటె ఎక్కువగా వున్నట్లు కనుగొనడమయింది.

ఈ పరిశ్రమను, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య-కార్యదర్శి సందర్శించారు. రంగునీటిని వేరుచేసి, వాటిని సాగుకు పనికి వచ్చే విధంగా శుద్ధి చేయవలసిందని, ఆయన యాజమాన్యానికి సలహా ఇచ్చారు. రంగులేని నీటిలో కాలుష్యాలు తొలగించి, వాటిని రామిలేరు మురుగు కాలువలోకి వదలవలసిందిగా కూడ ఆయన సలహా ఇచ్చారు.

రంగు నీటిని వేరుచేసి శుద్ధిచేసే ప్రయిమరి క్లారిఫైయరును నెలకొల్పే పని కొనసాగుతున్నది. ఇది మరో మూడు మాసాల్లో పూర్తి కావచ్చు. ఇది పనిచేయడం ప్రారంభిస్తే వాసన బాగా తగ్గిపోగలదు.

నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకోవలసిందిగా రాష్ట్ర కాలుష్య నివారణ మండలికి సూచించడం జరిగింది.

2. మెసర్సు శ్రీ రాజరాజేశ్వరీ పేపరు మిల్లులు :

మెసర్సు శ్రీ రాజరాజేశ్వరీ పేపరు మిల్లు కృష్ణా జిల్లాలోని హనుమాన్ జంక్షన్ సమీపంలోగల బాపులపాడులో మాజీవీడుకు వెళ్ళే రోడ్డు ప్రక్కన వుంది. ఆ పరిశ్రమ, నీటి అవసరాలు తీర్చేందుకు దాని ఆవరణలో రెండు బోరింగు బావులు వున్నాయి. అందులో రోజుకు సుమారు 21 లక్షల లీటర్ల నీరు ఉపయోగిస్తారు. ఆ పరిశ్రమ వదిలివేసే నీరు రోజుకు సుమారు 16 లక్షల లీటర్లు ఉంటుంది.

ఈ పరిశ్రమకు 31.3.82 తేదీన కాలుష్య విచారణ మండలి అనుమతిని మంజూరు చేసింది. ఈ మిల్లుల నుండి వెలువడే నీటిలో కాలుష్యాలను తొలగించే అన్ని యూనిట్లను నిర్మించారు. ప్రాణవాయువు లేనివి రెండు, గుంటలు, మూడు ఎయిరేటర్లు, పూర్తి కావస్తున్నది. క్లారిఫయరు స్లడ్జలగూన్, పాలిషింగ్ పాండు వంటివి ఉన్నాయి. వీటి ద్వారా పాక్షికంగా మాత్రమే కాలుష్యాలను నివారించడానికి వీలవుతుంది.

ఫ్యాక్టరీ నుండి వెలువడే నీటిని సుమారు 1.7 కి.మీ. పొడవుగల పైపు లైను ద్వారా రైల్వే మార్గం సమీపంలో రామిలేరు మురుగు కాలువలోకి వదులుతున్నారు.

దీనివల్ల ఆ ప్రాంతంలోని చేపలకు, పశువులకు ఏమైనా హాని కలుగుతున్నదా అనే విషయాన్ని పరిశీలించవలసిందిగా మత్స్య శాఖను, పశు సంవర్ధన శాఖను కోరడం జరుగుతున్నది.

3. మెసర్సు శ్రీ హనుమన్ కాశీ వరప్రసాద్‌బాబు కెమికల్సు ప్రైవేటు లిమిటెడు.

ఈ పరిశ్రమ కృష్ణా జిల్లా, నూజివీడు తాలూకా. కోడూరుపాడు గ్రామంలో వుంది. ఈ పరిశ్రమ నెలకు 3 లక్షల 37 వేల అయిదు వందల లీటర్ల (స్థాపిత శక్తి) శుద్ధి చేసిన స్పిరిటు తయారు చేస్తుంది. నెలకు 1500 మెట్రిక్కు టన్నుల చెరకు మడ్డిని ఉపయోగిస్తుంది. ఈ పరిశ్రమ రోజుకు మొత్తం 2 లక్షల లీటర్ల వ్యర్థ పదార్థాలను వదిలి పెడుతుంది.

యాజమాన్యంవారు కాలుష్యాలు నివారించేందుకు ప్రాణవాయువు లేని గుంటలతోపాటు కొన్ని యూనిట్లను నిర్మించారు. జాతీయ రహదారిపై వెళ్లే వారికి బెడదగా వుండి, దుర్వాసన వేస్తున్నందువల్ల ప్రస్తుత స్థలంలో మరికొన్ని గుంటలు నిర్మించవద్దని కాలుష్య నివారణ మండలి సభ్య కార్యదర్శి పరిశ్రమకు సలహా ఇచ్చారు. డైజెస్టర్లను గాని, గ్యాసు సేకరణ సదుపాయాలతో గుంటలకు పై కప్పులను గాని నిర్మించుకోవలసిందని లేదా వాసన బెడద లేని దూర ప్రాంతంలో ఆ గుంటలను ఏర్పాటు చేయవలసిందని లేదా పరిసరాలను దృష్టిలో వుంచుకొని మొత్తం పరిశ్రమను ఏదైనా ఇతర మంచి చోటుకు తరలించవలసిందని కూడ సభ్య కార్యదర్శి సూచించారు.

శ్రీ జి సాంబశివరావు (దెందులూరు): ఈ కొల్లేరు పేపరుమిల్సు గురించి నేను ప్రశ్న వేసాను. ఈ పేపర్ మిల్లు స్థాపించి పది సంవత్సరాలు అవుతోంది. ఇంతవరకు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ అనేది కట్టడం జరగలేదు. ఏదైనా కట్టినా అది ఇన్‌సఫిషియంట్. ఈ మురికిని, ఎఫ్లుయెంట్సుని రామిలేరు కాలువలోకి రోజుకి 10 లక్షల గేలన్సు క్వాంటిటీ వదలుతున్నారు. ఇదివరకు రామిలేరు డ్రెయినేజి కాలువగా ఉండేది. తరువాత రెగ్యులేటర్ కట్టడంవల్ల ఇరిగేషన్ పర్పసెస్‌కి కూడా ఈవేళ ఉపయోగపడుతోంది. ఈ ఎఫ్లుయెంట్సు అన్నీ కూడా డ్రెయిన్ నుంచి ఇరిగేషన్ ఛానల్‌లోంచి పంట పొలాలలోకి గుడిపాడు, కాళంగిపేట గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ టాంకులలోకి వెళ్ళడం పంట పొలాల సీడ్ బెడ్సు పాడవడం, నీరు త్రాగడం వల్ల ప్రజలకు జబ్బులు రావడం జరుగుతోంది. ఈ కొల్లేరుకు అడ్జసెంట్ విలేజెస్ గుడిపాడు, వడ్డిగూడెము గ్రామాలలో చేపలు పట్టి జీవించే వారు ఉన్నారు. వారిని వడ్డీలని అంటారు. వారి జీవనము కూడా దెబ్బ తింటోంది. డి.ఎమ్ అండ్ హెచ్.ఓ, కలక్టరు గారు స్వయముగా పరిశీలించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకి తరువాత పై అధికారులకు వీరు రిపోర్ట్సు పంపించారు. అందులో ఉండవలసిన

కెమికల్ ఉండవలసిన పెర్సంటేజ్ కన్నా ఎక్కువగా ఉందని మంత్రిగారి రిపోర్టులో కూడా ఉంది. మంత్రిగారి సమాధానములో ప్రజలకు, పశువులకు నష్టం జరుగుతోందని ఒప్పుకున్నారు. నా రిక్వెస్ట్ తమ ద్వారా గవర్నమెంట్ కి ఏమిటంటే రామిలేరు కాలువలోకి ఆ ఎఫ్లుయెంట్స్ రాకుండా చూడడం ఒకటి, రెండవది వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఇన్ అల్ రెస్పెక్ట్స్ కంప్లీట్ గా కనస్ట్రక్షన్ అయ్యేవరకు ఆ ఫ్యాక్టరీని ఆపేస్తారా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) :— అధ్యక్షా, ఈ కొల్లేరు పేపరు మిల్స్, తరువాత కోరుగుపాడు గ్రామంలో ఉన్నటువంటి ఆల్కహాలు ఫ్యాక్టరీనుంచి వచ్చేటటువంటి మురుగునీరు గురించి మంత్రిగారు శలవిచ్చినటువంటి విషయం ప్రాజెక్టు ప్లాను చెప్పారు తప్ప ఈనాడు అక్కడ జరుగుతున్నటువంటి విషయం ఏమిటంటే ఆ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో వారు ఇచ్చిన ప్లాను ప్రకారంగానే ఈ మురుగు నీటిని వదులు తున్నారా లేక పబ్లిక్ ఇన్కన్వీనియన్స్ చేయదలచి జి,ఎన్.టి. రోడ్డుకి చాల దుర్వాసనాభరితమైనటువంటి ఈ నీరుని వదిలి పెడుతున్నారు అనే విషయం వాస్తవమేనా? ఈ విషయం నేను గత ఎసంబ్లీలో ప్రశ్న రూపముగా. తీసుకువచ్చినా ఏమీ కాలేదు. అయితే ఈనాడు కేవలం రోడ్డు మార్గంలో వచ్చిన ప్రజానీకమునకు మాత్రమే కాకుండా మరి విశాఖపట్టణం వేళ్ళే ట్రయిను మార్గంలోను మద్రాసు వెళ్లె ట్రయిను మార్గంలోను కూడా సుమారు మూడు మైళ్ల ప్రాంతం ఈ దుర్గంధం వ్యాపించి ఉన్నది. అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి అనేది ఈ ప్రశ్న వేయడంలో ఉద్దేశం. దీనిమీద పొల్యూషన్ బోర్డు అనేది ఒకటి ఉంది. వారికి కూడా అనేక సందర్భాలలో పిటిషన్ పంపించడం జరిగింది. వారు కూడా ఏమీ చర్య తీసుకోలేదు. ఏ ప్రోజెక్టు అయినా సరే ఏ ఫ్యాక్టరీ అయినా సరే నిర్మాణము సందర్భంలో ఆ మురుగునీటిని ఏరకంగా బయటికి పంపించాలి అనేది కూడా ప్లానింగులో ఉంటుంది కనుక ఆ ప్లానింగుకి భిన్నంగా ఆ ఫ్యాక్టరీ విడుదలచేసే నీరుని ఏమి చేయాలి అనేది ఈనాడు ప్రశ్న. అందువల్ల మంత్రివర్యులు తగిన అధికారులతోటి చర్య తీసుకోవలసిందిగా చెప్పి వెంటనే పబ్లిక్ ఇన్కన్వీనియన్సు లేకుండా చూడాలి. ఇది ఒకటే కాదు ఆల్కహాలు ఫ్యాక్టరీ వారు కూడా ఎక్కువగా రోడ్డు మార్జిన్స్ లో నీరు విడుదల చేస్తున్నారు. ఇలాంటి అనారోగ్యకరమైనటునంటి పరిస్థితులను అరికడతారని ఆశిస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం చాల బాగుంది కాని ఎప్పుడూ వాటర్ పొల్యూషన్ బోర్డు వారు సూచనలు ఇస్తున్నాము

అని చెప్పడం జరుగుతోంది. ఆ సూచనలు వారు పాటించడంలేదు. అనేక రకాలుగా మేము కలెక్టరుగారిద్వారా రిప్రెజెంటుచేసినా, ఏ విధంగా రిప్రజెంటుచేసినా యాక్షన్ తీసుకోవడం జరగడంలేదు. ప్రత్యేకంగా ఈ బుడమేరు లోనికి వదిలే ఎఫ్లుయంట్సు వల్ల నా కాన్స్టిట్యుయన్సీలో ఉండే సెయిల్ ఎండు విలేజస్ అన్ని కూడా చాల ఎఫెక్టు అవుతున్నాయి. చాల విలేజస్ సెయిల్ ఎండులో ఉండడంవల్ల వైద్య సదుపాయాలు లేక మేము చాల ఇబ్బందులకు గురి అవుతున్నాము. ఎన్ని రకాలుగా మేము చెప్పినా ఇంతవరకు ఏమీ చర్య తీసుకోలేదు. దీని విషయంలో ప్రత్యేకంగా ఏమైనా చర్య తీసుకుంటారా లేదా? వారికి ఏమైనా ప్రస్షమెంటు ఉందా లేదా అనె విషయం మంత్రిగారు కలవివ్వాలి.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి : అధ్యక్షా, మా వైపు ఒక మోటు సామెత ఉంది. అంతా ఉంది అనంతమ్మ కొంగు జాడించవే గోవిందమ్మ అన్నారట. అలా ఉంది మంత్రిగారి సమాధానం. మనం పారిశ్రామికాభివృద్ధి కావాలని ఒక ప్రక్క అనుకుంటూ మరి ఈ పరిశ్రమలనుంచి వచ్చేటటువంటి కాలుష్యం మన రాష్ట్రంలో ప్రజానీకానికి పశు సంపదకి, మత్స్య సంపదకి ఎటువంటి నష్టము కలగకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది ఒక ప్రక్క. ఈ రామిలేరు, బండమేరు చంద్రావతి కాలువ ఇవి అన్నీ వచ్చి కొల్లేరు సరస్సులో కలుస్తున్న విషయం వాస్తవమే. చుట్టుప్రక్కల ఉన్నటువంటి పరిశ్రమలు విడుదల చేసేటటువంటి కలుషితమైనటువంటి నీరు ఈ సరస్సులో కలవడం అక్కడ ఉన్నటువంటి మత్స్య పరిశ్రమ అంతా దెబ్బ తినడం దగ్గర దగ్గర గ్రామాలలో ఆ మంచి నీరు వాడుకునే ఆ ప్రాంతంలో ప్రజలందరికి కూడా రకరకాల జబ్బులు రావడం అనే విషయం ఈ మధ్య పత్రికలలో రావడం చూశాము. మంత్రిగారి సమాధానంలో ఒకటి చెప్పారు. "మేము ఈ పొల్యూషన్ కంట్రోలు బోర్డు వాటిని ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారిని ఎగ్జామిన్ చేయమన్నాము" అని అన్నారు. ఈ ఫ్యాక్టరీలు కట్టి-దాదాపు పది సంవత్సరాలు అయింది. ఇప్పటికే ఈ పొల్యూషన్ ఎక్కువగా ఉంది అని స్థానిక శాసన సభ్యులు, అక్కడ ఉన్నటువంటి జిల్లా అధికారులకు రిపోర్టు పంపడం జరిగింది. ఇంతవరకు ఏమీ చర్యలు తీసుకోలేదు. పొల్యూషన్ బోర్డు దీనిని నెగ్లెక్టు చేస్తున్నది. మంత్రిగారు సవివరంగా దీనిమీద చెప్పాలి. వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంట్సు ఈ ఫ్యాక్టరీలో ఎరక్టుచేసి ఈఫ్యాక్టరీలవల్ల పొల్యూషన్ తగ్గించే దానికి వారు ఎన్ని రోజులలో తగిన చర్యలు తీసుకుంటారో మంత్రిగారు వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పించిన విధంగా ఈ కాలుష్య వాతావరణ పరిస్థితులు దిన దినానికి పెరిగిపోతున్న మాట వాస్తవం. అందులో సందేహం లేదు. కాని వారు చెప్పిన విధంగా ఫ్యాక్టరీ క్లోజు చేయడానికి గాని లేదా వారిని ప్రోసిక్యూట్ చేయడానికి గాని లేదు. ఈ చట్టము 1974లో కేంద్ర ప్రభుత్వము ప్రతిపాదించింది. మనకంటూ ఒక ప్రత్యేకమైన సమగ్రమైన చట్టముగాని నిబంధనలు, నియమావళి వగైరా కార్యక్రమాలు ఏమీ రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో లేక పోవడంవల్ల ఈనాటివరకు తయారు చేసుకోలేని కారణం చేత మాత్రమే ఈ కార్యక్రమాలు 1983 నాటికి దాదాపు 30 పర్సెంటులో కూడ ఈ కాలుష్య వాతావరణాన్ని అరికట్టడానికి కావలసినటువంటి పట్టుదిట్టమైన విధానం లేకపోయింది 1983 నుంచి ఈ మూడు సంవత్సరాలలో దాదాపు 90 శాతము వరకు ఉన్న మొత్తం పరిశ్రమలు అన్నింటికి బోర్డు వారు నిర్ణయించడం జరిగింది వాటికి సాంకేతిక పరమైనటువంటి సలహాలు ఇచ్చి వాటిని నివారించడానికి కావలసిన అన్ని కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ పాటికి పది కర్మాగారాలపైన ప్రోసిక్యూషన్ చేయడం జరుగుతోంది. ఈ మినీ పేపరు మిల్లులో ఫిల్మేంటేషను ప్లాంటు ద్వారా నివారణ జరుగుతూ ఉంది. ఎప్పటికప్పుడు ఏ రకమైనటువంటి మార్పులు చేర్పులు చేసి అరికట్టడానికి వీలు ఏదో చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతున్నది. మన రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్రమైనటువంటి అధికారాలు లేని కారణం చేత ఏదైనా ఒక కార్యక్రమం, ఒక చట్టం రూపొందించడానికి వీలు లేకపోయింది కావలసిన కార్యక్రమాల పట్ల ఆదేశాలు ఇవ్వవలసిందిగా మన ముఖ్య మంత్రిగారు కేంద్రాన్ని కోరడం కూడా జరిగింది. మూడు నాలుగు రోజుల క్రితమే ముఖ్యమంత్రిగారు ఈ చట్టాలను ఉల్లంఘించినవారిని శిక్షార్హులుగా గుర్తించడానికి కావలసిన కార్యక్రమం రూపొందించే విషయంలో ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. పరిశ్రమల శాఖ ఎలక్ట్రిసిటి వారి సహాయముతోను పరోక్షంగా వీటిని క్రమబద్ధం చేయడానికి, రెక్టిఫై చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

ఒక గౌరవ సభ్యుడు : ప్రజలు ప్రత్యక్ష చర్య చేయడానికి సిద్ధ పడిన పరిస్థితిలో వారికి ప్రభుత్వం మీద నమ్మకం కలిగింది. మా మీద వున్న నమ్మకంతో మేము ఆగమని చెప్పడం చేత వారు ఆపుచేయడం జరిగింది. రామిలేరు ఇరిగేషన్ కమ్ డ్రయినేజి ప్రోజెక్టు. ఇరిగేషన్ ప్రోజెక్టులో డ్రయినేజి వదలడంవల్ల నష్టము

re : Pollution of Drinking Water due to release of effluents from Kolleru Paper Mills etc. causing dangers to the public, cattle and fish in the surrounding villages

కలుగుచున్నది. వారు యాంటీ పొల్యూషన్ మెథడ్స్ కంప్లీటుగా చేసే దాకా ఫ్యాక్టరీని ఆపుచేస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ప్రస్తుతము ఉన్న చట్టము తగినంత బలముగా లేదు. అందుచేత ప్రభుత్వము సమగ్ర చట్టాన్ని తీసుకువచ్చేందుకు పరిశీలన చేస్తూ ఉంది. ప్రత్యేకంగా ఆ ఫ్యాక్టరీని ఆపుచేసే అవకాశం మాకు నేరుగా లేని కారణం చేత సభ్యులు కోరిన ప్రకారం పరోక్షంగా ప్రభుత్వము పరిశ్రమల శాఖ, ఎలక్ట్రిసిటి బోర్డు సహాయంతో పరోక్షంగా దానిని మూయించడానికి గౌరవ సభ్యులకు ఇచ్చిన హామీ ఏమాత్రము పొల్లుపోకుండా ఉండడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ ఎం. వి. కృష్ణారావు : పరిశీలన అంటే ఎట్లా?

చైర్మన్ : 25 తరువాత మంత్రిగారిని పిలుచుకుపొండి.

re : Incomplete work of Pedderu Project in Tamballapalli Taluk, Chittoor District.

మధ్య తరహా, చిన్న తరహా నీటి పారుదల శాఖామాత్యులు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :

చిత్తూరు జిల్లా, తంబళ్ళపల్లి తాలూకా, కొట్టాల గ్రామం దగ్గర పెద్దేరు నదిపై పెద్దేరు రిజర్వాయరు ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. మొదట్లో ఈ ప్రాజెక్టును రెండు దశల్లో చేపట్టాలని ప్రతిపాదించడం జరిగింది. నదీ గర్భంలో జలదారితోపాటు రాతిడాము నిర్మాణం పని, ఎడమ ప్రక్కన 12.3 కి.మీల పొడువుగల ఒక కాలువ, కుడి ప్రక్కన 14.86 కి. మీలు పొడవుగల ఒక కాలువ త్రవ్వకం పని మొదటి దశకు చెందిన పనులలో చేరివున్నాయి. ఎడమ కాలువవల్ల 2,500 ఎకరాలకు, కుడి కాలువవల్ల 1,800 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగుతుంది. ఇక రెండవ దశలో ఒక అక్విడక్టుతో పాపాగ్ని నది అవతలికి ఎడమకాలువను పొడిగింప చేయాలని ప్రతిపాదించడమైంది. దీనివల్ల 2,700 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగుతుంది.

2. ఒకటవ దశ క్రింద ప్రధాన పనులు పూర్తి అయ్యాయి. రెండు వైపులా కాలువల త్రవ్వకం పని కూడా పూర్తి అయింది. అయితే, ఎడమ వైపున 3.93 కి.మీ నుండి 4.23 కి.మీ వరకు కుడివైపున 10.64 కి.మీ నుండి 11.05 కి.మీ వరకుగల బాగాలలో డీప్‌కట్ పని పూర్తికావలసివుంది. ఈ గిచీలలోని పనిని చేయడంలో కంట్రాక్టరులు విఫలమైనందువలన ఇంతవరకు డీప్‌కట్ పనులు పూర్తి

చేయడానికి వీలుకాలేదు. మిగిలిన పనికోసం రెండుసార్లు టెండర్లను పిలిచినప్పటికి వరుసగా 47.07 శాతంనుండి 120.59 శాతం వరకు, 63.39 శాతంనుండి 120.59 శాతం వరకు అత్యధిక రేట్లతో టెండర్లు అందాయి. వాటిని రద్దుచేయడం జరిగింది. చిత్తూరు, నీటి పారుదల సర్కిల్ సూపరింటెండెంటు ఇంజనీరు 1985-86లో పూర్తిచేయడానికిగాను శాఖాపరంగా ఈ పనులను చేపట్టారు. డిప్‌కట్ భాగాల వరకు అన్ని పంపిణీ కాలువల, పంట కాలువల పని పూర్తి అయింది. ఈ రెండు కాలువలను తెరచి 29-12-1981 నుండి నీళ్ళను వదలడం జరిగింది. ఇప్పటివరకు ఎడమ ప్రక్కన 88.66 ఎకరాలకు, కుడివైపున 692 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలిగింది.

3. ఆరవ ప్రణాళిక అంతానికి రూ. 630.17 లక్షలు ఖర్చు అయింది. 1985-86లో ఈ ప్రాజెక్టుకు మరో, రూ. 15 లక్షల మొత్తం కేటాయించడమైంది. అందువల్ల, ఈ ప్రాజెక్టుకు నిధులను సమకూర్చడంలో వైఫల్యం ఏదీ జరగలేదు.

4. డిప్‌కట్ భాగం ఆవల ఎడమ కాలువపై 7 పంపిణీ కాలువలు, పంట కాలువలు కుడి కాలువపై 4 పంపిణీ కాలువలు, పంట కాలువలు ఉన్నాయి. వాటి పని జరుగుతున్నది. ఒకటవ దశ క్రింద పనులు 1986 జూన్ నాటికి పూర్తిచేయాలని, ఈ ప్రాజెక్టు క్రింద 4,300 ఎకరాలకు పూర్తి నీటి పారుదల సౌకర్యం కల్పించాలని సంకల్పించడమయినది.

2-30 P.M. శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : మంత్రిగారు నీరు వదలలేదు అన్నారు. అక్కడ సమస్య ఏమిటంటే పెద్దేరు నదిపై పద్దేరు రిజర్వాయరు పూర్తి అయినది కాని నీరు వదలడంలేదు. దానికి కారణం ఏమిటంటే అక్కడ కాలువలకు డిప్‌కట్ త్రవ్వడం పని డిలే అవుతోంది. కాబట్టి ప్రాజెక్టులో నీరు ఉన్నా వ్యవసాయదారులకు నీరు అందడంలేదు. రైతులుపడే యీ బాధను నివారించడానికి మంత్రిగారు త్వరగా ఆ డిప్‌కట్ పని ప్రారంభించి కాలువల ద్వారా నీరు వదిలేట్లు చూస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : నేను నా సమాధానంలోనే చెప్పడం జరిగింది. ఎడమవైపున 3.93 కి.మీ. నుండి 4.23 కి.మీ. వరకు కుడివైపున 10.64 కి.మీ. నుండి 11.05 కి.మీ, వరకూ గల భాగాలలో డిప్‌కట్ పని పూర్తికావలసి వుంది, ఈ పనిని చేయడంలో కంట్రాక్టరు విఫలమైనందువల్ల ఇంతవరకూ డిప్‌కట్ పనులు పూర్తిచేయడానికి వీలుకాలేదు. మిగిలిన పనికోసం రెండుసార్లు టెండర్లను పిలిచినప్పటికి వరుసగా 45.07 శాతంనుండి 120.59 శాతంవరకు, 63.39 శాతంనుండి 120.59 శాతంవరకు అత్యధిక శాతం రేట్లతో టెండర్లు అందాయి. అందువల్ల టెండర్లను రద్దుచేశారు. 1986 జూన్ నాటికి 4,300 ఎకరాలకు నీరు వదలడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

شری ایس ایتی راجا راؤ۔ ایچ ای ایچ دی نظام ہفتم سابق والی ریاست حیدرآباد نے جریدہ غیر معمولی مورخہ ۱۵ تیر 1350 فصلی میں اشاعت کے ذریعہ ایک فنڈ بنام ,, مادر دکن اسکالرشپ فنڈ،، قائم کیا۔ تاکہ حیدرآباد میں میٹرک کے بعد تعلیم حاصل کرنے والے طلبا کو بلالحاظ مذہب و ملت اور ذات پات اسکالرشپ عطا کرتے ہوئے نظام کی مرحوم مادر محترمہ کی مقدس یاد کو قائم رکھا جائے۔ مذکورہ فنڈ کی اغراض کے لئے سرمایہ مشغول کرنے کا اور منافع سے استفادہ کرنے کا پورا اختیار اس غرض کے لئے قائم کردہ ,, انتظامی کمیٹی،، کو حاصل تھا۔ یہ انتظامی کمیٹی وزیر تعلیم، نائب معتمد فینانس ناظم تعلیمات دو خاتون نمائندوں، دو مرد نمائندوں اور صدر نشین سابقہ مجلس آرائش بلدہ پر مشتمل تھی اور نائب معتمد تعلیم اس کے ممبر سکریٹری تھے۔ دو لاکھ روپیہ کے فنڈ کے سرمایہ سے ایک عمارت بنام ,, بیچلرس کوارٹرس،، موقوعہ نزد معظم جاہی مارکٹ کو ,, مادر دکن اسکالرشپ کمیٹی،، نے 1942ء میں سابقہ مجلس آرائش بلدہ سے خرید لیا کرایوں کی شکل میں اس سے حاصل ہونیوالی آمدنی سے اسکالرشپ دینے کے لئے استفادہ کیا جارہا ہے۔ کمروں کو کرایہ پر دینے کرایہ وصول کرنے اور اس کی دیکھ ریکھ کرنے کے لئے اس عمارت کو مجلس آرائش بلدہ کی نگرانی میں دیا گیا تھا۔ ہاوزنگ بورڈ آندھرا پردیش کے قیام کے نتیجہ میں مجلس آرائش بلدہ کے فرائض بشمول نگرانی بیچلرس کوارٹرس، ہاوزنگ بورڈ کو منتقل ہو گئے۔ بیچلرس کوارٹرس ایک چار منزلہ عمارت ہے جسمیں 12 دوکانات اور 62 رہائشی کمرے ہیں۔ اس کا جملہ رقبہ 1958 مربع گز ہے۔

محکمہ تعلیم کے جی او ایم ایس، نشان 1815 مورخہ 6 ڈسمبر 1971ء کے ذریعہ ,, مادر دکن فنڈ کمیٹی،، کی تشکیل جدید کرتے ہوئے پہلی کمیٹی کے بجائے دوسری کمیٹی قائم کی گئی۔ یہ کمیٹی شریک ناظم تعلیمات، صدر نشین، نائب معتمد فینانس

رکن، مدد گار ناظم تعلیمات۔ انچارج تعلیمی وظائف ممبر سکریٹری چار غیر سرکاری ارکان بشمول ایک خاتون رکن اور صدر نشین ہاؤزنگ بورڈ پر مشتمل ہے عمارت اچھی حالت میں نہیں تھی اور عرصہ سے اس کی مرمت نہیں کی گئی تھی۔ اور بھاری خرچ سے اس کی بڑے پیمانہ پر مرمت کی ضرورت تھی۔ اس کے علاوہ ہاؤزنگ بورڈ کے لئے کرایہ داروں سے کرایہ وغیرہ کی وصولی میں عملی مشکلات حائل تھیں۔

کیوں کہ اس کی ملکیت ہاؤزنگ بورڈ کو حاصل نہ تھی۔ عمارت کی گھٹتی ہوئی مالیت کو اور 4-55 مربع گز کھلی اراضی کی قیمت کو ملحوظ رکھتے ہوئے انتظامی کمیٹی نے حکومت سے سفارش کی کہ اس عمارت کو کم سے کم 3 لاکھ روپیہ میں ہاؤزنگ بورڈ کو فروخت کر دیا جائے حکومت نے محکمہ تعلیم کے جی او ایم ایس نشان 573 مورخہ 24 مئی 1977ء کے ذریعہ اس تجویز کو منظور کرلیا اور " مادر دکن اسکالرشپ فنڈ "

2 کی انتظامی کمیٹی کو اجازت دی کہ وہ بیچلرس کوارٹرس کو ہاؤزنگ بورڈ کو کم سے کم تین لاکھ روپیہ میں فروخت کرے اور " قواعد مادر دکن اسکالرشپ فنڈ " کے تحت فنڈ کی انتظامی کمیٹی، حکومت کی ماقبل منظوری سے اس رقم کو مشغول کرے۔ محکمہ تعلیم کے جی او ایم ایس نشان 818 مورخہ 8 اگست 1977ء کی جزوی ترمیم کرتے ہوئے حکومت نے ہدایت دی کہ " مادر دکن اسکالرشپ فنڈ " کے مملوکہ بیچلرس کوارٹرس معظم جاہی مارکیٹ حیدرآباد کی حقیت تین لاکھ روپیہ کے معاوضہ میں ہاؤزنگ بورڈ آندھرا پردیش کو منتقل کر دی جائے۔

ہاؤزنگ بورڈ نے یہ رقم صدر نشین انتظامی کمیٹی کو ایک چیک مورخہ 27 اگست 1977ء کے ذریعہ ادا کر دی۔ آج کی تاریخ پر پانچ لاکھ انسٹھ ہزار چار سو تیس (559430) روپیہ کی رقم فکسڈ ڈپازٹ میں ہے۔ اس کے علاوہ سیونگس بنک اکاونٹ

میں ستانوے ہزار سات سو اڑتالیس (97748) روپیہ ہیں۔

84-1983ء اور 85-1984ء کے دوران حسب ذیل تعلیمی وظائف دیئے گئے۔

	84-1983	85-1984ء
ڈگری جماعتوں کے طلبہ	6	8
انٹرمیڈیٹ کے طلبہ	19	56
پروفیشنل کورسس کے طلبہ	-	2
جملہ	25	66

مذکورہ بالا عمارت کی قانون بابت 1966ء کی دفعہ 38 کے تحت ایک خیراتی ادارہ کے طور پر 5/اپریل 1968ء کو رجسٹری کی گئی۔

شری محمد امان اللہ خان — منسٹر صاحب نے خود اقبال کرلیا ہے کہ یہ عمارت آرائش بلدہ 1350 فصلی 1940ء میں مرحوم نظام نے اپنی والدہ کی یاد میں "مادر دکن ایجوکیشن فنڈ" کے طور پر قائم کیا تھا۔ جو آرائش بلدہ بھی کہلاتی ہے۔ اس کو آج سے 45 سال قبل دو (2) لاکھ روپیہ میں خریدا تھا۔ اس کے بعد ایک کمیٹی بنائی گئی تھی اس فنڈ سے کئی طلبہ یعنی بلالحاظ مذہب وملت غریب طلباء کو اسکالرشپ دیئے جاتے تھے۔ لیکن ابھی آپ نے فرمایا کہ اس جائیداد کو خرید کر اسے ہندو اینڈومینٹ ایکٹ کے تحت رجسٹر کیا گیا۔ اب یہ جائیداد ہندو انڈومینٹ کی جائیداد کی طرح ہے۔ اس جائیداد پر وقف بورڈ کا کوئی اختیار نہیں ہے۔ جو شخص اس پراپرٹی کو جس منشا کے تحت وقف کیا تھا آپ اس کے خلاف کام کررہے ہیں۔ اس کے اونرشپ کو تبدیل کردیا گیا

اس کمیٹی کے اندر اِس وقت ایک چیرمن ایجوکیشن منسٹر اور بڑے اثرات رکھنے والے لوگ ممبرس تھے۔ جسکی وجہ سے اپنے اثرات کے تحت غیر قانونی طور پر وقف بورڈ کی جائیداد کو یعنی ہاوزنگ بورڈ ڈپارٹمنٹ کے تحت کردیا۔ یہ آرائش بلدہ کی جائیداد ہے۔ ایسا معلوم ہوتا ہے ایک سازش کے طور پر صرف ۷ لاکھ روپیہ میں خریدلیا۔ آپ نے ابھی بتایاکہ یہ زمین 1958 مربع گز زمین ہے۔ جو معظم جاہی مارکٹ کے مقام پر واقع ہے۔ اس مقام پر دو ہزار روپے فی مربع گز زمین ہے۔

اس لحاظ سے کم سے کم اس جائیداد کی قیمت ایک کروڑ روپیہ ہوتی ہے آپ نے صرف ۷ لاکھ روپیہ کا فنڈ قائم کردیا۔ یہ ایجوکیشن ٹرسٹ کے اندر رکھکر ۱۹۷۰ء میں صرف ۲ یا 4 طلبا کو وظیفہ دیئے ہیں۔ آپ کو کیا ضرورت تھی اس آرائش بلدہ کی جائیداد کو جو وقف کرنے والے کے منشاء کے خلاف آپ نے منتقل کردیا یہ غیر قانونی ہے۔ میر مطالبہ ہے یہ جو بیچلرس کوارٹرس ہے جسے نظام نے اپنی ماں کی یاد میں "مادر دکن ایجوکیشن فنڈ" کے وقف کیا تھا۔ یہ جائداد منتقل نہیں ہوسکتی۔ اس جائیداد کو ایک پبلک ریپرزینٹیو کمیٹی تشکیل دے کر اس کے حوالہ کیا جائے تاکہ حیدرآباد کے رہنے والے غریب طلبا بلالحاظ مذہب وملت کو وظیفہ مل سکے۔

شری این ایتی راجا راؤ۔ اس جائیداد کی منتقلی ۷۷ ۱۹ء میں عمل میں آئی اس تعلق سے ایک جی او ۷۷ ۱۹ء میں اجراء کیا گیا تھا۔ لیکن ہم 1983 ء میں برسر اقتدار آئے ہیں۔ 1983ء میں طلباء کو اسکالرشپ دیئے گئے ہیں۔

Sri Mohd. Amanullah Khan : My contention is that the property should not be transacted which is Wakf Property.

కోటి రూపాయల వాల్యూ ఉంది దానికి. ఎందుకు ట్రాన్సాక్షన్ అయిందో జవాబు రావడం లేదు.

శ్రీ ఎస్. యతిరాజారావు : బాచిలర్ క్వార్టర్స్ ఇదివరకు వున్న సి.ఐ.బి.కి, అరాషాబల్దాకు సంబంధించింది. దానిని నిజాం ఫండ్స్‌నుంచి కొనడం జరిగింది. దానిని కొన్న తరువాత ఈ కమిటీని ఏర్పాటు చేసారు. కమిటీని ఏర్పాటు చేయడంలో గల ఉద్దేశం ఏమిటంటే స్కాలర్‌షిప్స్ ఇవ్వడం. అంటే ఏ ఉద్దేశంతో ఇది ఇవ్వబడిందో దానికి భంగం కలగలేదు. అదేవిధంగా స్కాలర్‌షిప్స్ ఇవ్వబడుతున్నాయి. అయితే అందులో ఉన్నవారు సరిగ్గా రెంట్స్ ఇవ్వకపోవడంవల్ల, దానిని సరిగా మెయింటెయిన్ చేయకపోవడంవల్ల ఆ ట్రస్టువారికి ఇబ్బంది వుంటుందనే ఉద్దేశంతో ఈ విధంగా చేయడం జరిగింది.

(Interruptions)

Chairman ; Let him complete. I am not going to allow

Sri Mohd. Mukarammudin (Charminar) : He is talking about scholarships. What we are contending is that the transaction itself was illegal. The property should be transferred back to the Trust.

శ్రీ ఎస్. యతిరాజారావు : 1977లో జరిగింది. దానిని సి.ఐ.బి. నుంచి కొనడం జరిగింది. అయితే దానిని మెయింటెయిన్ చేయడంలో ఇబ్బంది వుండడం వల్ల హౌజింగ్ బోర్డుకు దానిని మార్చడం జరిగింది. ఆ విధంగా రీకాన్‌స్టిట్యూట్ చేయబడింది. అక్కడ వున్న చైర్మన్ ఈ విధంగా కోరడంవల్ల ప్రభుత్వం అనుమతించింది. అంతేకాని ప్రభుత్వం తరఫున ఇది జరగలేదు, చైర్మన్‌గారినుంచి వచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం ఆమోదించి పంపడం జరిగింది.

(అంతరాయము)

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, బాచిలర్స్ క్వార్టర్స్ పేరుతో 60 సంవత్సరాల క్రితం అప్పటి హైదరాబాదు నిజాం తన తల్లి పేరుతో ట్రస్టు ఏర్పాటు చేశారు. బ్యాచిలర్ క్వార్టర్స్‌ల, ఖాళీ స్థలానికి సంబంధించి, దాని మీద వచ్చే ఆదాయంతో మొత్తం హైదరాబాదులో మతాతీతంగా ఎవరు అయితే పేద విద్యార్థులు వున్నారో, వారిని విద్యాపరంగా ప్రోత్సహించడానికి అభివృద్ధి పరచడానికి యీ ట్రస్టు ఏర్పర

చడం జరిగింది. యిది హిందూ ఎండోమెంట్సు డిపార్టుమెంటులో వుండేది. అయితే దురదృష్టవశాత్తు యిది కుట్రగాని, యింకేమైనా గాని ఏ ఉద్దేశంతో నవాబు దీన్ని ట్రస్టుగా చేశారో వక్ఫు చేశారో ఆ ఉద్దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్ని కేవలం 3 లక్షల రూపాయలతో యిది హౌసింగు బోర్డుకు స్వాధీన పరచబడింది అంటే ఇది ఎంత విపరీతమైన సమస్యో ఆలోచించవలసిన విషయం. దీంట్లో ఎవరు బాధ్యులుగా వున్నారో వెతికి తీయవలసిన అవసరం వుంది. ఇది మొత్తం పేద విద్యార్థులకు సంబంధించింది. మరి నవాబు చేత ఒక మహత్తర ఆశయం కొరకు ఇవ్వబడింది. మతాలకు అతీతంగా యివ్వబడింది. దీన్ని యీ విధంగా దుబారా చేసే పద్ధతిలో హౌసింగు బోర్డుకు కేవలం నామినల్‌గా రు. 3 లక్షలకు అమ్మడం చాలా తీవ్రంగా తీసుకోవలసిన అవసరం వుంది. యీనాడు యిది హైదరాబాదు నడిబొడ్డున వుంది, మొజంజాహీ మార్కెటు ప్రక్కగా దాదాపు రు. 10 కోట్లకు మించిన ఆస్థి అని మనవిచేస్తున్నాను. 10 కోట్ల ఆస్థి పేదల కోసం యివ్వబడిన దానిని 3 లక్షల రూపాయలకు యివ్వడం అంటే యిందులో ఎంత కుంభకోణం వున్నదో వెలికి తీయ వలసిన అవసరం వుంది. మినిస్టరుగారు యిప్పటికి అయినా దీన్ని పూర్వపు యాజ మాన్యానికి అప్పచెప్పి ఎడ్యుకేషను ట్రస్టులో పెట్టి, వచ్చే ఆదాయాన్ని మళ్లీ స్కాలర్ షిప్ రూపేణా పేద విద్యార్థులకు యిప్పించవలసిన అవసరం వుంది. మంత్రిగారు ఏమీ చెపుతారు?

శ్రీ ఎన్. యతిరాజారావు : అధ్యక్షా, యిప్పటికి కూడా యీ ట్రస్టు కమిటీ వుంది ట్రస్టు కమిటీ సభ్యుల పేర్లు కూడా వున్నాయి. 1981లో యీ కమిటీ రీకాన్‌స్టిట్యూట్ చేయబడింది. ట్రస్టు యొక్క ఆబ్జెక్ట్సు ప్రకారం యిద్దరు స్త్రీలు, యిద్దరు పురుషులు, ప్రభుత్వ అధికారులతో ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయబడింది. ఆ విధంగా ప్రభుత్వం జీ.వో యివ్వడం జరిగింది. గౌరవసభ్యులు యిది ఏ విధంగా మార్పు జరిగింది? మార్పు పరిశీలించాలని అన్నారు. 20, 1977లో జరిగింది. అప్పుడు వుండే ప్రభుత్వం చేసిన సంగతియిది అని తెలుసుకోవాలి ప్రభుత్వం యొక్క కోరిక మీద జరగలేదు. అప్పుడు వుండే ట్రస్టు కమిటీ యొక్క కోరికతో యిది జరిగిందని నేను మొదలే నా యొక్క వివరణలో మనవి చేశాను. దీన్ని మళ్లీ పరిశీలించడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. దీనిని కొన్నపుడు మాత్రం రు. 2 లక్షలకు కొన్నారు, తిరిగి అమ్మేప్పుడు రు. 3 లక్షలకు అమ్మారు. సిఐబి వారు కొన్నారు. మళ్లీ సిఐబి అమ్మడం జరిగింది. అందుకే, ఇప్పుడయినా అది ఎండో మెంటు ప్రాపర్టీ..................

(ఇంటరప్షన్స్)

Sri Md. Mukaramuddin : Charitable Endowment cannot be transfered ; let it be taken by Act.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట) : ట్రాన్స్ఫర్ ఎట్లా అయింది ? మీరు బ్యాన్ చెయ్యండి.

చైర్మన్ : అర్థం అయింది. 1971లో అయింది.

శ్రీ యన్. యతిరాజారావు : నా దగ్గరవున్న సమాచారం. ఇది, మొన్న కూడా వాయిదా వేసింది యీ వివరాల కొరకే. జీవో ఎప్పుడు యిష్యూ చేశారు ? ట్రాన్సాక్షన్ ఎప్పుడు జరిగింది ? యీ ట్రాన్స్ఫర్ ఏప్పుడు జరిగింది ? ఎండోమెంటు, వక్ఫ్ ప్రాపర్టీ ఒకవేళ మెయిన్టెనెన్స్ చేసుకొనే పరిస్థితి లేకుంటే ఆ ట్రస్టుకు యిప్పటికికూడా అధికారం వుందని భావిస్తున్నాను. ఆ ట్రస్టువారు తీర్మానం చేసి, యీ ట్రస్టును మేము మెయిన్టేన్ చేయలేము. దీని భూమిని ఎండోమెంటు ప్రాపర్టీస్ని మేము అమ్మేస్తామనో........

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ : అట్లా మెయిన్టేయిన్ కాదు.

శ్రీ మహమ్మద్ జాని : ట్రాన్స్ఫర్చేసే అధికారం వుందా ?

చైర్మన్ : 1971లో జరిగింది అంటున్నారు కదా, యిపుడు ఏమి చేయమంటారు జానీ గారు,

Sri Md. Mukaramuddin ; Let it be taken back; Let the Committee continue.

شری محمد مکرم الدین - اس پراپرٹی کو
ٹرانزکشن نہیں کر سکتے -

శ్రీ ఎన్. యతిరాజారావు : అధ్యక్షా, ట్రస్టుయొక్క ఆబ్జెక్ట్స్ మాత్రం ఏమి వయిలెట్ చేయడం జరగదు. దీని కొరకు అయితే యీ ట్రస్టు ఏర్పడిందో, ఆ ట్రస్టు యొక్క.........

میں نے ابھی کہا ہوں کہ اس ٹرسٹ کا منشا
تھا کہ غریب طلبا کو اسکالرشپ ملے - ہم اس
ٹرسٹ کے منشا کو ملحوظ رکھتے ہیں یعنی
غریب طلبا کو اسکالرشپ دے رہے ہیں -
ہم کوئی خراب کام نہیں کر رہے ہیں -

Dr. Md. Vizarat Rasool Khan (Asifnagar) : The Late Nizam had created a wakf to award scholarships to students. He gave two lakhs for constructing the building, styled as 'Bachelors' Quarters" (near Moazzamjahi Market). If he had wanted to give scholarship from the amount of interest earned on the amount, he could have deposited this amount in a Bank, and asked to distribute the interest as scholarship. But, he did not do so, for 'interest' or 'sood' in Islam is not legitimate ; it is 'haraam' and despicable. So, if the building is not nnder wakf, and if the rent collected from the building is not distributed as scholarships, then the 'mansha' or the 'will' of Nizam was not carried out.

The Late Nizam never willed or wanted that a corpus fund of 2–3 lakhs should be created, which would earn interest. Therefore, what it against his Will should immediately be revoked, and as there cannot be a transfer of a property endowed for charitable purpose, as it is-it is in the illegal possession of Housing Board. And therefore, this building of Bachelor's Quarters should immediately revert to the wakf, and the amounts of scholarships should be distributed out of the rent collected, as per the 'manshaa' of Late Nizam. Will the Minister do this ?

శ్రీ ఎన్. యతిరాజారావు : అధ్యక్షా, 1978-79 నుంచి 1984-85 వరకు దాదాపు 460 మంది స్టూడెంట్స్‌కు దాదాపు 42,250 రూపాయలు యివ్వడం జరిగింది. యీ మూడు లక్షల రూపాయలు ఏవైతే హౌసింగు బోర్డు నుంచి తీసుకోబడ్డాయో, దానిలో 2 లక్షల 60 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టబడ్డాయి. 40,000 రూపాయలు మునిసిపల్ టాక్సు, బిల్డింగుమీద బకాయి వుండగా ఆ బిల్డింగు బాకీ చెల్లించడం జరిగింది. 2 లక్షల 60 వేల రూపాయలు బ్యాంకులో పెట్టడం జరిగింది. మరి ఇంటరెస్టుగా తీసుకోవద్దు, మన్‌షాకు విరుద్ధంగా వుందని చెప్పే, యాస్పెక్ట్‌లో పోతే, ఏ విధంగా 2 లక్షల స్కాలర్‌షిప్స్ యివ్వడానికి వీలవుతుంది?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ : మంత్రిగారి జవాబు బాగానేవుంది. అయ్యా, మంత్రిగారి జవాబు ఎట్లా వుందంటే, మేము, అయ్యా, సలావాలేకుం అంటే, నేను నేను కూరగాయలు కొంటున్నాం అంటున్నారు వారు. అది వక్ఫ్ ప్రాపర్టీ నాన్ ట్రాన్స్‌ఫరబుల్, ఒకసారి ఆ ప్రభుత్వం చెడ్డపని చేసింది. మీరు మళ్లీ దానిని హిందూ ఏండోమెంటు, ముస్లిమ్ బోర్డు అని గాని ట్రాన్స్‌ఫర్‌చేసి, హేండ్ ఓవర్ చేస్తారా అనేది మా డిమాండు.

Chairman : He has answered, What more do you expect from the Minister ? 1-00 P.M.

Sri Md Mukuramuddin : If the transfer is illegal, that can be set right Therefore, I

Chairman I am not allowing you

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇది వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించిన ప్రాపర్టీ. ఇది క్రయ విక్రయాలు చేయడానికి వీలులేని అంశాలు కలిగిన భూమి. అలాంటి దానిలో ఇవి కట్టారని సభ్యులు చెప్పారని నేను అర్థం చేసుకుంటున్నాను. అయితే దీనిలో ......

(ఇంటరప్షన్స్)

అది అమ్మకం జరిగిందని సభ్యులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. అమ్మడానికి వీలులేని అంశాలను ప్రభుత్వ పట్టాల ద్వారా వర్తింపజేశారు. దీన్ని ఎంక్వయిరీ చెయడానికి హౌస్ కమిటి లేదా ఏదయినా కమిటీవేసి నిష్పక్షపాతంగా ......ఇది మనం చేసింది కాదు, మంత్రిగారు బాధపడవలసిన పనిలేదు, ఎవరో చేసిన కార్యక్రమం వచ్చి నెత్తిమీద పడింది. దీనికి హౌస్ కమిటీ లేదా ఏదో ఒక కమిటీ వేసి విచారణ జరిపించడానికి యిబ్బంది ఏమిటి ? దీనికి ఆందోళనచేసి కేకలు, పెద్ద బొబ్బలు ఎందుకు ? మీరూ సభ్యులు ఎక్సైర్‌సైజ్ చేయడం ఎందుకు? ఇది ట్రాన్స్‌ఫర్ చెయడానికి అవకాశంలేని ప్రాపర్టీ. ఇది జగమెరిగిన సత్యం. మీరూ అడ్వకేట్. దీని మీద కమిటీవేసి, విచారణ చేస్తే సరిపోతుంది.

శ్రీ యన్. యతిరాజారావు : అధ్యక్షా, హౌస్ కమిటీని వేయడానికి సంబంధించిన రజాబ్ అలీగారి సూచనను అంగీకరించడంలేదు. అయితే ఒక మనవి. గౌరవ సభ్యులు, వక్ఫ్ ప్రాపర్టీకి సంబంధించిన ప్రశ్నలు వేసిన వారు, యింటరెస్టెడ్ వారితో కంపల్సరీగా ఒక సమావేశం ఏర్పాటుచేసి.......

(శ్రీ రసూల్ ఖాన్, శ్రీ అమానుల్లా ఖాన్ తదితరులు లేచి నిలబడ్డారు)

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్ : మినిష్టర్‌గారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ యన్. నరసింహారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఎందుకు వెనుకాడుతున్నారో అర్థంకావడంలేదు. వక్ఫ్ ప్రాపర్టీని ఎవరూ అమ్మడానికి గాని, కొనడానికి గాని

వీలులేదు. అది వారికి, హౌస్‌లో అందరికి తెలుసు. కాని దాన్ని యిల్లీగల్‌గా లమ్ముకున్నారు. ఇది గత ప్రభుత్వంలో జరిగింది, వీరి ప్రభుత్వంలో కాదు. అది తప్పే. గత ప్రభుత్వం తప్పుచేస్తే మీరు కరెక్టు చేయాలి. ఎందుకు చేయడంలేదు? గత ప్రభుత్వం చేసిన అవకతవకలకు హౌస్ కమిటీ వేయాలి. దీనికి ఎందుకు హెజిటేట్ చేస్తున్నారు? ఇందులో ఒక రహస్యం వుంది. ఇప్పుడు మళ్లీ హౌసింగ్ బోర్డు హైలీ యిన్‌ఫ్లూయెన్స్ పర్సనల్‌కు అమ్మబోతుందని సభ్యులకు అనుమానం వుంది. వారు ఆందోళన పడుతున్నారు, కనుక అటువంటిది ఎవరికి అమ్మబడదు, దీన్ని మళ్లీ వక్ఫ్ ప్రాపర్టీకి అమ్మడానికి, ఎంక్వయిరీ కమిటీ వేయడానికి మంత్రి గారు సిద్ధమా?

శ్రీ యస్. యతిరాజారావు : సభ్యుల సూచనలను పరిశీలిస్తాము. అప్పటికీ సంతృప్తి పడకపోతే వారికి సమాధానం పంపిస్తాను. కాకపోతే వారంతా వచ్చి తేది నిర్ణయిస్తే............

(శ్రీ కె. ప్రభాకర్‌రావు, శ్రీ అమానుల్లా ఖాన్, కదితరులు లేచి నిలబడ్డారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ కుడిపూడి ప్రభాకర్‌రావు : అధ్యక్షా, గతంలో యిదే హౌస్‌లో కొన్ని మార్కెటింగ్ సొసైటీస్ విషయంలో, యితర విషయాలలో కరప్షన్ జరిగిందని చెప్పి ....

(ఇంటరప్షన్స్)

దయచేసి వినండి. గతంలో 20 సంవత్సరాల క్రితం జరిగిన పొరబాటు విషయంలో కూడా యివాళ స్పోర్టివ్‌గా హవుస్ కమిటీ వేసి, వివిధ పక్ష సభ్యుల కమిటీ వేసి విచారణ చేస్తున్నాము, మంచిదే. అలాగే ఈ వక్ఫ్ బోర్డులో చెడు జరిగింది. ఇది ఇవాళటి విషయంకాదు, అనాదినుండి వున్న విషయం. ఎప్పటికి రాడికల్ క్యూర్ జరగలేదు. దాన్నికూడా ప్రక్షాళనచేసి, వన్స్ ఫర్ ఆల్, ఎవరూ వేలుపెట్టి చూపించడానికి వీలులేకుండా హవుస్ కమిటీ వేయడంలో తప్పులేదు. మూడు హవుస్ కమిటీలను ఈ సెషన్‌లో వేశాము. ఇది అలాంటి విషయమే కనుక దయచేసి వేయండి. మనకు పోయింది ఏమి వుంది? ఎవరిని సేవ్‌చేసే అభిప్రాయం మనకు లేదు. ఇంకొకరికి హెల్ప్ చేయాలనే అభిప్రాయంలేదు. హవుస్ కమిటీ వేయండి. దయచేసి ఈ విషయం ఆలోచించండి.

(ఇంటరప్షన్స్)

(బెల్)

శ్రీ యస్. రాఘవరెడ్డి: అధ్యక్షా, సభ్యులలో తీవ్రమైన అందోళన వున్నది. వక్ఫ్ ప్రాపర్టీ అమ్మకూడదని చెబుతున్నారు. దీనిని పరిశీలించడానకి మనం యిబ్బంది పడనవసరం లేదు. హవున్ కమిటీ వేసి దానిలో దోషులు ఎవరు? ఎవరు ఎందుకు అమ్మారో పరిశీలించి అన్యాయం అయితే తొలగించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. దయచేసి హవున్ కమిటీ వేయడానికి అంగీకరించాలి.

శ్రీ బి. బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, వక్ఫ్ ఆస్తుల గురించి సభలో ఆందోళన వ్యక్తం అవుతున్నది. ఇది ఈనాటిది కాదు, గత ప్రభుత్వ కాలంనుండీ జరుగుతున్నది. హవుస్ కమిటీని వేసి సమగ్ర విచారణ జరిపితే జరిగిన అవకతవకలు వెలుగులోకి వస్తాయి, హవుస్ కమిటీ వేయండి. వక్ఫ్ ఆస్థులు చాలా దుర్వినియోగం అవుతున్నవి.

శ్రీ యు. క్రిష్ణారావు (నాగారం): అధ్యక్షా. ముస్లిం ప్రాపర్టీ గతం నుండి చాలాసార్లు వేస్టుచేయడం జరుగుతోంది. న్యాయం జరగడం లేదు. నెను అనేది ఏమిటంటే యిమిడియేట్‌గా హవుస్ కమిటీ వేయడానికి అభ్యంతరం లేదు కనుక ....

(బెల్)

శ్రీ యన్. యతిరాజారావు: మా ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరమూలేదు. హవుస్ కమిటీ వేయడానికి మేము అంగీకరిస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్: హవుస్ కమిటీకి ఒప్పుకున్నారు.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Chairman : All the following Papers are deemed to have been laid on the Table of the House.

G.O. Ms. Nos. 1386 & 1502. Revenue, D/ 5-7-84 & 8-10-84

Copies of Amendments to the Andhra Pradesh Districts Formation Rules, 1984 issued in G.O. Ms.No. 1386, Revenue, D/5-7-84 and G.O.Ms. No.1502, Revenue, Dated 8–10–1984, as required under sub-section (2) of section 4 of the Andhra Pradesh Districts (Formation) Act, 1974.

G.O. Ms. Nos. 1407.65, 127, 210, 300. 60 and 985, Revenue Dt. 17-1, 29.1, 20.2, 1985 and 26.3, 19.1,11.7/84

Copies of the Notifications issued in the following G.Os. annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of Article 371-D of the Constitution of India.

1. G.O.Ms.No. 1407, R.V. D/10-9-1984
2. G.O.Ms.No. 65, Revenue. D/17-1-1985.
3. G.O.Ms.No. 127, Revenue, D/29-1-1985.
4. G.O.Ms.No. 210, Revenue, D/20-2-1985.
5. G.O.Ms.No. 300, Revenue, D/26-3-1985.
6. G.O.Ms.No. 60. Revenue D/19-1-1984.
7. G.O.Ms.No. 985, Revenue, D/11-7-1984.

G.O.Ms. Nos.87,78 and 564, Revenue, D/21.1,18.1 and 22-5/85

Copies of amendments to Tirumala Tirupathi Devasthanam Rules, issued in G.O.Ms.No. 87, Revenue, D/21-1-1985, and G.O.Ms. No, 78, Revenue, D/18-1-1985, and G.O.Ms.No. 564, Revenue, D/22-5-1985 as required under sub-section (2) of section 45 of the Tirumala Tirupathi Devasthanams Act, 1979.

G.O.Ms.No. 114, LEN and TE, D/26.3.85

Copies of the Andhra Pradesh Engineering and Medical Common Entrance Test Rules. 1985, issued in G.O.Ms.No, 114, LEN&TE Dept. 26-3-1985 and the Andhra Pradesh Admission of Students into Engineering Colleges Rules, 1985. as required undersection 3 read with section 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983.

Annual Report of the Hyderabad Urban Development Authority, for 1983-84

Copy of the Annual Report of the administration of Hyderabad Urban Development Authority for the year 1983-84, as required under section 25 of the Andhra Pradesh Urban Areas Development Act, 1975.

Annual Report of Kakathiya Urban Development Authority, Warangal for 1983-84

Copy of the Annual Report on the administration of Kakatiya Urban Development Authority, Warangal for the year 1983-84, as required under section 25 of the Andhra Pradesh Urban Areas Development Act, 1975.

G.O.Ms. Nos. 264 and 363, M.A., D/25-5-84 and 29-7-85

Copies of adoption of Urban Development Authority (Hyderabad) Rules, 1977 to Kakatiya Urban Development Authority, Warangal, issued in G.O.Ms. No, 264, M.A., Dated 25-5-1984 and G.O.Ms. No. 363, MA, D/29-7-1985, as required under sub-section (3)of section 58 of the Andhra Pradesh Urban Areas Development Act, 1975.

Chairman : Now, we shall take up next item on the Agenda.

Annual Financial Statement (Budget) for 1985-86
Demands for Grants

Minor Irrigation
Power Development
Multipurpose River Projects
Irrigation (Voted)
Co-operation
Agriculture
Animal Husbandry
Dairy Development
Fisheries
Forests
Medical and Health Services (Voted)

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్): అధ్యక్షా ఇప్పుడు ఇరిగేషన్, పవర్ డిమాండ్స్ మీద నేను మాట్లాడుతున్నాను. ఈ రాష్ట్రములో మనము శ్రీఘ్రముగా ప్రగతిని సాధించాలంటే ఇరిగేషన్, పవర్ సెక్టార్స్‌లో విరివిగా కృషి కొనసాగించడం వల్లనే సాధ్యమవుతుందన్న సంగతి నిర్వివాదమైన అంశం. వాస్తవములో గత ప్రభుత్వాలు ఈ రాష్ట్ర ప్రగతి సంపదను సద్వినియోగం చేసి రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భద్రత కల్పించడానికి, సంక్షేమ రాజ్యం స్థాపించడానికి, సంపన్నమైన రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ప్రగతిని సాధించే కృషిలో ఇరిగేషన్, పవర్ పట్ల, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ పట్ల, పవర్ డెవలప్‌మెంట్ పట్ల ఇతోధికంగా కృషి జరపడం సంభవించింది. ప్రతి సంవత్సరం వార్షిక ప్రణాళికలో మనకు ఉన్న వనరులను సక్రమంగా సద్వినియోగంచేసి ఆర్థిక అభ్యున్నతికి దోహదం చేయడానికి పెద్ద మొత్తంలో డబ్బు కేటాయించడం వలన ఈనాడు ఈ భారీ ప్రాజక్టులు 14 దాదాపు ఉన్నాయి. యింకా నిర్మాణం పూర్తి కావలసి ఉన్నాయి. 45 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజక్టు పూర్తి అయ్యేదశలో ఉన్నాయి. అధికారములో ఉన్నటువంటి తెలుగు దేశం పార్టీ సభ్యులు పదేపదే ఈ రాష్ట్రములో గత 35 సంవత్సరాల కాలములో కాంగ్రెస్ పార్టీ ఏమిచేసిందని ఉచ్ఛరిస్తూ ఉంటారు, మనకు ప్రత్యక్ష సాక్ష్యం ఈ రోజు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజక్టులు.

శ్రీశైలం ప్రాజక్టు నిర్మాణం చేపట్టి దానికి ప్రస్తుతన్యాయి కల్పించకపోతే ఈనాడు తెలుగు గంగ లేదన్న సంగతి మన మిత్రులు ఒకసారి అర్థం చేసుకోవాలి. శ్రీశైలం మల్టీపర్పస్ ప్రాజక్టుగా కన్వర్ట్ చేసి ఈరోజు మనము రైట్ బ్రాంచ్ కెనాల్, లెఫ్ట్ బ్యాంకు కెనాల్ మరియు తెలుగు గంగ కెనాల్ పేరుతో ప్రజలలో ప్రచారం చేసుకోడానికి అవకాశం ఎర్పడింది. నేను ముఖ్యముగా మనవి చేయదలచుకొన్నది ఈ రోజు రు. 280 కోట్లు 1984-85లో ఇరిగేషన్ పేరుతో ఖర్చుచేస్తే రు, 304.30 కోట్లు ఇరిగేషన్ పద్దులో ఈ ప్లాన్‌లో ఎలకేషన్ చేయబడింది. ఇది వాస్తవముతో టోటల్ ప్లాన్ ఎలకేషన్ చేయబడింది. ఇది వాస్తములో టోటల్ ప్లాన్ ఎలకేషన్స్‌లో 29 శాతం మాత్రము. అట్లే పవర్ డెవలప్‌మెంట్ పేరుతో కూడా ఎలకేషన్ గత సంవత్సరం రు. 200.76 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రు. 180.25 కోట్లు అంటే టోటల్ ప్లాన్ ఎలకేషన్స్‌లో 17 శాతం మాత్రమే కేటాయించబడింది.

ఇప్పుడు స్కీములో ఉన్న ప్రాజెక్టుల విషయం ప్రస్తావిస్తాను. ప్రధానంగా మన దృష్టిలో ఉన్నది తెలుగు గంగ ప్రాజెక్టు. రాయలసీమ ప్రాంతాలకు నీటి సౌకర్యం నిమిత్తం చేపట్టిన ఈ బృహత్ పథకంగురించి ఇటివల కాలంలో ఆరంభ శూరత్వం ప్రదర్శించిన మన ప్రభుత్వం చిక్కులలో పడింది. కనీసం తమిళనాడు ప్రభుత్వం వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారంగా, ఆ గవర్నమెంటు మనకు రు. 120 కొట్లు విడుదల చేయవలసి ఉండగా కేవలం రు. 45 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. మన ప్రభుత్వం రు. 21 కోట్ల ఖర్చు చేసింది. ఈ ప్రాజెక్టు పేరుతో ప్రభుత్వం వారు 6 ఇంజనీరింగ్ సర్కిల్స్‌కు 6 ఎస్.ఇ.లని నియామకం చేసి భారీ ఎత్తున ఆ ప్రాంతాలలో సిబ్బందిని రంగంలోకి దించినా, పని మాత్రం శూన్యము. కేవలం ప్రాజెక్టు కోసమే ప్రభుత్వం ఈ సిబ్బందిని వాడుకుంటున్నది కానీ. చిత్తశుద్ధితో ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం కొనసాగడం లేదని అభియోగం చేస్తున్నాను. ఈ రోజు తమిళనాడు ప్రభుత్వం వారు మనకు అందించిన డబ్బు ఖర్చుచేసిన పద్దతిని ఆ ప్రభుత్వానికి అందచేయలేని పరిస్థితి ఉంది. వారి డబ్బు లెక్కలు ఇవ్వనందుకే నిధులు విడుదల చేయడం లేదనే సంగతి గుర్తుంచుకోవాలి. తెలుగుగంగ ప్రాంతంలో కంట్రాక్టర్లు బోలెడంత డబ్బు అప్పులు తెచ్చి, పనులు శ్రద్ధతోచేస్తే, వారికి రావలసిన బిల్స్ పేమెంటు చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు, దాదాపు రు. 10 కోట్లకు పైన బిల్స్ పేమెంటు చేయాల్సి ఉందని అర్థం చేసుకోవాలి. ఈ

రోజు శ్రీశైలం ప్రాజెక్టు రైట్ బ్రాంచ్ కేనాల్ వాస్తవంలో సెంట్రల్ వాటర్ కమీషన్ వారు క్లియరెన్సు ఇచ్చిన ప్రాజెక్టు. దానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. అ ప్రాజెక్టు వెనువెంటనే చేపట్టి ఉంటే ఇప్పటికి చాలా వరకూ నిర్మాణం సాగించి ఉండే వారము. ఇటువంటి దానికి ఈ సంవత్సరం కేవలం రు. 20 కోట్లు కేటాయించారు, దీని ఎస్టిమేషన్ రు. 400 కోట్లు. ఆ రు. 20 కోట్లయినా విడుదల ఆయ్యే పరిస్థితి కనబడడంలేదు. లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పేరుతో తెలంగాణా ప్రాంతాల ముఖ్యంగా అభివృద్ధికి నోచని నల్గొండ జిల్లాకు వరప్రసాదమని భావించబడుతున్న లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, మూడు లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే ఈ కార్యక్రమం కోసం నిర్మాణ దశలోనే తర్జన భర్జనలకు గురి కావలసి వచ్చింది. కువిమర్శలకు గురి కావలసి వచ్చింది. చివరకు ఫైనల్ స్టేజిలో సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు రావడానికి ఎన్ని ప్రతిబంధకాలున్నాయో తెలియదు. టన్నల్ నిర్మాణం విషయంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవడం సంతోషము. గ్లోబల్ టెండర్లు పిలిచామంటున్నారు. అదెప్పుడు ఫైనలైజ్ అవుతుందో తెలియదు. ఇటీవల మీరు ఇరిగేషన్ మంత్రిగారు ఈ సభలోనే సమాచారం ఇచ్చారు. లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు డిపార్టుమెంటు చెస్తున్నారు. అది లెట్ డవున్ చేయాలని అన్నారు, అది వాస్తవం కాదు. రెండు సంవత్సరాల క్రితం లెట్ డవున్ చేయబడింది. కంట్రాక్టర్లు పని తీసుకుని కొంత వరకు చేశారు. రు. 25 లక్షలు కేవలం ఖర్చు చేశామంటున్నారు. ఇంత మందకొడిగా పని కావడానికి ప్రధాన కారణం ప్రభుత్వమని ఆరోపిస్తున్నాను. జరుగుతున్న పని స్లోడవున్ చేయాల్సని ప్రభుత్వం ఆదేశం ఇచ్చినందుకే ఆ రకంగా జరిగింది. నీరు వచ్చిన తరువాత సైట్ సబ్‌మర్జ్ అయినందుకే పని కుంటు పడినట్లు అనడం వాస్తవం కాదు. అవకాశం ఉన్న రోజులలో రెగ్యులేటర్ విషయంలో పట్టుదలతో పనిచేయలేదన్న సంగతి తమ దృష్టికి తెస్తున్నాను. శ్రీరామసాగర్ ప్రాజెక్టు బృహత్తరమైన ప్రాజెక్టు, కేవలం తెలంగాణా ప్రాంత భూములకి, ప్రజలకి అది ప్రాణప్రదమైన, బృహత్తరమైన ప్రాజెక్టు. దీని విషయంలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపిస్తున్నాను. స్టేజ్ ఈనాటికి ఎప్పుడో ప్రారంభం కావలసి ఉంది. స్టేజ్ 1 భాగము ఎక్స్‌టెండ్ చేసిన కారణంగా ఈ రోజు అది 233 కి.మి. నుంచి 284 కి.మి. వరకు ఎక్స్‌టెండ్ చేయబడింది. ఆ నిర్ణయం తీసుకోవడం బాగానే ఉంది. కాని కేటాయించిన డబ్బుల విషయం ఒక్క-

ఆలోచిస్తే కేవలం రు. 40 కోట్లు కేటాయించారు. రు. 40 కోట్లలో ఒక వైపు సరస్వతీ కెనాల్ స్టేజ్ 1లో చేర్చబడింది. దాని భాగము పూర్తి కావలసి ఉంది. 100 కి.మి. లెంగ్తులో ఉంది ఆ కాలువ. లక్ష్మి కెనాల్ స్టేజి 1లో చేర్చారు. దాని పని మందకొడిగా సాగుతోంది. ఇంత పెద్ద ప్రాజెక్టు స్టేజి 1 దాటిన తరువాత స్టేజి 2కి చేరుకోవడానికి సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్సు కావాలి అనె ఆలోచన రావడం పొరపాటు. స్టేజి 2 క్లియరెన్సు కేంద్రం నుంచి రానక్కర లేకుండా ఇంత వరకే చేపట్టవలసిన బాధ్యత ఉంది. 284 కి.మీ.-345 కి.మి. వరకు స్టేజి 2 వర్క్ టేకప్ చేసి ఆ వర్క్ మూసీనది వరకు కెనాల్ ఎక్స్టెన్షన్ పూర్తిచేస్తే మూసీ కమాండ్ ఏరియా అయకట్టు స్టెబిలైజ్ కావాలని అర్థం చేసుకోవాలి.

1-30 P.M. శ్రీ రామసాగర్ ప్రాజక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపిస్తున్నాను. సింగూరు ప్రాజక్టు నిర్మాణం జంటనగరాల త్రాగు నీటి అవసరాలు తీరే సమస్య ఆధారపడివుంది. ఈ ప్రాజక్టు నిర్మాణంలో తీవ్రమైన ఆలస్యం జరుగుతోంది. బడ్జెటు కేటాయింపులు చూస్తే మనమనుకొన్న కాలపరిమితిలో పూర్తి అవుతాయనే ఆశలేదు. ఈ సంవత్సరం రు. 10 కోట్లు కెటాయించారు. దాని రివైజ్డు ఎస్టిమేటు రు. 55.34 కోట్లు. అలాగే ఏలేరు రిజర్వాయరు నిర్మాణం బాధ్యత ప్రభుత్వానిది. విశాఖ స్టీల్ ప్లాంటుకు అవసరమైన నీటిని సరఫరా చేసే బాధ్యతను ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న విషయాన్ని విమర్శించకూడదు. స్టీలు ప్లాంటుకు 1989 నాటికి నీరు సరఫరా చేయవలసివుంటుంది. అంటే అప్పటికి ఏలేరు రిజర్వాయరు పూర్తి కావలసిన అవసరం వుంది. రు. 230 కోట్ల ఎస్టిమేట్‌కు మార్చి 1985 వరకు 50 కోట్లు ఖర్చు పెట్టారు. ఇంకా రు. 180 కోట్లు ఖర్చు పెట్టవలసి వుంది. ఈ సంవత్సరం కేటాయించిన డబ్బు రు. 10 కోట్లు మాత్రమే. ఈ ప్రాజక్టుకు సంబంధించి కంట్రాక్టర్లకు చెల్లించవలసిన బకాయీలు రు. 25 కోట్ల వరకు వుందనేది దృష్టిలో వుంచుకోవాలి. ప్రభుత్వం కంట్రాక్టర్లకు చెల్లించవలసిన బాకీ రు. 25 కోట్లలో కేటాయించబడిన రు. 10 కోట్లు ఎప్పుడో జీర్ణమయిపోతాయి. ఈ ప్రోజక్టు నిర్మాణం విషయంలో ఈ ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనముగా కన్పిస్తున్నది. తగిన బడ్జెటు కేటాయించే స్తోమత లేక కేంద్రప్రభుత్వాన్ని 50 కోట్లు యివ్వాలని అర్థిస్తున్నారు.

భారీ మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) : అధ్యక్షా, సాయంత్రం 4 గంటలకు స్పీకరుగారు తమ ఛాంబర్‌లో తెలుగుగంగ ప్రాజక్టు గురించి మీటింగ్ పెట్టారు. కాబట్టి దయచేసి ఇర్రిగేషన్ పద్దు మీద మాట్లాడ గోరే సభ్యులు 7 గంటల తరువాత మాట్లాడితే బాగుంటుందని నా ఉద్దేశ్యం.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : ఏలేరు రిజర్వాయరు సకాలంలో పూర్తి చేయక పోతే ఎన్నో త్యాగాలు చేసి సంపాదించుకొన్న........ ...

శ్రీ వి. శ్రీరాములు : శ్రీ రామసాగర్ గురించి ఎప్పుడు సమావేశం పెడు తున్నారు?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : శ్రీరామసాగర్ గురించి ఎప్పుడు పెడుతున్నారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఈ రోజున తెల్గుగు గంగ మీటింగ్ పెట్టాము. రేపు అనగా 24వ తేదీన లెఫ్ట్ బ్యాంక్ కెనాలుకు సంబంధించి, 25న శ్రీరామసాగర్ గురించి పెడతాము. సాయంత్రం 3 గంటలకు పెడతాం.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : దుర్భిక్ష ప్రాంతాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపించవలసిన అవసరం ఎంతైనా వుంది. జిల్లావారీగా సాగులోవున్న భూమికి ఏ శాతంలో నీరు అందుతున్నదో వాటి వివరాలు. శ్రీకాకుళం 72.1 శాతం, విశాఖపట్నం 49.9 శాతం, తూర్పు గోదావరి 68 శాతం, పశ్చిమగోదావరి 82.70, కృష్ణా 97 శాతం, గుంటూరు 77.9, ప్రకాశం 49 శాతం, నెల్లూరు 65.60, కర్నూలు 14.25 శాతం, అనంతపూర్ 14 9 శాతం, కడప 40.9 శాతం చిత్తూరు 13 శాతం, హైదరాబాదు రంగారెడ్డి జిల్లాతో కలిపి 15.8 శాతం, నిజామాబాద్ 56.5 శాతం, మెదక్ 17 శాతం, మహబూబ్‌నగర్ 15.6 శాతం, నల్గొండ 31.6 శాతం, వరంగల్ 56.6 శాతం, కరీంనగర్ 70.4 శాతం, ఆదిలాబాద్ 14.2 శాతం ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వం వారు ఇర్రిగేషన్ కమీషన్ ఒక దానిని వేసిన సంగతి తెలుసు. ఆ కమీషన్ 1972లో తరచు అనావృష్టికి గురవుతున్న జిల్లాలలోని బ్లాకులను నోటిఫై చేశారు. వాటిల్లో రాయలసీమ జిల్లాలు అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, కళ్యాణదుర్గం, పెనుకొండ, మడకసిర, గుత్తి, ఉరవకొండ,

చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి, మదనపల్లి, పుంగనూరు, కుప్పం, కడపజిల్లాలోని కమలాపురం, రాజంపేట, బద్వేలు, పులివెందల వున్నాయి. కర్నూలు జిల్లాలో మార్కాపూర్, కర్నూలు. నందికొట్కూరు, ఆత్మకూరు, బనగానపల్లి, గిద్దలూరు ఆలూరు, హైదరాబాదు వెస్టు, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, మక్తల్. అచ్చంపేట, ఆత్మకూరు, నల్గొండ జిల్లాలో సూర్యాపేట, దేవరకొండ, మిర్యాలగూడ, రామన్నపేట మొదలైన తాలూకాలు. అనావృష్టి ప్రాంతాల గురించి కేంద్రప్రభుత్వం నోటిపై చేసిన తరువాత సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములు అక్కడ అమలుచేస్తున్న విషయం తెలుసు. అయినా మన రాష్ట్రప్రభుత్వం వెనుకపడిన ప్రాంతాలను అనావృష్టికి గురవుతున్న ప్రాంతాలను బహుముఖంగా డెవలప్ చేయడానికి వాటర్ రిసోర్సెస్ ట్యాప్ చేసి ప్రత్యేక పథకాలద్వారా ప్రజలను ఆదుకొంటున్నారనే నమ్మకం కలుగచేయడానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టక పోవడం దురదృష్టకరం. ఎంతసేపటికి దుర్భిక్ష ప్రాంతాల విషయం చెప్పడం జరుగుతున్నది కాని శాస్త్రీయ దృక్పథంలో శాశ్వత పరిష్కారానికి సహాయపడే చర్యలు తీసుకొనడం లేదు. గ్రౌండ్ వాటర్ ట్యాప్ చేసి వీలున్నచోట ట్యూబ్ వెల్స్ ద్వారా అయినా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అయినా నీటిపారుదల వసతులు కలుగచేయడానికి ప్రయత్నం చెయాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో నీటిపారుదల వసతులు వుండికూడా కృష్ణా బేసిన్‌లోని జిల్లాలకు సంబంధించి బచావత్ కమీషన్ క్లియరెన్స్ యిచ్చినా పని చురుకుగా సాగడం లేదు. పునాది వేసినపుడు జూరాల ఒరిజినల్ ఎస్టిమేటు రు. 76 కోట్లు. ఈనాడు అది రు. 115 కోట్లకు రివైజ్ అయిన కారణంచేత 7వ ప్రణాళికా కాలములో పూర్తి అయ్యే అవకాశం లేకుండా పోతున్నది. దీనికి ఈ సంవత్సరం తక్కువ కేటాయించారు. భీమా ప్రాజక్టుకు సంబంధించి డిటెయిల్డు ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయలేదు. ఇటీవల కాలములో దీన్ని ఫీజిబిలిటి రిపోర్టును తెప్పించుకుని కూడా సి డబ్ల్యు సి క్లియరెన్స్ కోసం ప్రాజక్టు రిపోర్టును పంపలేదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. 7వ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వం రు. 1700 కోట్లు కేటాయించింది. ఈ రు. 1700 కోట్లు కనీసం 4, 5 ప్రాజక్టులు పూర్తి చేసుకొనడానికైనా సరిపోదు. ఇచ్చంపల్లి ప్రాజక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించుటలేదని చార్జ్ చేస్తున్నాను. గోదావరి వాటర్ ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పు ఫలితంగా ఇచ్చంపల్లి ప్రాజక్టు నిర్మాణాన్ని చేసుకొన

దానికి తెలంగాణా ప్రాంత ప్రజలకు అవకాశం ఏర్పడుతున్నది. ఇంటర్ స్టేటు ప్రాజక్టులయినప్పుడు జాయింట్ కంట్రోల్ బోర్డు ఏర్పాటుకు ఆలస్యం జరుగుతోంది. వెంటనే తగిన శ్రద్ధ తీసుకొని ఇచ్ఛంపల్లి ప్రాజక్టు నిర్మాణానికి పూనుకోవాలి. పోలవరం ప్రాజక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వ క్లియరెన్స్ తీసుకోవడానికి గట్టి ప్రయత్నం చేయాలి. సర్వే స్టేజిలోవున్న మైనర్ యిర్రిగేషన్ స్కీములను వెంటనే ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి క్లియరెన్స్ యిచ్చి వాటి నిర్మాణానికి పూనుకోవాలి. పవర్ సెక్టారులో మనము ప్రతి రోజు అనుభవిస్తున్న అనుభవం తెలుసు. జనరేషన్‌లో ముందడుగు వేశాం. మొత్తం భారత దేశంలోనే మనకు అగ్ర తాంబూలం లభించింది. అది గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఫలితమని ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి. గత ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియచేయడానికి బదులు కాంగ్రెసు ప్రభుత్వాలను ఆడిపోసుకోనే దురాచారం తెచ్చుకొన్నారు. డిస్ట్రిబ్యూషన్ సైడ్ ఇన్వెస్టిమెంట్ గురించి చెబుతాను. చాల అశ్రద్ధతో వున్నాం, పవర్ ప్రాజక్టులమీద తగిన కాన్‌సెంట్రేషన్ లేదనేది అర్థం చేసుకోవాలి. మహా రాష్ట్రలో 34.93 శాతం, యు. పి 36, ఎం. పి. 38.45 శాతం, తమిళనాడు 32.46 శాతం, గుజరాత్ 25.58 శాతం, బెంగాల్ 25.32 శాతం, బీహార్‌లో 24.80 శాతం ఎ.పి. లో 25.47 శాతం మాత్రమే వుంది. పంజాబు 37.45 శాతం, రాజస్తాన్ 33.33 శాతం కర్నాటకలో 26.55 శాతం వుంది. అట్లాగే డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో మనవి చేస్తాను. ట్రాన్స్‌ఫార్మర్స్ తరచుగా చెడిపోవడం జరుగుతున్నది. 1983-84 లో 1500 ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరుకువస్తే 1984-85 లో 8400 రిపేరుకు వచ్చాయి. ఎలక్ట్రిసిటీ బోర్డు అసమర్థతే కారణము మనవి చేస్తున్నాను. ట్రాన్స్‌ఫార్మర్స్ చెడిపోయినపుడు రిప్లేస్ చేయడానికి బోర్డు అధికారులు వెంటనే చర్య తీసుకొనడం లేదు. రైతులు అగమ్యగోచర పరిస్థితిలోపడి కష్టాలను అనుభవిస్తున్న సంగతి వేరే చెప్ప వలసిన పని లేదు. అగ్రికల్చరల్ సర్వీసెస్ విషయం. పెండింగ్‌లోవున్న అప్లికేషన్స్‌కి సప్లయికి వున్న గ్యాప్‌ని అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

అగ్రికల్చరల్ సర్వీసెస్ కొరకు అప్లికేషన్సు పెండింగ్‌లో వున్నవి జిల్లా వారిగా—

శ్రీకాకుళం	—	1228
విజయనగరం	—	1441

విశాఖపట్నం	—	1567
తూర్పు గోదావరి	—	2914
పశ్చిమ గోదావరి	—	7423
కృష్ణా	—	2631
గుంటూరు	—	2089
ప్రకాశం	—	3365
నెల్లూరు	—	4357
చిత్తూరు	—	7265
కడప	—	2614
అనంతపురం	—	6811
కర్నూలు	—	5014
హైదరాబాద్ ఇంక్లూడింగ్ రంగారెడ్డి	—	3097
మహబూబ్‌నగర్	—	12681
మెదక్	—	10645
నిజామాబాదు	—	6444
ఆదిలాబాదు	—	4568
కరీంనగర్	=	27120
వరంగల్	—	28301
ఖమ్మం	—	1501
నల్గొండ	=	14939

డిపార్టుమెంటువారు యిచ్చిన స్టేటుమెంటు ప్రకారముగా ఆ విధంగా వున్నవి.

1-55 P.M. Chairman : Now the House stands adjourned to meet again at 4.00 0' clock in the evening.

(Then the House adjourned to meet again at 4.00 P.M. on the same day.)

The House re-assembled at 4 P.M.

(Mr. Deputy Speaker in the Chair)

Sri K. Vidhyadhara Rao : Hon'ble Speaker Sir, I take this opportunity to commend the achievement of our State Government with regard to the power generation. Our State is one of the three States which not only met its demands but is in a position to sell power and is able to supply power to its neighbouring States. This year, we have reached the generation of 3156 MWs which was quite possible by advancing the commen cement of the Second Stage I and II of the Nagarjuna Sagar Dam Storage Hydro-Electric Power Station. This was not contemplated to be completed in the Sixth Five Year Plan but because of the efficient management of the Board by Sri Narla Tata Rao, he was able to commission it in advance time.

In this House we have people mentioning about their wanton worry that this State would be deficit in power generation to meet its damands by the end of the Seventh Five Year Plan. I would like to bring to this August House, that by the end of the Seventh Five Year Plan, it is expected to be completed by completing the on-going projects to generate power to the tune of 4380 MWS besides 680 MWS from the Central Pool, which would be much more than the anticipated demand of 3,500 MWs. The State intends to spend in the Seventh Five Year plan roughly Rs. 1500 crores but a plan out-lay of Rs. 104 crores has been expected from the Planning Commission and this plan has yet to be finalised. Here, I would like to mention that the State Government has again been receiving the step motherly treatment from the Centre. The Nyveli Project which an amount of Rs. 600 crores has been spent was conceived before the formation of Andhra Pradesh State. But after the formation of Andhra Pradesh we are yet to realise our due share from the Nyveli Project. Thus, our founding fathers after sacrificing so may lives were able to achieve Andhra Pradesh but those people who followed after the formation of Andhra Pradesh, who were in power, who were more concerned in power, who were safeguarding the seat of power did not get our due share which we

should have got the due share from the Nyveli Project. Same thing is continuing from Kalpakam also. When it was grounded, the Late Prime Minister assured the Southern Zone that we also get share from the Kalpakam Phase I. We were supposed to get out of the remaining 75%-15% is supposed to be from the Central pool and 10% is supposed to be from the Kalpakam plant, i.e., Madras and the remaining 75%to all the States in the Southern Grid. In spite of not only having gone with the First phase even the II phase has been completed, we are yet to receive our share

At one time, they say integration is the need of the hour not that I want to create an issue out of it. We say that it is not the step for integration if really the word 'integration' is to be meant in the true spirit of it. We should be given our share from Nyveli and Kalpakam too. I hope, the Members of this August House, irrespective of the party affiliations would aupport me and pass a resolution that we should be given our share from Nyveli and Kalpakam.

I would like to tell this House that even the tariff charge is not uniform. It is roughly about 45 paise whereas the same from the National Thermal Stations, Nyveli and Kalpakam, is less that 40 Paise. So, it is easential, if justice has to be done to the State of Andhra Pradesh, we must be given our due share from Nyveli and Kalpakam.

In spite of the injustice done to us. I would like proudly to tell this House that in the Agricultural pump connections, our state Government, after the Telugu Desam party came to power, incre ased the allotment of the percentage of connections to the agricultural pump sets in the last two years of the Five Year Plan, In the last two years the figures are in 1980-81 it was 17.98, in 1981-82 it was 15.46 and in 1982-83 18.61 but in 1983-84 it is increased to 20.45. I am proud to tell this House that last year we were able to give connections to roughly 50 000 pump sets. it is rising from ths year 1974 when Sri Tata Rao took over as Chairman of the Electricity Board. So, it is essential that we have a man of service and his perspective to brighten the prospects of power in Andhra Pradese.

Besides this, you will be surprised to know. much criticism has been said that power connections for agricultural pump sets are not being given. But our State is much better though we started power generation as late as 1959. I think, in Madras agricultural connections are given as back as applications which are seven years old. Seven years old applications are being eonsidered now and they are now being given connections.

Similarly, a lot has been said about the distribution of electric power. We have, to our credit, that inspite of failure of rains last year, inspite of the fact that we faced the severe drought, we were able to supply power in the State and we did not see unruly scenes in this House as we did see in the previous years when there was shortage of power. This year, inspite of the severe drought we have no power cut. In Karnataka there is 75% power cut in high power transmission and 25% cut in low transmission of power.

Next, I would like to tell the August House regarding the achievements of my Government.

(At this stage one Hon'ble Member said that it is not 'my Government' but 'our Government')

Of course, the achievements of our Government. But I am proud to say that being the Telugu Desam Party Member, it is my Government.

In the year 1984-85 we have established a record of 124 sub-stations of 33/11 Kv. You will be surprised to know that in the years between 1980 and 1982, we could not have transmissions lines erected because of shortage of the steel sections. You will be surprised to know that the execuse of shortage of steel sections to fabricate was one but the main reasons is that they have not been able to establish. But from 1983-84 we have established 230 KV and 130 KV lines and also set up a record of 224 sub-stations in one year. Similarly we plan to increase it. We intend to give power connections to 78,000 agricultural pumpsets, and at the same time, we also intend to establish another 60 power sub-stations.

We are the lowest charged in the agrarian sector. Our charge, on an average, comes to 8 paise. If you want to see the comparative statement with reference to the other States regarding high tension industrial load we are the llth lowest charged in the country. Similarly in the low tension domestic load we are the 11th lowest in the country- In domestic and commercial we are the 8th lowest and in the industrial supply we are the 10th lowest.

If we see the functioning of the Thermal Stations, as the Members are already aware, the Vijayawada Thermal Station for the second year has won the awards by its performance both at the Central and at the State levels. Kothagudem Thermal Power Station has increased the generation by more than 40 percent. 29.5 per cent is the increase in Vijayawada Thermal Station,

If we see the benefits and progress in Electricity Board one has to definitely agree the amount of work put in by its Chairman and the success of the Board. I humbly request the members of this House to support and appreciate the services of the Electricity Board and its Chairman.

Coming to Irrigation, I would like to say, in the Sixth Five Year Plan out of the anticipated amount of Rs. 807 crores Rs. 785 crores have been spent. An area of 192.115 thousand hectares has been brought under cultivation. In the Seventh Five Year Plan,, it is intended to spend Rs. 1700 crores, i.e., double the amount of Sixth Five Year Plan which goes to the credit of the Telugu Desam Government which has intended to bring in 533.764 thousand hectares under cultivation If you see the Sixth Five Year Plan, during the first three years and the last two years:and this year's budgetary allotment; you will be surprised and proud to note that in the first three years, it was roughly Rs. 146.150 crores whereas this year, the Government has allotted Rs. 305 crores for irrigation which is definitely a creditable achievement. Some may say it is due to inflation. But if yon see the Economic Times of India, the economic growth in this State is much higher than the plan out-lay at the Centre which is only 25 per cent whereas the State economic growth is 25.10 per cent.

I would like to make one or two suggestions, with respect to irrigation. Though the concept of major irrigation is very important, especially in a State which is benefitted by the natural resources like two major river basins which go through our Andhra Pradesh, reaping the benefits through major irrigation takes a long duration and that is why the concept of National Projects is very much contemplated by our Hon'ble Chief Minister. We intend to complete all the major irrigation projects. We require an amount of Rs. 6,000 crores which is not possible to be within the reach of the State Government. Therefore, it is very essential that the Centre comes to the rescue and accepts the idea of National Projects.

You will note that the State Government concentrates both on medium and minor irrigation projects which are result oriented and which are possible to be completed and reap results in a short duration. It is essential that we are included in the World Bank Aid plan out-lay so that some foreign countries are in a mood to come forward. Regarding minor irrigation, we have European Economic community. There is a possibility of Netherlands advancing Rs. 135 crores and I commend Major and Medium Irrigation Minister with a foresight, they have included some of the medium irrigation projects in the pipeline of the World Bank Aid, which can be met if this financial aid of Netherlands comes through,

One major point which somehow has escaped the notice though I have noted in the budgetary report of our Major and Medium Irrigation Minister is that the Water Management Board is being established at Nagarjunasagar. It is very essential to know the irrigation efficiency. You will be surprised to note that the irrigation efficiency in our State is only 25 per cent whereas it is 40 percent when compared to small countries like Japan and Norway. It is very essential that after having generated such a huge amount of the plan outlay of the State to irrigation, if we make maximum use, we achieve maximum results from irrigation. The irrigation efficiency is only 25% So, much has to be done with respect to the increase in irrigation efficiency. This can only be done by proper education of the farmers, with the required quantity of

water. Similarly, seepage losses and other losses through the channel system should also be taken care of to control the losses and to achieve better results.

I have a suggestion to make here about the life irrigation scheme which is linked to the Andhra Pradesh Irrigation Development Corporation with an idea that it will be able to finance through refinancing schemes which are supposed to finance three times. I think, this Department would do well if it is attached to the Minor Irrigation Department so that they can be efficiently implemented.

I have a suggestion to make regarding stabilisation of ayacut, under minor irrigation tanks. We see the minor irrigation tanks in most of the upland areas which are totally dependant on the vagaries of the monsoon. So, it is essential to safeguard crops under these tanks by taking up the scheme of tapping ground water in the areas wherever possible. In the areas of coastal districts or other parts of the Telengana wherever there is ground water, all the ayacut can be stabilised by tapping all the ground water. I humbly request the Hon'ble Chief Minister to give a thought to it as incharge of Minor Irrigation portfolio and look to the tapping of the ground water schemes.

Sir, I have been repeatedly representing the cause of West Godavari district. The Yerrakalava of the Vengalrai Sagar project seems to be the devil of West Godavari which is causing to the tune of crores and crores of rupees to the district-not only the district, indirectly the whole State and the country. Because of the failure of the monsoon and setting of severe drought this year we are in a position to discuss the drought. If we had the normal Monsoon Session, I think we would have been hearing how the Members would be raising issues to discuss the ravages of floods from Yerrakalava. I humbly once again request the Hon' Chief Minister, the Minister for Medium Irrigation through you to divert atleast an amount of Rs.3 crores to at least control the flood storage of water of 3 TMC which could be done only by closing the gap and simultaneously doing the land acquisition up to 78 contour. So, I request the Hon. Chief Minister to divert a minimum amount of

Rs. 3 crores in addition to Rs. 1.75 crores already allotted which could arrest the floods in West Godavari district.

As I come from Chinthalapudi, I have to say a few words about that area an upland area of West Godavari which has always been receiving step-motherly treatment being part of delta district which is known as Annapurna of Andhra Pradesh. But unfortunately, Chinthalapudi and Polavaram happen to be upland areas experiencing severe drought and declared backward. Polavaram being a tribal area, we seek financial help through tribal funds whereas Chinthalapudi is totally dry, I humbly request the Chief Minister to consider the representation to connect Nagarjunasagar Left canal from the 21st main branch canal to Vempadu on head Thammilleru reservoir which would be connecting the two river basins of Krishna to Thammilleru. This requires a feeder channel being dug to a distance of 5.5 kilometers costing Rs. 1.27 crores which has also been recommended by the Chief Engineer, Left Bank Canal. If this is done, this would be linking up two river basins and by just investing an amount of Rs. 1.27 crores another 23 000 acres in the Chinthalapudi taluk, a dry taluk could be brought under irrigation. With the least amount, maximum benefits can be reaped. I once again humbly appeal to the Chief Minister to consider this request of West Godavari district viz., closing the gaps of Vengalraisagar and digging up the link channel between 21st Main branch canal to Mainampad head of Thammileru reservoir. With this, I thank you for giving me the opportunity and close my speech.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఈ చర్చలో పాల్గొనే గౌరవసభ్యులందరూ సివిల్ సప్లైస్ తప్ప యీనాడు మొత్తం అన్ని డిమాండ్స్ మీద మాట్లాడి దీనిని పూర్తి చేయాలని కోరుతున్నాను. సివిల్ సప్లైస్‌కు సంబంధించిన డిమాండును రేపు తీసుకుంటాము.

శ్రీ కోనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం) : అధ్యక్షా, విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచు కున్నాను. 1985-86 సంవత్సరానికి విద్యుచ్ఛక్తి డిమాండు క్రింద రూ. 77 కోట్ల 45 లక్షల 42 వేలు మొత్తాన్ని యీ డిమాండులో పెట్టినందుకు విద్యుచ్ఛక్తి శాఖా

మంత్రిగారిని అభినందిస్తున్నాను. 1985-86 మార్చి ఆఖరు నాటికి మన రాష్ట్రంలో 3,156 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని మన డిమాండ్స్‌లో యిచ్చినారు. నిజంగా అంత ఉత్పత్తి జరుగుతున్నదా? మొత్తం మీద ఆలోచిస్తే 52 పర్సెంటు విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది, ఇంచుమించుగా 1600 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతోందని అనుకోవాలి. దానివల్ల మన రాష్ట్రంలో విద్యుత్ యెక్కువగా ఉత్పత్తి చేస్తున్నామని అనుకుంటున్నాము కాని 3,156 యూనిట్లు అంటే 55 పర్సెంట్ మాత్రమే ఉత్పాదన చేసుకోవడం వల్ల మన రాష్ట్రంలో అంత అభివృద్ధి జరిగిందని అనుకోవడం లేదు. మనము దీనిని దృష్టిలో పెట్టుకొని మనము మొత్తం సంవత్సరానికి 3,156 యూనిట్లు ఉత్పాదన చేసుకోగల్గే అవకాశం ఉంది. ఉదాహరణకు కొత్తగూడెం థర్మల్ స్టేషన్ ఉంది. ఒకప్పుడు 1982-83లో అక్కడ 210 మెగావాట్ల కన్నా యెక్కువ ఉత్పాదన జరిగేది కాదు. అక్కడ 684 మెగావాట్లు ఉత్పాదన జరగవలసిన అవసరం ఉంది. అక్కడున్న పరిస్థితులను, అక్కడున్న మెషినరీ, అక్కడ ఉన్న వర్కర్స్ పనిని బట్టి 220, 230 యూనిట్ల కన్నా యెక్కువ రాకపోవడం జరిగింది. దాని తర్వాత యీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్కడున్న అధికారులు కాని, అక్కడ టెక్నికల్ మెంబరు పార్థసారథిగారిని వేసిన తర్వాత అక్కడ దగ్గర దగ్గరగా 500 మెగావాట్లు ఉత్పత్తి కావడం జరిగింది. దానిని బట్టి ఆఫీసర్స్ చక్కగా పని చేస్తే, వర్కర్స్ బాగా పని చేస్తే, పరిస్థితులు బాగా ఉంటే కనీసం 75 పర్సెంటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసుకోవలసిన అవసరం యెంతైనా ఉంది. ఇది ఒక ఆంధ్రప్రదేశ్‌లో 55 పర్సెంట్ ఉంటే అది జాతీయ స్థాయిలో 50 పర్సెంట్ ఉందని మనము చెప్పుకుంటున్నాము. అది పెద్ద గొప్పతనం కాదు. మనము దీనికన్నా యెక్కువ ఫుల్‌ఫిల్ చేయవలసిన అవసరం యెంతైనా ఉంది. ఈనాడు విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ ఉందని అంటే నిజంగా మన రాష్ట్రంలో, మన దేశం మొత్తంలో యీ విద్యుత్ కేంద్రం యెంతో ప్రశంసనీయమైనదని చెప్పుకుంటున్నాము. ఇటువంటి విద్యుత్ కేంద్రం యెక్కడా కూడా లేదు. దీనికి మన తారకరామారావుగారిని అభినందించవలసిన అవసరం యెంతైనా ఉంది. ఆయన యీ వయస్సులో యెప్పటికప్పుడు యీ కేంద్రాన్ని పరిశీలించడం, యేమైనా రిమార్క్స్ ఉంటే రెక్టిఫై చేయడం వల్ల యీనాడు యింత ఉత్పత్తిని చేయగల్గుతోంది. అట్లాగే తతిమ్మా యూనిట్స్ యెందుకు చేసుకోవడం లేదో ఆలో

చించాలి. కొత్తగూడెం థర్మల్ కేంద్రంలో 600 మెగావాట్లకు యిప్పుడు 350, 400 మెగావాట్లు ఉత్పత్తి జరుగుతున్నది. అట్లా కాకుండా 600 మెగావాట్లు ఉత్పత్తి చేసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు అక్కడ చక్కటి మెషినరీ యెప్పుడో జర్మనీ కొలాబరేషన్‌తో చేసినది ఉంది. అటువంటప్పుడు యీనాడు అక్కడ 75 పర్సెంటు వరకు ఉత్పత్తి చేసుకోవచ్చునని మనవిచేస్తున్నాను. ఈనాడు కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌లో పొల్యూషన్ కూడా యెక్కువగా ఉంది. అక్కడ పెద్ద ఉద్యమం కూడా లేవదీయడం జరిగింది. కొంతమంది రాడికల్స్ చేతిలోకి పోవడం జరిగింది. ఈ మధ్య కొంతమంది రాడికల్స్ అక్కడ రైతులను రెచ్చగొట్టి దగ్గర దగ్గరగా 2,000 3,000 మందిని ఆ థర్మల్ స్టేషన్‌కు తీసికొని వచ్చి ఒక డిమాన్‌స్ట్రేషన్ కూడా యివ్వడం జరిగింది. మేము అక్కడున్న ఆఫీసర్స్‌ను కలిసికొని ఆ పరిస్థితి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నిన్న అసెంబ్లీలో దానిని 1985-86 ఆఖరివరకు దానిని సరిచేయిస్తామని వాగ్దానం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. మణుగూరు సూపర్ థర్మల్ స్టేషన్ గురించి యెప్పటినుంచియో కలలు కంటున్నాము. ఈనాడు దానికి కొంత ల్యాండ్ కూడా తీసికొని రూ. 10,15 లక్షలు పెట్టి బిల్డింగ్స్ కట్టినారు. కాని దానిని యింతవరకు మొదలు పెట్టలేదు. దీనిని యీ మధ్య 7వ ప్రణాళికలో చేర్చలేదని కూడా తెలిసింది. ఇది దురదృష్టకరమైన విషయం. మణుగూరుకు సూపర్ థర్మల్ స్టేషన్ కావలసిన అవసరం ఉంది. అక్కడన్ని సౌకర్యాలు ఉన్నాయి. కోల్ ఉంది. కావలసినంత స్థలం ఉంది. అటువంటప్పుడు మనకు మణుగూర్‌కు సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ వస్తుందని ఆశిస్తున్నాము. మనందరం దానిని సపోర్ట్ చేసి కేంద్రానికి పంపించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి డిస్ట్రిబ్యూషన్ చూస్తే యిది నిజంగా దురదృష్టకరం. మన యీ జనరేషన్ యెంత ముందు ఉన్నామో యీనాడు సరఫరా అంత బేడ్‌గా ఉంది. ఈ మధ్య యీ సరఫరా విషయం గురించి కొన్ని సబ్ కమిటీలు వేయడం జరిగింది. అది మంచి పద్ధతే. ఆ కమిటీలను వేసిన తర్వాత పనులు జరుగుతున్నాయి. అయినా వారు రైతులను యిబ్బంది పెడుతున్నారు. రైతు ఒక పోల్ వేయాలంటే రూ. 1500, రూ. 2,000లు దాకా ఖర్చుపెట్టుకోవలసి వస్తున్నది.

4 30 P.M.

అటువంటి పరిస్థితి రాకుండా జనరేషను ఏ విధంగా చేస్తున్నామో, డిస్ట్రిబ్యూషను మీద కూడా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు శ్రద్ధ తీసుకుని చేయాలని కోరుతున్నాను.

1984-85 సంవత్సరములో 60,000 కనెక్షన్సు యివ్వాలని లక్ష్యముగా పెట్టుకుంటే 1190 గ్రామాలలో 60,500 కనెక్షన్సు యివ్వడం జరిగింది; అని డిమాండ్సులో చెప్పారు. చాలా సంతోషం. రామగుండం థర్మల్ స్టేషను నుంచి వచ్చే జనరేషను ఇతర రాష్ట్రాలకు కూడా సెంట్రల్ గవర్నమెంటు యిస్తున్నది. అట్లాగే తమిళ నాడులోని కర్నాకంనుంచి మన రాష్ట్రానికి రావలసిన వాటా గురించి ప్రభుత్వము, అన్ని పార్టీలవారు కలిసి రావలసినది రాబట్టుకోవడానికి సెంట్రల్ గవర్నమెంటును వత్తిడి చేయాలి. కొత్తగూడెంలో 1000 మెగావాట్సుతో థర్మల్ పవరు స్టేషను ఏర్పాటు చేస్తామని 600 మెగావాట్స్‌లోనే ఆపు చేశారు. అక్కడ అన్ని వసతులు వున్నాయి. 1000 మెగావాట్లకు సరిపడ్డ స్టేషన్ కట్టవలసినదిగా మంత్రిగారిని సభా ముఖంగా కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. ఎస్. పి. అప్పల నరసింహరాజు (భీముని పట్నం): అధ్యక్షా, చిన్న తరహా నీటి పారుదల శాఖకు 60,34,23,000 రూపాయలతో ప్రవేశపెట్టిన డిమాండ్సును పూర్తిగా సమర్థిస్తూ మీ ద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలలో వర్షాలు చాలా తక్కువగా పడతాయి, సైక్లోను వచ్చినప్పుడే వర్షాలు పడతాయి. 1983 సంవత్సరములో సైక్లోను వచ్చినప్పుడు బాగా వర్షాలు పడినాయి. అప్పుడు పంటలు బాగా పండుతాయి. ప్రతి సంవత్సరము వర్షాలులేని కారణంగా పంటలు పాడైపోతూ ఉంటాయి. అందువలన పర్క్యులేషను టాంక్సు కట్టినట్లయితే హెచ్చు భాగాన్ని సాగులోనికి తీసుకుని వచ్చే అవకాశం ఉంటుంది. కోట్ల రూపాయలు ప్రధానంగా నీటి వనరులకు ఖర్చు పెడుతున్నారు. కాని అది సరిగా ఖర్చు కావడము లేదు. సరిగా కాలువల నిర్మాణము చెరువుల నిర్మాణము జరుగుతున్నదా అని చూసేవారు లేరు. పని నాణ్యతను కనిపెట్టేందుకు ఇంజనీరింగు శాఖ నుంచి కమిటీలను జిల్లాల వారిగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కంట్రాక్టర్సు బాహాటముగా చెబుతున్నారు. యింక ఏమి పని జరుగుతుంది. గ్రామాలలో మేము తిరుగుతూ చూస్తున్నాము కదా 50 పర్సెంటు పని కూడా జరగడము లేదు. పని నాణ్యతను కనిపెట్టేందుకు జిల్లాల వారిగా కమిటీలను ఏర్పాటు చేస్తే బాగా ఉంటుంది. కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు, ఐకాట్టి చిన్న నీటి వనర్లు బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. పని నాణ్యత ఇన్‌స్పెక్షను

జరిగేలాగ ఉండాలి. పని నాణ్యతను తెలుసుకునేందుకు ఆర్ డి ఒ లెవలులో ఒమిటీని వేయాలని కోరుతున్నాను. చిన్న నీటి వనర్ల గురించి లిఫ్ట్ ఇరిగేషనుకు ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం ఉందని అనుకుంటున్నాను. విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలలో గోస్తా నది ఉంది. దాని మీద 40 సంవత్సరాల క్రిందట జమీందార్లు 14 ఆనకట్టలు కట్టారు. దానికి మరమ్మత్తులు వచ్చాయి. కాని దానికి మరమ్మత్తులు జరగడం లేదు. 14,000 యకరాలు సాగుబడి క్రిందకు రావలసిన నీరు యిప్పుడు అందడం లేదు. దీని గురించి 1970 సంవత్సరములో లిఫ్ట్ ఇరిగేషన్‌ను సర్వే చేశారు. కాని ఇప్పటివరకు రాలేదు. ఉదహరణకు చిట్టివలస దగ్గర పాణ్యం, సానవలస దగ్గర 1970 సంవత్సరములో సర్వే చేశారు. వాటిని యింత వరకు తీసుకోలేదు. వాటిని తప్పకుండా పరిశీలన చేసి అవి అమలు జరిగేలాగున తగు ఆదేశాలు యివ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మన రాష్ట్రములో ముఖ్యంగా ఆ మూడు జిల్లాలతో ఆ పొలాలు అప్పటి జమీందారీ పద్ధతి క్రింద సాగుబడి క్రిందనే ఉన్నాయి, ఆ పద్ధతి ఆ జమీందార్ల ప్రయోజనాల కోసము ప్రవేశ పెట్టిన పద్ధతి. ఆ పద్ధతే యిప్పటికీ కొనసాగుతున్నది. సాగుబడి క్రిందకు తేవడానికి భూ పరిమితి వారు నిర్ణయించారు. అంటే ఒక కాలువ క్రింద 600 యకరాలకు ఆరు రోజులు నీరు యిస్తే 1000 యకరాలు మూడు రోజులకు యిస్తున్నారు. అట్లా కాకుండా అక్కడున్నటువంటి సన్నకారు రైతులు, దారిద్ర్య రేఖకు దిగువనున్న రైతులకు అవకాశం కలుగచేయాలి. దీనికి ప్రభుత్వము ఆదేశాలు యిచ్చినాసరే, వెంటనే ఆర్డినెన్సు తెచ్చి అయినా సరే, లేనిపక్షములో ఏక్టుచేసి అయినా సన్నకారు, చిన్నకారు రైతులకు సహాయ పడాలని కోరుతున్నాను. ఎకరాబంది నీటి సాగు కావాలి. ఇప్పటివరకు జమీందార్లైన భూస్వాములకు ఈ 35 సంవత్సరాలుగా అవకాశం ఉంటున్నది. ఎకరాబంది నీటిసాగు ప్రవేశపెట్టినట్లయితే వారికి మంచి పంటలు పండే అవకాశం ఉంటుందని, చెరువు క్రింద భూములలో మంచి పంటలు పండే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. నా నియోజక వర్గములో—డిస్ట్రిక్ట్ వైస్ నాట్ టేకన్ ఆఫ్ విలేజేస్ ఎన్ని అని 1974 సంవత్సరములో ఆలోచన చేశారు. అని మరమ్మత్తులు చేయాలి అని ఆలోచన చేశారు. యింతవరకు జమీందార్లు దీనికి మరమ్మత్తులు చేయలేదు. 1974 లో సర్వేచేసి మరమ్మత్తులు చేయాలి అని ఆలోచన చేసిన వాటికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగు డిపార్టుమెంటు

వారిని కోరితే వారు కలెక్టరు కన్‌కరెన్సు కావాలని చెబుతున్నారు. కలెక్టరు కన్‌కరెన్సు యిచ్చి అన్ని చెరువులకు మరమ్మత్తులు జరపాలని మీ ద్వారా కోరుతున్నాను. విశాఖ పట్టణం జిల్లా చెరువుల గురించి ఆదివారం రోజున మీటింగు పెట్టారు. వీటి కొసము 600 కోట్ల రూపాయల సహాయం కావాలని కోరారు. మంత్రిగారు ఆ సహాయం చేస్తారని ఆశిస్తున్నాను. నేను నా నియోజక వర్గములో గ్రామాల వెంట తిరుగుతూ ఉంటే—అక్కడ మంచి నీరు కోసం ఏర్పాటు చేసిన రిగ్గులు పని చేయడం లేదు. మంచి నీటి రిగ్సు విషయములో చూసే శాఖ పంచాయితీరాజ్ డిపార్టుమెంటు క్రింద 1978 వరకు ఉండేది. దానిని రద్దుచేసి నీటి సరఫరా చేసే కార్యక్రమాన్ని రెగ్యులర్ డిపార్టుమెంటుకు కలిపి వేశారు. ఇప్పుడు మండలాలు ఏర్పాటు చేశారు కనుక, రైతులకు దగ్గరలో మండలాది కార్యాలయాలు ఉంటాయి కాబట్టి మంచి నీటి సప్లయిని వీరికి హేండు ఓవరు చేస్తే బాగుంటుంది. చెక్ మెజర్ మెంటు అనే కార్యక్రమము జిల్లా పరిషత్తు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు చేస్తారు. జిల్లా మొత్తం అంతా ఆయన ఒక్కరే చూడాలి. అయన ఒక్కరే చూడడం వలన సకాలములో చెక్ మెజర్‌మెంట్ కాకపోవడం వలన కంట్రాక్టర్సుకు చెల్లించవలసిన డబ్బు సకాలములో చెల్లించకపోవడం వలన కొంత మంది కంట్రాక్టర్సు మధ్యలోనే సగము పనిచేసి వదలి వెళ్లిపోతున్నారు. అట్లా కాకుండా జిల్లా అంతటా ఒక ఎక్జిక్యూటివ్ ఇంజనీరు చేయాలి అనే రూలు తీసివేసి 10,000 రూపాయల వర్కు అయితే సూపర్వైజరు చేయవచ్చును అని రూలు ప్రవేశపెట్టి వారికి ఈ పని అప్ప చెప్పితే బాగుంటుంది. 10,000 రూపాయల వర్కు చెందర్సు సూపర్వైజర్సు ఎక్సెప్ట్ చేసే పద్ధతి ప్రవేశ పెట్టినట్లయితే వికేంద్రీకరణ చేసినట్లవుతుందని మనవి చేస్తున్నాను. 29,000 హెక్టార్సు భూమి సాగులోనికి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వము యోచిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ ఈ అవకాశం యిచ్చినందులకు ఛైర్మను గారికి ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి: అధ్యక్షా, నేను మూడు డిమాండ్లపైననే మాట్లాడ దలచుకున్నాను, విద్యుచ్ఛక్తి 1973-74 సంవత్సరములో 668 మెగావాట్సు ఉంటే, 1984-85 సంవత్సరములో 3,156 మెగావాట్సు ఉత్పత్తి ఉన్నది.

ఇది సంతృప్తికరమైన విషయం. మనది వ్యవసాయిక రాష్ట్రము. కనుక ఇంకనూ మనం విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో ఎంతో అభివృద్ధి చేయవలసి వుంది.

ఇంతటితో సంతృప్తి పడకూడదు. బావులలోని నీరు లిఫ్ట్ ఇర్రిగేషన్ ద్వారాను, భూమిలోని నీటిని బోర్స్ ద్వారానూ బయటకు తీయవలసిన అవసరముంది. అలాగే విద్యుచ్ఛక్తిని పెంచుకుంటే అనేక విధాలుగా ఉపయోగించుటకు వీలుంటుంది. ప్రపంచ బ్యాంకు నుండి గాని, లేక ఇతర దేశాల నుండి గాని కేంద్ర ప్రభుత్వము 75 శాతం రుణాలను సేకరించి, స్టేట్ గవర్నమెంట్సుకు 25 శాతం మాత్రమే యివ్వడం జరుగుచున్నది. విద్యుదుత్పాదన కేంద్రాలను ఎక్కువగా స్థాపించాలి. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి పుష్కలంగా వుంది. విద్యుచ్ఛక్తి జనరేషన్ 35 శాతం వుంది. కాని ఇందులో ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు నష్టము ఎందుకు వస్తున్నది? దాన్ని గట్టిగా ఆలోచించాలి. మనం ఈనాడు చూస్తే లైన్‌లాస్ ఎక్కువగా వుంది. ఎందుకు ఇది వస్తున్నది? పారిశ్రామిక అధిపతులు ప్రభుత్వోద్యోగులతో కలిసి, లంచగొండి అధికారులతో కలిసి, దొంగ కనెక్షన్ల ద్వారా కోట్లాది రూపాయలు విలువ చేసే విద్యుచ్ఛక్తిని తీసుకొంటున్నారు. దానిమీద తగిన చెకప్ లేదు. కంట్రోలు లేదు. చర్యలు అంతకన్నా లేవు. విపరీతంగా కరెంటు దొంగతనంగా వాడుకొంటున్నారు. వారి పేర్లు ఇపుడు చెబితే వారు ముందుగా జాగ్రత్తపడతారు. ఆ డిటెయిల్స్ రహస్యంగా లెటరుద్వారా వ్రాయడానికి నేను పూనుకొన్నాను. మన రాష్ట్రంలో లో ఓల్టేజి ఎక్కువగా వుంది. దానికి ప్రధాన కారణం ఏమి? ఇంత ఉత్పత్తి అవుతున్నా, లో ఓల్టేజి ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో కనబడుతున్నది. అదనంగా వారు పనిచేస్తే లంచాలు తీసుకొని విపరీతంగా కనెక్షన్స్ దొంగతనంగా ఇస్తున్నారు. పేద, బలహీనవర్గాల వారికి కనెక్షన్స్ రావాలంటే వెయ్యి రూపాయలు చెల్లించే పరిస్థితి వస్తున్నది. లంచగొండి విధానము ఈ విధంగా విపరీతంగా పెరిగిపోతున్నది. గ్రామ అవసరాలు పెరుగుతున్నాయి. అవసరాలకు తగ్గట్టుగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకొంటూ ప్రజల అవసరాలను తీర్చాలి. ఎవుడయితే గ్రామాలలో ఇన్ని పంపులకు కరెంటు ఇస్తామని అన్నారో, రైతులు మోటార్లు తెచ్చుకొన్నారు. కరెంటు లేదు. ఒకవేళ వచ్చినా లో ఓల్టేజివల్ల మోటార్లు కాలిపోతున్నాయి. పంటలు ఎండిపోయి రైతు తీవ్ర నష్టానికి గురవుతున్నాడు. మన రాష్ట్రములో సబ్ స్టేషన్స్ విపరీతంగా పెట్టవలసిన అవసరముంది. పరిశ్రమలు ఒకవైపు పెరుగుతున్నాయి. ఉత్పత్తులు పెరుగుతున్నాయి. కాని సబ్ స్టేషన్స్ పెరగడం లేదు. నా నియోజక వర్గంలో 130 కెవి సబ్ స్టేషన్స్ మంజూరయి, నాలుగు సంవత్సరాల

యింది. పని ప్రారంభించ లేదు. సమ్మద్దూరు, గజ్వేలు, సిద్దిపేటలలో విపరీతంగా పరిశ్రమలు ప్రారంభించినాము. సబ్ స్టేషన్స్ ఒక ప్లాను ప్రకారం టేకప్ చేయడం లేదు. దాని పర్యవసానంగా లో ఓల్టేజి తీవ్రంగా వుంది. లంచగొండితనం నిర్మూలించడానికి ఏమి మార్గాలు అనుసరిస్తారు? రైతును కాపాడుకోవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వుంది. గ్రామాల్లోని పేద రైతులకు, బలహీనవర్గాలవారికి తగినంత విద్యుచ్ఛక్తినిచ్చి తద్వారా వ్యవసాయోత్పత్తిని, పారిశ్రామికోత్పత్తిని మరింత పెంచడానికి ఎలక్ట్రిసిటీ బోర్డు తోడ్పడాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. లంచగొండి విధానం వున్నంతవరకు ఎంత ఉత్పత్తి చేసినా, ఎంత సాధించినా మనం అనుకున్న ధ్యేయం నెరవేర్చలేము. గ్రామీణ ప్రాంతాలలో బడుగువర్గాల వారికి పేదవారికి విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తున్నామని ప్రభుత్వము ప్రకటిస్తున్నది. పేద వారికే గాని, బలహీనవర్గాలకే గాని గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా విద్యుచ్ఛక్తి లభించగలదని చెప్పే శక్తి మనకు లేదు. అది మంత్రిగారు చెప్పగలుగుతారాయని అడుగుతున్నాను?

ఆంధ్ర రాష్ట్రములో 80 శాతం రైతులు వ్యవసాయం మీద అధారపడి వున్నారు. రైతు సమ్యసల గురించి, ఈ ప్రభుత్వమే గాని, గత ప్రభుత్వమే గాని, రైతుచేత ఓటువేయించుకొంటున్నారు. రైతుల శ్రేయోభిలాషులమని రైతు సమస్యలే పరిష్కారము చేస్తామని చెబుతున్నారే గాని ఇప్పటికీ రైతు ఎంత అధ్వాన్నమైన పరిస్థితిలో వున్నాడో అందరికి తెలుసు. గిట్టుబాటు ధరలేదు హంసలు రు. 120లు, మేలురకం బియ్యం రు. 140లు వుంది. అట్లనే క్వింటల్ మిర్చి రు. 400 నుండి 800 వరకు, చెరుకు 180 నుంచి 200 వరకు షుగరు రు. 400 ఉండేది. ప్రత్తి రైతులు పండించేది రు. 500 నుంచి 550 వరకు కాని ఇప్పటి ధరలు చూస్తే మీరు ఆశ్చర్య పడతారు. రు. 1600 మిరపకాయ. షుగరు రేటు రు. 600 నుంచి 680 వరకు బజారులో ఉంది. కాబట్టి ఈనాడు రైతులకు ఉత్పత్తి దారులకు లాభ సాటిగా లేదు. ఈనాడు వినిమయ దారులకు భారము పడుతున్నది. సిటీలో పనిచేస్తున్న కార్మికులు మిగిలిన వారు బియ్యము కొనజాలక వాళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. హంసలు 300 రూపాయలు 410 డి.పి.టి. ఉన్నది. అక్కడ ఉత్పత్తిదారులు లాభం పొందడంలేదు. వినిమయదారులు లాభ పడడంలేదు. మధ్య దళారీలు లాభాలు సంపాదిస్తున్నారు. కాబట్టి ప్రధానంగా మా డిమాండు ఏమిటంటే 160

రూపాయలు క్వింటాలుకి సరి అయిన ధరగా ఉండాలి. అట్లనే మేలు రకం వడ్లుకి 190 రూపాయలు ఉండాలి. ప్రత్తి ధర రు. 700 ఉండాలి. 250 రూపాయలు చెరుకు ధర ఉండాలి. ఇది శాస్త్రీయ పద్ధతిలో మీరు ఈనాడు చేయవలసిన అవసరం ఉన్నది. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వ సమస్యగా మంత్రిగారు దాట వేయవచ్చును. మనం ధరలు నిర్ణయించుకోవచ్చును. వ్యవసాయ రంగంలో ఒక ఎకరానికి ఏ విధంగా రసాయనిక ఎరువులు కావాలి దానికి ఎంత ఖర్చు అవుతుంది అనేది మీరు శాస్త్రీయ పద్ధతిలో ధరను నిర్ణయించ వలసి ఉంటుంది. ఏ ప్రభుత్వం వచ్చినా అసలు ఈ టోకు వ్యాపారాన్ని జాతీయం చేసి మధ్య దళారీలను తొలగించేవరకు రైతులకు విముక్తి లేదు రైతుల సమస్య పరిష్కారం కాదు అనేది నా ఖచ్చితమైన విజ్ఞప్తి. చాలమంది సోషలిజం గురించి మాట్లాడుతారు. నేను ఈస్టు జర్మనీ పోయి వచ్చినాను. అక్కడ 20 సంవత్సరాల క్రితము ఏ ధరలు ఉన్నాయో ఆ ధరలే ఉంటాయి. అక్కడ ధరలు పెరగలేదు. ఎందుకు పెరగలేదు అంటే అక్కడ శాస్త్రీయ పద్ధతులలో వారు చేస్తారు. పారిశ్రామిక వస్తువులలో ధరలు విపరీతంగా పెరుగుతాయి. కాని వ్యవసాయ ఉత్పత్తులకు పెరగడం లేదు. పరిశ్రమలు స్థాపించే వారికి వారి ఉత్పత్తులమీద ధరలు నిర్ణయించే అధికారం ఉంటుంది. రైతుకి అట్లా ధర నిర్ణయించే అధికారం లేదు. ఇకపోతే విశాల సహకార సంఘాలు అనే వాటికి ఆ సహకారం అనే పేరు తీసివేస్తే మంచిది. డబ్బులు దుర్వినియోగం చేయడం కాజేయడం తప్ప అవి ఏమీ సహకారం చేయడంలేదు. విశాల సహకార పరపతి సంఘంపైన దాదాపు నేను 20 ప్రశ్నలు ఇచ్చాను. ఒక్కొక్క సహకార సంఘంలో 50 వేలు లక్ష, రెండు లక్షలు, మూడు లక్షలు తినేయడమే గాని ప్రజలకు లాభం లేదు. అన్యాక్రాంతం లోన్సు కూడా విపరీతంగా ఉన్నాయి.

శ్రీ జి. వీరయ్య చౌదరి : అధ్యక్షా, ఈ రోజున వివిధ శాఖలకు సంబంధించినటువంటి ఈ బడ్జెట్ డిమాండ్సుమీద మాట్లాడడానికి ఉన్నటువంటి సమయం చూసినప్పుడు ఒకరైతుగా మేము మాట్లాడాలి అని అనుకునేటటువంటి ముఖ్యమైన సబ్జెక్ట్సు ఈరోజు ఉండడం, సమయం అతి స్వల్పంగా ఉండడం దీనివల్ల ఏ సబ్జెక్టుమీద మాట్లాడినా అనుకున్నవన్ని చెప్పలేకపోవడం, స్వల్పముగా చెప్పడానికే అవకాశం కలిగినందుకు నేను చింతిస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రము. మన రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజానీకం నూటికి 70

మంది వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్నటువంటి వారు ఈ రాష్ట్రంలో వ్యవసాయానికి అధికమైనటువంటి ప్రాధాన్యత ఇవ్వవలసినటువంటి అవసరం ఎంతైనా ఉంది. 1956-57వ సంవత్సరంలో చూసుకుంటే మన రాష్ట్రంలో 59 లక్షల టన్నులను మనం పండించాము. ఈనాడు సుమారుగా 120 లక్షల టన్నులను ఉత్పత్తి చేస్తూ ఉన్నాము. అయితే ఈ అధిక ఉత్పత్తికి మనం సంతోషపడక ఇంకా ఎక్కువగా వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకుంటూ పోవాలి అనేది ఒక లక్ష్యము. అయితే ఈ సంవత్సరానికి ముఖ్యంగా ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రాధాన్యత ఉన్నది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 7వ ప్రణాళిక ప్రారంభించబడినటువంటి సంవత్సరం ఈ సంవత్సరం. అందువల్ల ప్రభుత్వానికి అత్యధికంగా కొన్ని గురుతరమైన బాధ్యతలు రావడం, ఈ ప్రణాళికలో ఏ పద్దుకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి అన్ని బాధ్యతతో వ్యవహరించడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా వ్యవసాయ ఉత్పత్తులను 5 శాతము పెంచుకుంటూ 7వ ప్రణాళిక అంతానికి సుమారుగా 142 లక్షల టన్నులకు వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకోవాలి అనే లక్ష్యముతో ఈ ప్రణాళికలో అటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే వ్యవసాయానికి కావలసినటువంటి ముఖ్యమైనటువంటి మేలు రకపు విత్తనాలను రైతులకు కావలసినటువంటి అవసరాలలో అందచేస్తున్నామా లేదా అనేది కూడా ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేసుకోవాలి. మేలురకం విత్తనాల పేర్లతో రైతులు నష్టపోతున్నారు. నాసి రకం విత్తనాలు మార్కెట్‌లో చెలామణి కావడంవల్ల రైతులకు నిరాశ నిస్పృహ కలుగుతున్నది. అదే విధంగా అత్యధికమైనటువంటి ప్రాధాన్యత ఇవ్వవలసినది సస్య రక్షణ. రైతు ఎక్కువ దిగుబడిని సాధించాలనే లక్ష్యంతో ప్రయత్నం చేస్తూ ఉంటే ఏ విధైనా సస్యరక్షణ చేయాలి అనుకున్నప్పుడు ఈనాడు మార్కెట్‌లో ఎక్కడ చూసినా కల్తీ మందులు ఉంటున్నాయి. వీటిని యుద్ధ ప్రాతిపదిక మీద నిరోధించాలి ఈ రోజు రైతుకి గిట్టుబాటు ధర కావాలి. అది ఏ విధంగా మనం పొందుతాము అనేది చూడాలి. రాయలసీమలో వరి వంగడాన్ని పండిస్తున్నాము. మిగతా రాష్ట్రంతో పోల్చినప్పుడు ఈ వరి వంగడంలో మన రాష్ట్రం కూడా సంతృప్తికరంగా ఉన్నది. అయితే ఈ లక్ష్యాన్ని అధిగమించి మనరాష్ట్రం మొదటి స్థానంలోనికి పోవాలి. ఈనాడు సాంకేతికంగా వ్యవసాయ శాఖకి సంబంధించిన అధికారులుగాని విశ్వవిద్యాలయానికి సంబంధించిన

అధికారులు గాని కొత్త రకమైనటువంటి వరి వంగడాన్ని కనిపెట్టి అధికమైనటు వంటి ఉత్పత్తిని సాధించేదానికి నిర్విరామ కృషిచేస్తూ ఉన్నారు.

ఈ సందర్భంలో వారికి కృతజ్ఞతలు చెప్పుకోవలసిన అవసరం వున్నది. 5-00 P.M. అయితే ఇటువంటి సమయంలో ఈ చేసిన కృషి చాలదు. ఇంకా ఎక్కువ కృషి చేయవలసిన అవసరం వున్నది. సాంకేతికంగా వారు చేస్తున్న పరిశోధనలయొక్క సారాంశం, పరిశోధనల వివరాలు రైతులకు అందించవలసిన బాధ్యత ఆయా శాఖల మీద, ప్రభుత్వం మీద వున్నది. వీరు చేసిన పరిశోధనలు ప్రజలవద్దకు, రైతాంగా నికి వెళ్లడం లేదు. అందువల్ల పంటలకు తెగుళ్ల వచ్చినప్పుడు ఏరకం మందులు సస్యరక్షణకు వేయాలో అంతుపట్టక ఆ మందు వేస్తే తగ్గలేదనే వుద్దేశంలో మరో మందు వేయడం అలా అధిక వ్యయం అయ్యే అవకాశంవుంది కనుక రైతాంగాన్ని ఆదుకోవడానికి, ఏ విధమైన సస్యరక్షణకు ఏ విధమైన మందులు వేయాలనే విష యం ప్రజలకు తెలియజెప్పి, సక్రమమైన పద్ధతిలో అమలుచేయడానికి దోహదం చేయవలసిన అవసరం వ్యవసాయశాఖ మీద వున్నదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈనాడు విద్యుచ్ఛక్తికి సంబంధిన విద్యుత్ మోటార్స్ వున్నాయి. ఈ మోటార్స్‌కు ఈనాడు శ్లాబ్ సిస్టమ్‌లో హార్స్ పవర్ విద్యుచ్ఛక్తికి రూ. 50 చొప్పున చక్కటి సబ్సిడీ పథకాన్ని ప్రభుత్వం అందిస్తున్నది. ఈ ప్రభుత్వాన్ని అందుకు అభినందిస్తున్నాను. అయితే ఈ ప్రభుత్వం మీద అత్యధిక భారం పడుతున్నది. వ్యవసాయోత్పత్తులను పెంచడమే ధ్యేయంగా, ఆలోచనగా ఈ శ్లాబ్ సిస్టంలో ఒక్కొక్క యూనిట్‌కు విద్యుత్ మోటర్‌లకు సబ్సిడీ యిస్తున్నామో దాన్ని కేంద్ర ప్రభుత్వం భరించవలసిన అగత్యం వున్నదని మనవి చేస్తున్నాను. ఆహారోత్పత్తి జాతీయ సంపద. దాన్ని దృష్టిలో వుంచుకొని మన రాష్ట్ర ప్రభుత్వం శ్లాబ్ సిస్టంలో ఏదయితే నష్టపోతున్నదో, రైతులకు సబ్సిడీగా యిస్తున్నదో ఆ మొత్తమును కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సబ్సిడీ రూపేణా యివ్వవలసిన అగత్యం వుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈనాడు వ్యవసాయానికి అను బంధమైనవి పశు సంపద, పాడి పరిశ్రమ అనే విషయం ముఖ్యంగా మనం గుర్తు వుంచుకోవాలి. ఈనాడు ప్రభుత్వం యొక్క దృక్పథం మారింది. ఇంతవరకు అనుబంధ పరిశ్రమలుగావున్న పాడిపరిశ్రమను గానీ, పశు సంపదను గానీ ప్రత్యేక మైన శాఖలుగా తీసుకొని అభివృద్ధి చేయాలనే వుద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తు

న్నది. వ్యవసాయానికి పశుసంపద చాలా అవసరం. అదేవిధంగా పాడి పరిశ్రమకు మేలు జాతి పశువులు చాలా అవసరం. మేలు జాతి పశువులను అధికంగా ఉత్పత్తి చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. మనం ఏదో కోట్ల రూపాయలను వెచ్చించి రుణాలు కల్పించి పశు సంపదను మరో ప్రాంతంనుంచి కొనుక్కుంటే, ఆ రాష్ట్ర పశువులు మరో ప్రాంతానికి బదిలీ కావడం తప్ప అధికోత్పత్తికానీ, రాష్ట్రంలో మేలు జాతి పశువులు వుండడానికి అవకాశం కానీ లేదు. గ్రామీణ ప్రాంతాలలో మేలు జాతి పశువుల ఉత్పత్తికిగాను ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ ప్రోగ్రామ్‌ను తీసుకోవలసిన అవసరం వున్నది. ఈనాడు పశు సంవర్ధక శాఖ వారు సమర్ధవంతంగా కొన్ని కార్యక్రమాలను చేబడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు వ్యవసాయ శాఖకు సంబంధించిన, పశు సంవర్ధక శాఖకు సంబంధించిన చిన్న అధికారుల దగ్గరకు కానివ్వండి, పెద్ద అధికారుల దగ్గరకు కానివ్వండి వెడితే గతంలో రైతాంగానికి చాలా ఆదరణ వుండేది. ఈ యొక్క డి. ఆర్. డి. ఏ. ఐ. ఆర్. డి. పి, ప్రోగ్రామ్స్‌లలో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలను గురించిన ఆరోపణలు ఎక్కువ కావడంవల్ల రైతాంగంలో వీరి పట్ల నిర్లక్ష్యం ఏర్పడింది. ప్రభుత్వం సరియగు సదవగాహనతో ఈ విషయాలను దృష్టిలో వుంచుకొని ఈ పద్ధతులు కొనసాగకుండా ఎక్కడయితే అక్రమాలు జరుగుతున్నాయో వాటిని నివారించి, ఏ వుద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్దేశించబడ్డాయో, అవి సఫలీకృతం కావడానికి దోహదం చేయవలసినదిగా కోరుతున్నాను. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో పశు సంతతికి సంబంధించి పశు వైద్యం చేయించాలంటే చాలా భారీ వ్యయంతో కూడుకున్నది. క్రొత్తగా మనం వైద్య శాలలను ఏర్పాటు చేస్తే ప్రతి సంవత్సరం దాని ఖర్చు పెరుగుతూ వస్తున్నది. అందువల్ల ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ కార్యక్రమానికి సంబంధించి పాడి పరిశ్రమ వారు, పశు సంవర్ధక శాఖ వారు సమన్వయ భావంతో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని (అంటే ఒకరు చేపట్టిన కార్యక్రమం మరొకరు చేయకుండా, డూప్లికేషన్ లేకుండా అన్నమాట) చేస్తే ప్రభుత్వానికి అధిక వ్యయం కాకుండా ఈ కార్యక్రమం చక్కగా, విజయవంతం కావడానికి అవకాశం వుంటుంది. అదే విధంగా గత కాలంలో అనేక మంది గ్రామీణులు దయా గుణంతో ముందుకువచ్చి పశు వైద్య శాలలకు కావలసిన స్థలాను, భవనాలను, ఇచ్చేవారు. ఆనాడు నిర్మాణంలో విజ్ఞానం లోపించో, మరే ఇతర కారణాలవల్లనో

ఈ నాడు ఆ భవనాలు శిధిలమై దాదాపు పడిపోయే పరిస్థితి వచ్చింది. వాటిని అభివృద్ధిచేయడానికి ప్రజానీకానికి ఆర్థిక లోపం వుండటవల్ల అటువంటిచోట్ల ఆసుపత్రులు మూతపడే ప్రమాదం ఏర్పడింది. అందువల్ల ప్రభుత్వ పరంగా ఆసుపత్రుల పునర్నిర్మాణానికి నిధులను కేటాయించవలసిన అవసరం ఎంతయినా వున్నది. అదే విధంగా ఈనాడు రెగ్యులర్ హస్పిటల్స్ కంటే కూడా మొబైల్ వెటరినరి యూనిట్స్ ద్వారా వైద్య శాలలను ఏర్పాటు చేస్తే, మొబైల్ అత్యవసర పశు సంచార వైద్య శాలలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వం మీద కూడా అత్యధిక భారం పడకుండా వుండడమే కాకుండా, రోజువారి కార్యక్రమాలకు సంబంధించి ఆర్టిఫిషియల్ యిన్సెమినేషన్ కార్యక్రమానికి సంబంధించి ట్రెయినింగ్ ఇస్తే వారికి ఉపాధి లభించడమే కాకుండా స్వతంత్ర జీవనం గడపడానికి అవకాశం వుంటుంది. అంతే కాదు ప్రభుత్వం మీద అధికభారం పడకుండా వుండడానికి అవకాశం వుంటుంది. మొబైల్ వెటరినరి యూనిట్స్ ద్వారా పశు వైద్యం కలుగజేస్తే ఈ కార్యక్రమం అత్యధికంగా విజయవంతం కావడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా పాడి పరిశ్రమలో ఈనాడు మన రాష్ట్రంలో పాడి పరిశ్రమను రెండు భాగాలు చేయవచ్చు. (1) పాల వెల్లువ పథకం అమల్లోవున్న 16 జిల్లాలు. (2) పాల పథకం అమలులో లేని మిగతా 7 జిల్లాలు. ఈ జిల్లాలకు సంబంధించి బడ్జెట్‌లో నాన్‌అపెర్డ్ ఏరియాలో రూ. 1 కోటి 70 లక్షలు ఖర్చు చేయడానికి గాను మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా ముఖ్యంగా మిగతా ప్రాంతాలలో కంజూమర్స్ ఎవరయితే వున్నారో, రోజువారి పాలు కొంటున్నవారు, వారికి కూడా సబ్సిడి కార్యక్రమం యివ్వడానికి దీనిలో నిధులు మంజూరు చేయడం జరిగింది. మనం ఒక్కసారి వెనక్కి వెళ్లి చూస్తే గతానికి, యిప్పటికి చాలా వ్యత్యాసం మనకు కనబడుతుంది గతంలో అంటే సుమారు 1976 లో పాల కొనుగోలు ధర చూసినప్పుడు 7 శాతం వెన్న వుంటే రూ. 1.72 కొనుగోలు ధర వుండేది. అదే వెన్న శాతానికి ఈనాడు కొనుగోలు ధర రూ. 3.46 పైసలు. ఆనాడు, 1976 లో 3.5 శాతం వెన్న ఉన్న పాల అమ్మకం ధర రూ. 2 ఉంటే ఈనాడు రూ. 3.60 ఉన్నది. అంటే పాల కొనుగోలు విషయానికి వస్తే 101 శాతం పెరగడం జరిగింది. అదే విధంగా అమ్మకం శాతం చూసుకుంటే కేవలం 80 శాతం పెంచడం జరిగింది. ఈనాడు కూడా రూ. 3.60 కి పాలు సప్లయ్ చేస్తూ ఉంటే ప్రభుత్వం లీటర్‌కు 30

పైసలు సబ్సిడైజ్ చేస్తున్నది. ప్రభుత్వం కనుక ఈనాడు 30 పైసలు సబ్‌స్క్రైబ్ సబ్సిడైజ్ చేయకపోతే వినియోగదారులకు రూ. 3.90 పైసలకు అమ్మే అవకాశం వుంది. రాష్ట్ర చరిత్రలోనే, మొట్టమొదట సహకార సమాఖ్యకు కాని, కార్పొరేషన్‌కు కాని సబ్సిడి ఇచ్చే ప్రభుత్వం ఏదయినా ఉంటే అది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని గర్వంగా తమ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. గతంలో ఏనాడు కూడా ప్రభుత్వ పరంగా ఈ పరిశ్రమకు సబ్‌స్క్రైబ్ చేయడం జరుగలేదు. అయితే ముఖ్యంగా పాల వెల్లువ పథకంలో మూడు అంచెల కార్యక్రమం ఉంది. గ్రామ స్థాయిలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, జిల్లా స్థాయిలో జిల్లా యూనియన్‌లు, రాష్ట్ర స్థాయిలో సమాఖ్య. దురదృష్టం ఏమిటంటే ఈ స్ట్రక్చర్ విజయవంతం కావాలంటే క్రింద స్థాయినుంచి బలపరుస్తూ, ఏర్పాటు చేసుకుంటూ పోవాలి. మనం 1981 లో నాన్‌అప్లైడ్ అండ్ అప్లైడ్ ఏరియాలను రికగ్నైజ్ చేసుకొని, పాల వెల్లువ ఈ రాష్ట్రంలో అమలు జరపాలని అగ్రిమెంట్ చేసుకున్నా, క్రింది స్థాయి నుండి చేయడానికి బదులు పై స్థాయినుంచి సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నాము. ఈనాడు ఏ ఉద్దేశంతో పాల వెల్లువ పథకాలు అమలు జరపడానికి వుద్దేశించబడ్డాయో అవి విజయవంతం కావడానికి అవరోధాలు ఏర్పడ్డాయి. అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోతున్నాము. అందుకు నా విచారం వ్యక్తపరుస్తున్నాను. మిగతా రాష్ట్రాలతో పోల్చినప్పుడు మన రాష్ట్రంలో ఈనాడు సమాఖ్యలో లీటర్‌కు ఓవర్ హెడ్స్ రూ. 1.75 పైసల దాకా ఉన్నది. ఇది భారత దేశంలో ఏ రాష్ట్రంలో పోల్చుకున్నా అత్యధికంగా భావించవచ్చు. మిగతా రాష్ట్రాలలో ఓవర్ హెడ్స్ ఎక్కువగా లేవు. ఓవర్ హెడ్స్ తగ్గాలంటే పాల ఉత్పత్తిని పెంచవలసి ఉన్నది. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఈనాడు మనకు వున్న వనరులు చూసుకున్నా కాని, పాలపొడి కార్మాగారాలు, అలాగే ఛిల్లింగ్ సెంటర్స్, ఇటువంటి వాటికి సంబంధించి సుమారుగా రోజుకు కొన్ని లక్షల లీటర్స్ సేకరించే ప్రోసెస్ చేసే శక్తి ఉంది, ఈనాడు కేవలం 8 లక్షల లీటర్స్ మాత్రమే రోజుకు సేకరిస్తున్నాము. అంటే దీనివల్ల మన ఓవర్ హెడ్స్ ఎక్కువగా పెరగడానికి అవకాశం కలుగుతున్నది. అందువల్ల అధిక పాల వుత్పత్తిని సాధించినా ఇంకా మనకు అయ్యే అధిక వ్యయం, ఓవర్ హెడ్స్ తగ్గించే అవకాశం వున్నది.

అందువల్ల ఓవర్ హెడ్స్‌ను ఏ విధంగా తగ్గించాలనే విషయంలో సాంకేతిక నిపుణులైనవారు, పాడిపరిశ్రమాభివృద్ధి అధికారులు ఆలోచనచేసి తగు సమయంలో సరైన నిర్ణయం చేయకపోతే ఈ పరిశ్రమ రాబోయే కాలంలో అనేక గడ్డు పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా గుంటూరులో పాలవెల్లువ పథకం-1 ను ప్రవేశపెట్టడం, అది విజయవంతమైన తరువాత పాల వెల్లువ పథకం-2 ను ప్రవేశపెట్టడం జరిగింది. దీని క్రింద మొత్తం 9 మిల్క్ షెడ్స్‌ను, 9 యూనియన్స్‌ను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. అయితే 1981 నుంచి 1983 వరకు రాష్ట్రంలో ఎలాంటి యూనియన్స్‌నూ ఏర్పాటు చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక 1983-84వ సంవత్సరంలో మొట్టమొదట కృష్ణా మరియు కడప జిల్లాలలో రెండు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ముదావహమైన విషయం. కాని దురదృష్టవశాత్తూ గత సంవత్సర కాలంగా రాష్ట్రంలో ఒక్క యూనియన్‌ను కూడా ఏర్పాటుచేయలేదు. యూనియన్స్‌ను ఏర్పాటుచేస్తే పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ పరిపాలన సమర్ధవంగా జరగడానికి అవకాశం వుంటుంది కాబట్టి యూనియన్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. గ్రామ స్థాయిలో 5,100 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలనుకొన్నాం, కాని ఇప్పటికి 2,600 సహకార సంఘాలను మాత్రమే ఏర్పాటు చేసుకొన్నాం. మిగతా సహకార సంఘాలను సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. కేవలం ఈనాడు ఉన్న కార్పొరేషన్ పద్ధతిలో జిల్లా స్థాయిలోను, గ్రామ స్థాయిలోను సహకార సంఘాలను ఏర్పాటుచేసి మూడు అంచల వ్యవస్థను ఏర్పాటుచేసి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈనాడు వినియోగదారులకు సబ్సిడీ ఇచ్చే పథకం ఉంది, ఇది సక్రమమైంది కాదని అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే పాల ఉత్పత్తికి తోడ్పడేది పాల ఉత్పత్తిదారులే తప్ప వినియోగదారులు కాదు కాబట్టి ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ఏదైనా సహాయం చేయాలి తప్ప వినియోగదారులకు కాదని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా వినియోగదారులకు సబ్సిడీ ఇస్తే అది కేవలం పట్టణ ప్రాంతాలలోని వినియోగదారులకే ఉపయోగపడుతుంది తప్ప గ్రామీణ ప్రాంతాలవారికి ఎలాంటి అవకాశం వుండదు. దీనిని సరిదిద్ద

వలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈనాడు ప్లాన్ ఫండ్స్ విషయం తీసుకొంటే పాల వెల్లువ పథకం అమలులోలేని జిల్లాలకు ప్లాన్ ఫండ్స్ వస్తున్నాయి కాని ఆ పథకం అమలులో ఉన్న జిల్లాలకు మాత్రం ప్లాన్ ఫండ్స్ రావడం లేదు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంవారి దృష్టికి తీసుకుపోవలసిన అవసరం ఉంది. ఈ పథకం క్రింద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం, కొత్త డైరీలు ఏర్పాటుచేయడం, పాత డైరీలను ఆధునీకరణ చేయడం, అట్లాగే సాంకేతిక వనరులు ఏర్పాటుచేయడంవంటి అనేక కార్యక్రమాలను చేపట్ట వచ్చు. సాంకేతిక వనరుల కార్యక్రమం చేయడానికి మనకంటూ కొంత నిధిని ఏర్పాటు చేసుకొంటే ఐ.డి.సి. మేచింగ్ గ్రాంట్ ఇస్తుంది. సాంకేతిక వనరుల కార్యక్రమం క్రింద పాల ఉత్పత్తిదారులనుంచి లీటరుకు 8 పైసల చొప్పున వసూలు చేస్తున్నారు, అంటే వారికి ఇవ్వవలసిన డబ్బునుంచి లీటరుకు 8 పైసల చొప్పున మినహాయించుకొని, ఆ విధంగా వచ్చిన డబ్బుకు ఐ.డి.సి. నుంచి మేచింగ్ గ్రాంట్ ఇస్తున్నారు. అయితే అసలే గిట్టుబాటు ధర లేని పాల ఉత్పత్తిదారులనుండి ఈ రకంగా లీటరుకు 8 పైసలు తీసుకొంటే వారికి ఏ విధంగా న్యాయం చేకూరుస్తామో ఆలోచించవలసిన అవసరం ఉంది. అందువల్ల గ్రామస్థాయిలో ఉండే పాల ఉత్పత్తి దారులు ఉత్పత్తిని పెంచేందుకు దోహదంచేసే విధంగా ప్లాన్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమకూర్చుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఇలాంటి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇక పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థను సమర్థవంతంగా నిర్వహించా లంటే ముందు నష్టాలను అరికట్టవలసిన అవసరం ఉంది. గత సంవత్సరం ట్రాన్స్ పోర్ట్‌లో 16 లక్షల రూపాయలు సేవ్ చేయడం జరిగింది. ఇలాంటి లోపాలను సరిదిద్దితే అధిక వ్యయాన్ని నివారించే అవకాశం ఉంది. ఇకపోతే పాలనుంచి అనేక రకాల పదార్థాలను తయారుచేయడం జరుగుతోంది. అయితే వాటిని విక్రయించేం దుకు పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడంవల్ల కోట్లాది రూపాయలు నష్టపోయే అవకాశం ఉంది. అందువల్ల పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ సమర్థవంతమైన మార్కెటింగ్ వ్యవస్థను రూపొందించుకొని నూతన దృక్ప థంతో సహకార వ్యవస్థను పటిష్టవంతంగా నడపడానికి కృషిచేయాలని మనవి చేస్తున్నాను.

ఇకపోతే మురుగునీటి పారుదలకు సంబంధించిన విషయం తీసుకొంటే వ్యవసాయానికి నీటి పారుదల ఎంత అవసరమో మురికినీటి పారుదలకు కూడా తగిన ఏర్పాట్లు చేయడం అంతే అవసరం. మన రాష్ట్రంలో అధిక వర్షాలు వచ్చినప్పుడు కోట్లాది రూపాయల పంటలు, ఆస్తులకు నష్టం జరగడం చూస్తున్నాం. అందువల్ల మురుగునీటి పారుదలకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ సమావేశాలలో డ్రైనేజ్‌కి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టడం ముదావహం. అది కొత్త అంశం కూడా కాదు. ముఖ్యంగా నాగార్జున సాగర్ విషయం తీసుకొంటే ఆ ప్రాజెక్టును డిజైన్ చేసినప్పుడు మురుగునీటి పారుదలకోసం ఏ విధమైన పథకం చేపట్టకపోవడంవల్ల గుంటూరు జిల్లాలోని దిగువ మాములను ఎగువ ప్రాంతంనుంచి మురుగునీరుగాని, సర్‌ప్లస్‌వాటర్‌గానీ వచ్చి ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయల విలువచేసే మిర్చి, ప్రత్తి, పొగాకు, వరి మొదలైన పంటలు దెబ్బతినడం జరుగుతోంది. మురుగునీరు పోవడానికి సరైన సౌకర్యం లేకపోవడంవల్ల పెదసందిపాడు, నక్కవాగు, ఓగేరు నల్లమడ మొదలైన ప్రాంతాలలోని రైతులు విపరీతమైన నష్టాలకు గురి కావడం జరుగుతోంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని మురుగునీటి పారుదలకు సరైన సౌకర్యాలు ఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. రాంభూపాల్ చౌదరి : అధ్యక్షా, నేను కేవలం ఎలక్ట్రిసిటీ డిమాండుకు సంబంధించినంతవరకే నా ఉపన్యాసాన్ని పరిమితం చేయదలచుకొన్నాను. ముఖ్యంగా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును గురించి రెండు ఏస్పెక్ట్స్‌లో ఆలోచించవలసి వస్తుంది- అవి జనరేషన్ మరియు డిస్ట్రిబ్యూషన్. ఎలక్ట్రిసిటీ జనరేషన్ గురించి ఆలోచిస్తే ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మెన్ తాతారావుగారికి కంగ్రాట్యులేషన్స్ చెప్పవలసిన అవసరం ఉంది. అయినా ఆయన చేయవలసింది ఇంకా ఎంతో ఉందని మనవిచేస్తున్నాను. ఎందుకంటే 1986లో మన రాష్ట్రం పవర్ షార్టేజ్‌ను ఎదుర్కోవలసి వస్తుందన్న విషయం వాస్తవం. వారు ఇచ్చిన 12వ సర్వే రిపోర్టులో వెలిబుచ్చిన అభిప్రాయం ఇది. 7వ పంచవర్ష ప్రణాళిక చివరినాటికి ఆంధ్రప్రదేశ్‌లో 230 మెగావాట్ల షార్టేజ్ వుంటుంది. అందువల్ల ఈ 230 మెగావాట్ల పవర్‌ని ఉత్పత్తిచేసుకొనడానికి ఇప్పటినుంచే మనం కొన్ని పథకాలను చేపట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఒకవైపున మనం 1990వ సంవత్సరంలోగా అన్ని

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పిస్తామంటున్నాం. కేవలం మాటల్లో ఆ విధంగా కల్పించలేము, అందుకు కావలసిన పథకాలను సిద్ధం చేసుకోవాలి. 1990 లోపల పవర్ షార్టేజ్ ఎక్యూట్‌గా రాబోతున్నది కాబట్టి దానిని ఎదుర్కొవడానికి కొన్ని కొత్త థర్మల్ పవర్ స్టేషన్స్‌ను ఏర్పాటుచేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ : గౌరవ సభ్యులు పవర్ షార్టేజ్ వస్తుందన్న జోస్యం దేని ఆధారంగా చెపుతున్నారో చెపితే బాగుంటుంది.

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి : మెంబర్ సెక్రెటరీగారు ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ డిపార్టుమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీగారికి ఒక లెటర్ వ్రాసారు.

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అండ్ ప్లానింగ్ కమీషన్ 12 వ సర్వే రిపోర్టులో మొత్తం దేశంలో షార్టేజ్ రాబోతోంది, అందులో ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పుడు సర్‌ప్లస్‌లో వున్న స్టేట్ లో కూడా 1990 నాటికి అంటే 7 వ ప్రణాళిక అంతం నాటికి షార్ట్‌ఫాల్ ఏర్పడుతుంది. కనుక యిమ్మీడియేట్‌గా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 9 థర్మల్ స్టేషన్స్ చేపట్టవలసిన అవసరం వుందని నొక్కి వక్కాణించడం జరిగింది. అంతే కాకుండా మనకు ఈ రోజువున్న ఎలక్ట్రిసిటీ జనరేషన్ 3,389 మెగావాట్లు. మన నాగార్జునసాగర్ లెఫ్ట్‌కెనాల్, నాగార్జునసాగర్ రైట్ కెనాల్, శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు స్టేజ్ 1, 2, 3, 4, 5, 6 మరియు 7వ యూనిట్సు, ఆంధ్ర ప్రదేశ్ పవర్ ప్రాజెక్టు బరిమెల ఫస్ట్ అండ్ సెకండ్ యూనిట్సు, పోచంపాడు హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్ ఫస్ట్ అండ్ సెకండ్ యూనిట్సు, పెన్నా అహోబిలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ఫస్ట్ అండ్ సెకండ్ యూనిట్స్, విజయవాడ థర్మల్ స్టేషన్ స్టేజ్ ఫస్ట్ అండ్ సెకండ్ యూనిట్స్. సెంట్రల్ సెక్టర్‌లోవున్న రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్, మద్రాస్ అటామిక్ స్టేషన్ ఫస్ట్ అండ్ సెకండ్ యూనిట్స్ ద్వారా నైవేలీ పవర్, మొత్తం కలసి 1990 సంవత్సరానికి అంటే 7 వ ప్రణాళికాంతానికి కేవలం 4,883 మెగావాట్స్ ఉత్పత్తి చేయగలుగుతాయి. కాని 1990 నాటికి మన రాష్ట్రంలో ఎంత డిమాండ్ ఉన్నది అంటే దాదాపు 230 మెగావాట్లు షార్టేజిలో మనం ఉంటాము. అంటే చాలా అక్యూట్ షార్టేజ్. అంటే మనం 230 మెగవాట్లు మేకప్ చేసుకోవలసి ఉంటుంది. నా సూచన ఏమిటంటే ఇప్పుడు

ఉన్న సూపర్ థర్మల్ స్టేషన్ యట్ మణుగూర్ ప్రాజెక్టు క్రింద ఉన్న దాన్ని యిమ్మీడియేట్‌గా టేకప్ చేయడానికి మనం ఏడవ ప్రణాళికలో ఇన్‌క్లూడ్ చేయడానికి సెంట్రల్ గవర్నమెంట్ మీద ఒత్తిడి చేయవలసిన అవసరం ఉన్నది. అదే విధంగా రాయలసీమలోని కడప జిల్లాలో ముద్దనూరు సూపర్ థర్మల్ స్టేషన్ గురించి ముఖ్య మంత్రిగారు కూడా ప్రకటన చేశారు. సంతోషం. కాని 7వ ప్రణాళికలో యిన్‌క్లూడ్ చేయవలసిన అవసరం ఉంది. దానికి కావలసిన రూ. 200 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలి. కేవలం రూ. 15 కోట్లు యిచ్చి ఈ ఎలకేషన్ చేసినంత మాత్రాన సరిపోదు. రూ. 200 కోట్లు ఇవ్వవలసిందే. ఈ అథారిటీ డిమాండ్ చేసింది కనుక బడ్జెట్‌లో ఆ విధంగా పొందుపరిస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రి వర్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ముద్దనూరులో నిర్మింపబోయే సూపర్ థర్మల్ స్టేషన్ గురించి మంత్రిగారు అసెంబ్లీలో కూడా చెప్పారు అక్కడ 110 మెగవాట్ల స్టేషన్ ప్రతిపాదిస్తున్నామని. కాని నేను మంత్రి గారికి ప్రపోజ్ చేసేది ఏమిటంటే 110 మెగవాట్లు ఎకనమిక్‌గా వయబుల్‌గా ఉండదు. 210మెగావాట్స్ యొక్క యూనిట్స్‌ను ఇన్‌స్టాల్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే 110 మెగావాట్స్ యూనిట్‌కు రూ, 180 కోట్లు అవుతుంది, కాని 210 మెగావాట్స్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలంటే రూ. 108 కోట్లు అవుతుంది. ఏ యాంగిల్‌లో చూసినా ఎకనమిక్ కాదు. పవర్ జనరేషన్‌లో కూడా 210 మెగావాట్స్ యూనిట్స్ 110 మెగావాట్స్ యూనిట్‌కు పోలిస్తే ఒక్క యూనిట్ కిలో వాట్‌కు 8 పైసల తేడా వస్తుంది. ఈ విషయం ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. మరో విషయం ఏమంటే మనం విజయవాడ థర్మల్ స్టేషన్‌కు 210 మెగావాట్స్ యూనిట్‌ను ఎలాగూ ప్రతిపాదిస్తున్నాము కనుక ఆ డిజైన్, ఎక్విప్‌మెంట్ అందుబాటులో వుంటుంది, కనుక త్వరితగతిని ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది. కనుక నేను కోరేది ఏమంటే మీరు అనుకున్న 110 మెగావాట్లు ప్రపోజల్‌ను విరమించుకొని 210 మెగావాట్ల స్కీమ్‌ను కడప వద్ద గల ముద్దనూరులో టేకప్ చేయాలి. ముఖ్యంగా పవర్ జనరేషన్ విషయంలో నేను ప్రభుత్వానికి సూచించేది ఏమంటే శ్రీశైలం, గుత్తి సెకండ్ సర్క్యూట్ చాలా అవసరం. అది 1979 లో శాంక్షన్ అయింది. ఈనాటి వరకు కార్యరూపం దాల్చలేదంటే ప్రభుత్వం తక్షణమే శ్రీశైలం, గుత్తి 210 కె. వి. సెకండ్ సర్క్యూట్

లైన్ ఇమ్మీడియేట్‌గా చేపట్టాలి. ముఖ్యంగా ఎంతో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కర్నూల్ జిల్లాకు 220 కె. వి. సబ్ స్టేషన్ చాలా అవసరం. ప్రభుత్వం అంగీకరించింది, కానీ సోమయాజుల పల్లెనుంచి కర్నూల్‌కు లైన్ లాగడానికి ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. వెంటనే ప్రభుత్వం సోమయాజులపల్లెనుంచి కర్నూల్ వరకు 220 కె. వి. లైన్‌కు ఆదేశాలు యివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, డిస్ట్రిబ్యూషన్ సైడ్‌నుంచి ఒకసారి ఆలోచిస్తే, అసలు మనకు ఇవాళ ట్రాన్స్‌ఫార్మర్స్ available గా ఉన్నాయా? కండక్టర్స్ ఉన్నాయా? డిస్ట్రిబ్యూషన్ ప్రాపర్‌గా ఉందా, అసలు మన పంప్ సెట్స్‌ను కావలసిన ఎనర్జి ఇవ్వగలుగుతున్నామా? ఎన్ని వేల సంఖ్యలో అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయో? ఆలోచిస్తే మంచిది. ప్రభుత్వం డిస్ట్రిబ్యూషన్ మీద శ్రద్ధ తీసుకొని ఇమిడియేట్‌గా యుద్ధ ప్రాతిపదిక మీద కార్యక్రమం చేపట్టవలసిన అవసరం ఉన్నది. పల్లె ప్రాంతాలలో ముఖ్యంగా హరిజన వాడలలో ఎలక్ట్రిఫికేషన్ చేయాలని చాలా అనుకున్నాము. ఎంతవరకు సాధించగలిగామని ప్రశ్నించుకుంటే ఇంకా చేయవలసింది చాలా ఉంది. 1990 నాటికి అన్ని గ్రామాలకూ ఎలక్ట్రిసిటీ ఇస్తాము అన్నాము. కాని ఎలా కార్యరూపంలో పెడతారో మంత్రిగారు చెప్పలేదు. 1990 నాటికి యివ్వడానికి ఏ కార్యక్రమం తీసుకుంటారో వివరించవలసిందిగా కోరుతున్నాను. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని జనరేషన్ పెంచుతూ, మరోవైపు డిస్ట్రిబ్యూషన్‌కు కావలసిన మోటార్స్‌ను సమకూర్చవలెను. ఎలక్ట్రిసిటీ 1986 నుంచి షార్ట్‌ఫాల్ అవుతుంది కనుక వెంటనే ప్రభుత్వం జనరేషన్‌కు కూడా ప్రాముఖ్యత ఇచ్చి 1990 లోపల 2 సూపర్ థర్మల్ స్టేషన్స్‌ను 7 వ ప్లాన్‌లో యిన్‌క్లూడ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. అదే విధంగా విజయవాడ దగ్గర ఉన్న సూపర్ థర్మల్ స్టేషన్ థర్డ్ యూనిట్‌కు కనీసం 500 మెగావాట్ల యూనిట్‌ను ప్రతిపాదిస్తే కొంతవరకు 8 వ ప్రణాళికలో అయినా చేయగలిగితే మనకు కొంత పవర్ షార్టేజ్‌ను మీట్ చేయగలుగుతాము. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర): అధ్యక్షా, అన్ని సబ్జెక్టులను కలిపి ఒకే సారి పెట్టారు. నేను ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించినంత వరకు మాట్లాడతాను. దీనికి సంబంధించినంతవరకు గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడారు.

వాటి జోలికి పోదలచుకోలేదు. నేను కొన్ని కీలకమైన పాయింట్స్‌ను మీరు ఇచ్చిన సమయం లోపల చెప్పదలచుకున్నాను.

వ్యవసాయ శాఖ తరఫున గౌరవనీయ హోంశాఖ మాత్యులవారు ఈ ముగింపు సందర్భంలో 60 శాతం నాట్లు పూర్తి అయినాయని, 119.8 టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తిని సాధించగలిగామని చెప్పారు. న్యాయంగా అది సాధించగలిగితే సంతోషం. కాని వాస్తవ పరిస్థితి అలా వుందా అనే విషయం, మంత్రిగారిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఆగస్టు మధ్యవరకు ఉన్నటువంటి వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకొనడం అవసరం. ఈనాడు మనకు రాష్ట్రం నలుమూలలా అనేక జిల్లాలలో చెరువులు నిండక నాట్లు మాడిపోవడం, నీరు అందక మెట్ట పంటలు దెబ్బ తినడం జరుగుతోంది. అది రాయలసీమ కానివ్వండి, తెలంగాణా కానివ్వండి, ఆఖరికి కోస్తా జిల్లాలలో కానివ్వండి పరిస్థితులు ఎలా ఉందీ మనకు వాస్తవం తెలుస్తున్నది. ముఖ్యంగా మంత్రిగారు సెలవిచ్చినట్లు వ్యవసాయం అనేది ప్రధాన పరిశ్రమ. మన దేశంలో. మన జాతీయ ఆదాయంలో దాదాపు 47 శాతం వ్యవసాయం ద్వారా లభిస్తున్నది.

5-30 P.M.

నూటికి 80 మంది వున్న గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక భాగం వ్యవసాయం పై ఆధారపడి వున్నారు. కాని ఆ వ్యవసాయం పరిస్థితి మాత్రం యివాళ ఎన్నో పంచవర్ష ప్రణాళికలు గడిచినా, కోట్లకొలది రూపాయలు ఖర్చు పెట్టినా ఆ వ్యవసాయ పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారు అవుతున్నది. గ్రామీణ రుణభారం పెరుగుతున్నది. మంత్రిగారు చెప్పారు, 525 కోట్ల రూపాయలు సహకార సంఘాల ద్వారాగాని వ్యవసాయశాఖ నేరుగాగాని వాణిజ్య బ్యాంకులు ద్వారాగాని యిస్తున్నామని చెప్పారు. కాని యివాళ వాస్తవంలో రైతాంగానికి రిజర్వు బ్యాంకుల లెక్కల ప్రకారమే అవసరమైన అప్పులో నూటికి 25 శాతం మాత్రమే అప్పులు దొరుకుతున్నాయి తప్ప, వాణిజ్య బ్యాంకులు నుంచి కాని, సహకార సంఘాలు నుంచి కాని దొరుకుతున్నాయి. ఎక్కువ భాగం 70-75 శాతం ప్రైవేటు వ్యాపారస్తుల యొక్క దయాదాక్షిణ్యాలకు వదిలిపెడుతున్నారు. గ్రామీణ ఋణభారం విపరీతంగా పెరిగిందనేది వాస్తవమైన విషయం. పోతే పంటలు చూస్తే దీనికి ఏ రకమైన ప్రణాళికా పథకం లేని పరిస్థితి వుంది. ఉత్పత్తికి సంబంధించినంతవరకు వ్యవసాయశాఖకు

నిర్దుష్టమైన లక్ష్యం లేదు. ఏది ఎంత పండించాలనేటటువంటి విషయాలు లేవు. ఉదా : ప్రత్తి పంట గురించి చాలా వివరాలు చెప్పారు. దీంట్లో దాదాపు ఇన్ని లక్షల బేళ్ల ఉత్పత్తి చేస్తామని, ఉత్పత్తి అవుతుందని చెప్పారు. నేను తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. యీ శాసనసభలో చర్చ జరిగిన సందర్భాలలో దాదాపు 3, 4 లక్షల బేళ్ల ప్రత్తి కొనే దిక్కు లేక ముణిగిపోయే పరిస్థితి వుందని చెప్పారు. దాదాపు యిప్పటికి ఆ పత్తి అలాగే వుంది. కొత్తగా పెట్టుబడి పెట్టి వేశారు. వర్షాభావం ఒకటి అయితే, రెండవ వైపు దానికి మార్కెటు గతి ఏమి? యీ మార్కెటింగు గురించి ఏమి ఆలోచిస్తోంది అని మంత్రిగారిని అడుగుతున్నాను. అదేరకంగా పొగాకు, యీ పొగాకు విషయంలో కేంద్రప్రభుత్వం యొక్క విధానం కూడా చాలా అస్తవ్యస్తంగా వుంది. దానికి ఏ రకమైన ప్రణాళిక, ప్రాతిపదిక కార్యక్రమం లేదు. మన రాష్ట్రంలో అయ్యే ఉత్పత్తి ద్వారా 182 కోట్ల రూపాయలు పన్నుల ద్వారా వస్తే 200 కోట్ల రూపాయలు విదేశీమారకం లభిస్తుంటే, మొట్ట మొదట కొనే దిక్కు లేక చాలా అవస్థలు పడుతుంటే, ప్రభుత్వం మెదలకుండా వుంది. పేరుకు ఎస్‌టిసి ద్వారా కొంటాము అన్నారు. కేంద్రప్రభుత్వాన్ని అప్పు అడిగితే భిక్షం వేసినట్లు వేస్తాం అన్నారు, దీన్ని ముగించుకుని వచ్చారు. రెండున్నర కోట్లతో ప్రారంభం చేస్తే ఏమేరకు రైతాంగాన్ని పొగాకు పంటలో ఆదుకొంటుందని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. అదీకాక, ఇన్‌స్యూరెన్సు పథకాన్ని గురించి చాలా గొప్పగా చెప్పారు. గతంలో 5 పంటలకు మాత్రమే ఇన్‌స్యూరెన్సు వర్తింపచేసి యిపుడు 11 పంటల దాకా విస్తరింపచేశారు. 1982లో ఇన్‌స్యూరెన్సు విషయంలో కూడా ప్రభుత్వం ద్వారా అప్పులు పొందిన వారికి తిరిగి అప్పులు రావాలంటే అలాంటిచోట మాత్రమే తప్ప, యితరత్రా పెట్టుబడులు పెట్టిన వారికి వర్తింప చేయలేదు. ఒక చిన్న ఉదాహరణ : 1982 ఖరీఫ్‌లో 4 లక్షల 62 వేలు ప్రీమియం కలక్టు చేశారు. కాని ఆ సంవత్సరం పంటలు పోయిన దానికి యిచ్చింది ఎంత అంటే 3 లక్షల 74 వెల రూపాయలు యిచ్చామని యీ పెర్ఫార్మెన్సు బడ్జెట్ వివరణలో స్పష్టంగా వ్రాయబడింది. మంత్రిగారు 1983లో చూచినట్లయితే 2 లక్షల 35 వేల రూపాయలు ప్రీమియం కలక్టు చేసి ఆ సంవత్సరం రైతులకు యిచ్చింది లక్షా 13 వేలే. అంటే, యిందులో కూడా పంటల భీమా పథకం వర్తించేది తెలుగుదేశం ప్రభుత్వం క్షమించాలి. ఎక్కడ జరిగిందని అడుగుతున్నాను.

ఇది రైతులను ఆదుకునే పరిస్థితిలో ఏమి వుందని అడుగుతున్నాను. మంత్రిగారు ఆలోచించాలని తమద్వారా అడుగుతున్నాను. ఇవాళ వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో పడింది. రైతులను ఏ రకంగాను ఆదుకునే పరిస్థితి లేదు. ధాన్యం ధరలు, మన రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం పథకానికి 22 1/2 లక్షల టన్నులు మనం సేకరించాలి. కాని దీనికి నేడుగా ప్రభుత్వం 160 కోట్ల రూపాయలు అదనంగా వెచ్చిస్తున్నది. యిందులో యింకొక పనిచేయగలిగితే కొంత పొదుపు చేయడానికి అవకాశం వుంటుందని చెప్పి తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మాడరన్ రైసు మిల్లులు సహకార రంగములో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించారు. ఇవి రాష్ట్రం అంతటా వున్నాయి. ఒక్కటి పని లేకుండా మూల పడే పరిస్థితి వుంది. ప్రభుత్వమే నేరుగా మార్కెట్ లోకి ప్రవేశించి ధాన్యం కొని యీ మాడరన్ మిల్లుల ద్వారా ఆడించి, ఆ బియ్యం సప్లయి చేయడం ద్వారా కొంత పొదుపు చేయడానికి వీలుంటుంది. ఆపరిశ్రమ మూల పడకుండా వుంటుందని చెప్పి నేను మనవిచేస్తున్నాను. అలాగే, యిక సహకార రంగం చూసినప్పుడు 525 కోట్ల రూపాయలు యిస్తున్నామని చెప్పారు. అన్ని రంగాలకు యిస్తున్నామని చెప్పారు కాని సహకార సంఘాల్లో డబ్బులు చాలడం లేదు. వ్యవసాయ రంగానికి, వ్యవసాయ డిపార్టుమెంటు వున్నది. అన్ని చోట్ల అధికారులు వున్నారు. ప్లాంటు ప్రొటెక్షన్ డిపార్టుమెంటు వగైరా వున్నాయి.

గౌరవసభ్యులు వీరయ్య చౌదరిగారు చదివారు. క్రిమిసంహారక మందులకు లైసెన్సులు యిచ్చేది కేంద్రప్రభుత్వం. యివి పుట్టగొడుగుల్లా పుట్టాయి. దానిలో వున్న కల్తీ యింతా అంతా కాదు. అనేక చోట్ల పెట్టుకున్నారు కాని వ్యవసాయశాఖ అధికారులు కొంత మందికి యిలాంటి దొంగ వ్యాపారులతో లాలూచి వుందని చెప్పి నేను పెద్ద ఆరోపణ చేయడానికి సాహసించవలసి వుంటుంది. దీని గురించి వ్యవసాయశాఖ అధికారులు దాడులు చేసి సక్రమ చర్యలు తీసుకోవాలి. చిలకలూరిపేట, గుంటూరు ప్రాంతాల్లో పట్టుకున్నారని. యీ సమావేశంలో మనకు చర్చకు రావడం జరిగింది. యీ ప్లాంటు ప్రొటెక్షన్ అనేది ఎట్లా చేయాలి? మొత్తం పంట నాశనం అయి, గోల అయిన తరువాత మాత్రం వ్యవసాయ అధికారులు గ్రామాలలో ప్రవేశిస్తారు వ్యవసాయాధికారులు పంటలను రక్షించడానికి రైతుల మీద ఎక్స్‌పెరిమెంటు చేస్తారు. మందు కాస్త ఆరిపోయిన తరువాత వారికి ఏమి మిగలదు. అందువల్ల

దీన్ని నిరోధించడానికి వ్యవసాయశాఖ గట్టిగా కృషిచేయవలసిన అవసరం వుందని చెప్పి నేను తమద్వారా మనవిచేస్తున్నాను. యింకా చాలా విషయాలు వున్నాయి. మీరు సమయం బహు తక్కువ యిచ్చారు. వున్నంతలో క్లుప్తంగా చెప్పేది ఏమిటంటే, వ్యవసాయ యూనివర్సిటీ వుంది. వ్యవసాయ యూనివర్సిటీ వ్యవసాయ శాఖకు మధ్య సమన్వయం చాలా వుంది. యింకా ఎక్కువగా వుండడం ద్వారా కొత్తవంగడాలు కనిపెట్టడానికి, దానిలో మార్పులు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని నేను మనవిచేస్తున్నాను. రీసెర్చి స్టేషన్స్ చాలా పెట్టడానికి పథకం వుంది. చాలా చోట్ల సౌకర్యాలు ప్రొవైడ్ చేయకుండా అలాంటి స్టేషన్స్ పెట్టుకుంటూ పోతే ఉపయోగం లేదు. జిల్లాకు అనుభవజ్ఞులను కేటాయించి-ఏ మాత్రం ట్రేనింగు కాని వారు కాకుండా-యీ సాయిల్ టెస్టు చేసేటటువంటి విషయాలు ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మనం వ్యవసాయ సంస్థ, దాదాపు 16 - 17 కోట్ల రూపాయలు బడ్జెట్‌తో జరుపుతున్న సంస్థ. 1974-75 నుంచి దాని లెక్కలు శాసనసభ ముందు యింతవరకు పెట్టలేదు. దీనిలో చాలా పెద్ద ఎత్తున ఫ్రాడ్ జరిగిందని పత్రికలలో వచ్చాయి. కాని ప్రభుత్వం 1974-75 సంవత్సరం నుంచి జరుగుతున్న దాన్ని ఎందుకు అలక్ష్యం చేసి ఊరుకుంది? ఉపేక్ష భావం వహించి ఎందుకు ఊరుకుందో కాని అర్థం కావడం లేదు యిప్పటికయినా శాసనసభ ముందు పెట్టడానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలి రానున్న కాలంలో కరువు నివారణ చర్యలలో జాగ్రత్త పడకపోయినట్లయితే, చాలా ప్రమాదకర పరిస్థితులు వున్నాయి. నాగార్జునసాగర్ ఎడమకాలువకు సంబంధించినంతవరకు చివర పొలాలకు నీరు అందడం లేదు ఖమ్మం జిల్లాలో దాదాపు 6 సంవత్సరాల క్రితం యిచ్చిన బోనకల్ ప్రాంతం కెనాల్ వుంది. ఇప్పటికీ సరిపోయిన నీరు రైతులకు రావడం లేదు. వాటర్ కూడా అధికారులు అమ్ముకునే పరిస్థితి వుంది. యీ వ్యవసాయశాఖ సంక్షోభంలో పడింది. మనకు 40 శాతం ఆదాయం వ్యవసాయ పరిశ్రమ నుంచి చాల వస్తుంది అనుకుంటూ దానిపట్ల ప్రభుత్వం అరంభించిన విధానం సరిగా లేదని చెప్పాలి. ధాన్యానికి గిట్టుబాటు ధరలు నిర్ణయించబడాలి. కేంద్ర ప్రభుత్వం పక్షపాతం వహించడం నిజం. కనీసం వున్నమేరకు రాష్ట్రప్రభుత్వం నేను చెప్పిన సూచనలు అమలు పరచాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అప్పలనాయుడు (పరవాడ) : అధ్యక్షా, చిన్న తరహా నీటిపారుదల డిమాండును బలపరుస్తూ కొద్ది విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలచు కొన్నాను. మరి ఈ ప్రణాళిక క్రింద చెరువులు, కాలువలు పునరుద్ధరించడం జరగాలి. చిన్న తరహా నీటిపారుదల ఎక్కువగా అనావృష్టి ప్రాంతాలలో చాలా అవసరం ఉంది. ఎందుచేతనంటే గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి చెరువులకు సరయినటువంటి మరమ్మత్తులు లేవు. చాలా సంవత్సరాల నుండి మేము చూస్తున్న టువంటి విషయము. సమితులలో మేము చూస్తున్నప్పుడు చిన్నతరహా చెరువులకు, ప్రతి సంవత్సరం మెయిన్‌టినెన్స్ అని చెప్పి ఎకరానికి రు. 17-50 చొప్పున ఇస్తారు. ఒక చెరువు ఉన్నదంటే దాని క్రింద ఆయకట్టు 20 ఎకరాలలో పాత రికార్డులో ఉంది. ఆయకట్టు ఎక్కువ అయిన తరువాత కూడా పాత రికార్డులో ఉన్నటువంటి దానినే తీసుకోవడం ఎకరాకు రు. 17-50 చొప్పున లెక్కకట్టి రు. 250 రు. 350 సాంక్షన్ చేయడం ఆ రు. 250లు పని లేకుండా తీసుకోవడం చాలా సందర్భాలలో ఉన్నాయి. ఆ రకంగా కాకుండా ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకొన్న తరువాత చాలా మంది కంట్రాక్టర్స్ ముందుకు రాకపోవడం జరుగుతోంది. ఎందుచేతనంటే పని చేయకుండా డబ్బు రావడం లేదు అంతేకాకుండా ఇచ్చిన డబ్బు సరిపోయేటట్లు లేదని చాలా మంది ముందుకు రాకపోవడం జరిగింది. ఈ మధ్యలో ఆయకట్టుకు మరల ఎక్కువ చేసినట్లు తెలిసింది. మా విశాఖపట్నం జిల్లా ఎప్పుడూ అనావృష్టి అతివృష్టి వల్ల మొదటి నుంచి కూడా అక్కడి వారు బాధపడుతున్న విషయం ప్రభుత్వానికి తెలియనిదేమీ కాదు. 1984-85 సంవత్సరములో ఈ చిన్న నీటి వనరుల క్రింద రు. 17.61 లక్షలు ప్లాన్ క్రింద, నాన్‌ప్లాన్ క్రింద ఇచ్చారు. నిన్న ఆదివారం సమితి జనరల్ బాడీ మీటింగ్‌కి పోయినప్పుడు మాకు ఒక రకమైన పిర్యాదు వచ్చింది. సుమారు 10 సంవత్సరాల నుంచి చెరువులను గండి పడి పూర్తి కాని పరిస్థితులు గ్రామాలలో ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావల సిన అవసరం ఉంది. ఎందుచేతనంటే సమితులకు ప్రభుత్వం 25 ఎకరాలు లోపు ఉన్న చెరువుల మరమ్మత్తులను అప్పచెప్పారు. కొన్ని పిడబ్ల్యుడి వారు చేస్తున్నారు. ఈ రకంగా 4 డిపార్టుమెంట్స్ వారు నీటిపారుదలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఎక్కడ ఎవరు ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితులు ఉన్నాయి.

పంచాయితీ రాజ్‌లో ఉన్నటువంటి రాజకీయ ప్రలోభాల వల్ల దెబ్బతిన్న గ్రామాలలో నష్టపోయిన చెరువులను ఈ రోజు వరకు పునరుద్ధరించడం జరగలేదు. అలా కాకుండా ప్రభుత్వం దీనిని దయతో ఆలోచించి, నీటిపారుదలకు సంబంధించిన యావత్తు కూడా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ పరిధిలోకి తీసుకువచ్చి ఇరిగేషన్ డెవలప్ మెంట్ శాఖ ద్వారా వీటిని రెస్టోర్ చేయడానికి శాశ్వతమైన చర్యలు తీసుకొనే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. నా నియోజకవర్గములో 1983 సంవత్సరములో నేను శాసనసభ్యుడిగా వచ్చిన తరువాత జరిగిన రెండు విషయాలు చెపుతాను. ఇప్పుడు ఉన్నటువంటి పిడబ్ల్యుడి చెరువులు, సమితి చెరువులు వాటిల్లో చెరువు గర్భాలను మోతుబరి రైతులు ఆక్రమించుకొని అందులో సరుగుడు తోటలు, కేస్యూనట్ పెంచుతున్నారు. 400 ఎకరాల చెరువు గర్భములో 200 ఎకరాలవరకు సరుగుడు తోటలు వేసినందువల్ల ఆ చెరువులకు వచ్చే నీటికి ఆటంకము కలిగి ఆ చెరువుల క్రింద పంటలు పాడయిపోయేటటువంటి పరిస్థితి ఏర్పడుతున్నదని ఇదివరకే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, ప్రభుత్వం దీనిని సానుభూతితో పరిశీలించి చర్య తీసుకోవడం జరిగింది. నేను సర్పంచ్‌గా 1979లో అప్పటి ప్రభుత్వానికి తెలియపరిస్తే ఈ రోజువరకు ఈ సమస్య పరిష్కారం కాలేదని మనవిచేస్తున్నాను. నా స్వగ్రామములో ఉన్నటువంటి ఊరచెరువుకు వెళ్లేటటువంటి కాలువలకు పట్టా ఇచ్చారు 1968లో పట్టా ఇచ్చారు. అప్పటి నుంచి రైతులు హైకోర్టులో పోరాడుతున్నారు. చెరువులకు వచ్చే వాగులకు పట్టాలు ఇచ్చి చెరువుకు నీరు రాకుండా చేస్తున్న పరిస్థితులు ఉన్నప్పుడు ఊరచెరువుకు వాగులు వచ్చేటటువంటి ప్రాంతాన్ని ఎక్విజిషన్ చేసేటటువంటి కార్యక్రమం పెండింగులో ఉంది. ఇటువంటి చెరువులకు వచ్చే వాగులు, కాలువలు, చెరువుల తాలూకు గర్భాలు ఆక్రమించుకొనేటట్లయితే చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. రెవెన్యూ డిపార్టుమెంటు వాటికి ఎంక్రోచ్‌మెంట్స్ తొలగించే అధికారం ఇచ్చారు. చెరువుల మెయింటినెన్స్ చేసే అధికారం పిడబ్ల్యుడి వారికి ఇచ్చారు. ఈ రకంగా కాకుండా చెరువులు కానివ్వండి, కాలువలు కానివ్వండి ఏమయినా సరే వాటి తాలూకు మెయిన్‌టినెన్స్, ఆక్రమణలు తొలగించే కార్యక్రమం ఇరిగేషన్ డిపార్టుమెంటు వారికే అధికారం ఇచ్చి వారి ద్వారానే చేయిస్తే బాగుంటుందని నేను నా సూచన ప్రభుత్వానికి తెలియపరచుకొంటున్నాను. ఎందుచేతనంటే పెత్తనం రెవెన్యూ డిపార్టుమెంటు

వారిది మరమ్మత్తులు చేసే అధికారం పిడబ్ల్యుడి వారిది. ఈ రెండింటికి సమన్వయం కుదరడం లేదు. ఇరిగేషన్ వారు వ్రాస్తున్నారు, రెవెన్యూ వారు చర్య తీసుకోవడం లేదు. ఇంకొక చిన్న ఉదాహరణ మనవిచేస్తున్నాను.

నా నియోజక వర్గంలోనే నర్ర అనే గ్రామములో ఆవచెరువు అనే చెరువును మొత్తంగా ఇళ్ల స్థలాలకు ఇచ్చిన కార్యక్రమం ఉందని మనవి చేస్తున్నాను. రైతులకు పనికి వచ్చే ఈ చెరువును, ఇరిగేషన్ టాంక్‌ను పి డబ్ల్యు డి వారు ఒక ప్రక్కన మరమ్మత్తులు చేస్తున్నప్పుడు టాంకును కూడా రెవెన్యూ డిపార్టుమెంట్ వారు ఇళ్ల స్థలాల క్రింద పట్టాలు ఇచ్చిన కార్యక్రమం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ మధ్యనే ముఖ్య మంత్రిగారి దగ్గరకు వెళ్లి రిప్రజెంట్ చేయడం జరిగింది. దాని పట్టాలు కూడా కేన్సిల్ చేయడం జరిగింది. ఏదయినా సరే ఇరిగేషన్‌కి సంబంధించి నటువంటి ఎంక్రోచ్‌మెంట్ రిమూవల్ కాని మరమ్మత్తులు కాని, ఇతర కార్యక్రమం కాని అవన్ని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి అప్పగించాలని కోరుతూ విశాఖపట్నం జిల్లాలో చాలావరకు కట్టినటువంటి రిజర్వాయర్స్ అన్ని కూడా విశాఖపట్టణం సిటీ మంచి నీటి కోసం, స్టీల్ ప్లాంట్ వాటర్ కోసం మళ్లింపు చేయడం జరిగింది. స్థిరమైన ప్రాజక్టులు కాని స్థిరమైన కార్యక్రమం ఇరిగేషన్‌కి సంబంధించి ఏమీ కూడా జరగ లేదు. ఇదివరలో ముఖ్య మంత్రిగారు శాసన సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి నప్పుడు కూడా నేను మనవిచేశాను. మా ప్రాంతములో మునగపాడు పిర్కా ప్రాంతము ఉంది. అక్కడ లిఫ్టు ఇరిగేషన్ కూడా వచ్చే అవకాశం ఉందని మనవి చేశాను. గట్టి వర్షాలు వచ్చినప్పుడు అ ఫిర్కా అంతా మునిగిపోతుంది. అలా మునిగిపోకుండా ఎక్కువ వచ్చిన నీటిని సముద్రానికి పంపించే విధంగా ఒక కాలువ—సాని కాలువ స్కీమ్ అని గతములో ఇన్‌వెస్టిగేట్ చేయడం జరిగింది. ఆ స్కీమ్‌కి రు. 40 లక్షలు ఖర్చవుతుందని అప్పట్లో పి డబ్ల్యు డి వారు అంచనాలు తయారు చేశారు. ఆ స్కీమ్ శాంక్షన్‌చేసి అది త్రవ్వించే ఏర్పాట్లు చేసినట్లయితే ఒక ప్రక్క లిఫ్టు ఇరిగేషన్ చేయడానికి ఉపయోగపడుతుంది. ఇంకొకప్రక్క ముంపు బారినుంచి ఆ ఫిర్కాను తప్పించేటటువంటి కార్యక్రమానికి పనికి వస్తుందని నేను ప్రభుత్వానికి నా సూచన తెలియజేస్తున్నాను. అలాగే ఆ ప్రాంతములోఉన్న కాలువలకు సుమారుగా 10, 15 సంవత్సరాలనుంచి మరమ్మత్తులు జరగలేని పరిస్థితులుఉన్నాయి. ఇటువంటి విషయాలలో ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ప్రాజక్టుల క్రింద ఉన్న భూములు

కాకుండా ఎటువంటి నీటికి ఆధరువులు లేకుండా ఆకాశంమీద ఆధారపడి వర్షము వస్తే పంట పండి, సైక్లోన్ వస్తే పంట పోయినట్లు ఉండే పరిస్థితి ఉన్న ప్రాంతాలలో ఎల్లకాలం మినిమమ్ 6 అడుగులు నీరు ప్రతి చెరువులోను నిల్వ ఉండే విధముగా ఏర్పాటు చేసేటటువంటి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టి చిన్న తరహా నీటి పారుదలను అభివృద్ధిచేసి చిన్న చిన్న గ్రామాలకు సహాయపడవలసినదిగా కోరుతూ, విశాఖపట్నం జిల్లాకు మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, కలక్టరు గారు పంపించినటువంటి రు. 6 కోట్ల నివేదికను మంజూరు చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. శ్రీనివాసరావు (ఉంగుటూరు) : అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకి సంబంధించిన బిల్లును బలపరుస్తూ, విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో కానీ, పంపిణీ విధానంలో కాని విద్యుత్ బోర్డును అభినందిస్తున్నాను. 1, 2 విషయాలు మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మన రాష్ట్రంలో విలయతాండవం చేస్తున్న కరువు కాటకాల గురించి, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్ గురించి సభ దృష్టికి తెస్తున్నాను. ఫ్లాట్ రేటు రైతులకి ఎంత ఉపయోగంగా ఉన్నా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయంటే వారికి వచ్చే లాభంకన్నా పదింతలు నష్ట పడుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం వర్షాలు లేకపోవడంవల్ల వాటర్ టేబుల్ పడిపోవడం, బావులు లోతు తీసుకున్నా, ఎలక్ట్రిసిటీ లేకుండా రైతు అవసరం తీరదు. కనుక పవర్ ప్రాబ్లం తీరాలి. దానిని రెగ్యులేట్ చేయాలి. లేకపోతే ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్య అయినా పెంచాలి. లేకుంటే కెపాసిటీకి మించి లైన్స్ వేయడంవల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. రైతులకి కోట్లాది రూపాయల నష్టం వస్తుంది. తాడేపల్లిగూడెంలో 14 ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన విషయం రైతులు చెప్పారు. ఇట్లా కాలిపోతుంటే క్రొత్తవి పెడుతున్నాము. కాలిపోయిన చోట్ల రిప్లేస్ చేయకుండా, క్రొత్తవి పెట్టుకుంటున్నాము. దీనివల్ల ప్రభుత్వం ఆదాయాన్ని కూడా కోల్పోతుంది. తప్పనిసరిగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఐ.డి.సి బోర్స్‌కి విద్యుచ్ఛక్తి ఇచ్చే విషయంలో అన్యాయం జరుగుతోంది. ఐ.డి.సి. డిపార్టుమెంటు తగు శ్రద్ధ తీసుకోవాలి కాని తీసుకోవడంలేదు. బోర్స్ వేస్తున్నారు. కాని మా పశ్చిమ గోదావరి జిల్లాలోనే 60 నుంచి 70 వరకు బోర్స్‌కి విద్యుత్ సౌకర్యం లేకుండా నిరుపయోగంగా పడి ఉన్నాయి. ప్రభుత్వం సొమ్ముతో ప్రచారం చేస్తూ, బోర్స్ వేసినా విద్యుచ్ఛక్తి

ఇవ్వనందున ఫలితం ఉండదు. కమ్యూనిటీ బోర్స్ టి.ఆర్.డి.సి. నుంచి ప్రభుత్వ సహాయంతో వందలాదిగా వేస్తున్నారు. 4 సంవత్సరాల నుంచి ధరఖాస్తులు పెండింగుగా ఉన్నవి. క్రొత్తగా వేసిన వాటికి విద్యుచ్ఛక్తి ఇవ్వాలి. తరువాత వీధి దీపాల విషయం: ఈ నాడు గ్రామాలు అనేకం అభివృద్ధి చెందుతున్నాయి. ఇళ్ల సంఖ్య పెరిగి కాలనీలు ఎక్కువయినాయి. ఏ గ్రామం వెళ్లినా సిమెంటు, తారురోడ్లు ఉన్నా చీకట్లో నడవడానికి లైట్స్ వేయడంలేదు. ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీధి దీపాల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినచోట రైతులే ముందుకువచ్చి, తమ స్వంత డబ్బుతో మరమ్మత్తు చేయించుకుంటామంటున్నారు. ఆ తరువాత డిపార్టుమెంటును రీపే చేయమని అడుగుతున్నారు. 1, 2 చోట్ల ఆ రకంగా చేసుకోవడానికి పర్మిషన్ ఇస్తున్నారు. జిల్లాలలో ఎక్కడ వీలయితే అక్కడ పర్మిషన్స్ ఇవ్వాలి. రంగు వేయడానికి ఒకరికి, మరమ్మత్తుకు మరొకరికి ఈ రకంగా ఈ పనిని నలుగురయిదుగురు కంట్రాక్టర్లకు అప్పచెపుతున్నారు. అట్లా కాకుండా ఒకే ఏజెన్సీకి ఇవ్వాలి. క్రొత్తగా పెట్టే ట్రాన్స్‌ఫార్మర్లకు బోర్డు వద్ద డబ్బు లేకపోతే డబ్బు ప్రజల నుంచి వసూలు చేస్తే అటువంటి చోట్ల ప్రభుత్వం సహాయం చేయాలి. తరువాత నాలుగయిదు సంవత్సరాలలో బోర్డు తిరిగి వారికి చెల్లించే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దాని గురించి మంత్రిగారు ఆలోచించాలి. ఇక మంచి నీటి విషయం గురించి చెప్పాలంటే పంచాయతీలకు లక్షలాది రూపాయలు ఖర్చుచేసి బోర్స్ వేస్తున్నారు. దాని సబ్సిడీ రేటు ప్రభుత్వం అప్రోదించిందా లేదా అనేది తెలలేదు. తప్పనిసరిగా మంచి నీటి విషయంలో ఖర్చు ప్రభుత్వం భరిస్తేనే మంచినీటి సౌకర్యం కలుగుతుంది. ఎక్స్‌ట్రా డివిజన్స్ కన్‌స్ట్రక్షన్ విషయంలో ఎం.ఆర్.టి. డివిజన్స్ తప్పనిసరిగా ఎక్కువ చేయాలి. డబ్బు కేటాయించినా, సిబ్బంది లేక పని కుంటుపడుతోంది. తప్పనిసరిగా సర్దుబాటు చేయాలి. యూనియన్స్ విషయంగా హెల్పర్, లైన్‌మెన్ యూనియన్స్ ఏమైనా కానీ గ్రామాలలో ఇబ్బంది పెడుతున్నారు. వాటిని క్రమబద్ధం చేయాలి లేకపోతే ఒక హెల్పర్, లైన్‌మన్‌ల అధికారాలకు వెనుకంజ ఉండదు. యూనియన్స్ ఉండరాదని కాదు కాని రైతులు నానా బాధలు పడుతున్నారు. తప్పనిసరిగా ఐ.డి.సి. డిపార్టుమెంటు, ప్రభుత్వము ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి : అధ్యక్షా, ఈ డిమాండును బలపరుస్తూ, కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా వ్యవసాయం విషయానికి వస్తే, అనేక విధాలుగా ప్రాముఖ్యం ఉన్నప్పటికి డిపార్టుమెంటు వారు అన్యాయంగా ప్రవర్తిస్తున్నారు. ఎన్ని విధాలుగానో ఉద్యోగులు సహాయం చేయలేకపోతున్నారు. ఈ రోజున ఎన్ని రకాలుగానో సహాయం అందచేస్తున్నా, వ్యవసాయకంగా రైతులకి సకాలంలో ఎరువులు, క్రిమిసంహారకాలు లభించక ఇబ్బంది పడుతున్నారు. దాని వల్ల ఉత్పత్తి సక్రమంగా రావడం లేదని మనవిచేస్తున్నాను. హార్టికల్చర్ డిమాండు ఉంది. ఎన్నో రకాల ఫలాలను ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. దానిని చేపడుతున్నారు. కాని సరైన మార్కెటింగ్ సదుపాయాలు కావాలి. గైడెన్స్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో కూడా ప్రత్యేకంగా హార్టికల్చర్ తరఫున ట్రెయినీలను, టెక్నిషియన్లను తయారు చేసి వారి ద్వారా రైతులకు సహాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మామిడి తోటలు మొదలైన వాటికి ఏరియల్ స్ప్రే చేస్తే కీటకాల బారి నుంచి కాపాడవచ్చును. డిపార్టుమెంటు ద్వారా ఈ పనిని చేయిస్తే బాగుంటుంది. గ్రోత్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ హార్టికల్చర్ డిపార్టుమెంటు ప్రత్యేకంగా ఏలూరులో ఉండడం వల్ల కృష్ణా జిల్లా వారికి ఇబ్బంది కలుగుతోంది. సమయానికి సస్యరక్షణ చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది. దీనిని గురించి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకోవాలి. తరువాత ఫిషరీస్ డిపార్టుమెంటు గురించి చెప్పాలంటే చాలా ప్రగతిని సాధించాము. కానీ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ప్రొడక్షన్ 1984లో 20.8 టన్నులుంటే గత సంవత్సరం కంటే 12 శాతం పెరగడం వల్ల చాలా డిమాండు ఉందని తెలుస్తున్నది. ఈ రోజున మన రాష్ట్రము 1985-86కి గాను ఒకటిన్నర లక్షల టన్నులు టార్గెట్ పెట్టుకోవడం చాలా అభినందించవలసిన విషయము. దానికి రీచ్ అవుతారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా కావలసినది బ్రాకిష్ వాటర్. వెస్టు బెంగాల్ మన రాష్ట్రం కంటె 7 శాతం అధికంగా ప్రొడ్యూస్ చేస్తున్నది. గుజరాత్ కూడా ముందున్నది. ఆ తరువాత మనకు 974 కి.మీ: కోస్టల్ ల్యాండ్ ఉంది.

6-00 P.M. కోస్టు లైన్‌ని అభివృద్ధి చేయాలి. ఫిషింగ్‌కి వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని అవసరమైన ఇన్‌సెంటివ్స్ యివ్వాలని మనవిచేస్తున్నాను. ఎన్‌సిడిసి ప్రాజక్టు ద్వారా 25 శాతం సబ్సిడీ సెంట్రల్ గవర్నమెంటు యిస్తోంది. కోల్డ్ స్టోరేజి

ఫెసిలిటీస్ కలుగచేయాలి. పిషింగ్ సీడ్ చాలా అవసరం. ఈ సీడ్ని వెస్టు బెంగాలు నుంచి ఇంపోర్ట్ చేసుకొంటున్నారు. వారి ప్రొడక్షన్ 1000 కోట్లకు రీచ్ అయింది. మనం అక్కడనుంచి తెచ్చుకోవలసివస్తున్నది. తుంగభద్ర డామ్ ఏరియాలో రేకెస్టు టెక్నిక్స్‌తో రిజర్వాయర్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ప్రభుత్వం తరపు నుంచి ఫిషింగ్ సీడ్ సప్లయి చేయాలి. ఈ ఫిషింగ్ సీడ్ ఫారమ్స్‌లో ఈ పద్ధతి తీసుకొంటే 85 శాతం సర్వైవల్ రేటు వుంది. ఇది ఉన్నతమైన ప్రాజక్టు. ఎకరానికి టన్ను ఈల్డ్ వస్తుంది. మన దగ్గర చేపల పెంపకానికి అనుకూలంగా వుంది. తగిన ఆర్థిక సహాయాన్ని అందించి 25 శాతం సబ్సిడీ యిచ్చి సహాయపడాలని మనవిచేస్తున్నాను. వాటర్ పొల్యూషన్‌వల్ల చేపలకు జబ్బులు వస్తున్నాయి. లేబ్ ఫెసిలిటీ ఏలూరులో వుంది. కైకలూరులో ఒకటి ఏర్పాటు చెసి చేపల, పెంపకానికి తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. 4, 5 రాష్ట్రాలలో ఫిషరీస్ కళాశాలలున్నాయి. మనకు ఎంతో ఫిష్ కల్చర్ వున్నపుడు కొల్లేరు ఏరియాలో ఒక ఫిషరీస్ కాలేజి ఏర్పాటుచెసి ఇన్‌సెంటివ్స్ యిచ్చి అభివృద్ధిని సాధించాలి. ఎలక్ట్రికల్ టారిఫ్ ఇండస్ట్రియల్ రేటును వర్తింప చేస్తున్నారు. సబ్సిడైజ్డు రేటుకు సప్లయి చేయాలి. స్లాబ్ సిస్టమ్‌మీద ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయంపేట) : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతములో లక్షల ఎకరాలు బావులక్రింద సాగు అవుతున్నది. విద్యుదుత్పత్తికి సంబంధించి 668 నుంచి 3186 మె.వాట్లకు సాధించాలని చెబుతూ ఎన్నో ప్రాజక్టులు వివిధ దశలలో వున్నవి చెప్పారు. పంపిణీ విధానములో పూర్తిగా విఫలమయినట్లుగా మనవిచేస్తున్నాను. 1983-84లో ఆర్ఇసి స్కీము క్రింద 738 స్కీములకు 15.45 లక్షలు మంజూరు చేస్తే 11.477 లక్షలు మాత్రమే వాడుకొనడం జరిగింది. డిమాండ్ వుండగా కూడా యిచ్చిన రుణాన్ని పూర్తిగా వాడుకొనడంలో విఫలమైనాము. ట్రాన్సఫార్మర్స్ 3451 అవసరముంటే 50 శాతం కూడా కొనుగోలు చేసి సప్లయి చేయలేని పరిస్థితిలో వున్నాము. 100 కె.వి. ట్రాన్సఫార్మర్స్ 1717 అవసరముంటే 1185 మాత్రమే కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరిగింది. ఎందుకు ఇంత తీవ్రమైన అలక్ష్యం జరిగింది? కండక్టర్స్ 73,745 కావలసి వుండగా 67,000 మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది. ట్రాన్సఫార్మర్స్ లేవు. లక్షా 48 వేల దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి. ఈ రోజున 68 000 నుంచి 78,000లకు

కనెక్షన్స్ పెంచామంటున్నారు. తెలంగాణా ప్రాంతములోని ప్రతి జిల్లాలోను అనుకొన్న టార్గెట్‌ను తగ్గించడం జరిగింది గత సంవత్సరం మెదక్ జిల్లా టార్గెట్ 5000 కనెక్షన్స్ వుంటే దానిని ఈ సంవత్సరం 4250కి తగ్గించడం జరిగింది. హరిజన, గిరిజన వర్గాలకు ప్రత్యేక కోటా అని చెప్పారు. ప్రతి జిల్లాకు యిచ్చిన కోటాలోనే వారి కోటాను కూడా కలపడం జరుగుతున్నది. ప్రత్యేకించి హరిజనులకు, గిరిజనులకు 35 శాతం కనెక్షన్స్ ప్రత్యేకముగా యివ్వవలసివుంటే ప్రణాళికా బోర్డు ప్రత్యేక టార్గెట్ లేదని తెలియచేయడం జరిగింది. ఇక్కడ ప్రత్యేకంగా 5000 కనెక్షన్స్ అని యిచ్చారు. 4 మాసాల క్రితం వరంగల్లులో 220 కె.వి. లైన్‌కు శంకుస్థాపన చేశారు. చాల సంతోషం. లో ఓల్టేజి బెడద దూరం చేయాలి. కరువు పరిస్థితులలో యుద్ధ ప్రాతిపదికమీద రైతులకు ఉపాధి కల్పన ఏర్పాటు చేసి వారికి పనులు కల్పించాలి కరువుతో బాధ పడుతున్న రైతులకు ఎలాంటి సదుపాయాలు జరగడం లేదు. తెలంగాణా ప్రాంతములో ఎలాంటి నీటిపారుదల వసరులు లేక బావులక్రింద వ్యవసాయం జరిగే ప్రాంతాలలో నిధులు మంజూరు చేసి ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ ఎక్కువగా యివ్వాలి. కరువును తట్టుకోడానికి రైతులకు చేయూత నిచ్చినట్లు అవుతుంది. 2, 3 ఎకరాలు సాగుచేసుకునే చిన్నకారు, సన్నకారు రైతులు ఎవరిమీద భారం కాకుండా నిలబడే పరిస్థితి కలుగుతుంది. వ్యవసాయ పంపుసెట్లకు ప్రక్క రాష్ట్రాలలో 2 సంవత్సరాలలో కనెక్షన్స్ యిస్తున్నారు కాని ఇక్కడ 5, 6 సంవత్సరాలనుంచి ఎదురు చూస్తున్నా కనెక్షన్స్ రాని సందర్భాలున్నాయి. ప్రత్యేకించి తెలంగాణా సభ్యులందరికి అనుభవమయిన విషయమే.

ఇపుడు సీలేరునుంచి రాజమండ్రివరకు వేయవలసిన విద్యుచ్ఛక్తి లైన్సుకు అంచనా 5 కోట్ల రూపాయలు అవుతుంది. ఈ లైను వేయకపోవడంవల్ల వోల్టేజ్ దెబ్బతిని రైతులకు, గృహాలలోనివారికి తీరని నష్టాలు కలుగుతున్నాయి. మన రాష్ట్రంనుంచి విద్యుచ్ఛక్తిని తీసుకొని వెడుతున్న పొరుగు రాష్ట్రాలవారు మాత్రం ఆ రాష్ట్రాలలోని రైతులకు ఎన్నో రాయితీలు కల్పిస్తూ ఉంటే మన రైతులకు ఏమీ చేయలేకపోతున్నాము. కాబట్టి నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఆపరేషన్ సర్కిల్‌ను విద్యుచ్ఛక్తి బోర్డులో పటిష్టం చేయాలి. అందులో జరుగుతున్న అవక తవకలు సరిదిద్ది రైతులకు మేలు చేకూర్చాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

(Smt. Y. Sita Devi in the Chair)

శ్రీ డి. శ్రీపాదరావు: అధ్యక్షా, ఏ దేశమైనా, ఏ గ్రామమైనా బాగుపడాలంటే యిరిగేషన్, విద్యుచ్ఛక్తి ఈ రెండూ కూడా ముఖ్యమైన అంశాలు. అవినాభావ సంబంధాలు ఉన్నాయి. మన రైతే పంటలు పండించనపుడు ఈ భారత దేశం ఏమి అవుతుందో మనం ఊహించలేము. ఇపుడు ఈ తెలుగుదేశం ప్రభుత్వం "ఏదో బడ్జెటు యిచ్చాము, రైతులు బాగుపడిపోతున్నారు, గ్రామాలు, పట్టణాలు, రాష్ట్రం బాగు పడిపోతోంది" అనుకుంటే అది చాలా పొరపాటు అవుతుంది. చాలామంది రైతులు మా గ్రామంలో యిది లేదు, అది లేదు అంటున్నారు. ఏది ఏమైనా ఈ బడ్జటులో ఉన్న ఫిగర్సు చూసుకుంటే పెర్సంటేజ్ ప్రకారం చూసుకున్నా డబ్బు రూపంలో చూసుకున్నా చాలా తగ్గింపు జరిగింది. 1000 కోట్లు 1983-84 లో అనుకుంటే అపుడే 32 పెర్సంటు తగ్గించాము. ఇపుడు 1984-85 వచ్చేసరికి 42 పెర్సంటు ఆ విధంగా ఇరిగేషన్, పవర్ ప్రోజెక్టులకు తక్కువ చేశాము. ఈ విధంగా బడ్జటు కేటాయింపులు రికార్డులలో ఉంటే ఏ విధంగా ఈ ప్రోజెక్టులను ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుందో తెలియదు. ఈ సంవత్సరం కూడా ప్లాను ఎలొకేషన్‌లో యిరిగేషన్ మరియు పవర్‌కు చాలా తక్కువ కేటాయించారు. దానికి మీకు ఒక ఉదాహరణ యిస్తున్నాను. బడ్జెటు ఎలొకేషన్ రు. 788.24 కోట్లలో 1980 నుంచి 1985 వరకు జిల్లాలవారిగా 33 కోట్లు కేటాయింపు చేస్తే ఏమి సరిపోతుంది. ఇలా తక్కువ కేటాయింపులవల్ల ఏ ప్రోజెక్టు కూడా పూర్తిచేయలేక పోతున్నాము. 1977 నుంచి కూడా గోదావరి, కృష్ణానదులమీద ప్రోజెక్టులు కట్టడం ఆలస్యం జరుగుతూనే ఉంది. అందువల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రోజెక్టులు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ తీసుకుంటో ఎన్నో స్కీములు వేయవలసి ఉన్నవి ఉన్నాయి. ఈ ప్రోజక్టుల ఏర్పాటులో ఎన్ని ప్రోజక్టులు ప్రారంభోత్సవం చేయదలచుకున్నవి ఆగిపోయినవో తెలియదు. ఎన్ని ప్రోజెక్టులు ప్రారంభించి ఉన్నాయో తెలియదు. రైతులు భాగు పడాలంటే యీ ప్రోజెక్టుల అవసరం చాలా ఉందని తెలుగుదేశం ప్రభుత్వం గుర్తిస్తే యీ విధంగా ప్రోజెక్టుల విషయంలో తక్కువ కేటాయింపులు చేయదు.

ఒక గౌరవ సభ్యుడు: తెలుగు గంగ ప్రోజెక్టు యీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకున్నదే కదా?

శ్రీ డి. శ్రీపాదరావు : మా హయములో తీసుకున్న ప్రోజెక్టులనే పూర్తిచేయలేక పోతున్నారు. ప్రోజెక్టులు కట్టాలని ప్లానులు వేయడమేకాకుండా, బడ్జటు కేటాయింపులే కాకుండా అవి ఏ విధంగా అమలు జరుగుతున్నాయనేది చూడాలని కోరుతున్నాను. ఇపుడు ఒక గౌరవ సభ్యుడు మాట్లాడినట్లు తెలుగుగంగ ముఖ్యమైన, లాభదాయకమైన ప్రోజెక్టు అని ఒప్పుకుంటున్నాను. కాని పోలవరం ప్రోజెక్టు విషయం ఏమి అయినది? కృష్ణా, గోదావరి డెల్టాలను మోడరనైజు చేయాలని వేసుకున్న పథకాలు ఏమి అయినవి? ఇపుడు యీ తెలుగు గంగకు తీసుకువెడుతున్న నీరు అంతా కూడా తెలంగాణా ప్రాంతం అయిన నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు రావలసినవి తీసుకువెడుతున్నారు కాబట్టి తెలంగాణా ప్రాంతలవారికి ఒక విధంగా అన్యాయం చేసినట్టే అవుతున్నది. తెలంగాణాకు జరిగిన అన్యాయము యింకొక దిక్కున జరుగ లేదు, ఈ సారి కూడ యిక్కడి ప్రాజెక్టులను తీసుకోవడం లేదు.

(ఇంటరప్షన్స్)

చైర్మన్ : మీరు వైండప్ చేయండి.

శ్రీ డి. శ్రీపాదరావు : అందరు మాట్లాడుతూ వుంటే ఎట్లా?

Coming to the point,

పోచంపాడు ప్రాజక్టు తీసుకోండి. in one way previously it is said it is one of the best in the world.

అది మరిచిపోయినారా? తెలంగాణాలో యింపార్టెంటు ప్రాజక్టు అనే గాకుండా యిండియాలో ఫస్టు ఇచ్చంపల్లి ప్రాజక్టు తీసుకోండి. ఇచ్చంపల్లి వరల్డులోనే ది బెస్టు అని కాదు. it would be the best, only the first. Pochampad is one of the best in the world and the best in India.

ఏమి చేశారు పోచంపాడు ప్రాజక్టు గురించి? పోచంపాడు గురించి తీసుకుంటే, 200 టి.యం.సి. వాటరుకు సరిపోయే రిజర్వాయరు కడితే సెంట్రల్ గవర్నమెంటుకు మనం ఏమి వ్రాస్తామంటే దాని వాటరు లెస్ చేసి 140 టియంసి వాటరు వుండాలని. వ్రాయాలి. జూరాలకు ఏమైనా యిచ్చామా? ఏమి మాట్లాడినా తెలుగు

గంగ పోలవరం, కృష్ణ మీద కట్టేవి తప్ప యింక వేరే ప్రాజక్టుల విషయం మాట్లాడేది లేదు. శ్రీరాంసాగర్ ప్రాజక్టు గురించి మరొకసారి చెబుతాను. అది డిసెంటు ప్లానింగ్. 300 టియంసి. వాటరు జమ చేసి రిజర్వాయరులో 20 నుండి 30 అడుగుల వాటరు జమ అయినప్పుడు, కెనాల్స్ నుండి ఆ వాటరును యిరిగేషనుకొరకు పంపించే ఫెసిలిటీ కల్పిస్తే బాగుంటుంది. నాగార్జునసాగరు ప్రాజక్టు తీసుకోండి, 420 అని ఎందుకు పెట్టారో తెలియదు, అది మల్టీపర్పస్ ప్రాజక్టు. 420 అడుగుల వాటరు వున్నప్పుడు కెనాల్స్ నుండి పారుతుంది. It is simple and the best 420 అడుగులు జమ అయినా ఏ కెనాల్ నుండి పోదు. జమ అయ్యేదానికి ప్రాధాన్యత యిచ్చి ఎలోకేట్ చేస్తున్నారా? అది ఏమి అయిపోతున్నదో తెలియడంలేదు. అంతా బ్రాహ్మణులేగాని కోడి మాయమైపోయింది అన్నట్లుగావుంది. ప్రాజక్టులు అన్నీ పోతున్నాయి. ఎక్కడ మాయమైపోతున్నాయో తెలియడంలేదు. ఎక్కడైతే యూజీ యిరిగేషను ఫెసిలిటీస్ యివ్వడానికి వీలుందో అక్కడ యివ్వడంలేదు. కెనాల్ వాటర్ సప్లయి తెలంగాణ విషయంలో ఓవర్‌లుక్ చేయబడిందని మనవి చేస్తున్నాను. ఈ పార్టీ ఆ పార్టీ అని మాట్లాడడం తప్ప, మీరు ఏమి చేశారు, మేము ఏమి చేశాము అని అనుకోవడం తప్ప వాటి గురించి శ్రద్ధ తీసుకోవడంలేదు. పోచంపాడు ప్రాజక్టు క్యాచిమెంటు ఏరియా 35 వేల 465 స్క్వేర్‌మైల్స్ అని 1982లో చెప్పబడింది. మన వద్ద ఎంత వుంది? మహారాష్ట్ర, కర్నాటకలతో 29 వేలు పోతే 6 వేల స్క్వేర్‌మైళ్లు మన ప్రాంతములో వున్నవి. ఇక సిల్టు విషయం. నాగార్జునసాగర్ ప్రాజక్టు, నిజాంసాగర్ ప్రాజక్టులలో వంద సంవత్సరాలకు జమ అయ్యే సిల్టు 40 సంవత్సరాలకే జమ అయిపోతున్నది. అందుకని ఎఫారెస్టేషను విషయములో శ్రద్ధ తీసుకోవాలి. మాకు వున్నవే ఒకటి రెండు ప్రాజక్టులు. పోచంపాడు ప్రాజక్టుకు కావలసిన ఎఫారెస్టేషను గురించి గవర్నమెంటు ఆఫ్ యిండియాకు వ్రాయండి. స్టాపేజ్ ఆఫ్ సిల్టు ఏ పద్ధతిలో తీసుకోవాలో సెంట్రల్ గవర్నమెంట్ సహాయం తీసుకొని చేయండి. 112, 114 టియంసి. అనకుండా 200 టియంసి. వచ్చేట్లు చూడాలి. సిల్టు జమగాకుండా ఎఫారెస్టేషను చేసుకోవాలి. ఈ పద్ధతిలో చేసినప్పుడే మాకు వున్న రెండు ప్రాజక్టులు మిగులుతాయి. తెలంగాణ గురించి మాట్లాడుతున్నాను అనుకోవద్దు. పులిచింతల ప్రాజక్టు తీసుకోండి. నీరు ఎక్కడి నుండి వస్తుంది? మూసీ, పాలేరు వాటరు రావంటే పులిచింతల ప్రాజక్టు లేదు. దాని మీద ప్రాజక్టులు కట్టడానికి ఏమైనా విచారణ చేశారా? లేదు.

Reason being it may help Telangana.

విచారణ చేయాలి. నత్తనడక నడిచే ప్రభుత్వాలు చాలా రోజులు ఆగవు అని చెబుతున్నాను. జూరాల ప్రాజక్టుకు వాటరు ట్రిబ్యునల్ 18 టియంసి ఆఫ్ వాటరు ఎలాట్ చేసింది. నత్తనడక అంటే వారందరు కోపంగా చూస్తున్నారు. నత్తనడక కాకుంటే జూరాల ప్రాజక్టు ఎక్కడకు పోయింది. ఒకసారి ఆత్మ పరిశోధన చేసుకోండి. ఛాతీమీద చేయి వేసుకొని తెలంగాణాకు ఏమి చేస్తున్నామనేది ఆలోచించండి పేపరు మీద కనబడుతున్నది ఏ విధమైనటువంటి అన్యాయం చేసింది అనేది - ఇక్కడ వున్న ప్రాజక్టును బెస్టు ప్రాజక్టు అన్నాను. తెలంగాణ ఆంధ్ర అనడంలేదు. రీసోర్సెస్‌ను పెంచండి. వెనుకబడిన గ్రామాలు వున్నవి. పోచంపాడు కెనాల్ క్రింద మొదటి పంటకు రెండవ పంటకు నీరు యిస్తున్నారు....మీరు యిచ్చే నీళ్ళు రెండవ పంటకు కాదు, మొదటి పంటకే....

(ఇంటరప్షన్స్)

చైర్మన్ : మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ డి. శ్రీపాదరావు : పోచంపాడు గురించి అరగంట డిస్కషన్ చేద్దామంటే ఆఖరు రోజు అన్నారు. ప్రాజక్టుల గురించి శ్రద్ధ తీసుకొని యిరిగేషను పొటెన్షియల్‌ను పెంచకపోతే యీ రాష్ట్రము బాగుపడదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

6-30 P.M. శ్రీ డి. వెంకట్రావు (హుజూరాబాద్) : అధ్యక్షా, వైద్య, ఆరోగ్యశాఖలో ప్రివెంటివ్ మెడిసిన్, మెడికల్ సర్వీసెస్, ఫ్యామిలీ వెల్ఫేరు అని మూడు రకాలు ఉన్నాయి వీటిలో ప్రివెంటివ్ మెడిసిన్ చాలా ముఖ్యమైనది. ఆరోగ్యాన్ని పరిరక్షించాలంటే ఈ ప్రివెంటివ్ మెజర్సు చాలా అవసరం. ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రివెంటివ్ మెజర్సు కన్నా మనం వైద్య విభాగానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నాము. మనం 2000 ఎ.డి.కి అందరికీ ఆరోగ్యం కలిగించాలంటే ప్రివెంటివ్ మెజర్సు మీద ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి, వారికి సరైన వైద్య సౌకర్యాలు కలుగజేయడానికి, వారికి ఎక్కువ సేవలు చేయడానికి బడ్జెటులో ఇంకా ఎక్కువ మొత్తాలు కేటాయిస్తే బాగుంటుందని నా అభి

ప్రాయం. ప్రివెంటీవ్ మెజర్సులో రూరల్ శానిటేషను ఒకటి. గ్రామీణ ప్రాంతాలలో మురుగు నీటి పారుదల లేకపోవడం, అపరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు లేకపోవడమనేది ఆరోగ్యానికి చాలా హానికరం. స్లం ఏరియాలలో దోమలు ఎక్కువగా ఉండడంవల్ల ఫైలేరియా, మలేరియా మొదలైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఇది ప్రబలకుండా ఉండాలంటే గ్రామాలలో, పట్టణాలలో, నగరాలలో స్లం క్లియరెన్సు మీద ఎక్కువ శ్రద్ధ వహించాలి. అలాగే ప్రొటెక్టెడ్ డ్రింకింగు వాటరు సప్లయి అవసరం ఎంతైనా ఉంది. గ్రామాలలో కాని పట్టణాలలో కాని వాటరువల్ల టైఫాయిడ్, ఇన్‌ఫెక్టీవ్ హెపాటైటిస్ రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. కార్పొరేషను ఏరియాలలో డ్రింకింగు వాటరు కలుషితమై ఇన్‌ఫెక్టీవ్ హెపాటైటీప్ రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇవి రాకుండా ఈ కార్పొరేషన్సులో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలకు మంచినీటిని అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామాలలోని పిల్లల న్యూట్రిషన్సు గురించి శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవలసిన అవసరం ఉంది. ఆహారలోపంవల్ల అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. స్కూలు గోయింగు చిల్డ్రిన్‌లో ముఖ్యంగా పేద వర్గాలలోని, బలహీన వర్గాలలోని పిల్లలకు ఆహారపోషణ లోపం వల్ల వచ్చే వ్యాధులు చాలా ఉన్నాయి. వాటన్నింటిని నిరోధించాలంటే ప్రభుత్వం సమీకృతమైనటువంటి ఆహారాన్ని, మంచి ఆహారాన్ని అందించవలసిన అవసరం ఉంది గ్రామాలలో స్కూలు గోయింగు చిల్డ్రినుకు పాలు, కోడిగ్రుడ్లు సప్లయి చేస్తే వారి ఆరోగ్యాన్ని కాపాడడానికి అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో, ట్రయిబల్ ఏరియాలలోని పిల్లలకు అంధత్వం ఎక్కువగా ఉంది. అది వెనుకబడిన ప్రదేశాలలో కూడా చాలా అధికంగా ఉంది. దీనిని నివారించవలసిన అవసరం ఉంది. ఎవిటమిన్, అలాగే మిగిలిన విటమిన్స్‌ను టాబ్లెట్సు రూపంలో సప్లయిచేసి వారి అంధత్వం నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తున్నాను. తరువాత పొల్యూజను గురించి ఒక విషయం మనవిచేస్తాను. ఈ కలుషితం వల్ల మానవుని ఆర్యోగం నానాటికీ క్షీణించిపోతున్నది. దీనిలో జల, వాయు కలుషితాలు ముఖ్యమైనవి. ఇవి పట్టణాలలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ట్రాఫిక్, ఇండస్ట్రియలైజేషనువల్ల ఈ కలుషితం జరుగుతున్నది. దీనివల్ల ప్రజల నివాసయోగ్యానికి పనికిరాని ప్రదేశాలుగా తయారౌతున్నాయి. అందుచేత యాంటీ పొల్యూజను మెజర్సు

తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రివెంటివ్ మెజర్సులో ఇది ఒక భాగం. మనకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడిసిన్ ఉంది. అది ఎక్కువగా వాక్సిన్స్, సీరం వాటరు ఎనాలసిస్, ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్ట్రేషను మొదలైనవి చేస్తుంది. చిన్న పిల్లలకు అంటువ్యాధులు సోకకుండా చేయుటకు సేవా సంస్థల ద్వారా వాక్సిన్సు మొదలైనవి చేయుటకు ప్రభుత్వం ప్రోత్సహిస్తే బాగుంటుంది. చిన్నతనంలో వ్యాధి నిరోధక శక్తిని కలుగజేస్తే వారు అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంతో జీవించ గలరని మనవిచేస్తున్నాను. గ్రామాలలో, పట్టణాలలో ఫుడ్ అడల్ట్రేషను ఎక్కువగా జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడిసిన్‌లు ముఖ్యమైనది ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ అడల్ట్రేషను. ఈ శాఖను సమర్ధవంతంగా పని చేసేటట్లు తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది. ఈ శాఖలో అవినీతికరమైన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ శాఖలో ఉన్నటువంటి డైరక్టరుగారు, తన సిబ్బంది సక్రమంగా పని చేయకుండా కొన్ని అవినీతికరమైన చర్యలకు పాల్పడుతున్నట్లు నాకు తెలిసింది. ఈ విషయంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. మన గ్రామీణ ప్రాంతాలలో 450 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రూరల్ డిస్పెన్సరీస్, హెల్తు సెంటర్సు ఉన్నాయి. మనకు యీనాడు 1104 మండలాలు ఉన్నాయి. ప్రతి మండలంలోను ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వచ్చే సంవత్సరంలో ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగ జేసినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ ఆరోగ్య కేంద్రాలలో క్లినికల్ లేబరేటరీస్ చాలా అవసరం. ఇక్కడ ఎక్స్‌రే ప్లాంటు కూడా చాలా అవసరం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే డాక్టర్సు వారానికి ఒక రోజు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడున్నటువంటి రూరల్ మాస్‌ను ఎడ్యుకేట్ చేస్తే వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకొనడానికి అవకాశం కలుగజేసినట్లు అవుతుందని నేను భావిస్తున్నాను. మనకు తాలూకా హాస్పిటల్సు ఉన్నాయి, అవి ఎప్పుడో 30, 40 సంవత్సరాల క్రితం నెలకొల్పినవి. వాటిలో కొన్ని హాస్పిటల్సులో అసలు సదుపాయాలు లేవు. ప్రతి తాలూకా హాస్పిటలులో ఇప్పుడున్నటువంటి జనాభాకు అనుగుణంగా పడకలు పెంచవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ప్రతి హాస్పిటలులోను ఒక ఎక్స్‌రే ప్లాంట్, క్లినికల్ లేబరేటరీని ఏర్పాటుచేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. రోగులకు ఆహారాన్ని సప్లయి చేయడానికి

కాంటీన్‌లను ఏర్పాటుచేస్తే ఆహారం వేస్టు కాకుండా. ఉంటుంది. అందుచేత ప్రతి తాలూకా హాస్పిటలులో క్యాంటీన్‌ను ఏర్పాటుచేసి ఆహారపదార్థాలను రోగులకు సరఫరా చేసే విధంగా ఏర్పాటు చేయడానికి పూనుకున్నందుకు ఈప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మన రాష్ట్రంలో టీచింగు హాస్పిటల్సు 9 ఉన్నాయి. ప్రతి హాస్పిటలుకు బెడ్సు ఉన్నాయి. కాని ఇప్పుడు ఇంకా పాపులేషను ఎక్కువ కావడంవల్ల ఇంకా బెడ్సును పెంచవలసిన అవసరం ఉంది. అధునాతనమైనటువంటి పరికరాలు, సూపర్ స్పెషాలిటీస్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. టీచింగు హాస్పిటల్సులో పోస్టు గ్రాడ్యుయేషను సీట్సు పెంచితే బాగుంటుందని నా సలహా.

తొమ్మిది మెడికల్ కాలేజెస్ ఉన్నాయి-మన రాష్ట్రంలోని మెడికల్ కాలేజెస్ అన్నిటికి కలిపి ఒక యూనివర్శిటిని నెలకొల్పడానికి ఈ ప్రభుత్వం పూనుకొన్నందుకు అభినందిస్తున్నాను. స్కానింగ్, డయాలిసిస్ మున్నగు సౌకర్యాలు కూడా నెలకొల్పితే ఇతర రాష్ట్రాలకు పోకుండా మన రాష్ట్రంలోనే వైద్య సౌకర్యాలు ఉంటాయని ఆశిస్తున్నాను. గుంటూరు టీచింగ్ హాస్పటల్‌లో మాడ్యులాప్ పెట్టినా కొన్ని శాఖలు దాని క్రిందికి తెచ్చి చేయకపోతే ఉపయోగం ఉండదు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్సు ప్రతి జిల్లా ఆస్పత్రిలో పెడితే హృద్రోగంతో బాధపడే రోగులకు సౌకర్యంగా ఉంటుంది. డ్రగ్ కంట్రోల్ విభాగం క్రింద డ్రగ్ ఇన్స్‌పెక్టర్సు, డ్రగ్ కంట్రోలర్స్ ఉన్నారు. వారిలో కొందరు అవినీతికి పాల్పడి కల్తీ మందులు, నకిలీ మందులు మార్కెటులో అమ్మడానికి అవకాశం ఇస్తున్నారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు ద్వారా మన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం ఇంకా చొరవ తీసుకుని జననాల రేటు తగ్గించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇప్పటికే మన జననాల రేటు వెయ్యికి 30 శాతం ఉంది-20 శాతానికి తగ్గిస్తే జనాభా అదుపు చేసినట్లు అవుతుంది. ఫ్యామిలీ వెల్‌ఫేర్ ప్రోగ్రాంలో ప్రయివేటు డాక్టర్సును కూడా ఇన్‌వాల్వ్ చేస్తే ఇంకా ఎక్కువ అవకాశం కలిగించినట్లు అవుతుంది. ఈ ఆరు పద్దులను సమర్థిస్తూ గౌరవ సభ్యులు ఎంతో విలువైన సూచనలు ఇచ్చారు. వ్యవసాయంలో గిట్టుబాటు ధర లేదు అని అందరూ అంటున్నారు. గిట్టుబాటు ధరకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గం వెతక్కపోతే క్లిష్టమైన పరిస్థితులు వస్తాయి. ఈ పరిస్థితి తట్టుకోడానికి కోపరేటివ్ ప్యాటర్న్‌ను ప్రభుత్వం అదుపులో ఉంచుకుని చేస్తే

గిట్టుబాటు ధర ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇరిగేషన్ విషయంలో-కృష్ణా పశ్చిమ డెల్టాలో బకింగ్‌హామ్ కెనాల్‌కు 40 కిలోమీటర్లవరకు ప్రవాహంలో బ్యాంక్స్ స్కవరింగ్ వచ్చి కాల్వ వెడల్పు అయిపోయి, కాల్వ ప్రక్కన ఉన్న ఇరిగేషన్ ల్యాండ్స్ ముంపుకు గురౌవుతున్నాయి. బ్యాంకులకు సిమెంట్ లైనింగ్ చేస్తే రైతులను రక్షించినవారం అవుతాము. ఇసుక ప్రాంతాలలో ఉన్న కాల్వకు టైల్ ఎండ్ వరకు లైనింగ్ చెయ్యాలి. విద్యుచ్ఛక్తి జనరేషన్ సంతృప్తిగా ఉంది. డిస్ట్రిబ్యూషన్‌లో చాలా లోపాలు ఉన్నాయి. సమర్థవంతంగా పని చేయలేకపోతున్నది. ప్రతి ప్రాంతంలో కంప్లయింట్స్ ఉన్నాయి. యుద్ధ ప్రాతిపదిక మీద విద్యుత్ అవసరాలు తీర్చకపోతే ప్రజలు ఆందోళన చెంది, పంటలు నష్టపోయే పరిస్థితి ఉంది. లో వోల్టేజి సమస్యను పరిష్కరించాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ కొరతను తీర్చి సబ్‌స్టేషన్సు నెలకొల్పే ప్రతిపాదనలు చేపడితేనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయి. మా చెరుకుమిల్లి ప్రాంతంలో ఒక సబ్‌స్టేషను పెట్టాలని మంత్రిని కోరుతున్నాను. ట్రాన్స్‌ఫార్మర్స్ లేక పంప్‌సెట్స్‌కు కనక్షన్సు ఇవ్వక పోవడంవల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామీణ ప్రాంతం 60 శాతం మాత్రమే ఎలక్ట్రిఫయ్ అయింది. ఇంకా 40 శాతం ఎలక్ట్రిఫయ్ చేయాలి. తొందరగా విద్యుదీకరణ చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) : అధ్యక్షా, వైద్య, ఆరోగ్య డిమాండును సమర్థిస్తూ నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. జిల్లా హెడ్‌క్వార్టర్సు, తాలూకా హెడ్‌క్వార్టర్సు మండలి హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రులు ఉన్నాయి. బ్లడ్ బ్యాంక్స్ విషయంలో గ్రూపువారీగా ఉంటుంది-కావలసిన బ్లడ్ దొరకడం లేదు. తాలూకాలలో బ్లడ్ బ్యాంక్స్ గానీ ఎక్స్‌రే గానీ స్కానింగ్ గానీ లేవు. తాలూకా ఆస్పత్రులలో ఇవి ఏర్పాటు చేయాలి. ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ మండలికి ఒకటి ఇస్తామంటున్నారు. ఆ సెంటర్స్‌లో కనీసం 20 పడకలు అయినా ఉండాలి. దానిలో సగం స్త్రీలకు కేటాయించాలి. హెల్త్ సెంటర్స్ కొన్ని ఉన్నాయి-వాటిని ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌గా మార్చాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ధూళిపూడి, కూచినపూడి, అడవదీవిలలో ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ పెట్టాలని కోరుతున్నాను. ఈ హెల్త్ సెంటర్స్‌లో ఒక హెల్త్ విజిటర్, ఒక నర్సు ఉంటారు. ప్రజలకు

వైద్యం చేయాలంటే మందులు సరిగ్గా ఉంచడం లేదు. ఆ మందులు కూడా స్టాండర్డ్ అయిన మందులు ఉండడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రులలో ఇచ్చే ట్యాబ్లెట్స్ పట్టు కుంటే తునిగిపోతున్నాయి. స్టాండర్డ్ మందులు ఆస్పత్రులకు అందజేయాలని కోరు తున్నాను. కుటుంబ నియంత్రణ పెట్టిన తరువాత ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు అని ప్రచారం చేస్తున్నాము. ఈ పుట్టిన పిల్లలకు సరైన మందులు దొరకడం లేదు. టీకా మందులు పోలియో మందులు సరిగ్గా అందించలేక పోతున్నాము.

పిల్లలను జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఉంది కనుక వారికి కావల సిన, మందులు సప్లయి చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత యీ మసూచికం మహమ్మారిని పారద్రోలడం జరిగింది. ఇప్పుడు మన రాష్ట్రంలో పైలేరియా మరియు మలేరియా వ్యాధులు యెక్కువగా కనిపిస్తున్నాయి. ఈ ఫైలేరియా వ్యాధి మనుష్యులను వికృతాకారంగా చేస్తున్నది. కనుక యీ వ్యాధులను నిర్మూలన చేయాలి. అంతేకాకుండా క్షయ, కేన్సర్ రెండు భయంకరమైన వ్యాధులు ఉన్నాయి. క్షయ, కేన్సర్ యీ రెండు యెక్కువగా 75 పర్సంటు స్త్రీలకు వచ్చి వారు మరణించడం జరుగుతోంది. క్షయ అనే జబ్బు నయం చెయడానికి రెండు శానిటోరియమ్స్ ఉన్నాయి. ఒకటి, మదనపల్లిలో, రెండవది, మంగళగిరిలో ఉంది. వాటిలో పడకలు యెక్కువగా ఉండాలని, మందులు యెక్కువగా సప్లయి చేయాలని కోరుతున్నాను. మా గుంటూరు జిల్లా నుంచి కృష్ణా జిల్లా నుంచి మంగళగిరి శానిటోరియంకు పంపించ డం జరుగుతోంది. కనీసం 6 మాసాలు ట్రీట్‌మెంటు యిచ్చిన తర్వాత ఆ శానిటో రియమ్స్‌కు అవసరం అయితే పంపించాలని కోరుతున్నాను. అంతేకాదు. యీ క్షయ వ్యాధి చాలా భయంకరమైనది కాబట్టి ప్రతి జిల్లాకు ఒక శానిటోరియం పెట్టాలని, ఒకవేళ ప్రతి జిల్లాకు పెట్టడానికి వీలుకాకపోతే యెక్కడయితే పరిశ్రమలు, ఫ్యాక్టరీస్ ఉన్నాయో అక్కడ యీ క్షయ వ్యాధి రావడానికి అవకాశం ఉంది కనుక అక్కడ తప్పకుండా యీ శానిటోరియమ్స్ యేర్పాటు చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా భయంకరమైన యింకొక వ్యాధి కేన్సర్, యిది కూడా 75 పర్సెంటు స్త్రీలకు యెందుకు వస్తున్నదో, యిక్కడ సభలో శాసన సభ్యులలో డాక్టర్లు కూడా ఉన్నారు కనుక వారు చెప్పవలసిన అవసరం ఉంది. మనము చంద్రమండలంలోకి వెళ్లే యీ రోజులలో కనీసం యీ కేన్సర్ వ్యాధిని నిర్మూలన చేయడానికి మందులు

తెలుసుకోలేకపోయినాము. మన రాష్ట్రంలో యెంతోమంది విద్యావేత్తలు, సైంటిస్టులు ఉన్నారు కనుక దీనికి మందులు కనిపెట్టడానికి కొన్ని నిధులు కేటాయించి పరిశోధనలు జరిపించాలని కోరుతున్నాను. ఇంకొక విషయం యేమిటంటే యీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తుడిచేవారు, నైట్‌వాచర్స్ లేరు కనుక ఆ పోస్టులను వెంటనే ఫిలప్ చేయాలి. ఇంకొక విషయం యేమిటంటే హాస్పిటల్స్‌కు వెళ్లాలంటే రవాణా సౌకర్యాలు సరిగాలేవు. ఎందుచేతనంటే నా నియోజకవర్గంలో విశ్వేశ్వరంలో మరియు యింకా రెండు,మూడు ప్రైమరీహెల్తు సెంటర్స్ ఉన్నాయి. కాని ఆ హెల్తు సెంటర్స్‌కు వైద్యం కొరకు పోవాలంటే అక్కడ రోడ్లు లేక రవాణా సౌకర్యానికి యిబ్బందిగా ఉంది. కనుక ముందు అక్కడ రోడ్లు వేయించి తర్వాత బస్సులను నడిపించాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ (పెనుగొండ) : అధ్యక్షా, యీనాడు యీ డిమాండ్స్‌ను సమర్థిస్తున్నాను. భారీ మధ్యతరహా సేద్యపు నీటి అమాత్యులు శాసన సభలో ప్రవేశపెట్టిన యీ బడ్జెటుపై కొన్ని సూచనలు వేయవలసిన అగత్యం ఉంది. ముఖ్యముగా భారీ సేద్యపు నీటి పథకాలకొస్తే తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖ, విజయనగరం మెట్ట ప్రాంతములను సస్యశ్యామలం చేయడానికి దోహదపడే పోలవరం ప్రాజక్టు నిర్మాణాన్ని యీ బడ్జెటులో ఉదహరించలేదు.

కేంద్ర ప్రభుత్వ సాంకేతిక ఆమోదాన్ని సత్వరమే పొందేలా తీవ్ర ప్రయత్నాలు చేసి యీ ప్రాజక్టు నిర్మాణానికి, తగినన్ని నిధులు ఈ సంవత్సరములో కేటాయించగలరని మంత్రిగార్ని తమ ద్వారా కోరుతున్నాను.

ఇక మధ్యతరహా నీటి పారుదల పథకాలకొస్తే పశ్చిమగోదావరి జిల్లాలో యెర్రకాలువ పథకము జల్లేడు, తమ్మిలేరు పథకాలు నిర్మాణదశలోనే అసంపూర్తిగా మిగిలి ఉన్నవి. యుద్ధప్రాతిపదికపై యీ పథకాలు పూర్తి చేయడానికి తగినన్ని నిధులు సమకూర్చి, పశ్చిమగోదావరిలో మెట్ట ప్రాంతములలోని సన్నకారు రైతులను ఆదుకునగలరని కోరుతున్నాను. ఎందరో అమరజీవుల ఆత్మాహుతివల్ల యెట్టకేలకు సిద్ధించిన విశాఖ ఉక్కు కర్మాగారానికి, నీటిసరఫరాకై నిర్దేశించిన యేలేరు రిజర్వాయరు పథకము మందకొడిగా సాగడము. ఈ సంవత్సరములో కేవలము పది కోట్ల

రూపాయలు మాత్రమే కేటాయించడం చాలా శోచనీయము, వేలాది రైతులు ఈ ప్రాజక్టు నిర్మాణములో భూములు కోల్పోయి దిక్కు తోచక ప్రభుత్వము యిచ్చే నష్టపరిహారము కోసము యెదురుచూస్తున్న ఈ తరుణంలో కనీసము ఈ సంవత్సరములో ఇరవైదు కోట్లు రూపాయలు అయినా ఈ ప్రాజక్టు నిర్మాణమినకు కేటాయించగలరని తమ ద్వారా గౌరవనీయులైన మంత్రిగారిని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో భారీ సేద్యపు నీటి ప్రాజక్టు, వంశధార రెండవ దశ నిర్మాణానికి వీలైనంత త్వరలో ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, నిర్మాణ కార్యక్రమము చేపట్టగలరని తమ ద్వారా మంత్రిగారిని కోరుతూ ఈ యిరిగేషన్ పద్దులను సహృదయముతో బలపరుస్తున్నాను.

ఇక ఎర్ర కాలువ ప్రాజెక్టును గురించి చెప్పాలి. పశ్చిమగోదావరి జిల్లాలో ఎర్రకాలువ ప్రాజక్టు నిర్మాణం నత్తనడకగా ఉన్నది. 1983లో ఎర్రకాలువ వరద వల్ల వచ్చిన జలప్రళయంలో పశ్చిమగోదావరి జిల్లాలో 200 కోట్లు రూపాయలు నష్టం సంభవించినది. అందువల్ల ఎర్రకాల్వ ప్రాజెక్టు 1, 2 సంవత్సరములలో యుద్ధప్రాతిపదికపై నిర్మాణం చేయుటకు తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుచేతనంటే అది మెరక ప్రాంతం. ఈ ఎర్రకాల్వ ప్రాజక్టు నిర్మాణం జరగకపోతే యెప్పటికప్పుడు రైతుకు నష్టం కలగడం, తర్వాత రైతుకు యీ పంట తప్ప రెండవ ఆధారం లేదు. ఇది మా తాతలు, తండ్రిగారి టైము నుంచి కాకుండా మా తరానికి కూడా అది అయ్యేటట్లుగా లేదు. అది యిప్పటికి పూర్తి కాలేదు ఎప్పటికప్పుడు మనము యిచ్చేది ఆ సిబ్బంది జీతాలకే సరిపోతున్నది కనుక దీనికి రూ.3 లేక 4 కోట్లు ఒకేసారి యిస్తే తప్ప పని పూర్తి కాదు.

తర్వాత ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. వైద్య ఆరోగ్యశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండు, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణము, పంచాయితీ శాఖ యీ నాలుగు, డిమాండులను సమర్ధిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. రాష్ట్రాన్ని 1104 మండలాలుగా విభజించడం జరిగింది. 613 మండలాలలో ఏదో ఒక ఆరోగ్య కేంద్రం లేదా ప్రధానకార్యస్థానంలో, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పెడుతున్నందులకు తమ ద్వారా మంత్రివర్యులను అభినందిస్తున్నాను.

ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలకు మందులు సరఫరా సక్రమంగా తగినం

తగా జరుగుట లేదు. ఆయుర్వేద మందులు తగినంతగా సరఫరా చేయుట చాలా అవసరం. ఇదివరకు రు. 20 వేలు యిచ్చే వారు యిప్పుడు 30 వేలకు పెంచినందుకు చాలా సంతోషం.

పశ్చిమగోదావరి జిల్లా తణుకు తాలూకా, నరసాపురం తాలూకాల్లో బోదకాలు వ్యాధి ఎక్కువగా వ్యాపించి ఉన్నది. ఈ రెండు తాలూకాలలో కొన్ని వేలమంది బాధపడుతున్నారు. ఈ రెండు తాలూకాలకు మధ్యలోవున్న పెనుగొండలో బోదకాలు నియంత్రణ పరిశోధన కేంద్రమును యేర్పాటు చేయించవలసిందిగా వైద్య శాఖామాత్యుల వారిని కోరుతున్నాను.

కుష్టు మరియొక భయంకరమైన వ్యాధి. ఈ కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం తీసికొంటున్న చర్యలు మిక్కిలి ప్రశంసనీయము, కుష్టునివారణకు మరింత శ్రద్ధతో వేగముగా పరిశోధనలు చేయించుటకు కృషి చేయవలసిందిగా వైద్యశాఖామాత్యుల వారిని కోరుతున్నాను. ఈ కుష్టు వారి పిల్లలకూ ప్రత్యేకముగా ఒక సేవాసదనములాంటిది ఉండుట చాలా మంచిది.

00 P.M. విశాఖపట్టణంలో ప్రేమసమాజము యొక్క సేవా భాగములో కుష్టు వ్యాధి చికిత్స చేస్తున్నారు. అమెరికా నుంచి మందులు తెప్పించి వారు చాలా శ్రద్ధగా వైద్యము చేస్తున్నారు. అక్కడ కుష్టు వ్యాధి కనపడడం లేదు. అట్లాగే ప్రభుత్వము కూడా కుష్టు వ్యాధి నిర్మూలన కొరకు మందులు సేకరించి వారి యొక్క పిల్లలను కాపాడాలని కోరుతున్నాను. వేమనయోగి యోగ పరిశోధన సంస్థకు కీర్తిశేషులు రామానంద యోగిగారు డైరక్టరుగా ఉండేవారు. ఆయన అలంపురం వాస్తవ్యులు. మా ప్రాంతముతో యోగాసనాలు చేశారు. ఆయన భూమిలో 15 రోజులుండి బయటకు వచ్చారు. వారు వ్యాయామ పరిశోధన చేశారు. వారు దీనిని చాలా అభివృద్ధి చేసినారు. పిల్లల మానసిక శక్తి పెంపొందించడానికి ఈ యోగసనాలు చాలా ఉపయుక్తంగా ఉంటాయి. స్కూల్సులో వేమన యోగ విద్య వ్యాయమము ఏర్పాటు చేయవలెను. సికింద్రరాబాదులో వేమనయోగి పరిశోధనా సంస్థకు అయిదు లక్షల రూపాయలు యిస్తున్నారు. అయిదు లక్షలు కాకుండా 10 లక్షల రూపాయలు శాంక్షను చేయాలని కోరుతున్నాను. 20 లక్షల జనాభాకు ఇదివరలో ఆస్పత్రి ఉండేది. 'ఇప్పుడు 50 వేల మందికి ఒక ఆస్పత్రిని ఏర్పాటు చేయడం చాలా హర్షించ

దగిన విషయం. హాస్పిటల్స్‌లో చాలా చోట్ల డాక్టర్సు లేరు. సర్వీసు కమీషను ద్వారా సెలక్టు చేయడంలో ఆలస్యమవుతున్నది. మంత్రిగారు వెంటనే ఆస్పత్రులలో డాక్టర్సుని నియమించాలని కోరుతున్నాను. ట్రైబల్ ఏరియాలలో కూడా గిరిజనులకు ఆస్పత్రి సదుపాయాలు కలిగించడానికి ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలి. వీకరు సెక్షన్సు గర్భిణీ స్త్రీలకు, 8, 9 మాసాల వారికి ప్రసవం అయిన ఒక నెల వరకు 40 రూపాయలు సహాయం యిస్తున్నందుకు హర్షించదగ్గ విషయం. తెలుగుదేశం ప్రభుత్వం లేడీ డాక్టర్సును ఎక్కువగా నియమించాలని కోరుతున్నాను. ఈ రోజున సమర్పించిన డిమాండ్సును నేను సమర్థిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ : స్త్రీలకు ఎక్కువ సమయము యిచ్చారు. నా వరకు వచ్చే వరకు అయిదు నిముషాలే యిస్తున్నారు. పక్షపాతము వహిస్తున్నారు.............. మన రాష్ట్ర జనాభా ఆరున్నర కోట్లు ఉంది. ఆస్పత్రులలో 20,315 పడకలు ఉన్నాయి. గవర్నమెంటు లెక్కలు ప్రకారంగా సుమారుగా తెలిసినది. అంటే రాష్ట్రములో 5000 మంది. జనాభాకు ఒక పడక ఉన్నట్టు అన్న మాట. దీనివల్ల జబ్బులు వచ్చిన సామాన్య రోగులకు ఆస్పత్రులలో, ఏమి చికిత్స జరుగుతుందో ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆస్పత్రుల వెంబడి తిరుగలేక వారు పడే పరిస్థితులు వర్ణణాతీతం. మన రాష్ట్రములో ఔట్ పేషెంట్ ఒక్కొక్కరికి ఒక రూపాయి చొప్పున, ఇన్ పేషెంట్‌కు నాలుగు రూపాయలు చొప్పున రోజుకు మన ప్రభుత్వము మన రాష్ట్రములో ఖర్చు పెడుతున్నది. ఈ ఖర్చు అంతా సక్రమమైన పద్ధతిలో జరగడం లేదు. మీరు యిచ్చే డబ్బు సరిపోయే పరిస్థితిలో లేదు. ఈ పరిస్థితులు ఉన్నట్లయితే ఆస్పత్రులు ఏ రకంగా నడుస్తాయో ఆలోచించండి. డాక్టరు రోగుల రేషియో ఎలా ఉందో ఆలోచించినట్లయితే 11,398 పేషెంట్స్‌కు ఒక డాక్టరు ఉన్నారు. 11,819 మంది పేషెంట్స్‌కు ఒక్క నర్సు ఉన్నారు. జనాభా లెక్కల ప్రకారం జనాభాకు సరిపడ్డ డాక్టర్సు ఆస్పత్రులలో లేనందువలన నర్సులు / జనాభా లెక్కలు ప్రకారం కావలసినంత మంది లేనందువలన యిచ్చి నటువంటి నిధులు సక్రమంగా వినియోగించనందువలన ఆస్పత్రులలో రోగుల బాధ వర్ణనాతీతం. ఆస్పత్రులలో వుండే అంబులెన్సులలో 50 పర్సంటు చెడిపోయి ఉన్నాయి. గర్భిణీ స్త్రీలను తీసుకుని వెళ్లాలన్నా సమయానికి అంబులెన్సు దొరకని దుర్భర పరిస్థితులు ఉన్నాయి. మన రాష్ట్రంలో 137 ఎక్స్‌రే

ప్లాంట్సు ఉంటే 85 నుంచి 90 ఎక్స్‌రే ప్లాంట్స్ సరిగా రన్ అవుతున్నాయి. మిగతావి చెడిపోయాయి. చెడిపోయినటువంటి ఎక్స్‌రే ప్లాంట్స్ రిపేరు చేసే పరిస్థితి లేదు. వీటికి నిధులు కేటాయించి ఆ ప్లాంట్సు సరిగా పని చేసే విధానము చూడాలని అని, ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రిగారిని కోరుతున్నాను. మందుల కొరత, డాక్టర్సు కొరత, నర్సుల కొరత బాగా ఎక్కువగా వుంది. వారు మండలానికి ఒక ఆస్పత్రి అని అంటున్నారు. వారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఇప్పుడున్న ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులో ఒక ఆస్పత్రి ఉందా అని అడుగుతున్నాను, జిల్లా హెడ్‌క్వార్టర్సులో మందులు కొరత లేకుండా, డాక్టర్సు ఉండే పరిస్థితులున్నాయా అని అడుగుతున్నాను. దీనికి వారు సమాధానం చెప్పలేరని కూడా చెబుతున్నాను. పబ్లిక్ సర్వీసు కమీషను డాక్టర్సు ఇంటర్వ్యూలు చేసే విషయాలలో కుంభకోణాలు జరుగుతున్నాయి. వీటిని నిరోధించవలసిన అవసరం ఉంది. రోగులకు మందులు యిచ్చే ఏర్పాట్లు సక్రమంగా జరిగేటట్లు చూడండి. మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధిచిన విషయం ఇది. వారి డిపార్టుమెంటుకు సంబంధించిన ఎంప్లాయీస్‌తోను, ప్రజా ప్రతినిధులతోను ఎడ్వైజరి కమిటీలు వేసుకుని సమావేశాలు జరుపుకుని వారి సలహాలు తీసుకుని వారికున్నటువంటి ఇబ్బందులు గురించి చర్చించి చర్యలు తీసుకోవలని కోరుతున్నాను.

ఇక నీటి పారుదల సమస్య చాలా ముఖ్యమైన సమస్య. తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలు అని నేను అనడములేదు గాని ఒక్కొక్క ప్రాంతములో ఒక్కొక్క ఆందోళన చాలా జటిలంగా ఉంది, వారు చెప్పే మాటలు వేరుగా ఉన్నాయి. వారు కేటాయించే నిధులు చూస్తే చెప్పే మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన ఉండడం లేదు. కాని వారు చెప్పే మాటలలో ఏకీభవించడానికి సిద్ధముగా లేను. తెలంగాణా ప్రాంతములోని అదిలాబాదు జిల్లాలోని వట్టివాగు, శ్రీరాంసాగర్‌కు వారు కేటాయించిన నిధులు చాలా స్వల్పము. ఈ విషయంలో గత ప్రభుత్వాలు మోసము చేసినవి, వట్టివాగు ప్రాజెక్టుకు సంవత్సరానికి 5 కోట్ల రూపాయలైనా కేటాయించితేనే ఈ ప్రాజెక్టును మూడు నాలుగు సంవత్సరాలలో పూర్తిచేయగలుగడానికి అవకాశం ఉంటుంది. అచ్చట వ్యవసాయాభివృద్ధి కొరకు ఈ ప్రాజెక్టుకు నిర్మాణ కార్యక్రమమును త్వరితగతిని చేపట్టాలని కోరుతున్నాను. బలిమెల ప్రాజెక్టు కోసము ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. లిఫ్ట్ ఇరిగేషను, చెరువుల మైనరు

ఇరిగేషనుల కొరకు అత్యంత ప్రాధాన్యము యివ్వవలసిన అవసరం ఉంది. అనేక చెరువులకు మరమత్తులు చేయాలి. పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల నిధులు లేవని అంటున్నారు జిల్లా ప్లానింగు బోర్డులు తీర్మానాలు చేసినా డబ్బు లేదని అంటున్నారు. 50 పర్సెంటు డబ్బు అధికారులు తమ స్వప్రయోజనాల కోసము వాడుకుంటున్నారు, చీఫ్ ఇంజనీరు, సూపరింటెండింగు ఇంజనీర్లు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంటు ఇంజనీర్లు 1000 రూపాయలనుంచి 3,000, 4,000 జీతాలు తీసుకునే వారి యిండ్లు సోదా చేయండి, లక్షలాది రూపాయలతో పెద్ద పెద్ద భవంతులు కట్టారు. రెండు కార్లు మెయిన్‌టెయిన్ చేసే అధికార్లను తయారు చేశారు. 60 టు 70 పర్సెంటు దాకా కమీషను వ్యాపారం పోతూ వుంది. దీని విషయములో ప్రభుత్వము దూరదృష్టితో ఆలోచించి స్పష్టమైన విధానం అవలంబించవలసిన అవసరం వుంది. లో వోల్టేజి సమస్య బాగా వుంది. హరిజన వాడలలో కరెంటు సప్లయి సమస్య బాగా ఉంది. ఆదిలాబాదు, శ్రీకాకుళం జిల్లాలలో యస్ సి వెల్స్ తెచ్చారు కాని వాటికి ట్రాన్సుఫార్మర్సు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. రైతులకు సహకార సంఘాల ద్వారా రుణాలు యిచ్చారు. వాటి మీద వడ్డీకి వడ్డీ చక్రవడ్డీ వేయడం వలన రైతులు అప్పులు తీర్చలేని పరిస్థితిలో ఉన్నారు. సహకార సంఘాల అప్పులు రద్దు చేయాలి. మన రాష్ట్రములో కరువు తాండవము చేస్తున్నది. వర్షము గురించి ప్రజలు ఆకాశము వైపు చూస్తున్నారు. ఇప్పుడు ఎండ తీవ్రత బయట ఎండా కాలం కంటె ఎక్కువగా ఉంది. ఈవాళ ఇక్కడ మనకు చల్లగా వుంది. బయటకు వెళ్ళి 5 నిముషాలుంటే వారు ఎండ తీవ్రత ఎంత వుందో తెలుస్తుంది.

అడవుల గురించి ఎవరూ ప్రస్తావించలేదు. ఎజెండాలో అడవుల గురించి వుంది. అడవులలో కలప దొంగతనంగా అధికారులే టేకుకలప లారీలులారీలు ఎత్తి పంపిస్తున్నారు. అదే ఒక చిన్న రైతు దడి కట్టుకోవాలనో, పందిరి వేసుకోవాలనో కట్టె తెచ్చుకుంటే, లంచాలు అడుగుతున్నారు. ఇవ్వకపోతే అరెస్టు చేయడమో, కొట్టడమో చేస్తున్నారు. ఇది అంతంలేని పద్ధతిలోవుంది. నిధులు కేటాయింపులు సక్రమంగాలేవు. తగినన్ని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. హనుమంతు (పాలేరు) : అధ్యక్షా, ఇరిగేషన్ గురించి, విద్యుచ్ఛక్తి గురించి మాట్లాడారు. అన్ని లెక్కలలో అన్ని రూపాల్లో మాట్లాడారు. వ్యవ

సాయం చేసుకొనే పేద రైతుకు బావికి విద్యుచ్ఛక్తి యివ్వాలంటె 5-10 సంవత్సరాలు ఆఫీసుచుట్టూ త్రిప్పుకొంటున్నారు. పండించిన పంటలు, పెట్టిన ఖర్చులకే సరిపోతున్నాయి. ఇకరైతు ఎపుడు లాభపడతాడు? అనేక రకాలుగా రైతులు యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోటార్లు తెచ్చుకుంటే విద్యుచ్ఛక్తి వుండదు. విద్యుచ్ఛక్తి వుంటే లో ఓల్టేజితో అవి కాలిపోతున్నాయి. పంటలసు నీరులేక ఎండిపోతున్నాయి. చివరకు రైతు నష్టపోతున్నాడు. దానికి సంబంధించిన విద్యుచ్ఛక్తి అధికారులు శ్రద్ధ తీసుకొని రైతుకు ఉపయోగపడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో అల్పారు ఇరిగేషన్ ప్రాజెక్టు వుంది. సంవత్సరానికి దానిమీద 50-30 వేల రూపాయలు ఖర్చు చేయాలి. కాని 2 వేలు కూడా ఖర్చు చేయకుండా అధికారులే, కంట్రాక్టర్లతోబాటు ఏకంగా భోజనం చేస్తున్నారు. అటువంటి దానిమీద ప్రభుత్వము శ్రద్ధ తీసుకొని అధికారులు తప్పులు చేశారని తెలిసినపుడు వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవలెనని మీ ద్వారా కోరుతున్నాను.

ఆసుపత్రులకు సంబంధించి చాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు. గ్రామాలలో వున్న ఆసుపత్రులలో మందులుండవు. మందులుంటే నర్సులు గాని, కాంపౌండర్లుగాని, లేదా డాక్టర్లు గాని వుండరు. వున్న మందులను అమ్ముకోవడం, ఎక్స్‌పయిరి అయిన మందులను ఆసుపత్రులలో పెట్టడం కూడా జరుగుచున్నది. నేను జిల్లా పరిషత్తు ప్లానింగ్ బోర్డుమీటింగులో కూడా ఒక మందు సీసా తెచ్చి అధికారులకు చూపించడం జరిగింది. పేద వారంటే గ్రామీణ ఆసుపత్రులలో మరీ నిర్లక్ష్యము చూపిస్తున్నారు. ఏదో ఒక రంగు నీరు సీసాలో పోయడం పంపడం జరుగుచున్నది. కాస్త తెల్లగా, డాబుసరిగా పోయిన వారికి మాట్లాడకుండా ఆసుపత్రిలో బెడ్స్‌ఏర్పాటు, మంచి మందులు ఇచ్చే ఏర్పాటు, అన్ని సౌకర్యాలు చేస్తారు. హరిజన, గిరిజనులకు ఏ మాత్రం సౌకర్యములేదు.

గ్రామాల్లో టి.బి. కేసులు, లెప్రాసీ, మలేరియా వంటి వ్యాధులు విపరీతంగా వుండి సరియైన ట్రీట్‌మెంట్ అందుబాటులోలేక ముఖ్యంగా పేద రోగులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ రోగాలకు సంబంధించిన మందులను, స్పెషలిస్టులను తరచు గ్రామాలకు వచ్చి పరీక్ష చేసి ట్రీట్‌మెంట్ ఇచ్చే ఏర్పాటు చేయాలని

మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. టి. బి. మందులు వుండవు. గ్రామాలలో ఆయుర్వేద, హోమియోపతి ఆసుపత్రులను స్థాపించి, డాక్టర్లను, మందులను సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను. హోమియోపతి మందులు దేశంలో చాలా చోట్ల ఉపయోగిస్తున్నారు. ప్రచారంకూడా చేస్తున్నారు. కాని ఆసుపత్రులులేవు.

మండలాల ఏర్పాటుకు చాలా సంతోషం. ఆసుపత్రులలో మందులు, డాక్టర్లు వుండాలి. ఉదాహరణకు ఖమ్మం జిల్లాలో 59 సెంటర్సులో డాక్టర్లు లేరు. అటువంటి చోట్ల డాక్టర్లను పెట్టి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని, ఇది ప్రభుత్వము యొక్క విద్యుక్త ధర్మమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

Dr. Md. Vizarat Rascol Khan : Mr. Speaker, Sir, It is said that the Government is going to establish a Medical University, but the modalities have nct been made clear. I think there should be uniform standard for medical universities.

According to accepted norms there should be one Doctor for one thousand population. We have more than 15 lakhs population, but what is the number of Doctors available? It is so disproportionate. There is perhaps one for ten thousand.

Women in family way suffer a lot for want of Departments of gynaecology and Obstetrics, and also as there are not sufficient number of maternity homes in the City, rather in the entire State. If fullfledged maternity centres cannot be opened for the pregnant women atleast a number of Small units should be established at various places. This is necessary to ease pressure on the lone Osmina and Victoria Zanana Hospitals in Hyderabad.

With regard to cancer patients I may state that Mehdi Nawaz Jung Cancer Hospital is not enough to take care of all the patients. Specialists, M.S. Doctors should be posted and arrangement for chemotherapy drugs should be made. I may mention, in Tamilnadu only, there are 30 Cobalt Units, In Hyderabad there are two only in the Cancer Hospital. I suggest that more such units should be had in each of the teaching hospitals, bringing it to 30.

With regard to lepers I may bring to the notice of the Government that the incidence of leprocy is higher in Andhra Pradesh, and there being no home for them, and no medical care, they are roaming about in streets and big bazars. They can be seen even around Osmania General Hospital and the High Court. I request that a sufficiently big Leper Home may be established and they should be sent to that Home. For this purpose, a law may be passed and they may be prohibited from roaming in the streets and busy bazars. Whatever medicines are given once a way, they being poor, sell the drugs away, for their subsistence. Therefore, they should be kept in a Home, where food, shelter, and medicines should be provided.

Coming to Mandal Hospitals, it is a good scheme, if one hospital is there for each mandal. 1104 mandals are going to come up, but only 613 clinics are expected to come up. More hospitals, clinics or health centres should be established, but in any case there should be some medical facility or the other available in each mandal.

I think it is not clear as to what is the pattern this Government is going to take up ; whether for every mandal they are going to take up P.H.C., or they wanted to make up with local dispensary; or they are making a 30 bedded hospital or they are going to take up dispensaries. It was not made clear. So I suggest that it should be clear and the pattern should be very very clear. It was said that in 334 mandals they are going to meet the requirements. with 100 P.H Cs and 224 dispensaries. But what is the pattern that this Government is following to provide? Whether they are providing P.H.Cs., or dispensaries on the basis of political pressures or on what pattern. It is not clear But this Government is clearly telling that they are going to establish by the end of this year. Whether the Government has taken up the construction work for these P.H.Cs., and Dispensaries-it is not clear. So, I suggest that the Government should take up the work immediately and they should establish the Primary Health Centres as well as dispensaries in proper time,

Regarding the Primary Health Centres and Dispensaries, even life saving drugs are not available. Only APC powder, tinctures

and benzevites are available. I suggest that the P.H.Cs. Should be taken care of and a'least life saving drugs should be given to them. As no anti-biotics are available, I think, the Government should take interest and they should improve the P.H.Cs.,

Regarding Immunisation Programme, the Government is not taking care properly with regard to the Immunisation schedule and I wanted to be very specific in this. The arrangements to keep the drugs in cold containers at the P.H Cs. are paralysed, with the result they are not functioning. People who are all to get immunisation drugs, they are being given impotent drugs. Because the workers take the drugs in their pockets and give to the patients in P.H.Cs, With the result, whatever drugs are provided they are not potent. Therefore the cold containers system should be provided and proper care should be taken. Now the Government is telling that they wanted to take up a Drug Manufacturing Unit in collaboration with the private manufacturers. I think this is not a good suggestion of the Government to start drugs unit with the private manufacturers. If the Government is having money, they should take up the project independently and they should not encourage the private people, because it leads to malpractice and corruption.

Regarding Diet Canteen, it was not made clear by the Government, as to whether the Government is prepared to take up Diet Canteen themselves or it would be managed by private contractors. I think making the hospital into a dining hall, is not advisable. Because we do not have even the space for dining hall and whatever the diet the patients are getting now. it is only for the poor patients. If the Government is going to maintain a diet canteen and if these patients have to go to this dining hall, I do not think they would go, because most of the patients who come to the hospital are very very poor and the first line of treatment is bed rest. So we cannot force the patients to go to the dining hall of the diet canteen for food. Now the contractors are there since so many years and the patients are getting food. Of course when some patients are hospitalised in cubicals, they are not getting hospital food. I suggest that the Government should not impose this condition because it will lead to corruption and malpractice with the result, the hospi-

tal will become a mess and the Government will not be in a position to control; because ir will have to control a lot of staff. As it is, even nurses are less in number and they are meant for taking care of the patients but they will be always busy. So I suggest that these things should not be encouraged by the Government and that the patients who are very poor, should be given proper diet and this is the practice for so many years. They are taking free diet and the Government should not charge anything for this.

Lastly I suggest that the Government should say as to what drugs they are going to manufacture, since they have brought to the notice of the House that 200 drugs would be manufactured. I also suggest that the Government should take care about lepers,as well as supply of chemo-therapy drugs. X-ray plants and encourage Unani medicines. In Unani system of treatment, there are so many good medicines and the treatment is good,

So, being a doctor by profession, I suggest that the Unani medicine system should be encouraged and they should be given proper treatment,

డా. ఆర్. రవీంద్రనాధ్‌రెడ్డి : అధ్యక్షా, ఈ 21 డిమాండ్లు మీద 242 కోట్లు అడగడం చాలా ఉచితముగా ఉంది. అయితే కొన్ని చేదు నిజాలు చెప్పవలసిన అవసరం కూడా ఎంతైనా ఉంది. మనం హైదరాబాదులో తరువాత పెద్ద పెద్ద పట్టణాలలో నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జనరల్ సర్జరీ, సూపర్ సర్జరీ, సూపర్ స్పెషాలిటీస్ అని మనం ఏర్పాటు చేస్తున్నాము. అదే విధంగా కార్డియా సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఇవి అన్నీ మనం ఇక్కడ చేయడానికి ఏర్పాటు చేస్తున్నాము. 20 పర్సెంటు పాపులేషన్ నివశించే చోట ఇవి అన్నీ ప్రొవైడు చేస్తున్నాము. మిగతా 80 పర్సెంటు పాపులేషన్ నివశించే గ్రామాల పరిస్థితి ఒకసారి మనం ఆలోచిస్తే, అక్కడున్న ప్రయిమరీ హెల్తు సెంటరు వ్యవస్థ ఒకసారి ఆలోచన చేస్తే, ఇతర తాలూకా హాస్పటల్స్ వ్యవస్థ చూస్తే నిజంగా హృదయావిదారకంగా ఉందని చెప్పక తప్పదు. ప్రయిమరీ హెల్తు సెంటరు బిల్డింగు మాత్రము నామ మాత్రంగా ఉంటుంది. డాక్టరు ఉండడు. అన్నీ సర్వే. మిక్చర్లు తప్పించి వేరే మందులు దొరకవు. ఒకవేళ మందులు ఇచ్చినా అవి నెలకో

15 రోజులతో సరిపడేవి సప్లయి చేస్తారుగాని సంవత్సరం పొడుగునా సప్లయి ఉండదు. ముఖ్యమైన మందులు ఇవ్వడంలేదు. ఎక్స్‌పర్ట్సు, డాక్టర్సు అందరు సిటీలలో ఉంటారు. మరి అక్కడ నుంచి ఇక్కడికి రావడానికి మామూలు వ్యక్తికి ఎంత ఖర్చుతో కూరుకున్న సనో మనం ఆలోచించాలి. తాలూకా స్థాయిలో ఎక్స్‌పర్ట్సుని ఆ ప్రమాలజిస్టుని పెట్టవలసిన అవసరం ఉంది. అవి అన్నీ బాగా ఉన్నాయి. డాక్టర్ల పోస్టులను ఫిలప్ చేయాలని ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. అది మంచి ఆలోచన. కాని డాక్టర్లు అందరు గ్రామాలకు వెళ్లి ప్రయిమరీ హెల్తు సెంటర్సులో పని చేస్తారనే నమ్మకం లేదు. కారణం, ఎం.బి.బి.ఎస్. పాస్ అయి కొత్తగా ప్రాక్టీసు పెడతాము అనుకున్న డాక్టర్లకు మొట్టమొదటగా ఎల్.ఎం.పి., ఆర్.ఎం.పి. డాక్టర్లు కాంపిటీషన్ ఉంటారు. వారు ఎక్కడ నుంచి ఆ సర్టిఫికెట్లు సంపాదించుకున్నారోగాని ఎట్రాక్టివ్ బోర్డులు పెట్టుకుని గ్లాసు పానల్సు లోపల బ్రహ్మాండమైనటువంటి బోర్డులు సెక్సాలజీ మొదలైనా చికిత్సలు జరపబడును అని ఉంటాయి. ఎం బి.బి.ఎస్. డాక్టరు అప్పటికప్పుడు పోయి ప్రాక్టీసు పెడితే వారి దగ్గరకు పేషెంట్సు రారు. అక్కడ మందుతీసుకోడానికి ప్రయత్నం చేయరు. అటువంటి అన్ హెల్దీ కాంపిటీషన్ ఉంటుంది. డాక్టర్లు విలేజస్‌కి పోయి ప్రాక్టీసు చేయాలి, సర్వీస్ చేయాలి అని మనం స్లోగన్సు ఇస్తున్నాము. కాని ఇక్కడ జరిగేది మాత్రం అన్‌హెల్దీ కాంపిటిషన్. అక్కడ జరిగే అన్యాయం కూడా మీకు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్కడ ఆ ఎల్.ఎం పీస్. ఆర్.ఎం.పీస్ చేసే పని ఎమిటంటే క్విక్ ట్రీట్‌మెంటు. ఇన్‌జెక్షన్ ఇచ్చిన తక్షణమే రోగము తగ్గిపోతుంది, పెన్సిలిన్ మొదలైన అనేక కాస్టిలీ ఇంజెక్షన్ ఒక చిరంజిలోకి ఎక్కించి ఇన్‌జక్షన్ ఇవ్వడంతో, వెంటనే డిసీజ్ తగ్గడంవల్ల వారిమీద ప్రజలకు గురి ఏర్పడుతుంది. ఎం.బి.బి.ఎస్ డాక్టరు సైంటిఫిక్‌గా చేయడంవల్ల వీరికి ఇటువంటి అన్ హెల్దీ కాంపిటీషన్ ఉంటోంది. ఇర్రెగ్యులర్, ఇంప్రోపర్ ట్రీట్‌మెంటువల్ల ఇమ్యునిటీ డెవలప్ అయ్యే అవకాశాలు ఎన్నైనా ఉన్నాయి

ఈనాడు మన రాష్ట్రంలో చదువుకున్న డాక్టర్లను యీ ప్రభుత్వం సహాయం చేస్తే గ్రామాలలో మంచి వైద్య సౌకర్యం కలుగుతుంది. హాస్పటల్స్‌లో డాక్టర్లు లేకుండా ఉండడంవల్ల పేషెంట్లు చాలా యిబ్బందులు పడవలసివస్తున్నది. డాక్టర్లు, పేషెంట్లు ప్రొపోర్షనేట్‌గా ఉండడంలేదు. అందువల్ల హాస్పటల్స్‌లో రోగులు చాలా 7-30 P.M.

బాధలు పడుతున్నారు. మన రాష్ట్రంలో ఉన్న రోగులకు వైద్య సౌకర్యాలు యివ్వడంలో ప్రపంచంలోని వైద్యసౌకర్యాల స్టాండర్డ్స్‌కు మనం ఎన్ని యుగాలకు తీసుకు రాగలము? ఈ ప్రభుత్వం స్కీములమీద డబ్బు ఖర్చు పెడుతున్నది కాని అది నిరుపయోగంగా ఉంటున్నాయి. 200 డాక్టర్లు అయినా యీ రాష్ట్రంలో వైద్య సౌకర్యాలకు గాను వేయాలని స్టేటు మెడికల్ ఎడ్వయిజరీ బోర్డు సూచిస్తే ఎంత మంది డాక్టర్స్ను వేసారు. తరువాత ఇతర దేశాలలో హానికరమని బ్యాన్ చేసిన మందులను మన రాష్ట్రంలో అమ్ముతున్నారు. కాబట్టి యీ ప్రభుత్వం అటువంటి కల్తీ మందులు ఏ విధంగా వస్తున్నాయో నిఘావేసి పట్టుకొని మంచిమందులు రోగులకు సప్లయి అయ్యేలా చూడాలి. ఆపరేషన్ కొరకు వెడదామంటే ఏ హాస్పటల్‌లోనూ కూడా ఎక్స్‌రే ప్లాంటులు గాని, ఆపరేషన్ చేసే పనిముట్లు కూడా ఉండడంలేదు. అటువంటి హాస్పటల్సు పెట్టుకొని లాభం ఏమిటి? కాబట్టి గ్రామాలలో, పట్టణాలలో మందులు సకాలంలో మంచివి సప్లయి చేయాలని కోరుతున్నాను. ఇకపోతే టి.బి. పేషెంట్ల బాధలను యీ రాష్ట్రంలో చూడలేకుండా ఉన్నాము. జనాభాలో ముగ్గురిలో ఒకరు టి.బి. పేషెంటుగా మారుతున్నారు. దానికి కారణాలు యీ ప్రభుత్వం యోచనచేయాలి. తరువాత టి.బి.కి కావలసిన స్పెషల్ మెడిసిన్స్ మార్కెటులో దొరకడంలేదు. ఇటువంటి పరిస్థితులను యీ ప్రభుత్వం సరిచేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో 8, 9 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసారు. మెడికల్ యూనివర్సిటీని కూడా యీ ప్రభుత్వం కొత్తగా ప్రారంభించబోవడం కూడా మంచిపనే.

రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ, ప్రతీ మండలంలోనూ, ప్రతీ గ్రామంలోనూ ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటుచేసి గ్రామ, పట్టణ ప్రజలకు సహాయపడి వారు ఆరోగ్యవంతులుగా ఉండేలా వైద్యమును వారి దగ్గరకు తీసుకొనిపోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. శ్యామసుందర శివాజి (సోంపేట) : అధ్యక్షా, 1985-86 సంవత్సరమునకు అటవీ శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జటుమీద నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఒక ప్రక్కన మన అడవులను పెంచాలని, అవి దేశంలో తరిగిపోతున్నాయని చెబుతూ అడవులలోని వెదురును, కలపను పేపరు మిల్లులవారు

తీసుకోవడానికి అనుమతి యిస్తున్నారు. ఆ విధంగా అడవులను నరకడం ఆపడమే కాకుండా ఖాళీస్థలాలలో మొక్కలను, ఖాళీ బంజరు భూములలో అడవులను పెంచే విధంగా మన రాష్ట్ర ప్లానులు ఉండాలి. తరువాత మంత్రిగారు యిచ్చిన డిమాండులో అడవులలోనుండి కలప దొంగరవాణా విషయం ప్రస్తావించారు. ఈ దొంగ రవాణాను అరికట్టడానికి యింకా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. మొన్న మేము శ్రీశైలం వెళ్ళినపుడు అక్కడ అటవీ శాఖవారిచే నడపబడుతున్న చెక్‌పోస్టు దగ్గర కారులు లారీలు ఆపిన విషయం చూసాను. కాని ఏదో విధంగా దొంగలు యీ కలపను యితర ప్రాంతాలకు చేరవేస్తున్నారు. సోంపేట నియోజకవర్గంలో మందసాలో 15 లారీలతో వెదురు ఎగుమతి అవుతూ ఉంటే ఆ లారీలను ఏలూరు వద్ద పట్టుకోవడం జరిగింది. ఆ లారీల డ్రయివర్లమీద, ఓనర్సుమీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది ? ఇందులో స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా ఏమీ జరగవు. ఈ మధ్యనే పోలవరంనుంచి తీసుకుపోబడుతున్న కలప దొంగరవాణా అవుతున్నపుడు యిటువంటి వాటిని అరికట్టకపోతే మన అటవీ సంపదకు చాలా హాని చేకూరుతుంది. అట్లాగే పలాసావద్ద 360 ఎకరాలలో కాజూ నట్స్ వేసే స్కీముసు అటవీశాఖవారు చేపట్టినారు. వాటిలో పండే ఖాజూను విశాఖపట్నం పంపి అక్కడ నుంచి ఏమి చేస్తున్నారో తెలియదు. 360 ఎకరాలలో వచ్చేరాబడి మన ప్రభుత్వానికి వస్తున్నదా లేదా అనేది చూడాలి. ఆ తోటలను కోఅపరేటివ్ సిస్టమ్ ప్రకారం రైతులద్వారా పండించి మార్కెటింగు ప్రభుత్వం వారే చేస్తే రైతులకు. కూలీలకు, ప్రభుత్వానికి కూడా మంచి ఆదాయం వస్తుంది. అట్లాగే శ్రీకాకుళం జిల్లాలో కూడా అటవీ శాఖవారిచే జీడిమామిడి మొక్కలు పెంపకం జరుగుతున్నది. ఇపుడిపుడే మొక్కలు ఎదుగుతున్నాయి కాబట్టి యీ జీడిమామిడి గింజలు మార్కెటింగు విషయంలో ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఇపుడు అటవీశాఖవారు ఆ పంటలను ఆక్షన్ వేస్తున్నారు. దానివల్ల రైతులకు, ప్రభుత్వానికి నష్టం వస్తున్నది. తరువాత జీడిమామిడి మొక్కలను పంట చెరకు కొరకు కొట్టడం జరుగుతున్నది. ఆ విధంగా చేయకుండా చూడాలని కోరుతున్నాను. అక్కడ రైతులకు యీ పంటల విషయాంలో ఎంత లాభం ఉందో తెలియదు. రవాణా విషయంలో రైతులు యిబ్బందులు బడుతున్నారు కాబట్టి రవాణా సౌకర్యాలు రైతులకు కలుగజేస్తే వారు ఎక్కడ లాభం అయితే అక్కడ అమ్ముకొని డబ్బు చేసుకుంటారు. వారి

ఆర్థిక యిబ్బందులు తీర్చుకుంటారు. కాబట్టి యీ విషయంలో ప్రభుత్వం పిశాఖ పట్నంనుంచి పేపర్లద్వారా ఒక ఎడ్వర్‌టైజ్‌మెంటు చెం రైతులకు లాభం చేకూర్చాలని కోరుతున్నాను. ముఖ్యంగా అడవుల పెంపకం, చెట్లు నాటడం యీ ప్రభుత్వ అటవీశాఖ కార్యక్రమం కాబట్టి వాటి పెంపకం విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

తీవ్రవాదులు చేస్తున్న పనిని అడ్డం పెట్టుకొని స్థానిక అధికారులు లాభం పొందుతున్నారని సమాచారం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాదు జిల్లాలోని అడవులలో ఈ విధంగా జరుగుతోందని మనవిచేస్తున్నాను. ఇకపోతే మా ప్రాంతాల్లో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. అందువల్ల ఆక్కడి గ్రామాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఇళ్లు కాలిపోయినవారికి అటవీ శాఖ ద్వారా వెదురు, కలప చవక ధరలో సరఫరా చేసే అవకాశం ఉందేమో పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకపోతే సోంపేట తాలూకాలో ఎలుగుబంట్ల బెడదగురించి గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా చర్చించడం జరిగింది. అక్కడ ఎలుగుబంట్ల బెడద ఎక్కువగా వుంది. ప్రతి సంవత్సరం కొంతమంది ఎలుగుబంట్ల బారినపడి మరణించడమో, గాయపడి వికృత రూపం పొందడమో జరుగుతోంది. కాబట్టి అలాంటివారికి ప్రభుత్వం తగిన సహాయం చేయాలని, ఎలుగుబంట్ల బెడదను నివారించాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రామచంద్రబాబు (ఉండి) : అధ్యక్షా, సహకార శాఖామాత్యులు ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌ను సమర్థిస్తున్నాను. ఈ సహకార శాఖ బలహీన వర్గాలవారికి ఎంతో ఉపయోగకరమైన శాఖ. అందువల్ల దీనిద్వారా ఎంతో పటిష్టమైన చర్యలు తీసుకొని ప్రజలకు ప్రయోజనం కలిగించవలసిన ఆవసరం ఉంది. ఇప్పుడు 27 జిల్లా కేంద్ర బ్యాంకుల ద్వారా రైతులు, బలహీన వర్గాలవారికి అప్పులు ఇవ్వడం జరుగుతోంది. ఈ 27 సహకార బ్యాంకులలో 22 బ్యాంకులు లాభంతో నడవడం జరుగుతోంది. అయితే మిగతా 5 బ్యాంకులు నష్టంతో నడుస్తున్నాయి. 1984-85 వ సంవత్సరంలోకంటే 1985-86 వ సంవత్సరంలో రైతులకు అదనంగా సుమారు 38 కోట్ల రూపాయలు రుణాలు పంపిణీ చేయడానికి అవకాశం ఇచ్చినందుకు ప్రభు

త్వాన్ని అభినందిస్తున్నాను. ఎందువల్లనంటే రైతులకు గిట్టుబాటు ధర లభించని ఈ పరిస్థితులలో కనీసం ఋణాలు అయినా సకాలంలో అందజేసినట్లయితే వారు ఉత్సాహంగా పనిచేయడానికి అవకాశం వుంటుంది. సకాలంలో సహకార బ్యాంకుల ద్వారా రైతులకు ఋణాలు అందించినట్లయితే పంటలు పండించడానికి అవకాశం వుంటుంది కాబట్టి సహకార సంఘాల ద్వారా వారికి సకాలంలో ఋణాలు పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇకపోతే సహకార రంగంలో ఉన్న అనేక బ్యాంకులలో డబ్బు దుర్వినియోగం కావడం మూలంగా వాటిలో డబ్బును డిపాజిట్ చేయడానికి ప్రజలు వెనుకంజ వేస్తున్నారు. డిపాజిట్లు సేకరించినట్లయితే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమకాళ్లమీద తాము నిలబడి రైతులకు సకాలంలో ఋణాలు ఇవ్వడానికి దోహదం కలుగుతుంది. కాబట్టి సహకార సంఘాల ద్వారా డిపాజిట్ల సేకరణను ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవిచేస్తున్నాను. రైతులకూ, వ్యవసాయ కూలీలకూ అప్పులు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. అగస్టు, సెప్టెంబరు, అక్టోబరు-ఈ మూడు మాసాలలో వ్యవసాయ కూలీలకు ఏ విధమైన పనులు ఉండవు అందువల్ల ఈ మూడు మాసాలలో బలహీన వర్గాలవారికి, రైతు కూలీలకూ బ్యాంకుల ద్వారా అప్పులు ఇచ్చినట్లయితే వారు ఈ మూడు మాసాలపాటు ఎవరిమీద ఆధారపడకుండా బ్రతకడానికి అవకాశం కలుగుతుంది కాబట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకపోతే రాష్ట్రంలో ఈనాడు 141 రైస్ మిల్స్ ఉన్నాయి. వీటన్నింటినీ ఒక ఫెడరేషన్‌గా రన్ చేస్తామని ముఖ్య మంత్రిగారు అన్నారు, చాలా సంతోషం. 141 రైస్ మిల్స్‌లో 10 మిల్స్ లాభాలతో నడుస్తున్నాయి, 33 మిల్స్ నష్టంతో నడుస్తున్నాయి, 17 రైస్ మిల్స్‌ను అద్దెకు ఇచ్చారు, సుమారు 70 రైస్ మిల్స్ మూత పడి ఉన్నాయి. మూత పడిన మిల్స్‌కు సీజన్‌లో అప్పులు ఇచ్చినట్లయితే అవి లాభాలతో నడవడానికి వీలు వుంటుంది కాబట్టి సీజన్‌లో వాటికి అప్పులు మంజూరు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇక కోఆపరేటివ్ డిపార్టుమెంటు క్రింద వున్న రైస్ మిల్స్‌కు ఆ డిపార్టుమెంటులోనే ఒక విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే ఇప్పుడు సివిల్ సప్లయిస్‌వారి అజమాయిషీ వుండడంవల్ల ఏ పని సక్రమంగా జరగడంలేదు. ఇకపోతే ప్రపంచ బ్యాంకు ద్వారా ఒక పథకం తయారుచేసి గ్రామాలలోని సొసైటీలకు గోడౌన్స్ సాంక్షన్ చేయడం

జరిగింది. 1982 లో 2,860 చిన్న గోడౌన్స్, వంద పెద్ద గోడౌన్స్ సాంక్షన్ చేయడం జరిగింది. కాని ఇప్పటివరకూ కేవలం వెయ్యి చిన్న గోడౌన్స్‌నూ, 40 పెద్ద గోడౌన్స్‌ను మాత్రమే నిర్మించారు, మిగతా గోడౌన్స్ కూడా నిర్మించినట్లయితే నిత్యావసర వస్తువులను నిలువచేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి వాటి నిర్మాణానికి కావలసిన డబ్బును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ముఖ్యంగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం క్రింద బియ్యాన్ని సరఫరా చేయడంలో సహకార సంఘాలు ముందంజ వేస్తున్నాయని తెలియజేస్తున్నాను.

మనం ప్రైవేటు డీలర్స్‌కి ఎప్పుడైతే యిచ్చామో వారు నెలాఖరుకు నిలువలు తెలియపరచడం ఏమీ జరగడంలేదు. మన సొసైటీలు మంజూరు చేసిన డీలర్‌షిప్పులు అన్ని కూడా నెలవచ్చేసరికి ఎప్పుడైతే, ఎవరైతే తీసుకోలేదో ఆ సరుకు అంతా కూడా సహకార సంఘం నిలువ చూపించి ప్రభుత్వానికి చాలా లాభం చేకూర్చడం జరుగుతున్నది. అందుచేత మొత్తం అన్ని ప్రైవేటు డీలర్‌షిప్పులను రద్దు చేసి సొసైటీలకే మొత్తం డీలర్‌షిప్పులన్నీ అప్పచెప్పినట్లయితే మనం ఎక్కువ లాభం చేకూర్చుకోవడానికి అవకాశం వుంటుంది. యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎ. బాబురావు (వుయ్యూరు) : అధ్యక్షా, మనం విద్యుచ్ఛక్తి రంగంలో, గత రెండు ప్రణాళికా కాలాల్లో సాధించినటువంటి అభివృద్ధి ప్రశంసనీయం. దాదాపుగా మన ఇన్‌స్టాల్డు కెపాసిటిని 372 శాతం పెంచడం ద్వారా ఈరోజు మనం రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ను అభివృద్ధి పరచడానికిగాను వీలుపడుతున్నది, ఎగ్రికల్చర్ కనెక్షన్స్ 70 వేలదాకా సంవత్సరానికి యివ్వకలుగుతున్నాం. యిది కంఫర్టెబుల్ పొజిషన్ వుండడంవల్ల, అయితే యీఅభివృద్ధిని గమనించుకుంటూనే 1983-84, 1984-85 సంవత్సరాలలో మన డిమాండు పొజిషన్ 400 మె.వా. పెరిగింది. అయితే, 1983-84లో రెస్ట్రిక్టెడ్ డిమాండు అన్నారు. అయినప్పటికీ దాదాపు 300 మె.వా. డిమాండు వుంటుంది. రేట్ ఆఫ్ డిమాండ్ పెరిగే అవకాశం వుంటుంది. కాని మనం పెట్టుకున్న ఇండస్ట్రీస్ లక్ష్యాలు, ఎగ్రికల్చర్ కనెక్షన్స్ లక్ష్యాలు గాని చూసుకుంటే, యీ ఇన్‌క్రీజ్ ఇన్ ది డిమాండు ఇంకా పెరుగుతుంది

కాని తగ్గదు. ఆ దృష్టితో మనం ప్రపోజ్ చేసిన ప్రాజెక్ట్సు మన రాష్ట్రంలో చూసుకుంటే 7వ ప్రణాళికాంతానికి ఎలక్ట్రిసిటీ విషయంలో యిబ్బంది కరమైన పరిస్థితిలో పడతామనే భావం కలుగుతున్నది. దీని కోసం మన రాష్ట్రంలో ప్రపోజ్ చేసిన ప్రాజక్టు్స కాకుండా కేంద్ర రంగంలో వున్న రామగుండం సూపర్‌థర్మల్ స్టేషన్ రెండవ దశ, కాని, నాగార్జునసాగర్, మణుగూరు సూపర్‌థర్మల్ స్టేషన్ కాని, అట్లాగే, మనకు యింకా ఈ కోస్టల్ డిస్ట్రిక్ట్సులో గ్యాస్‌బేస్ట్ పవర్‌స్టేషన్స్ కాని మనం గట్టిగా కృషిచేసి వాటి అన్నిటిలోకూడా డిమాండుకు సరిపడ 7వ ప్లాను చివరికల్లా కెపాసిటీని పెంచుకొనడానికి కృషిచేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా థర్మల్ పవర్ ఉత్పత్తిలో మన రాష్ట్రం మంచి పొజిషన్‌లో వుండడంమే కాకుండా, వి.టి.పి.ఎస్. గత రెండు సంవత్సరాల నుంచి కూడా దేశ-లోనే ఫస్టుప్లేసులో వుండడం ఎంతైనా గర్వించదగిన విషయం. అందుకు నేను బోర్డును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. యిదే సమయంలో యింకో విషయం మనం గమనించుకోవాలి. ముఖ్యంగా, ట్రైన్‌లాస్ విషయం తీసుకుంటే, ఇంప్రూవ్‌మెంటు మాత్రం చాలా కొద్దిగా జరిగింది. రెండు శాతం కలిగించుకోగలిగాం. మన యింజనీర్సు కూడా గట్టిగా కృషిచేసి దాదాపు 16 శాతం ట్రైనులాస్ ఈ ప్రణాళికాంతానికి తీసుకురాగలిగితే 7వ ప్రణాళికాంతానికి 250, 300 మె.వా. సేవ్ చేసుకో గలుగుతాము. దీనికోసం కృషిచేయవలసిన అవసరం వుందని కోరుతున్నాను. రూరల్ ఏరియాస్‌లో ఎలక్ట్రిఫికేషన్ విషయం చూస్తే కొంత అసంతృప్తి వెల్లడి చేయకతప్పదు. రూరల్ ఏరియాలో డిస్ట్రిబ్యూషన్ లైన్స్‌గాని, మెయిన్‌టెనెన్సు ఆఫ్ ట్రాన్స్‌ఫారమ్స్‌గాని బ్రేక్‌డౌన్ ఆపరేషన్స్‌లోగాని, కస్టమర్స్ సర్వీసు విషయంలోగాని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ కొంతవరకు నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మరి లైన్స్ కన్‌స్ట్రక్షన్, స్టాండర్డ్సు లేకుండా జరుగుతున్నది. వీటి విషయంలో కూడా నేను కోరేది, బోర్డు అధికారులు తప్పనిసరిగా కొంతవరకు దృష్టి కేంద్రీకరించి రెక్టిఫై చేయాలని, యింప్రూవ్ చేయాలని కోరుతున్నాను. దాదాపు 70 వేల కనెక్షన్స్ టార్గెట్ వ్యవసాయ రంగంలో పెట్టుకున్నాము. వ్యవసాయ రంగంకోసం హెచ్‌పికి రూ. 50 లు శ్లాబ్ రేటు fix చేసింది మనదేశంలోని ఏ రాష్ట్రంలోను జరగలేదు. అయితే ముఖ్యంగా కృష్ణా జిల్లా విషయం చూసుకుంటే నేను విచారం, బాధ కూడా వ్యక్తం చేయవలసి వుంటుంది. మొత్తం 68 వేల కనెక్షన్స్ టార్గెట్‌గా పెట్టుకున్న

పుడు కేవలం కృష్ణాజిల్లాకు 580 కనెక్షన్స్ మాత్రమే ఎందుకు ఇచ్చారో, నాకు అర్థం కావడంలేదు. అధికారులను ప్రశ్నిస్తే, కృష్ణా జిల్లా అభివృద్ధి చెందినది కాబట్టి అలా చేశామన్నారు. అది సరి కాదు. కృష్ణా జిల్లాలో సగం ప్రాంతం డెల్టా అయితే సగం ప్రాంతం మెట్ట సగం తాలూకాలున్నాయి. అంతేకాకుండా ప్రక్కన వున్న వెస్టు గోదావరికి 1700 కనెక్షన్స్ యిస్తే, 580 కనెక్షన్స్ మాత్రమే మాకు యిచ్చారు. రాష్ట్రంలో యివాళ ఒక లక్షా 50 వేల అప్లికేషన్స్ పెండింగులోవుంటే, 70 వేల కనెక్షన్స్ సంవత్సరానికి యిస్తున్నాం. అంటే, సుమారుగా 2 సంవత్సరాల్లో పెండెన్సీ క్లియర్ అవాలి 2,600 అప్లికేషన్స్ పెండింగులో వుంటే, 580 కనెక్షన్స్ యిచ్చారు కాబట్టి 4,5 సంవత్సరాలు పెండెన్సీలోవుంది. ఏ రకంగా చూసినా కూడా కృష్ణా జిల్లా విషయంలో ఈ టార్గెట్ నిర్ణయించడంలో చాలా లోపం జరిగిందని భావిస్తున్నాను.

దీన్ని పునఃపరిశీలించాలని కోరుతున్నాను. ఎందుకోసం యిలా చేశారు? వారి సమాధానంలో చెప్పాలని కోరుతూ మాకుకూడ వెస్టుగోదావరితోపాటు 1?00 కనెక్షన్స్ యిస్తే బాగుంటుంది. ప్రజలకు కొంతవరకు సమాధానం చెప్పుకోగలము. సి. ఐ వెల్స్ విషయం దాదాపు 420 సిఐ వెల్స్ సుమారు 40 వేలు ఖర్చుతో ప్రభుత్వం త్రవ్వి యిస్తున్నారు. సుమారు రెండు సంవత్సరాలనుంచి కనెక్షన్స్ అందక బాధ పడుతున్నారు. ప్రభుత్వం వాటికి కనెక్షన్స్ యివ్వలేక పోవడంవల్ల అగిపోయి వున్నాయి. టార్గెట్స్ ఫిక్స్ చేయడంలో, ప్రయారిటీ లిస్టు తయారుచేయడంలో విచక్షణ లేకుండా డేట్ ఆఫ్ అప్లికేషన్స్ చూసుకుని చేస్తున్నాం. యీ విషయంలో అది కుదరదు ఎందుకంటే, ఒక ట్రాన్స్‌ఫార్మర్ మీద, యింకోచోట ఇచ్చే అవకాశం వుండదు. అవకాశం లేనివాడు ముందు వుంటున్నాడు. అటువంటిది కుదరడంలేదు. ఒక మెట్ట తాలూకాలో 276 కనెక్షన్స్‌కు లైన్స్ సగం వరకు వేసి దాదాపు 16 లక్షల్లో 6 లక్షలు ఖర్చు పెట్టారు. యింకా రు. 10 లక్షలు ఖర్చు పెడితే 276 కనెక్షన్స్ యివ్వగలుగుతాము. డ్రాట్‌ను దృష్టిలో పెట్టుకుని మెట్ట తాలూకా ప్రజలకు కనెక్షన్స్ యిస్తే కొంతవరకు ఓదార్పుగా వుంటుంది. ఈ విషయంలో సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. విలేజెస్‌లో చూస్తే ముఖ్యంగా డొమెస్టిక్ సర్వీసులు చేసేటప్పుడు మోటర్స్‌లేవు అంటున్నారు. చాలా పెండింగు వుంటున్నది. కొంతమంది వినియోగదారులు మీటర్స్ కొనుక్కోమంటున్నారు.

కొనుక్కొని తెచ్చుకుంటే, తరువాత మీటర్సు వచ్చినపుడు వారి మీటరు వారికి ఇస్తే బాగుంటుంది. వారు మీటర్సు యివ్వం అంటున్నారు. యిది చూస్తే, ప్రజల్లో ఎలక్ట్రిసిటీ బోర్డు అన్యాయంగా మాట్లాడుతున్నదనే భావం కలుగుతుంది. చిన్న విషయంలో ఎలక్ట్రిసిటీ బోర్డుకు సరియైన ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇండస్ట్రిస్ విషయంలో ఎలక్ట్రి సిటీ బోర్డు వారు ఒక నియమం పెట్టి వారి పర్మిషన్ తీసుకుని, ఇండస్ట్రి కట్టుకోవాలంటే, బాగుంటుంది. అది లేకుండా ఇండస్ట్రీస్‌కి పర్మిషన్ యిస్తున్నారు. రూరల్ ఎరియాలో కొన్ని దూరంగా కట్టుకుంటారు ఇండస్ట్రీస్. ఒక లక్షా, 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి బ్యాంకు లోన్స్ పెట్టి కట్టుకొన్న వాటికి కనెక్షన్స్ యివ్వలేనప్పుడు వారు పెట్టిన పెట్టుబడికి వడ్డీలు యివ్వలేక చాలా బాధను, అసంతృప్తిని కలిగివున్నారు. యివే కాదు, స్మాల్ ఎంటర్‌ప్రిన్యూవర్స్ గ్రామోదయ పథకం, క్రింద చిన్న చిన్న స్వయం ఉపాధి పథకాలు పెట్టుకున్నారు. వారికి కనెక్షన్స్ ఇవ్వడంలో చాలా డిలే చేస్తున్నారు. వీటన్నిటి విషయంలో కొంత శ్రద్ధ తీసుకోవలసి వుంటుంది. యింకో విషయం చూస్తే, మిగతా జిల్లాలలో ఏమోగాని, కృష్ణా జిల్లాలో స్టాఫ్ పేటరన్ చాలా యిబ్బందిగా వుంది. రెండు సబ్ డివిజన్లు వుంటే, ఒక్కొక్క దాంట్లో 1 3 సెక్షన్స్ పని చేస్తుంటే, సెక్షన్ ఆఫీసరు ఏమి చేయగలుగుతాడు. పేపరు చూడడానికి కూడా టైమ్ చాలదు. అవసరంలేనిచోట తగ్గించి కొంతవరకు సబ్ డివిజన్‌లో స్టాఫ్‌ను పెంచవలసిన అవసరం వుంది. తరువాత డిస్ట్రిబ్యూషన్ సిస్టం విషయంలో హెచ్ టి డిస్ట్రిబ్యూషన్ గురించి చెప్పారు, మంచిదే, కొంతవరకు లైన్స్ తగ్గుతాయి అని నేను ఆశిస్తున్నాను. ముఖ్యంగా మనం ఎగ్రికల్చరు కనెక్షన్స్ కన్‌సెషన్ రేటు మీద యివ్వడంలో మరి లోడ్ ఫ్యాక్టర్ పెరిగింది. యింతకు ముందు పెట్టిన ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ చాలడంలేదు. వాటి ప్లేస్‌లో కొత్తవి పెట్టవలసిన అవసరం వుంది. వేసవి కాలంలో ముఖ్యంగా ఎగ్రికల్చర్ కనెక్షన్స్ పనిచేసే రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే, ఒక్కో సమయంలో అదే ట్రాన్స్‌ఫార్మర్ బాగుచేసి తీసుకురావలసి వుంటుంది. ఆ పరిస్థితుల్లో చాలా నష్టపోతాడు రైతు. రోలింగు స్టాకు 5 శాతం మెయిన్‌టెన్ చేసి. యిమ్మీడియేట్‌గా రీప్లేస్ చేసే విధానం చూడాలి. ఎగ్రికల్చర్ కనెక్షన్స్, విలేజి కనెక్షన్స్ టార్గెట్స్ ప్రకారం చేయవలసి వుంటుంది. ఫిష్ కల్చర్‌ను అన్ని రకాలుగాను వ్యవసాయంలో ఇన్‌క్లూడ్ చేస్తున్నాం. ఎలక్ట్రి సిటీ కనెక్షన్స్ యిస్తున్నపుడు వాటిని ఇండస్ట్రీస్‌లో

పెట్టారు. అది రైతులను కృంగతీస్తున్నది. వారికి కన్సిడర్ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. యీ కొద్ది సూచనలతో, యీ అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

8-00 P.M. శ్రీ వి. వెంకటేశ్వరరావు (హనుమకొండ): అధ్యక్షా, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఒక సమగ్రమైన బడ్జటు ప్రతిపాదించినందుకు వ్యవసాయశాఖామాత్యులను నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా యీ సందర్భంలో రెండు మూడు సూచనలు చేయదలచుకున్నాను. ప్రత్యేకంగా మన రాష్ట్రం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న రాష్ట్రం కాబట్టి వ్యవసాయం అభివృద్ధి జరగాలంటే వ్యవసాయ రంగంలో కావలసిన టెక్నికల్ నోహౌ తెలుసుకోవాలి. ఈ సందర్భంలో వ్యవసాయ విద్యకు, వ్యవసాయ పరిశోధనకు కావలసినటువంటి ఫైనాన్షియల్ అసిస్టెన్సు రైతుకు పూర్తిగా రావడంలేదు. కాబట్టి మీద్వారా యీ ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే యీ వ్యవసాయ విద్యా పరిశోధన విషయంలో 4,5 సూచనలు చేస్తాను. ఇపుడు మన రాష్ట్ర బడ్జటులో వ్యవసాయానికి 138 కోట్ల రూపాయలు కేటాయించారు. తంసరి బడ్జటులో చూస్తే కేవలం అగ్రికల్చరల్ యూనివర్సిటీవారికి గ్రాంటుగా 40 లక్షలు అన్నారు. ప్లాను బడ్జటు, కంటెన్జన్సీ క్రింద ఒక కోటి 60 లక్షల రూపాయలు కేటాయింపు జరిగింది. 1983-84 నుంచి ఏ విధమైన బడ్జటు కేటాయిస్తున్నారో దానికి 1983-84 నుంచి కూడా రివిజన్ జరగాలి. 7వ పంచవర్ష ప్రణాళిక రు. 10 కోట్ల ప్లాను బడ్జటులో 2 కోట్లు రావలసి ఉంటే కోటి 60 లక్షల రూపాయలు మాత్రమే యిచ్చారు. కంటెన్జెన్సీ క్రింద ఖర్చు 80 లక్షలు, మిగతాది ఖర్చుల క్రింద ఉంది. ఈ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తాలూకు 59 రీసెర్చి స్టేషన్స్ ఉంటే కూలీల జీతాలు, అగ్రికల్చరల్ రీసెర్చి ఖర్చు, యీ విధంగా అనేక విధాల ఖర్చులు పెరిగిపోతున్నాయి, 40 లక్షల రూపాయలు అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారికి యిస్తే వారి స్టాఫ్ జీతాలకే ఆ డబ్బు సరిపోతుంది.

ఇదే కాక ఎంతోమంది రీసెర్చి స్కాలర్స్ మన రాష్ట్రంలోనే ఉన్నారు. ఇపుడు మన ప్రభుత్వం 50 శాతం పవర్ శాఖ క్రింద ఖర్చు పెడుతున్నది. దానికి కంటిన్‌జేన్సీ ఫండు లేదు. ఇపుడు జనరేటర్స్‌కు, పంపుసెట్లకు లో వోల్టేజీ సరిచేయ

డానికి వీలుగా ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఏ కార్యక్రమాలు తీసుకుందమన్నా వారికి డబ్బు సరిపోవడంలేదంటున్నారు. అట్లాగే అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారు పంటలు దిగుబడి విషయంలో లాభకరమైన పంటలు ఏమిటో ఏ వాతావరణంలో అవి బాగా వస్తాయో రీసెర్చిచేయడానికి తగిన డబ్బు వారికి యివ్వలేకపోతున్నాము. 70 కోట్ల రూపాయలు ఖర్చుకు కేవలం 40 లక్షలు కేటాయిస్తే వారు ఏమి పనులు చేయగలుగుతారు. అట్లాగా యీ ప్రభుత్వానికి 70 లక్షల రూపాయలు పెంషన్స్ క్రింద ఖర్చు అవుతూ ఉంది, పెన్షన్స్ కొరకు అప్లికెషన్స్ పెట్టుకున్నవారిని వెంటనే డిస్పోజ్ చేయడానికి కలక్టర్లకు 15 లక్షలు రూపాయలు ముందుగా ఎడ్వాన్సు యిస్తే గాని కలక్టర్లు పెంషన్ యివ్వలేరు. అట్లాగే రాష్ట్రంలో అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్స్ చాలా పెంచుకోవాలి, వ్యవసాయ ప్రధానమైన యీ రాష్ట్రంలో 9 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 920 మందికి ప్రవేశం జరుగుతూ ఉంది. రాష్ట్రంలో 20 ఇంజనీరింగు కాలేజీలు ఉన్నాయి. వాటిలో 5,000 మందికి పైగా ప్రవేశం దొరుకుతూ ఉంది. 3 అగ్రికల్చరల్ కాలేజీలు, ప్రొవిజనల్ ఎం.టెన్సు పరీక్షలు నిర్వహిస్తున్నారు. యితర రాష్ట్రాలైన మహారాష్ట్రలో 4 అగ్రికల్చరల్ యూనివర్సిటిలు ఉంటే మనకు కేవలం రెండు మాత్రం ఒకటి తెలంగాణాలో, రెండవది రాయలసీమలో ఉంది. ఆంధ్రప్రాంతంలో అగ్రికల్చరల్ ఇంజనీరింగు కాలేజీ లేదు, మనం యీ రీసెర్చి ఫెసిలిటీలు యూనివర్సిటీలలో పెంచుకోకపోతే వ్యవసాయ రంగంలో రాబోయే కాలంలో చాలా ప్రమాదం కనపడుతున్నది.

కనీసం మూడు అగ్రికల్చరల్ యూనివర్సిటీలు ప్రాంతానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా యీ అగ్రికల్చరల్ యూనివరిటీలలో క్రొత్త కోర్సులకు ప్రవేశ పెట్టాలి. కోస్తా ఏరియాలో ఒక యూనివర్సిటీ ఉండడం చాలా అవసరం. అగ్రికల్చరల్ రీసెర్చి విషయంలో వనరులు ఎక్కువ చేస్తే రైతులకు, రాష్ట్రానికి కూడా ఎక్కువ మేలు కలుగుతుంది. అగ్రికల్చరల్ ఇంజనీరింగు కాలేజీ ఒకటి బాపట్లలో ఉంది. అది కేవలం 30 మంది విద్యార్థులకు మాత్రమే శిక్షణ యిస్తున్నది కాబట్టి ఆ ఇంజనీరింగు కాలేజీ సీట్లను యింకా ఎక్కువ చేసి ఆ కాలేజికి ప్రభుత్వం ఎక్కువ గ్రాంట్లు యిచ్చి కాలేజీని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. కనీసం 60 మంది విద్యార్థులకైనా శిక్షణ యిచ్చే సామర్థ్యాన్ని ఆ

కాలేజీ కలిగేటట్లు చేయాలని కోరుతున్నాను. ఈ అగ్రికల్చరల్ ఇంజనీరింగు కాలేజీకి కోస్తా ఏరియాలలో చాలా డిమాండు ఉంది. విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి అన్ని కాలేజీలలోనూ కూడా అగ్రికల్చరల్ ఇంజనీరింగు విద్యార్థులకు శిక్షణ యిచ్చే సీట్లను పెంచాలని కోరుతున్నాను.

ఆఖరుకు ముగింపులో అగ్రికల్చరల్ యూనివర్సిటీకి సంబంధించి అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్స్‌లో పండుతున్నటువంటి ధాన్యాలు, వరి వీటన్నిటి అమ్మకాల ద్వారా యూనివర్సిటీకి రు. 50, రు. 60 లక్షలు వస్తోంది. ఈ అమ్మకం నుంచి వచ్చేటటువంటి డబ్బును ప్రభుత్వం ఇచ్చే బ్లాక్ గ్రాంటులోంచి తగ్గిస్తున్నారు. ఈ రు. 50, రు. 60 లక్షలు బ్లాక్ గ్రాంటులోంచి తగ్గించకుండా ఇస్తే ఈ వచ్చే వనరులతో అగ్రికల్చరల్ యూనివర్సిటీ రీసెర్చి స్టేషన్స్‌కి కాని ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌ని కాని పెంపొందించుకోవడం జరుగుతుంది. లామ్ ఫామ్ దగ్గర రు. 15 లక్షలు పెడితే ఒక మంచి నీటి వసరు ఏర్పడుతుంది. నీటివసరులు లేక అక్కడి లైవ్‌స్టాక్ ఫామ్ రీసెర్చి స్టేషన్‌ని ఎత్తివేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రయత్నం చేస్తున్నది. కనీసం అగ్రికల్చరల్ యూనివర్సిటీకి నీటి వనరులు కలుగచేయలేని పరిస్థితిలో ఉంది. కాబట్టి అలాంటి వసతులు కలుగచేయాలి. బాపట్ల అగ్రికల్చరల్ కాలేజీకి 1977-78లో. రు. 12 లక్షలు ఖర్చు పెట్టి ఒక ఆడిటోరియం కట్టి పూర్తి చేయలేకపోయారు. ఎనిమిది సంవత్సరాలైనా అది అలాగే ఉంది. దానికి ఇంకొక రు. 15 రు. 20 లక్షలు, ఖర్చు పెడితే కాని అది పూర్తి కాదు. ఈవేళ అగ్రికల్చరల్ కాలేజీలు కాని, రీసెర్చి స్టేషన్స్ కాని వాటి బిల్డిగ్స్ మెయిన్‌టినెన్స్ లేక చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉన్నాయి. కనీసం 10 సంవత్సరాల నుంచి సున్నం కొట్టిన పాపాన కూడా పోలేదు. ఇవి అసహ్యకరమైన కండిషన్స్‌లో ఉన్నాయి. అగ్రికల్చరల్ యూనివర్సిటీ బిల్డింగ్స్ మెయిన్‌టినెన్స్, అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్‌లో రీసెర్చి మీద తగు శ్రద్ధ కావాలని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. ఎస్. ఎల్, నాయకర్ (సంపర) : అధ్యక్షా, ఫిషరీస్, మెడికల్ అండ్ హెల్త్ డిమాండ్స్ మీద మాట్లాడుతూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను.

ఆంధ్ర రాష్ట్రములో మత్స్య పారిశ్రామికులు లక్షల జనాభా ఉన్నారు. అయితే ఈ రాష్ట్రములో మత్స్య పారిశ్రామికుల అభివృద్ధిలో అటు కాంగ్రెస్ ప్రభుత్వం కాని ఇటు తెలుగుదేశం ప్రభుత్వం కాని నిర్లక్ష్యం చేసింది అని మంత్రిగారికి తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే వారు సాంఘికంగా గాని, రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని - అన్ని రంగాలలో కూడా హరిజన, గిరిజనుల కన్నా వెనుకబడి ఉన్నారు. విద్యలో చూసినట్లయితే ఎడ్యుకేషన్ పిఫల్ 5 శాతం కూడా లేదు. ఆశ్రమ స్కూల్స్ పెట్టమని చెప్పి ఆ శాఖతో మనవి చేశాను. కనీసం ఆ డిపార్టు మెంట్ ఇది టేకప్ చేస్తే వారు చక్కగా రాయితీలు వినియోగించుకొనడానికి ఆస్కారం ఉంది. అయితే ఆశ్రమ స్కూల్స్‌ని స్థాపించడం, వాయిదా పడుతూ ఉండడం వల్ల నిర్లక్ష్యం చేశారని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో చూస్తే గవర్నమెంట్ ఫిషరీష్ టెక్నికల్ స్కూల్స్ 10, 12 ఉంటే ఇక్కడ గవర్నమెంట్ ఫిషరీష్ హైస్కూల్ లేదంటే ఈ మత్స్య శాఖ ఏమి చేస్తున్నదని మీ ద్వారా అడుగుతున్నాను. డిప్లమో ఇన్ ఫిషరీష్ ఆంధ్ర రాష్ట్రములో లేదు. ఫిషరీష్ సైన్స్ ఒక్క కాలేజీలోనూ లేదు అంటే మత్స్య పారిశ్రామిక శాఖ సైన్స్ అభివృద్ధి క్రింద ఏమీ పట్టించుకోవడం లేదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గ్రామాలలో వారికి వైద్యం లేదు. కోస్టల్ బెల్ట్‌లో రోడ్స్ లేవు. ఎలక్ట్రిసిటీ లేదు. గృహ వసతి అసలు లేదు. యాక్టువల్‌గా చూసినట్లయితే గ్రామాలలో డ్రయింగ్ యార్డ్స్ లేవు. అలాగే డ్రయింగ్ ప్లాట్‌ఫామ్స్, ఆక్షన్ హాల్స్ లేవు. ఈ బడ్జెటు కేటాయింపులు చూసినట్లయితే మత్స్య కార్మికులపట్ల మొసలి కన్నీళ్లలా ఉన్నాయి. వెల్‌ఫేర్ స్కీమ్స్ గురించి క్వశ్చన్ అవర్‌లో కూడా వచ్చింది. అన్ని రాష్ట్రాలలోను మత్స్య పారిశ్రామికుడు చనిపోతే రు. 15 వేలు ఇస్తున్నారు. అయితే మన రాష్ట్రములో అయిదు వేలు ఇస్తున్నారు. ఇప్పుడు పది వేలు చేశారు. ఈ ఎక్స్‌గ్రేషియో సాంక్షన్ చేయుటములో కూడా నా మనవి ఏమిటంటే ఆ శాఖకు కన్సరన్డ్ కౌన్సిలర్ కాని కన్సరన్డు సర్‌పంచ్ కాని రికమెండ్ చేసిన తరువాత ఎ.డి. ఫిషరీస్ చనిపోయినతను సముద్రములో చనిపోయాడా, గోదావరిలో చనిపోయాడా అన్నది చూసిన తరువాత డి. డి. ఫిషరీస్ ఎక్స్‌గ్రేషియాకు శాంక్షన్, మళ్ళీ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కి పంపిస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధం లేకుండా చూడండి. ఇండిపెండెంట్‌గా సాంక్షన్ చేయండి. ఈ శాఖవల్ల రు. 40 కోట్ల ఆదాయం రాష్ట్రానికి

వస్తోంది, ఇందులో 10 శాతం రేటాయిస్తే అనేక వెల్ఫేర్ స్కీమ్స్, ఎక్స్‌గ్రేషియా మొదలైన కార్యక్రమాలు చేపట్టడానికి ఆస్కారం ఉందని మనవిచేస్తున్నాను ఈ ఎక్స్‌గ్రేషియా సాంక్షన్‌కి డెడ్ బాడీ కావాలంటే సముద్రములో డెడ్ బాడీ ఎక్కడ దొరుకుతుంది? ఆ కన్సర్వ్డ్ కౌన్సిలర్, ఆ కన్సర్వ్డ్ సర్పంచ్ రికమెండ్ చేస్తే ఎక్స్‌గ్రేషియా సాంక్షన్ చేయాలని మనవిచేస్తున్నాను.

(Sri H. B. Narsagoud in the Chair)

ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి రు. 4 కోట్లు నష్టం వచ్చింది. హైదరాబాదులో ఐస్ కోల్డ్ స్టోరేజ్ ఉంది అందులో రు. 4 లక్షలు ఫ్రాడ్ జరిగింది. ఫిషరీస్ డిపార్ట్‌మెంటులో అందరికి తెలుసు. అయిస్ అండ్ కోల్డ్ స్టోరేజ్ టెండర్స్‌లో కాల్‌ఫర్ చేసిన టెండర్స్‌కి ఆ ఫైల్ ప్రొడ్యూస్ చేయమన్నారు.

ఒక సంవత్సరం అయినా ఆ ఫైల్ ప్రొడ్యూస్ చేయలేదు. కార్పొరేషన్‌లో బినామీ లోన్స్ ఇచ్చారు. గిరిజన కార్పొరేషన్‌లో ఉద్యోగాలలో 15 శాతం గిరిజను లకు ఇస్తున్నారు. ఈ ఫిషరీస్ కార్పొరేషన్‌లో ఆఫీసరు కాని ఉద్యోగి కాని మత్స్య కారుడు ఒక్కరూ లేరని మనవి చేస్తున్నాను. ఫిషర్‌మెన్‌కి ట్రెయినింగ్‌లో రు. 75లు స్టయిఫండ్ ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో రు. 150 ఇస్తున్నారు. ఎన్నోసార్లు రు. 150 కి పెంచమని చెప్పినా మత్స్యశాఖ వారు పట్టించుకోవడం లేదని మంత్రి గారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను. మత్స్య పారిశ్రామికులు ఉండే ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయి. వారికి వైద్య సదుపాయం లేదు. డిఆర్‌డిఏ క్రింద ఇచ్చిన బోట్ సబ్సిడి, అదే విధంగా మెకనైజ్ బోట్స్ వల్ల వారికి ఏవిధంగాను గిట్టడం లేదు. కాకినాడలో డిఆర్‌డిఏ స్కీమ్ చూస్తే అక్కడ ప్రాజక్టు ఆఫీసరుగా పాషాగారు ఉన్నారు. వారు ఇచ్చినవి అన్నీ బినామీ లోన్స్. ఇదే ఇస్యూ నేను జిల్లా పరిషత్తులో కూడా రెయిజ్ చేసాను. అలా చేశారని చెప్పాక మెకనైజ్డ్ బోట్స్‌కి కూడా సబ్సిడీ లేకుండా చేసేసారు. యారన్, బోట్స్, ఏక్సెసరీస్‌లకు సబ్సిడీ లేకుండా చేసినందువల్ల వారు అనేక బాధలు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సహకార బ్యాంకు ఏర్పాటు చెయాలి, 2 వేల వరకు సొసైటీలు ఉన్నాయి. ఏ సొసైటీని బ్యాంకు ఎఫ్లియేట్ చేసుకోలేదు. ఈ ఫిషరీస్ బ్యాంకు ఏర్పాటు ద్వారా జిల్లాలో ఉండే కోపరేటివ్ సొసైటీలకు లోన్స్ ఇవ్వడానికి స్కోప్

బోట్స్ కొనుక్కోవడానికి ఆస్కారం ఉంటుంది. ఫిషరిమెన్‌ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. మేము గైడ్‌లైన్స్ ఇచ్చాము. అవన్నీ చెప్పడానికి టైమ్ లేదు. ఒక బుక్‌లెట్ కూడా తయారుచేసాము. ఈ రాష్ట్రములో మత్స్య శాఖ వారు ఫిషరిమెన్ విషయములో శ్రద్ధ తీసుకోవడం లేదని ఈ కేటాయింపుల ద్వారా తెలుస్తున్నది. ఈ సంక్షేమ పథకాలు గాని. రాష్ట్రములో మత్స్య పారిశ్రామికుల అభివృద్ధి జరిగే విషయంలో గాని గైడ్‌లైన్స్ ఈ బుక్‌లెట్‌లో ఉన్నవి. మీ ద్వారా వారికి సబ్మిట్ చేస్తున్నాను. చేపల రేవులు ఉన్నాయి. కళింగపట్నం, కృష్ణపట్నం, నిజాంపట్నం, నర్సాపురం, కాకినాడ హార్బరు వీటిని ఏవిధంగాను అభివృద్ధి చేయడం లేదు.

ఇతర దేశాల కొలాబ్రేషన్‌తో మత్స్య సంపద వెలికి తీయడానికి ఆస్కారం ఉంది. కాకినాడ పోర్టుకి రు. 7 కోట్ల ప్రపంచ బ్యాంకు ఎయిడ్ ఉంటే, కోర్టు చేతిలో పెట్టారు. ఇంజనీరింగ్ శాఖను పెట్టండి. ఆ శాఖ వారిని తయారు చేయమనండి. ఇప్పటికైనా ఇంజనీరింగు శాఖ పెడతామని, అభివృద్ధి చేస్తామని అన్నారు. సంతోషము. అందుచేత ఈ బుక్‌లెట్ కూడా స్టడీ చేసి సరైన చర్య తీసుకోండి. రాష్ట్రంలో మంచి పారిశ్రామికులను తయారు చేయాల్సిన అవసరం ఉంది.

ఇక మెడికల్‌కు సంబంధించి చెప్పాలంటే మందులు తయారు చేస్తున్నారు. కానీ నాసి రకంగా ఉంటున్నాయి. డాక్టర్లు అడిగితే బడ్జెటు కేటాయింపులు సరిగ్గా లేవంటారు. ఇది విచార కరమైన విషయము. మందులు తయారు చేసే విషయంలో నిర్దుష్టమైన ఫార్ములా లేదు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఈ తయారు చేసిన ఫార్ములా నేషనలైజ్ చేయాలన్నారు. మంత్రిగారు చెప్పారు. మేము తయారు చేస్తామని. ఆ మందులు శాస్త్రయుక్తంగా తయారు చేయాలి. అదే రకంగా గ్రామాలో పిల్లల ఆరోగ్య విషయం నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామాలకు అందచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, ఎంత పని ఉన్నా ఎన్ని గంటలయినా 25వ తేదీలోగా బడ్జెటు పాస్ కావాలని, లేకపోతే చెల్లదని ఉందా ? ఉంటే ఎందు చేత ?

ఛైర్మన్ :— ఉంది. రేపు మధ్యాహ్నం లోగా కాకపోతే గిలిటెన్ అవుతాయి.

కావలసిందే. కాంప్రమైజింగ్‌గా ఇపుడు వైడింగ్ చేసి, మినిస్టర్ రిప్లయి ఇస్తేనె రాత్రి పదిన్నర అవుతుంది. ఏమైనా నేను రెడీనే ఎంత సేపైనా కూర్చుంటాను.

శ్రీ పి. వెంకట పతి : అధ్యక్షా, నాకు అర్థం కాక అడుగుతున్నాను, మరొక రెండు రోజులు పొడిగించుకోకూడదా? టెక్నికల్‌గా ఏమైనా ఇబ్బంది ఉందా?

ఛైర్మన్ : టెక్నికల్‌గానే రేవు మధ్యాహ్నం లోగా (1.30 లోగా) కావాలి.

Rule 133 (3) : At the expiry of the time allotted under Sub-rule (1) for the discussion of any Demand, the Speaker shall put every question necessary for the disposal of that Demand and as at the time fixed by the Speaker on the last day of the days allotted for the voting of demands for grants the Speaker shall forthwith put every question necessary to dispose of all the outstanding matters in connection with the demands for grants including the motion of reduction of a grant if any, under discussion.'.

We cannot go against that.

శ్రీ పి. వెంకటపతి : అధ్యక్షులవారు వేయదలిస్తే అవకాశం ఉందా ?

ఛైర్మన్ : బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో రేపు మధ్యాహ్నం 1.30 గంటల లోగా పూర్తి చేయాలని నిర్ణయమైంది.

8-30 P.M.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి : అధ్యక్షా, ఇర్రిగేషన్ పద్దుక్రింద కేటాయించిన కేటాయింపులు అంత సంతృప్తికరంగా లేవు. కరువు రక్కసి మనలను వెంటాడుతున్నా దానిని మీట్ చేయడానికి కావలసిన పద్ధతిలో కేటాయింపులు కల్పించడం లేదు. ఆకాశగంగను తీసుకురావడం ఏమో. కాని మనకు వున్న ప్రాజక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేసుకోవాలంటే 20 సంవత్సరాలైనా పూర్తి కావు. ఈ విషయం బడ్జెటు కేటాయింపులు చూస్తేనే తెలుస్తుంది. నాగార్జునసాగర్ 1960 లో ప్రారంభమైంది, రివైజ్డ్ ఎస్టిమేట్ రు. 675 కోట్లు. రు. 545 కోట్లు ఖర్చు పెట్టారు. బ్యాలెన్స్ రు. 130 కోట్లకు ఈ సంవత్సరం రు. 33 కోట్లు మాత్రమే కేటాయించారు. 20 సంవత్సరాలైంది. ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియడం లేదు. 7వ ప్రణాళికా కాలములో అయినా పూర్తి చేస్తే బాగుంటుంది. తెలంగాణా

వెనుకబడిన ప్రాంతం. కరువు ప్రాంతము. తెలంగాణా ప్రాంతానికి దాదాపు 100 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతోంది. బ్రిటిష్ ప్రభుత్వ కాలంనుంచి అన్యాయం జరుగుతోంది. కాటన్ మహాశయుడు కృష్ణా, గోదావరి నదులకు ఆనకట్టలు కట్టితే ఆంధ్రప్రదేశ్ అంతా సాగులోకి వస్తుందని చెప్పారు. తెలంగాణా ప్రాంతములో ఏ ప్రాజక్టులు తీసుకొనలేదు. ధవిళేశ్వరం దగ్గర, విజయవాడ దగ్గర, పెన్నా నదిపైన ఆనకట్టలు కట్టారు. 1940-46 కాలములో ఆలీ నవాజ్ జంగ్ దిండి, నిజాంసాగర్ ప్రాజక్టులు నిర్మించారు. గోదావరి మీద కృష్ణాపురం దగ్గర ఆన కట్ట కట్టి ఆదిలాబాదు ప్రాంతానికి నీరు అందించవచ్చునని చెప్పారు. కృష్ణాపురం దగ్గర 2 డామ్స్ కట్టి కడం దగ్గర రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ కడితె తెలంగాణాప్రాంతములో 42 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది 1964 లో శ్రీరామసాగర్ ప్రాజక్టును ప్రారంభించారు. స్టేజి 1 రు. 318 కోట్ల ఎస్టిమేటుతో ప్రారంభించింది. 1978 లో రివైజ్ చేశారు. స్టేజి 1 - 234 కి.మీ. వరకు, స్టేజి 2 - 230 నుంచి 249 కి.మీ. వరకు మూసీ రివర్ వరకు వేయబడింది. స్టేజి 1-234 నుంచి 284 కి.మీ. వరకు పొడిగించారు ప్రక్క నియోజకవర్గమైన రామన్నపేటకు వస్తుందో రాదో అని అలజడి వుంది. దీనిగురించి మంత్రిగారు వివరించాలి శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ ఖర్చు రు. 484 కోట్లు. రు. 270 లక్షలు ఖర్చు అయింది. 1985-86 లో రు. 15 కోట్లు అయితే ఇది ఎప్పటికి పూర్తి అవుతుందో అర్థం కావడంలేదు. 7వ ప్లానులో శ్రీశైలం లెఫ్ట్ కెనాలుకు ఎంత కేటాయించారనేది వివరంగా చెప్పాలి. పోలవరం ప్రాజక్టుకు రు. 840.17 కోట్లకు ఇప్పటికి 5 లక్షలు మాత్రమే ఖర్చు అయింది. 7వ ప్లానులో ఎంత కేటాయిస్తున్నదీ వివరంగా చెప్పాలని మనవి చేస్తున్నాను. ఏలేరు రిజర్వాయరు ఎస్టిమేటు రు. 186 కోట్లు. ఇంతవరకు రు. 45 కోట్లు ఖర్చు అయింది. ఈ సంవత్సరం రు. 10.5 కోట్లు కేటాయించారు. రు. 12 కోట్ల వరకు కంట్రాక్టర్లకు బాకీలున్నాయన్నారు. కనీసం 20 కోట్లు అయినా కేటాయించాలి. అలాగే వంశధార, తుంగభద్ర హై లెవెల్ కెనాలు, సోమశిల, సింగూరు ప్రాజక్టులకు కేటాయింపులు పెంచాలి. సింగూరు ప్రాజక్టుద్వారా సికింద్రాబాదుకు మంచి నీటి సరఫరా జరుగుతుంది. సింగూరు ప్రాజక్టుకు ఈ సంవత్సరం రు. 10 కోట్లు కేటాయించారు. ఎక్కువ నిధులు కేటాయించి సికింద్రాబాదు నీటి సమస్యను తీర్చవలసివుంటుంది. శ్రీరామసాగర్ ఫేజ్ 2 ని ఫేజ్ 1 లో కలపవలసిన అవసరం ఏమి వచ్చింది?

వెనుకబడిన ప్రాంతం. కరువు ప్రాంతము. తెలంగాణా ప్రాంతానికి దాదాపు 100 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతోంది. బ్రిటిష్ ప్రభుత్వ కాలంనుంచి అన్యాయం జరుగుతోంది. కాటన్ మహాశయుడు కృష్ణా, గోదావరి నదులకు ఆనకట్టలు కట్టితే ఆంధ్రప్రదేశ్ అంతా సాగులోకి వస్తుందని చెప్పారు. తెలంగాణా ప్రాంతములో ఏ ప్రాజక్టులు తీసుకొనలేదు. ధవిళేశ్వరం దగ్గర, విజయవాడ దగ్గర, పెన్నా నదిపైన ఆనకట్టలు కట్టారు. 1940-46 కాలములో ఆలీ నవాజ్ జంగ్ దిండి, నిజాంసాగర్ ప్రాజక్టులు నిర్మించారు. గోదావరి మీద కృష్ణాపురం దగ్గర ఆన కట్ట కట్టి ఆదిలాబాదు ప్రాంతానికి నీరు అందించవచ్చునని చెప్పారు కృష్ణాపురం దగ్గర 2 డామ్స్ కట్టి కడం దగ్గర రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ కడితే తెలంగాణాప్రాంతములో 42 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది 1964 లో శ్రీరామసాగర్ ప్రాజక్టును ప్రారంభించారు. స్టేజి 1 రు. 318 కోట్ల ఎస్టిమేటుతో ప్రారంభించింది. 1978 లో రివైజ్ చేశారు. స్టేజి 1 - 234 కి.మీ. వరకు, స్టేజి 2 - 230 నుంచి 249 కి.మీ. వరకు మూసీ రివర్ వరకు వేయబడింది. స్టేజి 1-234 నుంచి 284 కి.మీ. వరకు పొడిగించారు ప్రక్క నియోజకవర్గమైన రామన్నపేటకు వస్తుందో రాదో అని అలజడి వుంది. దీనిగురించి మంత్రిగారు వివరించాలి శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ ఖర్చు రు. 484 కోట్లు. రు. 270 లక్షలు ఖర్చు అయింది. 1985-86 లో రు. 15 కోట్లు అయితే ఇది ఎప్పటికి పూర్తి అవుతుందో అర్థం కావడంలేదు. 7వ ప్లానులో శ్రీశైలం లెఫ్ట్ కెనాలుకు ఎంత కేటాయించారనేది వివరంగా చెప్పాలి. పోలవరం ప్రాజక్టుకు రు. 840.17 కోట్లకు ఇప్పటికి 5 లక్షలు మాత్రమే ఖర్చు అయింది. 7వ ప్లానులో ఎంత కేటాయిస్తున్నదీ వివరంగా చెప్పాలని మనవి చేస్తున్నాను. ఏలేరు రిజర్వాయరు ఎస్టిమేటు రు. 186 కోట్లు. ఇంతవరకు రు. 45 కోట్లు ఖర్చు అయింది. ఈ సంవత్సరం రు. 10.5 కోట్లు కేటాయించారు. రు. 12 కోట్ల వరకు కంట్రాక్టర్లకు బాకీలున్నాయన్నారు. కనీసం 20 కోట్లు అయినా కేటాయించాలి. అలాగే వంశధార, తుంగభద్ర హై లెవెల్ కెనాలు, సోమశిల, సింగూరు ప్రాజక్టులకు కేటాయింపులు పెంచాలి. సింగూరు ప్రాజక్టుద్వారా సికింద్రాబాదుకు మంచి నీటి సరఫరా జరుగుతుంది. సింగూరు ప్రాజక్టుకు ఈ సంవత్సరం రు. 10 కోట్లు కేటాయించారు. ఎక్కువ నిధులు కేటాయించి సికింద్రాబాదు నీటి సమస్యను తీర్చవలసివుంటుంది. శ్రీరామసాగర్ ఫేజ్ 2 ని ఫేజ్ 1లో కలపవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాలు పూర్తి అవుతుందా కేటాయింపులు ఈ విధంగావుంటే అని అడుగుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, 11 డిమాండ్స్‌ని ప్రతిపాదించినారు. బలపరుస్తున్నాను. మన రాష్ట్రములో 80 శాతం ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి వున్నారు కాబట్టి వ్యవసాయం గురించి కొన్ని సూచనలు చేస్తాను. 1968 లో 49 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పండించుకొనేవారం. ప్రాజక్టుల నిర్మాణంవల్ల, టెక్నికల్ నోహూ డెవలప్ కావడంవల్ల 118 లక్షల టన్నులకు చేరుకొనగలిగాము. మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది. 70 శాతం భూములు మెట్ట ప్రాంతాలకు సంబంధించినవి వున్నాయి. వర్షాధారం లేని ప్రాంతాలలో 50 శాతం నిధులు ఖర్చు పెట్టడానికి నిర్ణయించుట సంతోషించవలసిన విషయం. ఇక్రిసాట్ వంటి సంస్థలు ఎంతో కృషి చెస్తున్నాయి. ఆ నాలెడ్జి రైతులకు అందించాలి. గ్రామ ప్రాంతాలలో చదువురానివారు ఎక్కువగా వుంటారు. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్ వారికి కూడ తెలియచెసి ఎడ్యుకేట్ చేయాలి. ఇరిగేషన్‌లోవున్న లికేజెస్‌ని రెస్ట్రిక్ట్ చేయవలసిన అవసరం ఉంది. రైతులకు ఉపయోగపడే విధంగా ఇరిగేషన్ డిపార్టుమెంటుకు ఇతర డిపార్టుమెంట్సు మధ్య సమన్వయం చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు వర్క్సు టేక్ అప్ చేస్తున్నారు. మే నెలలో టేక్ అప్ చేస్తారు. దానివల్ల నీరు వదలకుండా ఆపవలసివుంటుంది. కాబట్టి మెయిన్‌టెనెన్స్ వర్క్సు జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో టేక్ అప్ చేస్తే బాగుంటుంది. అడవులను నరికివేయుటవల్ల వాతావరణంలో చాల మార్పులు వస్తున్నాయి. మెట్టప్రాంతాలలో తోటల పెంపకానికి రైతులకు లాంగ్ టర్మ్ లోన్స్ యివ్వాలి. వ్యవసాయాన్ని ఈనాడు ఒక పరిశ్రమగా గుర్తించవలసిన అవసరం వుంది. హార్టికల్చర్ డెవలప్‌మెంటుకు లాంగ్ టరమ్ లోన్స్ యివ్వాలి.

శ్రీ బి. పండరి (జుక్కల్) : అధ్యక్షా, వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెటు ప్రతిపాదనలను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీకి సంబంధించి నిజామాబాద్ జిల్లా ప్రజలు చాల బాధ పడుతున్నారు, నిజామాబాద్ జిల్లా ప్లానింగ్ బోర్డు చైర్మన్‌గారు చెప్పకుండానే ఎస్.ఇ, గారు 800 కనెక్షన్స్ యిచ్చారు. రెండేసి వేలు లంచాలు తీసుకొని యిచ్చినట్లు తెలుస్తున్నది. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయినట్లు

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాలు పూర్తి అవుతుందా కేటాయింపులు ఈ విధంగావుంటే అని అడుగుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, 11 డిమాండ్స్‌ని ప్రతిపాదించినారు. బలపరుస్తున్నాను. మన రాష్ట్రములో 80 శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి వున్నారు కాబట్టి వ్యవసాయం గురించి కొన్ని సూచనలు చేస్తాను. 1968 లో 49 లక్షల టన్నుల అహార ధాన్యాలను పండించుకొనేవారం. ప్రాజక్టుల నిర్మాణంవల్ల, టెక్నికల్ నోహూ డెవలప్ కావడంవల్ల 118 లక్షల టన్నులకు చేరుకొనగలిగాము. మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది. 70 శాతం భూములు మెట్ట ప్రాంతాలకు సంబంధించినవి వున్నాయి. వర్షాధారం లేని ప్రాంతాలలో 50 శాతం నిధులు ఖర్చు పెట్టడానికి నిర్ణయించుట సంతోషించవలసిన విషయం. ఇక్రిసాట్ వంటి సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయి. ఆ నాలెడ్జి రైతులకు అందించాలి. గ్రామ ప్రాంతాలలో చదువురానివారు ఎక్కువగా వుంటారు. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్ వారికి కూడ తెలియచేసి ఎడ్యుకేట్ చేయాలి. ఇర్రిగేషన్‌లోవున్న లికేజెస్‌ని రెస్ట్రిక్ట్ చేయవలసిన అవసరం ఉంది. రైతులకు ఉపయోగపడే విధంగా ఇర్రిగేషన్ డిపార్టుమెంటుకు ఇతర డిపార్టుమెంట్సు మధ్య సమన్వయం చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు వర్క్స్ టేక్ అప్ చేస్తున్నారు. మే నెలతో టేక్ అప్ చేస్తారు. దానివల్ల నీరు వదలకుండా ఆపవలసివుంటుంది. కాబట్టి మెయిన్‌టెనెన్స్ వర్క్స్ జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో టేక్ అప్ చేస్తే బాగుంటుంది. అడవులను నరికివేయుటవల్ల వాతావరణంలో చాల మార్పులు వస్తున్నాయి. మెట్టప్రాంతాలలో తోటల పెంపకానికి రైతులకు లాంగ్ టర్మ్ లోన్స్ యివ్వాలి. వ్యవసాయాన్ని ఈనాడు ఒక పరిశ్రమగా గుర్తించవలసిన అవసరం వుంది. హార్టికల్చర్ డెవలప్‌మెంటుకు లాంగ్ టరమ్ లోన్స్ యివ్వాలి.

శ్రీ బి. పండరి (జుక్కల్) : అధ్యక్షా, వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెటు ప్రతిపాదనలను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీకి సంబంధించి నిజామాబాద్ జిల్లా ప్రజలు చాల బాధ పడుతున్నారు, నిజామాబాద్ జిల్లా ప్లానింగ్ బోర్డు చైర్మన్‌గారు చెప్పకుండానే ఎస్.ఇ, గారు 800 కనెక్షన్స్ యిచ్చారు. రెండేసి వేలు లంచాలు తీసుకొని యిచ్చినట్లు తెలుస్తున్నది. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయినట్లు

రిపోర్టుచేసి 2 సంవత్సారాలైనా చర్య తీసుకొనలేదు. నిజామాబాద్ జిల్లాకు 4 వేల కనెక్షన్స్ యిచ్చారు. హరిజనలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలవారికి 2 సంవత్సరాలైనా కనెక్షన్స్ యివ్వడం లేదు. రిపోర్టు చేసినా ఏమీ చర్య తీసుకొనడం లేదు. నిజామ్‌సాగర్ డిస్ట్రిబ్యూటరిస్‌లో మొక్కలు బాగా పెరిగి నీరు సరిగా పారడంలేదు. జులైలో మంత్రిగారిని తీసుకువెళ్లి చూపించాం. వెంటనే తగిన చర్య తీసుకోవాలి. రెండు ప్రాజక్టు విషయంలో శ్రద్ధ తీసుకోవాలి.

ఇంకొక ముఖ్య విషయము, హెల్త్ డిపార్టుమెంటు విషయము. ఆంధ్ర ప్రదేశ్‌లో క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ ఒకే హాస్పిటల్‌లో 15, 20 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వారు లంచగొండితనానికి బాగా ఎగబడ్డారు. వారికి ట్రాన్స్‌వర్స్ లేవు. వారు ఎవరికి భయపడడం లేదు ఆ విషయములో ప్రభుత్వం ప్రతిపాదన చేసి వారిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలి. వెనుకబడిన జిల్లాలు అయిన మెదక్, ఆదిలాబాదు, నిజామాబాదులాంటి కొన్ని ప్రాంతాలలో యింతవరకు మగడాక్టర్లే గాకుండా లేడీ డాక్టర్లు కూడ లేరు. తెలంగాణాలోని బడపదచులకు సరైన ట్రీట్‌మెంటు దొరకడం లేదు. నా నియోజకవర్గములో నేను పుట్టినప్పటినుండి చూస్తున్నాను, లేడీ డాక్టరు ఎపాయింట్‌మెంట్ జరుగలేదు. ఈ సెషను అయిన తరువాత అయినా అక్కడ ఒక లేడీ డాక్టరును ఎపాయింట్ చేస్తే బాగుంటుంది. హాస్పిటల్స్‌లో 25, 30 సంవత్సరాల నుండి ఎన్ని బెడ్స్ అయితే వున్నవో ఇప్పుడు అనే వున్నవి. 5, 10 సాంక్షను అయినవి. యిప్పుడు జనాభా పెరిగింది, కాని హాస్పిటల్స్ అప్‌గ్రేడేషన్ పెరుగలేదు. ఆ విషయములో మంత్రిగారు శ్రద్ధ తీసుకొని 10 బెడెడ్ హాస్పిటల్స్‌ను 30, 40 బెడెడ్ హాస్పిటల్స్‌గా చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) : అధ్యక్షా, అగ్రికల్చర్ డిమాండులో మంత్రిగారు వివరన సెలవిచ్చారు. "అగ్రికల్చర్ ఉత్పత్తి 1956-57 నుండి యిప్పటి వరకు డబుల్ అయిందని the Department needs to be complemented for having achieved such a phenomenal achievement అని చెప్పారు. దానికి ముఖ్యంగా చెప్పవలసింది ఏమీ లేదు. వారు ఎలక్షన్సులో చేసిన ప్రచారాలకు వారు డిమాండులో వ్రాసిన వ్రాతలకు అదే సమాధానం. నేను ప్రత్యేకంగా చెప్ప

వలసిన పని లేదు. 38 సంవత్సరాలలో ఏమి సాధించింది కాంగ్రెస్ ప్రభుత్వం అనే దానికి సమాధానం అగ్రికల్చర్ డిమాండులో వారి అంతట వారే చెప్పుకున్నారు. రెండవ విషయము. అగ్రికల్చర్‌కు సంబంధించినంతవరకు యీ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని గాకుండా రైతులు తరతరాలుగా వంచనకు గురి కాబడినారు, వివక్షతకు కూడా గురి అయినటువంటి పరిస్థితులు వున్నవి. తెలుగు దేశము ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల పరిస్థితి మెరుగుపడుతుందని రైతులకు ఆశలు కల్పించిన దరిమిలా రైతులందరు కులమతాలకు అతీతంగా పోయి తెలుగు దేశము పార్టీని సమర్థించడం జరిగింది. ఆయన ప్రభుత్వములోకి వచ్చిన తరువాత రైతులను వేధించేటటువంటి పరిస్థితులను, వివక్షతకు గురి అయ్యే పరిస్థితులను రెక్టిఫై చేస్తారనుకున్నారు. కాని ఆయన రెక్టిఫై చేయలేకపోయారు. దానిలో ముఖ్యమైనటువంటిది అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషను విషయము. ఒకసారి అగ్రికల్చర్ మీద పెట్టుబడి పెట్టామంటే అది వ్యాపారం క్రింద లెక్క. బిజినెస్ అన్నప్పుడు, బిజినెస్‌కు ఎటువంటి సదుపాయాలు కలుగజేశామో అటువంటి సదుపాయాలే యీ అగ్రికల్చర్‌కు కలగజేయాలి. దురదృష్టవశాత్తు అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషనువారు చేస్తున్న పని ఏమిటి? ఇండస్ట్రీ అయితే ప్రైసెస్‌ను ఫిక్స్ చేసేప్పుడు దాని భూమిని, బిల్డింగుకు పెట్టిన పెట్టుబడిని, దాని మీద వడ్డీని అన్నింటిని కలుపుకున్న తరువాత వస్తువు రేటు నిర్ణయించడం జరుగుతుంది. కాని అగ్రికల్చర్ ప్రైసెస్ కమీషను వ్యవసాయానికి సంబంధించి భూమిని పరిగణనలోకి తీసుకోకుండా, పురుగుల మందును, ఎరువులను మాత్రము తీసుకుంటారు. భూమిని ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదంటే యిన్‌ఫ్లేషను ఎక్కువ అవుతుంది అంటారు. ఆర్థిక శాస్త్రజ్ఞులు రకరకాలుగా చెబుతూ వుంటారు. వ్యాపారస్తులకు లాభం వస్తే యిన్‌ఫ్లేషను రాదా అనేది ప్రశ్న. అటువంటి విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రేటు నిర్ణయం చేసేటప్పుడు భూమి విలువను దానిలో కలిపి రేటు నిర్ణయం చేసేలాగ చూడాలి. దాని కొరకు రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పట్టు పట్టాలి. పరిశ్రమకు దీనికి చాలా తేడా వుంది. ఇది ప్రకృతి మీద ఆధారపడి వుంటుంది. వాణిజ్య పంటలకుగాని ధాన్యమునకుగాని ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకొని దానికి లోబడి కొంత ఖర్చు పెట్టవలసి వుంటుంది. పరిశ్రమలకు సంబంధించి వ్యాపారస్తులకు గోడౌన్స్, యిన్స్యూరెన్సు వుంటాయి. రైతులకు యిన్స్యూరెన్సు కవర్ చేశారంటున్నారు గాని

అది సంతృప్తికరంగా లేదు. చిల్లీస్‌ను కాటన్‌ను పూర్తిగా కవర్ చేయలేదు. ఇక వ్యాపార పంటలకు వస్తే, ప్రత్తి విషయములో మంత్రిగారు యిచ్చిన ఫిగర్స్ తప్పు అని చెపుతున్నాను.

ఎందుకంటె, రాష్ట్రములో 1984-85లో ప్రత్తి 17 లక్షల బేళ్ల వుత్పత్తి అయింది. ఆయన యిచ్చిన లెక్కల ప్రకారము టార్గెటు 6 లక్షలు పెట్టుకుంటే 1984-85లో, 9 లక్షలు చిల్లర అయింది గాబట్టి సంతోషం అన్నారు. వాస్తవంగా వుత్పత్తి అయింది 17 లక్షల బేళ్లు. దాని ఖరీదు దాదాపు 700 కోట్లు. ఈ సంవత్సరము ప్రత్తి రేట్లు పడిపోయాయి అని గగ్గోలు పుటినప్పుడు మార్క్‌ఫెడ్ ద్వారా కొనిపిస్తాము, లేకపోతే పొగాకు కోఆపరేటివ్ సొసైటీ ఒంగోలు ద్వారా కొనిపిస్తామన్నారు. పొగాకు సొసైటీకి పెట్టుబడి కోటి 50 లక్షలు యిచ్చారు. దాని మీద ఎంత లాభం వచ్చిందో తెలియదు. ప్రత్తి రు. 700 కోట్ల విలువ చేసే 17 లక్షల బేళ్లు వుంటే కనీసం మూడు నాలుగు లక్షల బేళ్లు కొనలేని పరిస్థితి వుంటే వారిచేత వీరిచేత కొనపిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనకు మోసపోయి యింకా కొంతమంది దాచుకొని యం.సి. 5ను 350 రూపాయల చొప్పున అమ్ముతున్నారంటే అంతకంటే దారుణమైన పరిస్థితి రాదు. 1974వ సంవత్సరములో నేనే యం.సి.5ను 550 రూపాయల చొప్పున అమ్మాను. పది సంవత్సరాల తరువాత 350 రూపాయలకు అమ్ముకోవలసిన దుస్థితి వచ్చింది అంటే ఎందుకు వచ్చింది? బట్ట ధర ఎన్ని రెట్లు పెరిగింది? అది గమనించే మహారాష్ట్రలో మొనాపలి ట్రేడ్ పెట్టడం జరిగింది. ప్రత్తిని అంతా ప్రభుత్వమే కొంటుంది. ఆ విధంగా రైతులను ఆదుకొని యిక్కడ మినిమం ప్రైస్ వసతిని రాష్ట్ర ప్రభుత్వం కల్పించలేకపోయింది. ఆక్షన్ ప్లాటుఫార్మ్స్ పెట్టారు, మినిమం రేటు వస్తుంది. కాని ప్రతి తాలూకాలో వున్న మార్కెటింగ్ యార్డ్స్ ఎందుకు ఫంక్షను చేయటం లేదు. ఎందుకు వాటిని రెగ్యులేట్ చేయడం లేదు. బయట మార్కెటు యార్డ్స్ వున్నవంటే సెస్ వసూలు చేసుకోడానికే పనికి వస్తున్నాయి తప్ప అవి చేస్తున్న పని శూన్యం. కనీసం ఆక్షన్ ప్లాట్‌ఫార్మ్‌ను పెట్టి రైతులకు మినిమం ప్రైస్ వచ్చేదానికి రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. పొగాకు విషయం చెప్పవలసిన పనే లేదు. చెరుకు విషయం యింతవరకు పెద్దలు చెప్పారు. చెరుకుకు విచిత్రమైనటువంటి పరిస్థితి వుంది: 220 నుండి 230 రూపాయలకు టన్ను అమ్మ

తుంది అంటే ఎట్లా? దానికొరకు వ్యవసాయం చేయాలి, విత్తనం నాటాలి, కలుపు తీయాలి, ఎరువులు వేయాలి. కనీసం పిచ్చి తుమ్మ విత్తనాలతో మామూలుగావండే కట్టె సంవత్సరానికి పది టన్నులు అవుతుంది, దానిని జపాన్ తుమ్మ అంటారు. ఆ జపాన్ తుమ్మ టన్ను మూడు నాలుగు వందల రూపాయలు అమ్ముతూ వుంటే ఎంతో కష్టపడ్డ తరువాత చెరుకు రెండు వందల ఇరవై రూపాయలకు అమ్ముతుంది అంటే దాని గురించి తీవ్రముగా ఆలోచించాలి. చెరుకు పండించె రైతులు చాలా నష్టపోతున్నారు. ధాన్యానికి సంబంధించినంతవరకు తెలుగుదేశము ప్రభుత్వం వచ్చిన తరువాత చేసిన పొరపాటు ఏమంటే 1983వ సంవత్సరములో ధాన్యానికి బాగా లాభం వస్తుందని రైతులు భావించారు - ముఖ్యమంత్రిగారు చేసిన పని ఏమంటే, "నేను రెండు రూపాయలకు కిలో బియ్యం యిస్తానని" ఒక ప్రచారం చేశారు.

9-00 P.M. ఆ ప్రచారాన్ని రైతులు అపార్థం చేసుకొని మనకు సరైన ధరలు రావనే ఉద్దేశంతో కల్లాలనుంచి ధాన్యాన్ని ఇళ్లకు కూడా తీసుకొని పోకుండా మిల్లర్ల దగ్గర పోసి రావడం జరిగిపోయింది. బస్తాకు 90 రూపాయలు ఇచ్చిన పరిస్థితి ఉంది. అధ్యక్షా, మాట్లాడవలసిన పాయింట్లు చాలా ఉన్నప్పటికీ తమరు బెల్ కొడుతూ ఉండడంవల్ల విరమిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ (కాకినాడ): అధ్యక్షా, నేడు ప్రతిపాదించిన డిమాండ్సుకు నా ఆమోదాన్ని తెలియజేస్తూ ముఖ్యంగా మత్స్య శాఖపై కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరాదలచుకున్నాను. మన రాష్ట్రంలో సుమారు 950 కిలో మీటర్ల సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం ఉండగా వాటిని అభివృద్ధి చేస్తున్న పరిస్థితి చూస్తూ ఉంటే చాలా విచారకంగా ఉంది. గత 35 సంవత్సరాలు దానిని అశ్రద్ధ చేయడం జరిగింది. ఎటువంటి అభివృద్ధి జరుగలేదు. ఈనాడు మన రాష్ట్రంలో 6 కోట్ల జనాభాలో 60, 70 లక్షల మంది మత్స్యకారులు ఉన్నారు. వారు తమ ఉపాధిని తామే కల్పించుకొంటున్నారు, ప్రభుత్వంపైన ఆధారపడడం లేదు. వారికి కనీస అవసరాలు కలిగించవలసిన అవసరం ప్రభుత్వంపైన ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఆర్థికవనరులు లేకపోవడంవల్ల అభివృద్ధి కార్యక్రమాలు చేయలేక పోయామని అంటే నేను ఒప్పుకోను ఇండస్ట్రీస్‌కు ఎన్ని రకాల రిసోర్సెస్ ఉన్నాయో

అన్ని రిసోర్సెస్ ఈ మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ఉన్నాయి. ఇతర దేశాలు కూడా దీనికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకువస్తున్నాయి. వరల్డు బ్యాంకు కూడ ఎంతో సహాయం చేయడానికి ముందుకు వస్తున్నది, కేంద్ర ప్రభుత్వం ఎన్నో స్కీమ్సు ఇవ్వడానికి ముందుకు వస్తున్నటువంటి పరిస్థితులలో మనం ఎంతవరకు న్యాయం చేసాము అని ఆలోచిస్తే చాలా విచారకరమైన పరిస్థితులు ఉన్నాయని మనవిచేస్తున్నాను. ఈనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సుదర్ఘమైన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడానికి, ఫిషర్ మెన్ విలేజెస్‌కు రోడ్ల సదుపాయం కలుగజేయడానికి గ్రాంటు ఇవ్వడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తున్నది. 50% మనం పెట్టుకుంటే కేంద్ర ప్రభుత్వం 50% పెట్టుకుని ఈ సంవత్సరం కోటి 80 లక్షల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది. కాని మనం ఎంతవరకు సద్వినియోగం చేసుకోగలిగామని ఆలోచిస్తే పరిస్థితులు అంత ఆశాజనకంగా లేవని మనవిచేస్తున్నాను. ఈ డిపార్టుమెంటులో ఒక ఇంజనీరింగు డివిజను చాలా అవసరమని మనవిచేస్తున్నాను. ఈనాడు ఈ ఇంజనీరింగు డివిజను లేక పోర్టు ఇంజనీరింగు డివిజను మీద కాని రెగ్యులర్ ఇంజనీరింగు డివిజను మీద కాని ఆధారపడి, వారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి వాటి స్కీమ్సు తయారు చేయడం కాని స్కీమ్సు ఇంప్లిమెంటు చేయడం కాని జరుగుతున్నది. కేరళ రాష్ట్రంలో కాని మద్రాసు రాష్ట్రంలో కాని ఒక స్పెషల్ ఇంజనీరింగు డివిజను వారికి ఉంది. దానిద్వారా వాళ్ళ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. వారి ద్వారా తమ స్కీమ్సును ఐడెంటిఫై చేస్తున్నారు. వారిద్వారా వాటిని ఇంప్లిమెంటు చేస్తున్నారు. అటువంటి ఇంజనీరింగు డివిజను కావాలని గతంలో ప్రపోజలు పెట్టడం జరిగింది. ఈనాడు అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆర్థిక వనరులు సరిగా లేవని, ఇది కుదరదని చెప్పడం జరిగిందని తెలుస్తున్నది. ఈ ఇంజనీరింగు డివిజను పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం స్టేట్ డెవలప్‌మెంటు అథారిటీని ఏర్పాటు చేసింది. ఇది చక్కటి ఆలోచన. ఈ సందర్భంలో ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఒక అడ్వయిజరీ బోర్డుగా పరిశీలన జరుగుతున్నది కాని దానికి ఫిషరిస్ డిపార్టుమెంటులో కాని ఇంజనీరింగు డివిజనులో కాని ఎటువంటి ప్రమేయం లేదు. వీటికి సరైన కోఆర్డినేషను తీసుకొని వస్తే తప్ప ఈ స్టేట్ డెవలప్‌మెంటు అథారిటీయొక్క ఫలితాలు అందవని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం ఫిషింగు హార్బర్సు కడుతున్నది.

కాకినాడలోను, నిజాంపట్నంలోను వరల్డు బ్యాంకు ఎయిడ్‌తో నడుస్తున్నారు. భావనపాడులో కేంద్ర సహాయంతో నడుస్తున్నారు. ఈ ఫిషింగు హార్బర్సును 1980లో ప్రారంభించారు. రు. 10 కోట్లతో ప్రారంభించారు. 1984 సెప్టెంబరుకు పూర్తి చేయవలసిన అవసరం ఉండగా పూర్తి చేయలేని పరిస్థితి ఈ డిపార్టుమెంటుకు ఉంది. 3 కోట్ల 95 లక్షల రూపాయలు మనం పోగొట్టుకున్నాము. దానిని సరైన టైములో ఉపయోగించుకోలేక లాప్స్ చేసుకొనడం జరిగిందని మనవి చేస్తున్నాను. దీనికి సరైన ఇంజనీరింగు డిపార్టుమెంటు లేకపోవడంవల్లనే ఇది జరిగిందని మనవి చేస్తున్నాను. మచిలీపట్నంలో, కృష్ణపట్నంలో ఫిషింగు హార్బర్సు కట్టాలని 2 సంవత్సరాలనుంచి అంటున్నారు. అవి ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పటికి పూర్తి చేస్తారు? ఈనాడు 86% కంప్లీటు చేసిన కాకినాడ ఫిషింగు హార్బరుకు ఇంకా 2,3 సంవత్సరాలకు కాని పూర్తి చేయలేని పరిస్థితి ఉంది. అది కోర్టుకు వెళ్ళింది. అది కోర్టులో కాకుండా ప్రభుత్వ పరంగా పూర్తిచేసి సుమారు 10 వేలమంది మత్స్య కార్మికులకు ఉపాధి కలుగజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో ఫిషరీస్ కాలేజి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. దానిలో డిప్లమో కోర్సులు పెట్టాలని చాలా రోజులనుంచి చెప్పడం జరుగుతున్నది కాని ఆచరణలో జరగడం లేదు. అందుచేత ఫిషరీస్ కాలేజీ పెట్టి డిప్లమో కోర్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి అభివందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రంగస్వామి నాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఈనాడు ప్రవేశ పెట్టిన డిమాండ్సును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. ఎప్పుడూ కరువుకాటకాలకు గురి అవుతున్నటువంటి చిత్తూరు జిల్లాలో వ్యవసాయం పూర్తిగా లిఫ్టు ఇరిగేషనుమీద ఆధారపడి ఉంది. కనుక అక్కడ డ్రయి లాండు డెవలప్‌మెంటు స్కీమ్సు ఎక్కువగా తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అటువంటి డ్రయిలాండు డెవలప్‌మెంటు స్కీమ్సులో ముఖ్యంగా హార్టికల్చర్ స్కీములు బాగా అభివృద్ధి చెందుతాయి. కనుక ఆ ప్రాంతంలో ముఖ్యంగా ద్రాక్ష తోటల పెంపకం విస్తారంగా పెంపొందుతున్నది. ముఖ్యంగా వి. కోట, కుప్పం, మండలాల్లో ఈ మధ్య 400 ఎకరాలలో అనాబ్‌షాహి గ్రేప్

గార్డెన్సు అభివృద్ధి చెందాయి. మన అధికారులు విజిట్ చేసి ఆ ప్రాంతం హార్టికల్చర్ అభివృద్ధి చేయడానికి అనువైనదిగా సూచనలు చేయడం జరిగింది. కనుక అక్కడ ఈ ద్రాక్ష తోటల పెంపకానికి తగిన సూచనను ఇవ్వడానికి హార్టికల్చర్ తరఫున ఒక ఆఫీసరును అక్కడ నియమించాలని మనవి చేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో మామిడి తోటల పెంపకం చాల విస్తారంగా ఉండడంవల్ల ఈ ఫ్రూట్ కానింగు ఇండస్ట్రీస్ బాగా అభివృద్ధి అవుతున్నాయి. కాని ఆ ఫ్రూట్ కానింగు సెంటర్సులో ఉత్పత్తి అయ్యే పండ్ల రసాన్ని నిల్వ చేయడానికి కావలసిన టిన్సు సౌకర్యం మన రాష్ట్రంలో లేదు. ఉత్తర భారతదేశంలో మాత్రమే ఆ ఫ్యాక్టరీలు ఉన్నాయని తెలుస్తున్నది. ఆ టిన్సు సప్లయి చేయడంలో వారు ఆంక్షలు విధించడంవల్ల మామిడి పండ్ల రసాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి వీలులేకుండా పోతున్నవి. ఈ మధ్య ఈ కానింగు ఇండస్ట్రీస్‌వారికి చాలా మందికి టిన్సు సకాలంలో అందకపోవడంవల్ల ఎక్కువగా పండ్ల రసం నిల్వ చేయడానికి వీలులేకుండా పోయిందని తెలిసింది. ఈ టిన్సు సప్లయి చేసేటటువంటివారు ఫారిన్ కంట్రీస్‌నుంచి వచ్చే ఆర్డర్సును హస్తగతం చేసుకొని ఈ ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలకు కాని ఈ తోటలు పెంపకం చేసినటువంటి రైతులకు కాని గిట్టుబాటు ధర కలిగించడానికి వీలు లేకుండా చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఈ కానింగు సెంటర్సు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఒక పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. టిన్సు తయారుచేసేటటువంటి ఫ్యాక్టరీని ప్రయివేటు పరంగా కాని ప్రభుత్వ పరంగా కాని—స్టేట్ ట్రేడింగు కార్పొరేషను ద్వారా కాని నెలకొల్పితే బాగుంటుంది. ఆ విధంగా చేస్తే ఈ కానింగు ఇండస్ట్రీని విస్తరింపజేయడానికి వీలుగా ఉంటుంది. కనుక డ్రయి లాండు డెవలప్‌మెంటు ఏరియాలతో హార్టికల్చర్సును డెవలప్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలని మనవి చేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో పవరు సప్లయి విషయం గురించి మనవి చేస్తాను. అక్కడ వ్యవసాయం అంతా లిఫ్ట్ ఇరిగేషనుమీద ఆధారపడి ఉంది. అచ్చటి రైతులు పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్సు కావాలని 7 నుంచి 8 వేలు అప్లికేషన్సు పెట్టుకున్నట్లు, అవి పెండింగులో ఉన్నట్లు తెలిసింది. అందుచేత అక్కడ అగ్రికల్చర్ పంపు సెట్లకు ఆంక్షలు లేకుండా విస్తారంగా కనెక్షన్సు ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతించాలని మనవి చేస్తున్నాను.

వర్షాధారం మీద ఆధారపడి ఉన్న దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ఇరిగేషన్ పనులు ఎక్కువగా చేపట్టాలి. జమీందార్ల టైములో నిర్మించిన చిన్న చిన్న చెరువులు అనేకం ఉన్నాయి వాటికి మరమ్మతులు చేయాలి. 308 నెంబరు పద్దు క్రింద డబ్బు ఎక్కువగా కేటాయించాలి. ఈ సంవత్సరం దాదాపు 80 వేల ఎగ్రికల్చర్ పంప్‌సెట్స్‌కు విద్యుత్ కనెక్షన్సు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. వ్యవసాయ పంప్‌సెట్స్‌కు ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి. చిత్తూరు జిల్లాలో 1985-86లో ఎప్రొరెస్టేషను క్రింద 8 లక్షల రూపాయిలు మంజూరు చేసిన తరువాత ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఇవ్వడంతో ఫారెస్టు పెంపకం స్థంభించిపోయింది. కార్పొరేషన్‌కు ఇస్తే ఎక్కడ ఖర్చు అవుతుందో తెలియదు. జిల్లాకు కేటాయింపు ఇప్పించాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ఆవుపాలు ఉత్పత్తి ఎక్కువగా ఉంది. 35 వేల మేలుజాతి ఆవుదూడలు ఉన్నాయి. ప్రభుత్వం ద్వారా అందించే ఫీడ్ సరిగ్గా చేరడం లేదు అంటున్నారు. వినియోగదారులకు సబ్సిడీ ఇస్తున్నాము. కానీ పెంపకం దారుకు పాలు ఉత్పత్తి చేస్తే అతనికి ఏమీ రెమ్యూనరేషన్ ఇవ్వడం లేదు. పాల రేటు పెంచకపోయినా ఫీడ్‌కు సబ్సిడీ ఇవ్వాలి. ఆరోగ్యం విషయంలో - 35 సంవత్సరాలు కాంగ్రెసు పరిపాలన చేసినా గ్రామాలలో ఆరోగ్యం విషయం ఏమీ చేయలేదు. ఇప్పుడు మండలాలు ఏర్పాటు చేసుకొన్నందున 35 సంవత్సరాలలో జరగని అభివృద్ధి రెండు మూడు సంవత్సరాలలో చేసుకుంటున్నాము. కోపరేటివ్స్ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంది - ఎమ్మెల్యేలు రాజకీయ నాయకులు పోటీ చేయకూడదు అని - ఎవరైనా మిస్ అప్రాప్రియేషన్ చేస్తే వారు కూడా కంటెస్టు చేయకూడదు అని తెచ్చారు. అది కూడా చాలా మంచిది. ఎగ్రికల్చరల్ పంప్‌సెట్స్ విషయంలోను, డ్రయ్‌లాండ్ డెవలప్‌మెంట్ విషయంలోను ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలి. బోర్‌వెల్స్ ఎక్కువ వేయించి, వాటికి మంచి మోటార్స్ మంచి కంపెనీలవి ఇవ్వాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఈరోజు ఇరిగేషన్ డిమాండు పైన చర్చించు కుంటున్నప్పుడు రెండు మూడు విషయాలు ముఖ్యంగా గమనించాలి. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితి - కేవలం నీటి యొక్క డిస్ట్రిబ్యూషన్ మీద చాలా పెద్ద రాజకీయ దుమారం లేస్తున్నది. దీంట్లో కావాలని ఎవరికి అను

కూలంగా వారు నీటి గురించి ఆర్టికిల్స్ వ్రాయడం, ఉపన్యాసాలు ఇవ్వడం ప్రజలను రెచ్చగొట్టడం చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు గంగకు సంబంధించి. తెలుగు గంగ ప్రాజెక్టు నిజంగా రాయలసీమకు వరం లాంటిది. ఈ తెలుగు గంగలో నీళ్లు ఎక్కడ ఉన్నాయి అంటూ లాజికల్‌గా మాట్లాడుతూ "మీరు సెంట్రల్ కమీషన్‌కు నీరు ఎక్కడ చూపించారు, పొరుగు రాష్ట్రాలకు ఎక్కడ చూపించారు, మాకు ఎక్కడ చూపించారు" అని అంటున్నారు. ఇంజనీర్సు ఒకలాగా చెపుతున్నారు. కృష్ణాలో, గోదావరిలో మనకు కావలసినంత నీరు ఉన్నది. బచావత్ ట్రిబ్యునల్‌లో మనకు ఎలాట్ చేసిన నీరుమొత్తం రాష్ట్రానికి కాంప్రహెన్సివ్‌గా ఆలోచించి ఒక వైట్ పేపర్ ప్రకటించవలసి ఉంది.

గోదావరిలో ఉన్న నీటిలో గోదావరి ట్రిబ్యునల్ ఇచ్చిన ఎవార్డ్ ప్రకారం 1495 టిఎమ్‌సీ నీరు రావాలి. ఇందుతో 592 టిఎమ్‌సీలు వాడుకొంటున్నారు. ఇంకి పోవడం, ఆవిరై పోవడం జరిగాక మిగతా 804 టిఎమ్‌సీలు వాడుకునేందుకు ప్లాన్ చేసుకోవాలి. 804 టిఎమ్‌సీ వాడుకోవాలంటే గోదావరి పైన ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు నిర్మించాలి. ఈ ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు నిర్మాణం జరిగితే మల్టీపర్పస్ ప్రాజక్టుగా ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి అవడమే కాకుండా డ్రవుట్ ప్రాంతమైన నల్గొండ వరకు ఈ నీరు వస్తుంది. పోలవరం ప్రాజెక్టు కట్టుకొన్నప్పుడు కృష్ణకు 80 టిఎమ్‌సీ నీరు డైవర్ట్ చేయవచ్చు. తద్వారా 40 టిఎమ్‌సీ అప్పర్ కృష్ణాలో వాడుకోడానికి అవకాశం ఉంది. తెలుగు గంగ ప్రాజెక్టు గానీ ఇచ్ఛంపల్లి ప్రాజక్టు గానీ పోలవరం ప్రాజెక్టు గానీ సైమల్టేనియస్‌గా తీసుకుంటే—అక్కడి రాజకీయవాదులు దుమారం లేపి రీజనల్ ఇంబాలెన్సెస్ తెచ్చే అవకాశం లేకుండా వుంటుంది. ఒక రాయి ఇచ్ఛంపల్లిలో ఒక రాయి పోలవరంలో ఒక రాయి శ్రీశైలంలో పడేటట్లు చేస్తే ఈ రకమైన ఇంబేలెన్సెస్‌కు అవకాశం లేకుండా ఉంటుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, 1980లో యిచ్ఛంపల్లి ప్రాజక్టు రిపోర్టు అప్పుడున్న సెంట్రల్ గవర్నమెంటుకు పంపించడం జరిగింది. అప్పుడున్న ఆ రిపోర్టులో కెనాల్స్ యెక్కడ యే రకంగా త్రవ్వుతున్నారు? దాని కాస్టు యెంత అవుతుందనేది దానిలో వ్రాయలేదు. దీనికి డిటెయిల్డ్ ఎస్టిమేషన్ లేదని సెంట్రల్ వాటర్ కమీషన్ యిచ్ఛంపల్లి ప్రాజక్టు రిపోర్టులో త్రిప్పి పంపించినారు. ఆ రిపోర్టును యింత వరకు యేమీ

చేసినారు? అ త్రిప్పి పంపిన రిపోర్టును కరస్టు చేసి దానిని సి.డబ్ల్యు సి కి శాంక్షన్ కొరకు పంపించడం జరిగిందా? పంపిస్తే యెప్పుడు పంపించినారు వివరించాలి. కరువు ప్రాంతం అయిన రాయలసీమ గురించి దుమారం లేపినప్పుడు యే యేరియాలో యెంత వాటర్ ఉంది? యే యే జిల్లాలో యెంత ల్యాండ్ యిరిగేట్ చేస్తున్నాము, దానికి యెక్కడ నుంచి నీరు వస్తున్నది చెప్పకుండా ఉండడంవల్ల దానిని గురించి యెవరి యిష్టం వచ్చినట్లు వారు చెప్పడం, పత్రికలు కూడా వారి యిష్టం వచ్చినట్లు ఆర్టికల్స్ వ్రాయడం ద్వారా అక్కడ ఉండే ప్రజలకు అనుమానం కలుగుతున్నది. వారి అనుమానం దూరం చేయాలంటే కాంప్రెహెన్సివ్‌గా తెలుగుగంగ, గోదావరి, పెన్నార్ వీటికి సంబంధించి వైట్ పేపర్ పబ్లిష్ చేసి మొత్తం రాష్ట్రంలో నెలకొని ఉన్న నీటి సమస్య గురించి తెలియజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంకు కెనాల్‌కు 1981లో ఆల్‌పార్టీ అగ్రిమెంటు ప్రకారం నీరు కేటాయించినారు. లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు రెగ్యులేటర్ వేయాలని అప్పటి నుంచి యిప్పటివరకు దానికి డబ్బు కేటాయిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత యీ రెగ్యులేటర్‌కు డబ్బు కేటాయిస్తున్నారు కాని పనిలో మాత్రం ఆలస్యం యెందుకు జరుగుతున్నది? అని అడుగుతున్నాను. దీనికి బాధ్యులెవరు? ఇది చురుకుగా జరగకపోవడంవల్ల యీ డ్రౌట్‌ప్రోన్ యేరియాలో ఉన్నటువంటి వారికి అనుమానం కలుగుతున్నది. ఈ అనుమానం తీర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య యేమిటి? అదేవిధంగా అనంతపురం జిల్లాలో చెరువులు లేవు. వర్షాలు సరిగా లేకపోవడం వల్ల నదులలో కూడా నీరు లేదు. అటువంటి ఏరియాస్‌కు ప్రయారిటీ యిచ్చి తెలుగుగంగ క్రింద ఆ ఉండేటటువంటి యేరియాస్‌లో అప్పర్ కృష్ణా ద్వారా కాని, లోయర్ కృష్ణా ద్వారా కాని అనంతపురంకు యెక్కువగా నీరు కేటాయించవలసిన అవసరం ఉందా? లేదా? దానికి మీరు తీసుకున్నటువంటి ప్లాన్స్ యేమిటి? ఆదే విధంగా యీ డ్రౌట్‌ప్రోన్ యేరియాస్‌లో ఎండాకాలం వస్తే అక్కడ మనుష్యులకు, పశువులకు త్రాగడానికి నీరు ఉండదు. అటువంటి యేరియాస్‌లో యెక్కడయితే కొద్దిగా పైన గ్రౌండ్ వాటర్ ఉంటుందో అక్కడ వారు దానిని ఉపయోగించుకొని థర్డ్ క్రాప్ వేసుకుంటున్నారు. ఆ యేరియాస్‌లో యీ థర్డ్ క్రాప్ వేయనివ్వకుండా దానిని బేన్ చేయాలి. సైంటిఫిక్ కమ్ లీగల్ యాస్పెక్టు ద్వారా యీ డ్రౌట్‌ప్రోన్ యేరియాస్‌లో యీ థర్డ్ క్రాప్ గురించి ఆలోచన చేయాలి. దీనికి ఒక

కమిటీని వేసి బేన్ చెయడానికి ప్రభుత్వం వెంటనే ఆలోచించాలి. ఈ థర్డ్ క్రాప్ వల్ల అన్ని ప్రాంతాలలో లాభం కన్నా నష్టమే కలుగుతున్నదేమో ఎక్స్‌పర్ట్స్ చేత పరిశీలన చేయించాలి. ఎందుచేతనంటె రీసెంట్‌గా ఒక సైంటిఫిక్ గ్రూప్ పంజాబ్, హరియానా ప్రాంతాలలో ఆ విధంగా నీరు యెక్కువగా వాడి పొలాల్లో పంటలు పండించడం వల్ల భూసారం యెక్కువగా దెబ్బతిని పంటలు తగ్గుతున్నాయని ఒక రిపోర్టు యివ్వడం జరిగినది. దానిని కూడా మనము దృష్టిలో పెట్టుకొని యీ సందర్భంలో మనము థర్డ్ క్రాప్‌ను బేన్ చేసే విషయం ఆలోచించాలి. అదేవిధంగా పర్‌క్యులేషన్ టాంక్స్ యీ డ్రౌట్‌ప్రోన్ యేరియాస్‌లో యెంతయినా అవసరం ఉంది. మనకు ప్రపంచ బ్యాంకు, మిగిలిన దేశాలు కూడా సహాయం చేయడానికి ముందుకు వస్తున్నాయి పర్‌క్యులేషన్ టాంక్స్‌ను నిర్మించి దానిలో డ్రాయింగ్ ఆఫ్ వాటర్‌ను మనము ఫిక్స్ చేయాలి. దానిలో 3 ఫీట్ వాటర్ కనుక ఉంటె అక్కడ ఉండే గ్రౌండ్‌వాటర్ లెవెల్ పెరుగుతుంది. అక్కడ పశువులకు, మనుష్యులకు ఎండా కాలంలో త్రాగడానికి నీరు యిబ్బంది లేకుండా ఉంటుంది. కనుక యీ పర్క్యులేషన్ టాంక్స్‌కు యెక్కువ ప్రాధాన్యం యివ్వాలి. కెనాల్స్ యేరియాలో ముందు ఉన్నటువంటి వారు ఐ.డి. క్రాప్ కాకుండా వెట్ క్రాప్ వేస్తున్నారు. దానివల్ల టెయిలెండ్స్‌లో సేద్యం చేసుకొనేవారికి నీరు అందక చాలా యిబ్బంది పడుతున్నారు. ఈ విధంగా చేసే వారిపైన కఠినమైన చర్యలు తీసికొని ఐ.డి. క్రాప్‌ను ప్రోత్సహించి వెట్ క్రాప్‌ను వేయకుండా బేన్ చేయాలని కోరుతున్నాను. తరువాత, రైతులు ఎలక్ట్రిసిటీ విషయంలో కూడా యిబ్బందులు పడుతున్నారు. రైతులు భూమి దున్నుకొని, విత్తులు వేసి ఒది పంటకు వచ్చే సమయానికి ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడంవల్ల వీరు యీ రెండు మూడు నెలల్లో కష్టపడినది వృధా అయి ఒకరోజులోనే నష్టం కలుగుతున్నది. రైతులు కరెంటు కనక్షన్ గురించి ఎలక్ట్రిసిటీ బోర్డుకు వెడితే వైర్ లేదని, ట్రాన్స్‌ఫార్మర్స్ లేవని అంటారు. చివరకు యీ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే కనీసం వాటిని బాగు చేయడానికి కూడా గతి లేదు. వారిచ్చిన రిపోర్టులోనే 5,300 ట్రాన్స్‌ఫార్మర్స్‌కు డిమాండు ఉంటె కేవలం 2,910 ట్రాన్స్‌ఫార్మర్స్ లాస్టు టైము వచ్చినాయి అన్నారు. అసలు 1985-1986, 1986-1987కు యెంత డిమాండ్ ఉంది? కనీసం ఆ డిమాండ్‌కు సంబంధించిన అప్లికేషన్స్‌కు సక్రమంగా ఆర్డర్స్ యిస్తున్నారా? 4, 5 సంవత్సరాల తర్వాత మనకు కావలసిన

టువంటి డిమాండును అనుకూలంగా ఆర్డర్స్ యిచ్చి ఆ ట్రాన్స్‌ఫార్మర్స్ తెచ్చుకుంటే తప్ప యిక్కడ ఉండేటటువంటి ఎలక్ట్రిసిటీని సక్రమంగా వాడుకోలేము. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో ప్రభుత్వం కళ్లు తెరవకపోతే హింస ప్రజ్వరిల్లే ప్రమాదం ఉంది. ఆర్.ఇ.సి వారు మనకు యిచ్చిన డబ్బుకు సరిగా ఎకౌంట్ యివ్వకపోవడం వల్ల మనకు ఫరదర్‌గా రావలసిన డబ్బు రాలేదని బయట ప్రచారం ఉంది. కనుక ఆర్.ఇ.సి. కి ఎకౌంట్ చెప్పి మనకు రావలసిన డబ్బు తీసికొని రావాలి. ఆదేవిధంగా చాలా హేమ్‌లెట్స్ ఎలక్ట్రిఫై చేసినామని అంటున్నారు. ఇప్పటివరకు కేవలం 10,000 ఎలక్ట్రిఫై చేసినారు. ఇంకా 33,000 హేమ్‌లెట్స్ ఎలక్ట్రిఫై చేయవలసి ఉంది. గ్రామ పంచాయితీలు ఆ గ్రామాల క్రింద ఉన్న స్లమ్ యేరియాస్‌ని ఎలక్ట్రిఫై చేయకపోవడం సరియైనది కాదు ఎలక్ట్రిసిటీ బోర్డులో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కొరకు సభ్యులు ఉన్నారా? ఉంటే ఆయన యేమి చేస్తున్నాడు? ఆయనకు ఆ అధికారాలు యెందుకు డెలిగేట్ చేయలేదో చెప్పాలి.

9-30 P.M. ఆదే కనుక వాస్తవమైతే పూర్తిగా ఆర్ ఇ సి సభ్యులకు పవర్సు ఎందుకు డెలిగేట్ చేయలేదు అని అడుగుతున్నాను. ఇతర రాష్ట్రాలలో పెర్‌కేపిటా కన్‌సంప్షన్ చాలా ఎక్కువగా ఉంది. తమిళనాడులో 221 యూనిట్లు ఉంటే కర్నాటకలో 186 యూనిట్లు ఉంటే, ఆంధ్ర ప్రదేశ్‌లో కేవలం 160 యూనిట్లే ఉంది. 7 వ ప్లాను పర్సంటేజ్ తమిళనాడుకు 43 పర్సంటు అని, కర్నాటకకు 40 పర్సంటు అని మన రాష్ట్రానికి 21 పర్సంటు అని కేటాయించారు. 7వ ప్లాన్ ఆఖరులో పవరు క్రైసిస్ వచ్చేటట్లు వుందని వారు సప్లయి చేసిన బడ్జెట్ కాపీలో వుంది. పవరు క్రైసిస్ పోవడం కొరకు ఈ ప్రభుత్వము ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నదని అడుగుతున్నాను. ఎలక్ట్రి సిటీ బోర్డు యొక్క టవర్సు, ట్రాన్సుఫార్మర్సు దొంగతనము జరుగుతున్నది. దొంగతనము చేసిన వారిని కఠినముగా శిక్షించాలి. పీనల్ కోడ్ సవరించాలి.

శ్రీ యం. కాశిరెడ్డి (కనిగిరి): ప్రభుత్వము ఈనాడు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తున్నాను. ఈ రోజున చాలా డిమాండ్సు పెట్టారు. రోజుకొక డిమాండు పెట్టాలి. ఈ డిమాండ్సును బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ శాసన సభలోని దాదాపు 180 మంది శాసన సభ్యులు రైతు

కుటుంబము నుంచి వచ్చినవారే. ఇందులో బాధాకరమైన విషయం ఏమిటంటే రైతుకు ఏ విధముగాను ప్రోత్సాహకరంగా లేని విషయాలు కొన్ని ఉన్నాయి. రైతు అన్న ధాత, దేశ నికి వెన్నెముక అని పొగిడే మనం రైతు విషయంలో ఏమి చేయలేక పోతున్నాము. కేంద్ర ప్రభుత్వమే అహార ధాన్యాల మద్దతు ధర ఫిక్సు చేస్తుంది. ధాన్యానికి 1974 సంవత్సరములో ఏ ధర అయితే వుందో అదే ధర ఈనాడూ ఉంది. 1974 సంవత్సరములో బియ్యము ధర రెండు రూపాయలు వుంటే అదే ధర యిప్పుడూ వుంది. అప్పటికి ఇప్పటికి రైతు పండిచే ప్రొడక్ట్సు గురించి ఖర్చు చేసే విషయములో ఎంత తేడా వుందో మన అందరికి తెలుసు. ఆ ధరలు పెరిగిన రేషియోలో రైతు పండించే ప్రొడక్ట్సు ధర పెరగడం లేదు. రైతుకు ఇచ్చే ధరల విషయంలో చూస్తూ ఉంటే రైతు చాలా అన్యాయం అయి పోతున్నాడు. రైతు యిబ్బంది పడడం క్షేమకరం కాదు. 1966 సంవత్సరములో కోట్ల కొలది విలువ గల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకున్నాము. ఈనాడు అ పరిస్థితి లేదు. ఆహార ధాన్యాలలో ప్రస్తుతం స్వయం సమృద్ధిని సాధించాము. కాని ముందు ముందు ఇదే పరిస్థితులు కొనసాగే సూచనలు కనిపించడందులే. మరల కొన్ని సంవత్సరాల తరువాత ఆహార ధాన్యాల దిగుమతి కొరకు కొన్ని కోట్ల రూపాయలు ఫారిన్ ఎక్సేంజ్ ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంటుందేమోనని అనుమానంగా వుంది.

అందువలన ప్రభుత్వము, అన్నిపార్టీల శాసనసభ్యుల ఆహారధాన్యాల ధరల నిర్ణయము గురించి కేంద్ర ప్రభుత్వము మీద వత్తిడి తీసుకుని రావాలి. ఎలక్ట్రిసిటీ విషయం స్వయంసమృద్ధిని సాధించాము అని చెప్పుకోవచ్చును- డిస్ట్రిబ్యూషను విషయంలో 100 కి 80 నుంది జనభా గల గ్రామీణ ప్రాంతములో 26 పర్సంటు ఎలోకేట్ చేస్తున్నారు. 20 పర్సంటు జనభా పట్టణ ప్రాంతాలలో ఉంటే అక్కడ 80 పర్సంటు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వలన రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు, అన్యాయం అయిపోతున్నాడు. గ్రామ ప్రాంతాలకు పోయి ఒక ముసలి తాతను విచారిస్తే మా టైములో అరకలే నయము, లోవోల్టేజితో బాధపడుతున్నాము అంటాడు. ప్రతి చోట ఇదే పరిస్థితి ఉంది. హెల్పర్సు విషయంలో చూస్తే 1972 సంవత్సరంలో ఉన్న స్టాఫే ఉంది. ఎలక్ట్రిసిటీ లైట్స్ పెరిగినవి, కాని క్రొత్తగా స్టాఫ్‌ను ఇంక్రిజ్ చేయలేదు. హెల్పర్సు స్టాఫ్‌ను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. లోయరు స్టాఫ్ పెరగనందువలన

వారు కష్టనష్టాలకు గురి అవుతున్నారు. లక్షలాది రూపాయలు ఆదాయం రావలసిన పరిస్థితులు ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ బోర్డు గాని, ప్రభుత్వము గాని సత్వరమే తగిన చర్యలు ఇందు గురించి తీసుకోవాలి అని కోరుతున్నాను. మేజరు ఇరిగేషను, మైనరు ఇరిగేషను విషయంలో ప్రకాశం జిల్లాలో కనిగిరి, మార్కాపురం, కందుకూరు, ఎర్రగొండ్ల, దర్శి, ఉదయగిరి, గిద్దలూరు ఈ 7 మెట్ట తాలుకాల గురించి ఎన్నో ఆశలు చూపించారు. 1953 సంవత్సరములో ఖోస్లా కమిటీ రిపోర్టు ప్రకారం వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు గుండ్లకమ్మ, పాలేరు నదులపై ఉదయగిరి వరకు నీరు తీసుకునిపోయే వీలుగా అప్పట్లో ప్రాజెక్టు డిజైను చేయడం జరిగింది. కాని ఆ తరువాత సాంకేతిక ధోరణుల వలన మాకు తీరని అన్యాయం జరిగింది. ఆ ప్రాజెక్టును టేక్ అప్ చేయలేదు. రాయలసీమ, తెలంగాణా ప్రజలకంటె మా ప్రాంతము ప్రజలు తీవ్రమైన దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మేత లేక కొన్ని వేల పశువులు చంపబడ్డాయి 2000 అడుగుల లోతు తీసినా బావులలో నీరు లేదు. మంచినీటి కోసము గంటల కొలది వేచి ఉండవలసిన పరిస్థితులు ఉన్నాయి. ఆ ఏరియాను కరువు ప్రాంతముగా ట్రీట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. తీవ్రమైన పరిస్థితులు........

శ్రీ డి. శ్రీపాదరావు : తెలంగాణా ప్రాంతముతో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణాతో ఎందుకు పోల్చుతారు. మీ ప్రాంతము గురించి చెప్పండి."

శ్రీ యం. కాశిరెడ్డి : ఏదైన సభా కమిటీ వేస్తే వారిని నాతో తీసుకుని పోయి మా ప్రాంతములోని పరిస్థితులను చూపిస్తాను. అక్కడ కొన్ని వేల పశువులు మేత లేక మరణించాయి, సౌత్ ఈస్టు నార్త్ ఈస్టు మాన్‌సూన్సు మాకు రావు. కోస్తా ప్రాంతానికి మా ఏరియా 100 మైళ్ల ఇంటరీయరు ఉంటుంది. రిమోట్ ఏరియా అది. ఆ ప్రాంతములో ఉన్నటువంటి ప్రజానీకము మొతా కూలీలుగా ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. బొంబాయి, భిలాయి, బెంగుళూరు ప్రాంతాలకు వలస పోతున్నారు. ఆ ప్రాంతములో వారు క్లాసు 4 పీపుల్‌గా ఉన్నారు. నేను ఇందుకు సిగ్గుపడుతున్నాను, ఆందోళన వ్యక్తము చేస్తున్నాను. ఇప్పటికైనా ఆ ప్రాంతానికి న్యాయం చేకూర్చవలసిందిగా ఇరిగేషను శాఖామాత్యులను కోరుతున్నాను. బ్యాలెన్సింగు రిజర్వాయరు పాలేరు, గుండ్లకమ్మం నదులపైన కట్టి ఉదయగిరి వరకు ఎక్స్‌టెన్సన్ చేయవలసిన

పరిస్థితి ఉంది. హైదరాబాదు సిటీకి ప్రజలు వచ్చినందువలన వాటరు షార్టేజీ ప్రాబ్లము వస్తుంది. మా ప్రాంతములో కొద్ది రోజులు ఈ విధంగా సాగితే ఆకలి చావులు తప్పవు. అక్కడ దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుంది. ఇరిగేషను శాఖామాత్యులు ఏడు మెట్ట తాలూకాల విషయాలలో శ్రద్ధ తీసుకుని ఆ ఏరియాకు నీటిపారుదల సౌకర్యాలు కలిగించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. నరేంద్ర : ఇప్పటికే 9-40 అయినది. ఎయిర్ కండిషను రూములో కూర్చున్నాము కాని కేంటిన్‌లో కాఫీ లేదు. ఇంద్రసేనారెడ్డిగారు వైండింగ్ అప్ అని మీరు చెప్పి యింకా రూలింగ్ పార్టీ సభ్యులకు యింకా ఛాన్సు యిస్తున్నా రేమిటి........

శ్రీ పి. శివారెడ్డి : అధ్యక్షా, ఈ నాడు వివిధ శాఖలకు సంబంధించిన మంత్రులు వివిధ శాఖలకు సంబందించిన డిమాండ్స్ ప్రతిపాదించినారు. వాటి జోలికి పోకుండా కేవలం యిరిగేషన్ శాఖా మంత్రిగారు ప్రతిపాదించిన యిరిగేషన్ డిమాండును బలపరుస్తూ ఈ సందర్భంగా తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే యెన్నో గణనీయమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఒక విషయం చెప్పవలసి ఉంది. ఒక ప్రాజక్టు ఎగ్జిక్యూషన్ కావాలంటే యిన్వెస్టిగేషన్ టేకప్ చేయడానికి యెన్నో సంవత్సరములు పడుతుంది. కాని తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన 5,6 మాసములలో తెలుగుదేశం పార్టీ నాయికులు శ్రీ ఎన్. టి. రామారావు గారు రాయలసీమ, ఆట్లాగే వెనుకబడిన ప్రాంతాల రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలుగుగంగ వంటి మహత్తరమైన పథకాన్ని చేపట్టడం జరిగింది. అసంబ్లీలో సభ్యులు యెప్పుడు మాట్లాడినాకాని ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప వేరే కార్యక్రమం లేనట్లు కనపడుతున్నధి. ఈ తెలుగుగంగ ప్రాజక్టును చేపట్టిన తర్వాత దీనికి ఫారెస్టు క్లియరెన్స్ రావలసి ఉంది. దీనికి మనందరం సమిష్టిగా చేతులు కలిపి సహకరించి తోడ్పడితే సరిపోతుంది. కానీ కేవలం పత్రికల ద్వారా ప్రచారం నిమిత్తం అసెంబ్లీ కార్యక్రమాలు నడవనీయకుండా చేయడం శోచనీయం. మేము కూడా రాయలసీమ కంటే వెనుకబడిన ప్రాంతానికి చెందిన శాసన సభ్యులము. కనుక అక్కడున్న రైతులకు యేమైనా కార్యక్రమాలు చేపడితే బాగుంటుంది, వీటన్నింటిని విడిచి పెట్టి యీ రాష్ట్రంలో ఉన్న ఎన్నో రిసోర్సెస్ గురించి

మాట్లాడడానికి టైము లేకుండా ఉంది. కె.సి. కెనాల్ గురించి చెబుతాను. ఈ కె.సి. కెనాల్, దాదాపు సుంకేశుల ఆనకట్టు నుంచి కడప వరకు 190 మైళ్లు పొడవు ఉంది. అందులో 2,78,4800 ఎకరములు ఆయకట్టు ఉంది. సబ్ డివిజన్స్ క్రింద ఉన్న ఆయకట్టు వివరాలు తెలియజేస్తాను. కర్నూలు సబ్ డివిజన్ క్రింద సుంకేశుల ఆనకట్టు నుంచి లాకింగ్స్ లాక వరకు 41,570 ఎకరములు, నంద్యాల సబ్ డివిజన్ సంతదీపుల నుంచి పొన్నాపురం వరకు 53,500 ఎకరములు, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పొన్నాపురం నుంచి రాజోలు వరకు 1,74,000 ఎకరములు, మైదుకూర్ డివిజన్‌లో 82,890 ఎకరములు మొత్తం 2,78,048 ఎకరములు కె.సి. కెనాల్ క్రింద ఉన్నాయి. 100 సంవత్సరముల కె.సి. కెనాల్ ఓల్డ్ సిస్టమ్‌ను మార్చి మోడ్రనైజేషన్ చేయాలని యిరిగేషన్ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. దీనికి రూ. 100 కోట్లు ఖర్చు కావచ్చును. ఇంత ఖర్చు అయినప్పటికీ యీ సందర్భంగా నేను చెప్పేదేమిటంటే కడప జిల్లాలో ఆయకట్టు కె. సి. కెనాల్‌కు టెయిలెండ్‌లో ఉంది. ఈ టెయిలెండ్ ఆయకట్టుకు నీరు అందించాలంటే కె. సి. కెనాల్ మోడ్రనైజేషన్ తలపెట్టి అక్కడ బైపింగ్ బేలెన్సింగ్ రిజర్వాయర్ యేర్పాటు చేస్తే తప్ప నీరు అందించే స్కోప్ లేదు. నా నియోజక వర్గానికి సంబంధించి కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసికొని వస్తాను. ముఖ్యంగా జమ్మలమడుగు నియోజకవర్గానికి సంబంధించి దాదాపు 10,000 ఎకరములు ఆయికట్టు ఉంది. కాని యింతవరకు 3,700 ఎకరములు మాత్రమే డెవలప్ అయింది. అధికారులను ఎప్పుడు ప్రశ్నించినా ఆ ఆయకట్టు డెవలప్ కాలేదని అంటున్నారు. యేదో విధంగా డెవలప్‌మెంటుకు పూనుకుంటే తప్ప అది డెవలప్ అయ్యే ఆస్కారం యెక్కడ ఉంది? ఎందుచేతనంటే నా నియోజక వర్గానికి సంబంధించి పొన్నాపురం నుంచి 27వ లాక్ క్రిందనే నా నియోజక వర్గానికి సంబంధించిన ఆయకట్టు వుంది. ఇందులో శుద్ధపల్లి అనే గ్రామానికి 715 ఎకరములకు ఎప్పుడో సింగిల్ రేటు క్రింద లోకలైజేషన్ జరిగింది. దాదాపు 10, 15 సంవత్సరములుగా ఈ లోకలైజేషన్‌కు సింగిల్ రేటు చేసినప్పటికి దీనికి ఐ.డిగా నీరు యిస్తున్నారు. కాబట్టి సింగిల్ రేటులో నీరు యివ్వడం లేదు. కాబట్టి ఈ సందర్భంగా మంత్రిగారు దీనిని డీలోకలైజేషన్ చేసి ఐ. డి. క్రింద లోకలైజేషన్ చేయాలి ఇప్పుడు పొన్నాపురం నుంచి 27వ లాక్‌వరకు వాటర్ రెగ్యులేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిధిలో ఉన్నాయి. కాని అక్కడున్నటువంటి

అధికారులు పరిపాలనా సౌలభ్యం కోసం దీనిని మారుస్తామని అంటున్నారు. నేను ఆ కెనాల్ అంతా తిరిగి చూడడం జరిగింది. ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు కంట్రోలులో పొన్నాపురం నుంచి 27వ లాక్‌వరకు వుంటే తప్ప వాటర్ రెగ్యులేషన్ సక్రమంగా జరిగే అవకాశం లేదు. కాబట్టి అక్కడ ఉండేటటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు అక్కడున్న ఎస్.ఇ. గారికి చెప్పి దానిమీద ఆర్డర్స్ యివ్వడం జరిగింది. ఈ సందర్భంగా నేను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారికి రిప్రజంటేషన్ యిచ్చి నాను. అందువల్లనే మినిష్టరుగారు యీ సభా ముఖంగా స్టేటస్కో-మెయిన్‌టైన్ చెసి యిన్‌క్లూడింగ్ కీపింగ్ హెడ్ క్వార్టర్స్ ఎట్ ది పర్టిక్యులర్ ప్లేసెస్—స్టేటస్కో-మెయిన్‌టైన్ చేయమని కోరుతున్నాను. ఎందుచేతనంటే యీ కంట్రోలు మారిదంటే వాటర్ రెగ్యులేషన్ చాలా కష్టం. ఇది డెవలప్ కాలేదని దీనికి నార్మల్ గ్రాంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ క్రింద వర్క్-సైడ్ రూ. 1 లక్షలు యివ్వడం జరిగింది. ఈ విధంగా ఆయితే యెప్పటికి డెవలప్‌మెంటు జరుగుతుంది ?

అందువల్లనే నేను ఎస్.ఇ గారిని పిలుచుకుపోయి రూ. 10 లక్షల 15 వేల 8 వందలు ఎస్టిమేట్ చేయించి టెండర్స్‌ను పిలిపిస్తే ఫండ్స్ లేవని ఆ టెండర్స్ కాల్‌ఫర్ చేసిన తర్వాత వాటిని రద్దు చేయడం జరిగింది. కాబట్టి మంత్రిగారు దానిని గురించి తగు చర్య తీసికోవాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఓల్డు శుద్ధపల్లి, న్యూ శుద్ధపల్లి, వెంకంపల్లి, రాంపల్లి, జంగంపల్లిలో మొత్తం 10,000 ఎకరములు ఉన్నాయి. దానిలోగత 10 సంవత్సరాలుగా 3,700 ఎకరములు మాత్రమే డెవలప్ అయింది. కాబట్టి యిప్పుడయినా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది కనుక రైతు సంక్షేమందృష్ట్యా మంత్రిగారు దీనికి తగు చర్య తీసికొని దీనికి తగు ఉత్తర్వులు యిచ్చి అభివృద్ధి చేయాలని కోరుతూ శలవు తీసికుంటున్నాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కావలసిన నిధులు యీ బడ్జెట్టు ప్రతిపాదనలో చూపించనందుకు నేను వ్యతిరేకిస్తు న్నాను. ఇరిగేషన్ శాఖ స్వరూప స్వభావంలో అయితేనేమి, పరిపాలనా విధానంలో అయితేనేమి బ్రిటీష్ విధానాన్నే యింకా పాటిస్తున్నారు.

పెరగగా పెరగగా పెద్దవాడయినట్టు రానురాను ఈ శాఖ శాఖోపశాఖలుగా

విస్తరించిందే తప్ప సాంకేతికపరంగాగానీ పరిపాలనా విషయంలోగాని కాలాను గుణ్యమైన మార్పులను తీసుకు రావడానికి ప్రభుత్వం ఏమాత్రం ఆసక్తి ప్రదర్శించి నట్టుగా లేదు. పూర్వం బ్రిటిష్ కాలంలో ఏ ప్రాజెక్టును కట్టాలన్నా, ఏ పథకాన్ని చేపట్టాలన్నా దానివల్ల తమకు ఎంత లాభం వస్తుందని ఆలోచించేవారు. కాని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహారధాన్యాల కొరత సమస్యను తీర్చడానికి నదీ జలాలను వినియోగంలోకి తేవాలనే ఆలోచన చేసారు. ఫలితంగా ఇరిగేషన్ డిపార్టు మెంట్ ఏర్పడింది. ఈనాడు మనకు ఆహార ధాన్యాల కొరత తీరింది. వెనుకబడిన ప్రాంతాలకు చెందినవారు తమ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు. ఎక్కడైతే ప్రాంతీయ అసమానతలు ఉంటాయో అక్కడ ప్రాంతీయతత్వాలు కూడా తలఎత్తడానికి అవకాశం ఉంది కాబట్టి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయ వలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు అనుగుణంగా ఈ శాఖకూడా మార వలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఏ ప్రాజెక్టును చేపట్టాలన్నా దీనిని ఈ పద్ధతిలో పూర్తిచేసుకోవాలని ఒక ప్లానింగ్‌గాని, మానిటరింగ్‌గాని చేసు కొంటే బాగుంటుంది. అయితే ఇంత కాలం గడిచినా ఏ పథకానికి సంబంధించిగానీ అలాంటి ప్లానింగ్‌గానీ, మానిటరింగ్‌గాని చేసుకొనే శక్తి మనకు లేదని చెప్పడానికి నేను చింతిస్తున్నాను. అదేవిధంగా పర్‌ఫార్మెన్స్ బడ్జెట్ పెడతామని 4, 5 సంవత్స రాల క్రితం ఈ సభలోనే హామీ ఇచ్చినా ఆ హామీ కేవలం హామీగానే ఉండిపోయింది తప్ప ఈనాటివరకూ ఆచరణలోకి తేలేదు. ఫైనాన్స్ అండ్ ఎక్స్‌పెండిచర్ బడ్జెట్‌ను అమలుపరుస్తున్నారే తప్ప ఈనాటికీ పర్‌ఫార్మెన్స్ బడ్జెట్‌ను తీసుకురావడానికి ప్రయత్నం చేయడంలేదని మనవిచేస్తున్నాను. ఇది ఎందుకు చెవుతున్నానంటే ఇరి గేషన్ శాఖవారు ఖర్చుపెడుతున్న నిధులకూ, చేపట్టిన పనులకూ నక్కకూ, నాగ లోకానికీ మధ్య వున్నంత తేడా ఉంది. ఒక ప్రాజెక్టు సాంక్షన్ అయిన తరువాత అది పూర్తి చేయాలంటే 15, 20 సంవత్సరాలు కూడా పడుతోంది. అదేవిధంగా పూర్తి అయిన ప్రాజెక్టులనుంచి భూములకు నీటిని అందజేయడానికి మరో పది సంవత్సరాలు పడుతోంది. వేసుకొన్న అంచనాలను 4, 5 సార్లు రివైజ్ చేస్తేనే తప్ప ఏ ప్రాజెక్టూ పూర్తి కాలేకుండా ఉంది. అంటే ఈ డిపార్టుమెంటుయొక్క అసమర్థతను ఈ డిపార్టుమెంటువారే తెలియజేసుకొంటున్నారు. ఇలా ప్రజాధనం క్రొవ్వొత్తిలా కరిగిపోతున్నా ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడడంలేదని మనవి

చేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక ఉదాహరణ చెప్పదలచుకొన్నాను. అదేమిటంటె మైలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయి 9 సంవత్సరాలు అవుతున్నా కూడా ఇప్పటికీ ఆ ప్రాజెక్టు పూర్తిగా వినియోగంలోకి రాలేదు. ఆ ప్రాజెక్టుకు ఇంకా 50 లక్షలు అవసరం ఉంది. 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తేగాని ఈ ప్రాజెక్టు పూర్తిగా వినియోగంలోకి రాదని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం కాకపోయినా కనీసం వచ్చే సంవత్సరంవరకు అయినా దానిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇకపోతే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని గురించి ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టుగా కనిపించడంలేదు. కరువు ప్రాంతాలలో వున్న ప్రాజెక్టులకు నామ మాత్రపు నిధులు కేటాయించడంవల్ల మాకు ఈ విధమైన అనుమానం కలుగుతోంది. ఉదాహరణకు శ్రీశైలం కుడి కాలువకు సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు ఇచ్చింది. దానిని 1986-87 కల్లా పూర్తి చెస్తామని హామీ ఇచ్చారుకాని దానిపై ఈ రోజువరకూ ఖర్చుపెట్టింది మాత్రం కేవలం 509 లక్షలు. ఈ మాత్రం డబ్బు ఖర్చుపెడితే ఇక ఆ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందో ఆ శాఖవారే తెలియచేయాలి. ఈ సంవత్సరం రు. 20 కోట్లు ఖర్చుపెడతామని హామీ ఇచ్చారు, ఈ విధంగా చేసినా ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఒక డికేడ్ పడుతుంది. అందువల్ల దీనికి ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈ ప్రాజెక్టుక్రింద వున్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం గురించి ఎప్పుడు అడిగినా వరల్డ్ బ్యాంక్ లోన్ మంజూరీకి పంపామంటారు. ఒక్కొక్కమారు వరల్డ్ బ్యాంకులోను మంజూరు అయిందని కూడా చెపుతుంటారు. వరల్డ్ బ్యాంక్ లోనుకు పంపించిన పథకాలలో గోరుకల్లు రిజర్వాయరు లేదు కదా, అలాంటప్పుడు దానిని ఎలా టేకప్ చేస్తారంటే రాష్ట్ర ప్రభుత్వం నిధులనుంచి టేకప్ చేస్తామంటున్నారు. ఒక్కొక్కసారి వరల్డ్ బ్యాంకులోను మంజూరు అయిందని అంటారు, మరొకసారి లోను ఇచ్చే విషయంలో వరల్డ్ బ్యాంక్ వెనక్కిపోతోంది అంటారు ; ఇంకోమారు లోన్ కోసం ప్రపోజల్స్ పంపించామంటారు. ఇదంతా చూస్తుంటే తోకకు మేక మేకకు తోక అన్న తెనాలి రామకృష్ణుడి పద్యంలా ఉంది. దీనిగురించి ఇదమిద్ధమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఇకపోతే బ్రిటిష్ వారు ఉమ్మడి మద్రాసు-రాష్ట్రంలో నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు నుంచి వచ్చే హెచ్.ఎల్.సి. ఎక్కువ భాగం అనంతపురం జిల్లాలకు ఉపయోగపడుతుంది.

అలాంటి హెచ్.ఎల్.సి. ఈనాటికీ పూర్తిగా వినియోగంలోకి రాలేదంటే అది ఈ శాఖయొక్క అసమర్ధతను చెప్పకనే చెపుతోందని మనవిచేస్తున్నాను. ఇకపోతే కె.సి. కెనాల్ విషయం తీసుకొంటే అది చాలా ప్రాచీనమైంది. అది కట్టి దాదాపు వంద సంవత్సరాలు దాటింది. అక్కడి సుంకేసుల ఆనకట్ట పూర్తి శిథిలావస్థలో వుండి ఇప్పుడో, అప్పుడో కూలిపోతుందా అన్న దుస్థితిలో ఉంది. కాబట్టి దీనిని ఏదో పైపైన రిపేర్ చేయడం కాకుండా మొత్తం మోడ్రనైజ్ చేసే విషయం ఆలోచించాలని కోరుతున్నాను. అట్లాగే కె.సి. కెనాల్ ఆయకట్టు స్థిరీకరణకోసం అలగనూరువద్ద బేలన్సింగ్ రిజర్వాయరును చేపట్టవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

కె.సి. కెనాల్ టేల్ ఎండ్ ప్రాంతాలకు నీరు లభించక అక్కడి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఆ ప్రాంతాలను ఫస్టు క్లాస్ డిపెండెబుల్ సోర్స్‌నుంచి విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను. ఇకపోతే మొన్న కరువు ప్రాంతాలలోని ప్రాజెక్టుల గురించి ఒక విషయం చర్చకు వచ్చినప్పుడు బాధ్యతగల ఒక మంత్రివర్యులు వర్షం కురిపించే బాధ్యత మా చేతిలో లేదన్నారు. అది ఎవరిచేతులోనూ లేదు కాని వెనుకబడిన ప్రాంతాలను ఆదుకోవలసిన బాధ్యత వారిపై ఉందని మనవిచేస్తున్నాను.

It is the responsibility of the people of the advanced sections to come to the rescue of the backward areas

అంతేకాని వర్షం కురిపించడం మా చేతుల్లో లేదనిచెప్పి చేతులు దులుపుకొంటే ఏమీ ఉపయోగంలేదని మనవిచేస్తున్నాను. ఇకపోతే తెలుగు గంగ ప్రాజెక్టు విషయం తీసుకొంటే దానిగురించి అనేక రకాల వాదనలు మొదలయ్యాయి. కృష్ణ నది మిగులు జలాలను రెండు వేల సంవత్సరం వచ్చేవరకూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాడుకోవచ్చు, కాని వాటిమీద కొత్త ప్రాజెక్టులు కట్టేహక్కు మాత్రం లేదని కర్ణాటక, మహారాష్ట్రవారు వాదిస్తున్నారు. అలాంటి పరిస్థితులలో మాకు హక్కు ఉందని మన రాష్ట్ర ప్రభుత్వం పేపర్లలో స్టేట్‌మెంట్లు మాత్రం ఇస్తోంది కాని ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో సమావేశం ఏర్పాటుచేసి వాదించికానీ, అసెంబ్లీలో చర్చచేసి గానీ మనకు హక్కు ఉందని నిరూపించడానికి వెనుకాడుతుండడంవల్ల కొన్ని

అనుమానాలు వస్తున్నాయి. అంతేకాక కొన్ని డిపార్టుమెంటులవారు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇస్తుండడంవల్ల కూడా అనుమానాలు వస్తున్నాయి. అదనపు జలాల వినియోగం గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1984లో ఒక 'నోట్' ను పబ్లిష్ చేసింది.

ఇపుడు ప్రభుత్వం వారు అందించిన నోట్‌లో నదులలో సర్‌ప్లస్ వాటర్ 10 00 P.M
వాడుకున్నది ఉన్నది కాని కృష్ణా నదిపైన తుంగభద్ర పైన కొత్త ప్రాజెక్టులు కట్టడానికి లేదు. అలా వాడుకోవాలంటే 2000 సంవత్సరాల తరువాత రెవ్యూ చేసుకొని ప్రాజెక్టులలో నీరు ఎంత ఉపయోగించుకుంటున్నది తెల్చుకొని తరువాత ప్రాజెక్టులు ఆ నదులమీద కడితే నీరు సరిపోతుందా లేదా అనేది తేల్చడం జరుగుతుంది. ఇపుడు ఎంత వాటర్ ఉన్నదీ చెప్పలేకపోతున్నారు. తరువాత తెలుగుగంగ పథకం విషయంలో యీ తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చుపెడుతున్నమాట వాస్తవమే అది కాదనడంలేదు. ఇపుడు యీ తెలుగుగంగ ప్రాజెక్టులమీద రిజర్వాయర్లు కట్టదలచుకున్నపుడు చాకచక్యంగా ఆ నీరు వాడుకోవాలి. కాబట్టి యిపుడు తెలుగుగంగ విషయంలో ఏమీ సమస్యను జటిలం చేయవద్దని చెబుతున్నాను. 5 సంవత్సరాలలో యీ ప్రాజెక్టును పూర్తి చేస్తామని యింజనీర్లు అంటున్నారు. కేవలం 800 కోట్ల రూపాయలు ప్రాజెక్టు అంచనాలు రెండు సంవత్సరాల తరువాత ఎంత అవుతాయో తెలియదు.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు (తాడికొండ) : అధ్యక్షా, గౌరవసభ్యులు అందరూ కూడా నిద్రపోతున్నారు. అందువల్ల సభను వాయిదా వేస్తే బాగుంటుంది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : కాబట్టి యిపుడు యీ తెలుగుగంగమీద కట్టే రిజర్వాయర్ల విషయంలో డెసిషన్స్ తీసుకోవడం యిబ్బందిగా ఉంది. మద్రాసు నుంచి ఇంజనీర్లు వచ్చిచూసుకొని వెళ్లిన తరువాత వారికి కొన్ని అనుమానాలు వచ్చాయి. కందూరు ప్రాజెక్టు విషయంలో 28 టి.ఎం.సి.నీటి వాడకం విషయంలో కొన్ని సందేహాలు వెలిబుచ్చుతున్నారు. సర్‌ఫేస్ వాటర్ వెనుకబడిన ప్రాంతానికి యిచ్చే సమస్య విషయంలో యీ ప్రభుత్వం జాగ్రత్త వహించి దానిని పరిష్కారం చేయాలి. వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టుల ఎత్తు తగ్గించకుండా వాటి అంచనాలు మార్చకుండా చేయాలని కోరుతున్నాను. మధ్య తరహా ప్రాజెక్టు

లను 4, 5 సంవత్సరాలలో పూర్తి చేయాలి. ఆ ప్రాజెక్టులు 10, 15 సంవత్సరాలు అయినా కూడా పూర్తి కావడంలేదు. వాటికి నిధులు ఎప్పుడు మంజూరు చేస్తారు? ఎప్పుడు వాటిని పూర్తి చేస్తారు. మన అసమర్థతవల్లనే యీ ప్రాజెక్టులు పూర్తికాక మన ప్రజలు ముక్కుమీద వేలువేసుకొని ఆశ్చర్యంగా చూసే పరిస్థితి వచ్చింది. ఉదాహరణకు చెయ్యేరు ప్రాజెక్టు విషయం తీసుకుంటే 9 సంవత్సరాలు అయినా ఫౌండేషన్ స్టోన్ వేయడంలేదు. ఇంజనీర్ల కుమ్ములాటలు, కుట్రలు మూలంగా యీ పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయి. చిన్న నీటి వసరుల ప్రాజక్టుల విషయంలో కూడా అదే విధమైన జాప్యం జరుగుతున్నది. చెరువులలో నీరు నిలిచేదానికి వర్షాలు లేవు. ఇప్పుడు ప్రాజెక్టుల విషయంలోనేమి, నీరు సప్లయి విషయంలోనే కాని అధికారులు కూడా అవినీతిగా ప్రవర్తించి వారి బాధ్యతలు మరచిపోతున్నారు. ఇక గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటు వారు చేస్తున్నా నీరు పడడంలేదు. ఎక్కడ బోర్ వేస్తే నీరు పడుతుందనేని గ్రౌండ్ వాటర్ సర్వేవారు తెల్చిచెప్పాలి. ఏమైనా వెనుక బడిన ప్రాంతాలలో ప్రాజెక్టులు విలువ చాలా ఉంది. తరువాత ఐ.డి.సి. వారు వేసిన బోర్ వెల్స్‌లో కూడా నీరు పడడంలేదు. వేసిన బోర్ వెల్స్‌కు ఎలక్ట్రిసిటీ కనక్షన్స్ యివ్వడంలో కూడా యిబ్బందులు వస్తున్నాయి. ఎక్కడయితే అండర్ గ్రౌండ్ వాటర్ లభిస్తుందో అక్కడనుంచి నీరు తక్కువగా పడే ప్రాంతాలకు నీరును తరలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక ఆయకట్టుకుగాను రోడ్లు రిపేర్స్ చేయడంలేదు. అందువల్ల రైతులు పండించుకున్న పంటలు యిళ్లకు చేరడంలో యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ రోడ్లకు మెయిన్‌టినెన్స్ గ్రాంటులు కూడా యింజనీర్లు యిప్పించేరా, ఎస్టిమేటు తయారు చేసి గవర్నమెంటుకు పంపాలని, వాటిని యీ ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇపుడు ప్రభుత్వం వారు నీటి తీరువ రేట్లు కూడా పెంచారు. తరువాత ఎలక్ట్రిసిటీ అభివృద్ధి అపరేషన్‌లో సామర్థ్యం కొరకు 120, 220, 330 కె.వి. స్టేషన్స్ వెంటనే మంజూరు చేయాలని విద్యుచ్ఛక్తి మంత్రి గారిని కోరుతున్నాను. లేకపోతే లో వోల్టేజి వల్ల రైతులు పెట్టుకున్న పంపుసెట్లు కాలిపోవడం వారు చాలా డబ్బు నష్టపోవడం జరుగుతున్నది. తరువాత డిపార్టు మెంటువారికి కావలసిన ట్రాన్స్‌ఫార్మర్స్ కూడా ఎలక్ట్రిసిటీ బోర్డువారు వెంటనే అందివ్వాలి. లేకపోతే పంపుసెట్లు కాలిపోతున్నాయి. రైతులు నీరు సరిగా పంట

పొలాలకు అందక పంటలు పండించడంలో నష్టపోతున్నారు. కాబట్టి పవర్ డిస్ట్రిబ్యూషన్‌పైనా కాన్‌సెంట్రేషన్ చేసేదానికి వీలుగా 120, 220, 330 కె.వి. లైన్సు కెపాసిటీని పెంచాలని కోరుతున్నాను. నాకు యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా ఇరిగేషన్ డిపార్టుమెంటు పద్దులమీద చాలామంది గౌరవసభ్యులు మాట్లాడుతూ చక్కని సూచనలు యిచ్చారు. వారు యిపుడు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ సంతోషం వెలిబుచ్చారు. కొంతమంది వారి ప్రాంతాలలో పనులు జరగడంలేదని ఆవేదన వెలిబుచ్చారు. కృష్ణా గోదావరి బేసిన్‌లో ఉన్న నీటి వనరులను యితర ప్రాంతాలలోని ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా, కోస్తా జిల్లాల ప్రాంతాలకు సేద్యపు నీటి సౌకర్యాలు కలుగజేయాలని ఉద్దేశ్యంతోనే యీ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలోని శ్రీశైలం, శ్రీరామసాగర్ కాకతీయ కెనాల్ కాల్వల విస్తరణను చేపట్టడం జరిగింది.

ఇదే కాకుండా లోగడ ప్రారంభించిన సోమశిల, సింగూరు, జూరాల, ఏలేరు వంశధార, తుంగభద్ర ఎగువ కాలువ వంటి పనులను కూడా సత్వరంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. అంతేకాకుండా గోదావరి నదీ జలాలను ఇతోధికంగా వినియోగంలోకి తెచ్చేందుకు ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టుల పరిశీలన కూడా ప్రభుత్వం చేపట్టిన సంగతి మీకు తెలుసు. రాష్ట్రంలో నీటివనరులు పుష్కలంగా వున్నప్పటికి సేద్యపు నీటి సమస్య మనను పీడిస్తున్న సంగతి మీకు తెలుసు. ఈరోజు దాదాపు 67 భారీ, మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టులు వివిధ నిర్మాణదశలలో ఉన్నాయి. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, తదితర పద్దులక్రింద ఖర్చు అయ్యేది పోగా ఈరోజు ఇరిగేషన్ శాఖకు 300 కోట్ల రూపాయలు మనం కేటాయించుకొన్నాం. ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేయదలచుకొన్నాను. భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రమే చేపడితే బాగుంటుందని సుప్రసిద్ధ ఇంజనీరు, మాజీ ఇరిగేషన్ శాఖామాత్యులు అయిన డాక్టర్ కె.ఎల్. రావుగారు ఏనాడో చెప్పారు. ఎందుకంటే జలాధారాలనుబట్టి నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టులు ఏ ప్రాంతంలో వున్నప్పటికీ, ఏ రాష్ట్రంలో ఉన్నప్పటికీ వాటివల్ల ఒనగూడే ప్రయోజనాలు యావత్ జాతికి విస్తరిస్తాయి కాబట్టి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులను కేంద్రం చేపట్టడంగాని,

లేక ఆర్థిక సహాయం చేయడంగానీ న్యాయంగా వుంటుందని వారు ఎప్పుడో చెప్పారు. అందువల్ల తెలుగుగంగ ప్రాజెక్టుకుగానీ, లేక సాంకేతిక నిపుణులు సైతం మెచ్చుకొన్న పోలవరం ప్రాజెక్టుకుగాని కేంద్రమే భారీగా ఆర్థిక సహాయం అందజేయాలని మేము ఆశిస్తున్న సంగతి మీకు తెలుసు. ఇక పోతే ఈనాటు మైనర్ ఇరిగేషన్‌కు చాలా ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్‌లో దాదాపు 24 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మైనర్ ఇరిగేషన్ పథకాలలో చెక్ డామ్స్, పర్క్యులేషన్ టాంక్స్, మొదలైన స్కీమ్సు గురించి వివరంగా చెప్పడం జరిగింది. ఈ పథకాల క్రింద దాదాపు 30 కోట్ల రూపాయలు వినియోగించడానికి యూరోపియన్ ఎకనమిక్ కమిటీవారు ఒప్పుకొన్నారని కేంద్రం తెలిపింది. ఆ డబ్బు మనకు అందుతుంది. అంతేకాక గత సంవత్సరం అనేక జిల్లాలకు ఇచ్చిన 10 కోట్ల రూపాయలు ఖర్చు కానందున ఆ డబ్బును కూడా ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ పథకాలకు ఖర్చు పెట్టుకోవచ్చునని తెలియజేస్తున్నాను. మొత్తం మీద మైనర్ ఇరిగేషన్ స్కీమ్సు క్రింద ఈ సంవత్సరం దాదాపు 29 వేల హెక్టార్ల భూమిని సాగుబడిలోకి తీసుకు రావాలనేది మా ఉద్దేశం. అంతేకాక మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి అనేక నూతన పద్ధతులను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. మన రాష్ట్రంలో ఎన్నో స్ప్రింగ్స్ ఉన్నాయి. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఎన్నో పెరెన్నియల్ స్ప్రింగ్స్ ఉన్నాయి వాటి నీటిని వాడుకొనడానికి ప్రభుత్వం ఒక పథకం తయారుచేస్తోంది. అంతేకాక సున్నపు రాతి గనులవద్ద వున్న వాటర్‌ను టాప్‌చేసి ఇరిగేషన్‌కు వాడుకోవాలనేది మరొక పథకం. అదేవిధంగా

There is a constructive utilisation of ground water by identifying percolation channels from the river course.

అంటే ఎక్కడైతే నదులు భూగర్భంలోంచి ప్రవహిస్తున్నాయో అక్కడ వాటర్‌ను టాప్‌చేసి ఇరిగేషన్‌కు వాడుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఇవేకాక ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారు అనేక రకాల పథకాలను చేపట్టడం జరుగుతోంది. టేల్‌ఎండ్ ఆయకట్టుదారులకు సక్రమంగా నీటిని అందజేయడమే కాకుండా మారుమూలలో మెట్ట ప్రాంతాలలో గొట్టపు బావులు త్రవ్వడానికి, లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యాలు కలుగజేయడానికి ఇరిగేషన్ కార్పొరేషన్‌ద్వారా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. ఐ.డి.సి. ద్వారా ఈసారి 9 కోట్ల రూపాయలు

వెచ్చించి దాదాపు 30 వేల హెక్టార్లకు నీటి సౌకర్యం కలుగజేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇకపోతే ఐ.డి.సి. వారు పేయిల్డు వెల్ సిస్టం అనేది ఎడాప్ట్ చేస్తున్నారు అంటే డి.పి.ఏ.పి., ఐ.ఆర్.డి.పి.లో స్మాల్ ఫార్మర్స్‌గా గుర్తింపబడినవారు అప్పుతీసుకొని బావి త్రవ్వుకొన్నప్పుడు, అది ఫెయిల్ అయితే పది వేల రూపాయల వరకు మాఫీ చేయడం జరుగుతుంది. ఇకపోతే ఈనాడు 'తెలుగు గంగ' ప్రాజెక్టు ఎలా వచ్చిందో మీకు తెలియందికాదు. మద్రాసువాసుల దాహం తీర్చడమే కాకుండా అనావృష్టితో బాధ పడుతున్న రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ఉద్దేశించినదే ఈ 'తెలుగు గంగ'. ఆనాడు భగీరథుడు ఎన్ని అష్టకష్టాలకు ఓర్చి ఆకాశగంగను భూమిమీదికి తెచ్చాడో ఈరోజు తెలుగుగంగ పథకానికోసం తెలుగుదేశం ప్రభుత్వంకూడా అన్ని కష్టాలు పడుతున్న విషయం మీకు తెలుసు. ఈ ప్రాజెక్టుకు అయ్యే దాదాపు 637 కోట్ల రూపాయల ఖర్చును తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు భరించడానికి ఒప్పందం జరిగిన సంగతికూడా మీకు తెలుసు. మద్రాసుకు త్రాగునీటిని ఓపెన్ కెనాల్‌ద్వారా తీసుకువెళ్లాలా లేక గొట్టాలద్వారా తీసుకువెళ్లాలా అని అనేక సంవత్సరాలుగా ఆలోచన జరిగిన పిమ్మట తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మద్రాసుకు త్రాగునీటిని ఓపెన్ కెనాల్‌ద్వారానే తీసుకువెళ్లాలనీ, అయితే అదే సమయంలో రాయలసీమలో రెండున్నర లక్షల ఎకరాలకు సేద్యపునీటి సౌకర్యం కలుగజేయాలనీ ఆలోచన చేయడం జరిగింది. ఈ 'తెలుగు గంగ' ప్రాజెక్టుకు అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారి ఆశీర్వాదం కూడా ఉంది. 'తెలుగు గంగ' పథకానికి సంబంధించి ఒక పుస్తకం కూడా ప్రింట్ చేయడం జరిగింది. అందులో వివరణ ఇచ్చాం. బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డు ప్రకారం కృష్ణా నదిలోని అదనపు జలాలను వాడుకొనడానికి 'ఆంధ్రప్రదేశ్ హాస్ గాట్ ఎ ప్రివిలైజ్' అని అందులో క్లియర్‌గా ఉంది. అంటే స్వేచ్ఛ ఉంది. స్వేచ్ఛ ఉంది కాని హక్కు లేదనే అంశం దానిలో ఉంది. అయితే అదనపు జలాలను వాడుకొనడానికి మనకు స్వేచ్ఛ ఉన్నప్పుడు రాయలసీమవంటి వెనుకబడిన ప్రాంతానికి ఉపయోగకరంగా వుండాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని చేపట్టడం జరిగింది. ఈ పథకంగురించి రిఇటరేట్ చేస్తున్నాను. వాటర్ విషయంలోగానీ, ఫండ్స్ విషయంలోగాని వెనుక్కుపోవడం జరగదని మరొకసారి మీ దృష్టికి తెస్తున్నాను. ఇకపోతే దాదాపు 30 మంది గౌరవ సభ్యులు ఇరిగేషన్ డిమాండ్‌పై మాట్లాడారు. అందులో చాలామంది

శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌గురించి మాట్లాడారు. 1981 లో సి.డబ్ల్యు.సి. ఆమోదం పొందిన ఈ రైట్ బ్యాంక్ కెనాల్ పనులు కొంత ఆలస్యంగా జరుగుతున్న మాట వాస్తవమే. దాదాపు లక్షా తొంభయివేల ఎకరాలకు నీటిని అందించే ఈ కాలువకు సంబంధించి ఈ సంవత్సరం 20 కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేయడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తోందని మనవిచేస్తున్నాను. ఫారెస్ట్ క్లియరెన్స్ అవసరం అయినందువల్లా, దీనిక్రింద కొంత సబ్‌మర్షన్ ఏరియా వున్నందువల్లా ఈ పథకం కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమే.

ఈ సంవత్సరం పనులు చాలా చురుకుగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు 7 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగిందని కూడా తమద్వారా తెలియచేస్తున్నాను. అదే విధంగా మరి శ్రీశైలం లెఫ్టు బ్యాంకు కెనాల్‌కు గతసంవత్సరం వరకు ఎప్పుడూ బడ్జెట్ ఎలొకేషన్స్ 3 కోట్లు దాటలేదు. యీ సంవత్సరం దాదాపు 15 కోట్లు కేటాయించడం జరిగింది. దాదాపు 3 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు యిచ్చే యీ ప్రాజెక్టు నిజంగా తెలంగాణా ఏరియాకు వరప్రసాదం లాంటిది. యిది టన్నెల్‌గా తీసుకోవాలనా? లిఫ్టు ఇరిగేషన్ వల్లనా? జాప్యం జరిగిన మాట వాస్తవమే కాని, హెడ్ రెగ్యులేటర్ పని దాదాపు ఒక పాతిక వంతు పూర్తి అయిన మాట వాస్తవమే. యీ హెడ్ రెగ్యులేటర్ పని ఒక కాంట్రాక్టరుకు అప్పగించడం జరిగింది మధ్యలో యీ విషయం చర్చకు వచ్చినపుడు దాన్ని కొంతవరకు నిలిపిన మాట వాస్తవమే కాని యిపుడు ఫైనల్‌గా టన్నెల్ ద్వారా చేపట్టాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది. కాంట్రాక్టరుకు వెంటనే వర్కు చేయుమని ఆదేశాలు యివ్వడం జరిగిందని తమద్వారా తెలియచేస్తున్నాను. దాదాపు 480 కోట్ల రూపాయలు యీ పథకం 1985లో సిడబ్ల్యుసి ఆమోదం కొరకు పంపడం జరిగింది. అదే విధంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు క్రింద సభ్యులకు ఎన్నో అపోహలు ఆందోళనలు వున్నాయి. కాని ఒక సంగతి విజ్ఞప్తి చేస్తున్నాను. స్టేజ్ వన్ రివిజన్ చాలా మందికి అపోహలకు దారి తీసిందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, అక్కడ లోకల్ పీపుల్ యొక్క రిప్రజెంటేషన్ వల్ల వారి డిమాండ్సు వల్ల కొన్ని ఎక్స్‌టెన్షన్స్ చేసి కడెం డామ్ నుంచి సరస్వతి కెనాల్ ద్వారా వరంగల్ పట్టణానికి డ్రింకింగు వాటర్ 284 కి.మీ. వరకు అంటే 50 కి.మీ. పెంచడం వల్ల యీ స్టేజ్ వన్ రివైజ్ చేయడం జరిగింది. రివైజ్డ్ ఎస్టిమేట్ 870 కోట్ల రూపాయలు దీన్ని సిడబ్లుసి ఆమోదం కొరకు పంపిం

చడం జరిగిందని తెలియచేస్తున్నాను. యింతవరకు ఖర్చు పెట్టింది దాదాపు 404 కోట్ల రూపాయలు అదీగాక, శ్రీరామ్‌సాగర్‌కు వాటర్ ఎలొకేషన్ గురించి కూడా సభ్యులు ఆందోళన తెలిపారు అధ్యక్షా, దాదాపు 197 టిఎంసిలు మనకు వుంది. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు గురించి సిడబ్లుసి వారికి, ప్లానింగు కమీషన్ వారికి గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు చెప్పడం జరిగింది. మనకు 197 టిఎంసిలు వుంది. దాదాపు 10 లక్షల ఎకరాలకు సాగుబడి తేవడానికి 188 టిఎంసిలు చాలు. కాని మనకు మాత్రం 197 టిఎంసిలు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో వుందని తెలపడం జరిగిందని తమద్వారా తెలియచేస్తున్నాను. అదే విధంగా జూరాల ప్రాజెక్టుకు నిధులు కేటాయింపులో చాలా అన్యాయం జరిగిందని సభ్యులు ఆందోళన వెలిబుచ్చడం జరిగింది. అధ్యక్షా, కేవలం యీ సంవత్సరం 6 కోట్లు వున్నదాన్ని దాదాపు 8 కోట్ల రూపాయలు చేయడం జరిగింది. 8 కోట్లు గాక, వచ్చేది కూడా స్పీడ్ జరిగితే 2, 3, 4 కోట్ల రూపాయలు కేటాయించడం జరుగుతుందని కూడా తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా భీమా ప్రాజెక్టు దాదాపు 13 లక్షల ఎకరాలకు మొత్తం ప్లాన్ వేయడం జరిగింది. కాని స్టేట్స్ రీఆర్గనైజేషను వల్ల గుల్బర్గా జిల్లా కర్నాటక రాష్ట్రంలో కలిసినందువల్ల యీ ప్రతిపాదన అప్పుడు ఉపసంహరించుకోవడం జరిగింది. దాని తరువాత దీనికి కూడా లిఫ్టు ఇరిగేషన్ పథకాన్ని ప్రవేశపెట్టడం, యీ పథకంపైన డీటేయిల్డు ఇన్‌వెస్టిగేషన్ జరిగి ఫైనల్ స్టేజిలో వుంది. రిపోర్టు వచ్చిన వెంటనే పని ప్రారంభించడానికి సకల చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఏలేరు ప్రాజెక్టు, యీ రోజు విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు కొరకు వాటర్ అందించవలసి వుంటుంది. దాదాపు నిధుల కొరతవల్ల కాకుండా ఆలస్యము అయిన మాట వాస్తవమే కాని విశాఖ స్టీల్ ప్లాంటుకు కావలసిన నీరు యిపుడు అందించడం జరుగుతుందని తమద్వారా తెలియ చేస్తున్నాను. యింకా 46 కోట్లు రూపాయలు యీ ప్రాజెక్టుకు కావలసి వుంది. అయితే కేంద్రప్రభుత్వానికి 50 కోట్ల రూపాయల లోన్ ఎసిస్టెన్సు యివ్వాలని చెప్పి రీసెంటుగా ఉత్తరాలు వ్రాయడం జరిగిందని తమద్వారా తెలియచేస్తున్నాను. వంశధార ప్రాజెక్టుకు రెండవ స్టేజ్ సిడబ్లుసి ఆమోదం కొరకు పంపించడం జరిగింది. వచ్చిన తరువాత యీ పనులు చేపడతామని తెలియచేస్తున్నాను. యిప్పటికే కాలాతీతం అయింది. సభ్యులు ఏదైనా సందేహాలుంటే, అడిగితే వారికి రిప్లయిస్

చెపుతాను. సభ్యులు ప్రవేశ పెట్టిన కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకుని ఈ పద్దును ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, యింతకు ముందు నేను మాట్లాడుతూ ఒక విషయం చెప్పాను. తెలుగు గంగ విషయంలో ఒక సమగ్రమైన వైట్ పేపర్ మిగతా గోదావరి, కృష్ణా, పెన్నార్ బేసిన్‌ల గురించి సమగ్రమైన వైట్ పేపరు పబ్లిష్ చేయాలని అన్నాను. దాన్ని గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. అదే రకంగా మూడవ క్రాప్ ఇరిగేషన్ గురించి కూడా నేను చెప్పాను, దాని గురించి మంత్రిగారు ఏమి చెపుతారు ? మూడవ క్రాప్ ఇరిగేషన్ గురించి ఏమైనా ఆలోచన చేస్తారా ? తరువాత వైట్ పేపరు పబ్లిష్ చేస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, వాటర్ ఎలొకేషన్ గురించి మనం వైట్ పేపరు ప్రచురించటం అంత సమంజసం కాదేమోనని సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నారు. కొన్ని ప్రాజెక్టుల క్రింద క్రాప్ పేటరన్ గురించి మేము అప్పుడే జీవోలు యివ్వడం జరిగింది, వీలైనంతవరకు మూడవ క్రాప్‌ను కూడా యివ్వడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : స్టీలు ప్లాంటుకు నీటిని సరఫరా చేసే ఏలేరు రిజర్వాయరుకు రు. 12 1/2 కోట్లు ఓట్ అన్ ఎకౌంటులో ఇచ్చినట్లు చెప్పడం జరిగింది. యిప్పటికే 6 కోట్లు ఖర్చు అయింది, నాలుగున్నర కోట్లు జీతాలకు సరిపోయింది. కంట్రాక్టర్సుకు యివ్వవలసిన పెండింగు బిల్స్ రు. 12 కోట్లు వున్నాయి. ఏలేరు రిజర్వాయర్ ఏ విధంగా పూర్తి చేస్తారు ? స్టీలు ప్లాంటుకు నీరు ఎక్కడ నుంచి యిస్తారు ? రైవాడనుంచి యిస్తున్నారు. ఇట్ యీజ్ ఓన్లీ డ్రింకింగు వాటర్ అధ్యక్షా, యీ విషయంలో చెప్పాలి ?

శ్రీ కె. ఇ. కష్ణమూర్తి : అధ్యక్షా, సభ్యులకు యింతకుముందే సమాధానంలో చెప్పాను. దాదాపు ఈ ప్రాజెక్టును కంప్లీట్ చేయడానికి 45 కోట్ల రూపాయలు కావలసి వుంటుంది. వారు చెప్పినమాట వాస్తవము. రు. 10-50 లక్షలు యిపుడు కేటాయించుకున్నా కూడా ఎరియర్స్, లాండు ఎక్విజిషన్ సరిపోతుంది. అయితే నీటి సప్లయికి ఏ మాత్రం యిబ్బందు యిబ్బంది లేదు. విశాకపట్నం స్టీలు ప్లాంటుకు కావలసిన నీరును

సప్లయిచేయడానికిగాను డ్రైమ్‌కు కంప్లీట్‌చేసి, వారు అడిగిన నీరు యివ్వడానికి సంసిద్ధతను తెలియ చేస్తున్నారు అయితే సెంట్రల్ గవర్నమెంటును యిప్పుడు 51 కోట్ల రూపాయలలోను ఎసిస్టెన్సు అడగడం జరిగింది. అది వస్తే ప్రాజెక్టు త్వరిత గతిని చేపడతామని కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : శ్రీరామసాగర్ రెండవ ఫేజ్ 284 కి.మీ. నుంచి 349 కి.మీ. వరకు వారు చెపుతున్నారు, లేకుంటే, 284 వరకు ఆపారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, 234, 284 ఫస్టు స్టేజిలో ఇన్‌క్లూడ్ చేశాము, దాని తరువాత 329 కి.మీ. రెండవ స్టేజి సి డబ్ల్యు సి ఆమోదం కొరకు పంపించడం జరిగింది. తప్పని సరిగా యీ ప్రాజెక్టు చేపడతాము. 25వ తేదీన శ్రీరామసాగర్ గురించి మీటింగు పెట్టాము. సభ్యులు అక్కడ సందేహాలు అడగవచ్చు.

శ్రీ ఇక్కా వెంకయ్య : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో గత సంవత్సరం వచ్చిన తుఫానులో దాదాపు 800 చెరువులు తెగిపోయాయి. 3 లక్షల ఎకరాలు బీడు పడి పోయింది. ఈ సంవత్సరం ఆ చెరువుల రిపేరు సరిగా కాలేదు. మళ్లీ వర్షంవస్తే తెగిపోయేటట్లు వుంది. దానికి ఒక స్టాండర్డు పెట్టి రిపేరు చేయించాలని చెప్పాము. పంచాయతీ వారు 700 చెరువులు, పిడబ్లుడి 200 చెరువులు, పంచాయతిశాఖ వారు సగం రిపేరు చేశారు. వర్షం వస్తే ఆ చెరువులు తెగి పిడబ్లుడి చెరువులపై పడితే అవి కూడా తెగిపోతాయి. ఈ విషయంలో మేము కట్ మోషన్ కూడా పంపించాము. ఈ చెరువులు మళ్లీ కూడా తెగిపోవడానికి సిద్ధంగా వున్నాయి. అనేక విజ్ఞప్తులు పంపించాం. గత 10 ఏళ్లలో సుమారు 50-60 చెరువుల రిపేరుకు ఖర్చు పెట్టారు. దీనిమీద స్టాండర్డ్సు పెట్టాలని కోరుతున్నాను. యిది ఏమైనా మంత్రిగారి దృష్టికి వచ్చిందా? మా కట్ మోషన్ కూడా వుంది, ఏమి సమాధానం చెబుతారు, చాలా అన్యాయం జరుగుతున్నది. అందరికి వర్షాలు లేక కరువులకు గురవుతూంటే, మాకు వర్షాలు ఎక్కువ అయి పంట దెబ్బ తిని బాధ పడవలసిన పరిస్థితి వుంది. అసలు కృష్ణదేవరాయల కాలంలో కట్టిన చెరువులు తెగడం లేదు. రిపేరు చేసిన చెరువులు ఏటా తెగిపోతున్నాయి. అసలు స్టాండర్డ్సు లేవు. మా జిల్లాలో తెగడం లేదండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లు దాదాపు 200 పిడబ్లుడి టాంక్సు తెగిపోవడం జరిగింది. వాటికి గాను 295 లక్షల రూపాయలు ఖర్చు చేసి త్వరితగతిని ఈ వర్కు చేపట్టాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆటు తరువాత సభ్యులు చేసినటువంటి ఫిర్యాదులు కొన్ని డిపార్టుమెంటుకు రావడం జరిగింది. దాని గురించి మేము ఒక క్వాలిటీ కంట్రోల్, విజిలెన్సు హైదరాబాదు, వారిని తనిఖీ చేయడానికి పంపించడం దాదాపు రాండం చెక్‌గా 30 టాంక్సును చెక్ చేయడం జరిగింది. కాని ఏడ్వర్సు రిపోర్టు రాలేదు. అయినా కూడా పర్‌దర్‌గా ఏ అన్యాయంగాని, అక్రమంగాని యెక్కడ జరగకుండా అధికారులను, పీరియాడికల్ చెక్సు కోసం పంపించడం జరుగుతుందని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు : 1984 ఏప్రిల్ నెలలో విజయవాడ సర్కిల్‌లో కృష్ణా వెస్ట్రన్ బ్యాంకు కెనాల్ మీద 28 కొట్ల ఎసిమేట్‌తో బ్రిడ్జి నిర్మించాలని జివో యిస్యూ చేశారు. 1985 లోపల నిర్మించాలని నిర్దేశించారు. 1984 ఏప్రిల్‌లో అప్పటి ఫైనాన్సు మినిష్టరుగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. తెలుగుదేశం ఎంఎల్ఏలు కూడా హాజరయ్యారు. అధికారులంతా హాజరయ్యారు. ఆరోజున ఊరు అంతా పండుగ చేసుకున్నారు. కాని ఇంతవరకు మళ్ళీ దానిమీద పునాది రాయి తప్ప రెండవ రాయి వేయలేదు గత వేసవిలో టెండర్సు పిలిచి క్యాన్సిల్ చేశారు. మరి యిది ధనభావం వల్లనా? కాంట్రాక్టర్సు ముందుకు రాకనా, లేకపోతే అప్పటి ఫైనాన్సు మినిస్టరు చేసినదాన్ని పూర్తి చేయదలచలేదా? ఎందుకు ఆగిపోయింది చెప్పాలి కనీసం రాబోయే వేసవిలో అయినా దీనిని టేకప్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, జాప్యానికి కారణాలు తెలియవు కాని, సభ్యులు చెప్పినట్లు వచ్చే సంవత్సరంలో తప్పనిసరిగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని సభా ముఖంగా తెలియచేస్తున్నాను.

శ్రీ యం. కృష్ణారెడ్డి : అధ్యక్షా, లిఫ్టు ఇరిగేషన్‌గా చేపట్టే భీమా పథకం ద్వారా ఎన్ని ఎకరాలకు నీటి పారుదల అవుతుంది. ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేయాలని భావిస్తున్నది?

శ్రీ కే. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, భీమా పథకం క్రింద లిఫ్టు ఇరిగేషన్

ద్వారా 42 లక్షల ఎకరాలు మహబూబ్‌నగర్ జిల్లాలో సాగులోకి తేవాలని ప్రభుత్వ యోచన.

శ్రీ మహమ్మద్ రజబలీ : నేను ఒకే ఒక ప్రశ్న వేస్తాను. ఎందుకంటే, నిద్ర కళ్ల మీదనె వుంది. రెండు నెలల క్రితం వారు ఆల్ పార్టీ ఎంఎల్‌ఏలను పిలిచారు. ఖమ్మం జిల్లా వారిని కూడా పిలిచారు. నాగార్జునసాగర్ లెఫ్టు బ్యాంకు కెనాల్ పైన లిఫ్టు ఇరిగేషన్ బాన్ చేయడం జరిగింది. యిది ప్రీవియస్ గవర్నమెంటు చేసింది. ఈ గవర్నమెంటు డ్రాట్‌ప్రోన్ ఏరియాలో మేము చెప్పేటటువంటి బాధలను దృష్టిలో పెట్టుకోవాలి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ యివ్వాలి పంచపాండవులు అడిగినట్లుగా దుర్భిక్ష ప్రాంతమయిన ఖమ్మం జిల్లాలో 10 వేల ఎకరాలకు లిఫ్టు ఇరిగేషన్ స్కీముగా తీసుకోవాలని చెబితే దానిని గవర్నమెంటు పాలసీ డెసిషన్‌గా అంగీకరించి రెండు నెలల్లో డెసిషన్ ప్రకటిస్తామని అన్నారు కాని యిపుడు ఈ బడ్జెట్‌లో దాని ప్రస్తావన రాలేదు. దానికి ఏమైనా మోక్షం వుందా? లేదా అనే విషయం చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, నాగార్జునసాగర్ లెఫ్టు బ్యాంకు కెనాల్ పైన ఈ సంవత్సరం దాదాపు 73 డైవర్షన్ స్కీమ్స్, సప్లిమెంటరీ స్కీమ్స్ చేపట్టాము. వారు చెప్పినటువంటిది 73 కి.మీ. తరువాత. బాన్‌ను ఈ సంవత్సరం తొలగించడం జరుగుతుంది. దాని తరువాత రిప్రజెంటేషన్స్ యిచ్చినా, ఫీజిబిలిటీ చూసి అక్కడ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ టేకప్ చేయడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజబలీ : సర్వే చేయించడం కూడా జరిగింది. కొన్నిటికి ఫీజిబిలిటీ వున్నది అన్నారు. కొన్నిటికి లేదన్నారు. యిప్పటికైనా అధికారులు ఇక్కడే వున్నారు కనుక వారందరిని అడగకుండా యీ రకంగా ఆన్సర్ చేస్తే ఎలా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : బాన్ తొలగించడం జరుగుతుంది. తప్పనిసరిగా పరిశీలించి చేపట్టడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ మహమ్మద్ రజబలీ : అన్ని పార్టీలకు చెందిన వారము పాయింట్సు యిచ్చాము. ఒక నిమిషంలో అడిగి చెప్పవచ్చు. ఇక్కడ అధికారులున్నారు, దాని

విషయంలో అడిగి చెపితే ఏమి పోతుంది. ఒక్క నిముషంలో ఏమీ మునిగిపోలేదు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, సర్వే జరిగింది. వారు కొన్ని పాయింట్సు సూచించారని చెపుతున్నారు. తప్పనిసరిగా సభ్యులతో మీటింగు జరిపించి ఆ పాయింట్సు టేకప్ చేయడానికి సిద్ధమని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. ఆదెన్న : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో గుళ్లకమ్మ, పాలేరు నదుల్లో నీరు వృధాగా సముద్రంలోకి పోతున్నది. వాటి మీద బ్యాలెన్సింగు రిజర్వాయర్సు కట్టడానికి ప్రతిపాదన వుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. వుంటే, తొందరగా టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి గుళ్ల కమ్మపై బ్యాలెన్సింగు రిజర్వాయరు విషయంలో ఇన్‌వెస్టిగేషన్ జరుగుతూంది. ఇన్‌వెస్టిగేషన్ అయిన వెంటనే పని చేపట్టడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి : మైనరు ఇరిగేషన్ క్రింద రాష్ట్రంలో దాదాపు 73 వేల చెరువులు వున్నాయి. అందులో 50 శాతం కంటే ఎక్కువ చెరువులు అన్‌రెస్టోర్డ్ వున్నాయి. ప్రభుత్వం వారు కేటాయించే డబ్బు మెయిన్‌టెనెన్సు కొరకు గాని రెస్టోరేషన్ కొరకు గాని ఆలోచిస్తే చాలా తక్కువ వుంది. ఎన్ని సంవత్సరాలు అయినా కూడా యింకా అన్‌రెస్టోర్డ్ ట్యాంక్సు చాలా వున్నాయి. మొత్తం రెస్టోర్ చేసేటటువంటి పథకం ప్రభుత్వం ముందు వుందా? ఎంతవరకు యీ చెరువులను రిస్టోర్ చేస్తారు? తెగిపోయిన చెరువులు రిపేరు చేస్తారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, యీ రెస్టోరేషన్ ఆఫ్ ట్యాంక్సు బ్రీచ్ అయిన ట్యాంక్సు రిపేర్ కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చేపట్టడం జరుగుతుంది. మరి మెయిన్‌టెనెన్సుకు గ్రాంట్సు చాలా తక్కువ యిచ్చారని చెప్పారు, దాన్ని ఇన్‌క్రీజ్ చేసి వీలైనంతవరకు యిటువంటి ట్యాంక్సు చేపట్టడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ టి. పెంచలయ్య (కోడూరు) : అధ్యక్షా, కోడూరు నియోజకవర్గంలో దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన వాగేటి కోన, వర్దమాన్ కోన

చాకిరేవు ప్రాజెక్టులు తెలిపోయిన విషయం వాస్తవమా? కాని అవి ఎప్పటికి కంప్లీట్ అవుతాయి, అనేది గౌరవనీయ మంత్రివర్యులు తెలిపెదరా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: ఈ సంవత్సరము 31 లిఫ్టు ఇరిగేషను ప్రాజెక్ట్సు త్వరితగతిని పూర్తి చేయాలనే సంకల్పంతో 19 కోట్ల రూపాయాలు కేటాయించి ప్రారంభించడం జరిగింది. తొందరలో పూర్తి చేస్తాము.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి: కెనాలు 1963 సంవత్సరములో మాహబూబ్ నగరులో ప్రారంభమైంది. అప్పుడు డా॥ ఎస్యూర్డ్ ఆయకట్టు 87,000 ఎకరాలని చెప్పారు, కాని 50,000 సాగులోనికి వచ్చింది. మిగతాది 30,000 యకరాల ఇంప్రూవ్‌మెంటు కోసము 1981 సంవత్సరముతో సంవత్సరానికి 50 లక్షల రూపాయలు యివ్వాలని చీఫ్ ఇంజనీరు ప్రతిపాదనలు పంపారు. ఇప్పటివరకు ఒక కోటి రూపాయలే యిచ్చారు. అట్లాకాకుండా నాలుగైదు కోట్ల రూపాయలు ఇచ్చి 30,000 యకరాలు డెవలప్ చేసే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: ఆ కెనాలు గురించి మన ఇంజనీర్సు కర్నాటక ఇంజనీర్సుతో చర్చించడం జరిగింది. దాదాపు రెండు సార్లు చర్చలు జరిగినవి. ఇంజనీర్సు కాలువ ఇన్వెస్టిగేషను చేయడం జరిగింది. కర్నాటక ప్రాంతములో హెడ్ రెగ్యులేటరు నాల్గవ మైలు దగ్గర స్లూయిస్‌కు మేజరు రిపేరు చేయాలని కూడా సంప్రతించడం జరిగింది. మరొకసారి వారు వచ్చినప్పుడు చర్చించి తొందరలో 30,000 యకరాలు సాగుబడి అయ్యేటట్లు ప్రయత్నం చేస్తాను.

శ్రీ యం బాలకృష్ణరావు: ఈస్ట్రయిన్ మెయిన్ డివిజనుతో రెండు సంవత్సరాల క్రితము బ్రెక్స్ వచ్చిన సందర్భములో 16 లక్షలు రూపాయలు ఖర్చు పెట్టినారు. వి టి యస్‌కు నీరు సప్లయిచేసే సందర్భంలో 11.3 అడుగులు నీరు 365 రోజులు ఉండడము వలన సంపూర్ణంగా మరమ్మత్తులు జరగడానికి ఆస్కారం లేకుండా ఉంది. 11 లక్షల యకరాల సాగు అయ్యే ఈస్ట్రన్ డెల్టా డివిజను హెడ్ స్లూయిస్ దెబ్బతిన్న కారణంగా రిపేర్సు చేయకపోతే ఆ ప్రాంతమంతా దుర్భిక్ష ప్రాంతముగా తయారవుతుందని దీనికి కట్టుదిట్టమైన నిర్మాణము చేపట్టాలని అప్పట్లో ప్రపోజల్సు ఉన్నాయి. కాని ఈ బడ్జెట్‌లో దాని గురించి కేటాయించినట్లు ఏమీ కన్పించడం లేదు. ఈ విషయం గురించి మంత్రిగారు పరిశీలిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : సభ్యులు చెప్పిన విషయం గురించి వి టి యస్ రిప్రజెంటేటివ్స్‌తో త్వరలో మీటింగు పెడుతున్నాను. దాని గురించి తొందరలో చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి : ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయములో ఒరిజనల్ ప్లాను ప్రకారం 399 అడుగుల నుంచి 370 అడుగులకు కుదించినట్లు చెబుతున్నారు. రిజర్వాయరు స్టోరేజి 617 టి యం సి వుంటే 313 టి యం సి కి తగ్గిపోతుందనే మాట నిజమేనా ? 26 అక్టోబరున ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి జనగాం వచ్చినప్పుడు హై లెవల్ కెనాల్ గురించి రిపోర్టు పంపమని అడిగారు. ఆ రిపోర్టు పంపారా ? శ్రీశైలం లెఫ్టు కెనాల్ మీద ఎన్ని బ్యాలెన్సింగు రిజర్వాయర్సు కడతారో మంత్రిగారు చెబుతారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ఇచ్చంపల్లి గురించి....

The scheme is under detailed investigation.

ఫీజబులిటీ రిపోర్టు తయారు అయినది. మూడు రాష్ట్రాల మధ్యన జాయంట్ కంట్రోలు బోర్డు నెలకొల్పవలసి ఉంది.

శ్రీ యు. వెంకటేశ్వర్లు : బాపట్ల నియోజకవర్గములో దర్శిలో పి.టి. చానలు కెనాలు టెయిల్ ఎండ్‌లో లైనింగు చేయలేదు. మా నైడు పాడుకుంటూ వుంటారు.... బిర, బిర కృష్ణమ్మ పరుగులెడుతూ ఉంటే, బంగారు పంటలే పండుతాయి అని పాడుకుంటూ ఉంటారు. నీరు రాక ఆ ప్రాంతమంతా బీడు అయ్యే ప్రమాదం ఉంది. దీనికి నిధులు కేటాయించారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ఆ ఏరియాలో ఈ పి.టి. చానలు శాండు సోయిల్‌లో ఉంది. లైనింగు లేనందువలన సీపేజ్, లీకేజ్ ఉంటున్నటువంటి మాట వాస్తవమే. దానిని స్టడీ గ్రూప్ సర్వే చేయడం జరిగింది. స్టడీ గ్రూప్ రికమెండేషన్సులో పొందుపరుస్తున్నాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ : అధ్యక్షా, ఇప్పటికే చాలా కాలాతీతమైంది. గౌరవసభ్యుల సహనాన్ని పరీక్షకు పెట్టాలని నేను అనుకోవడం లేదు. నేను నా

ప్రసంగాన్ని అయిదు నిమిషాలలో ముగిస్తాను. నేను ముందు పర్ కేపిటా కన్ సంప్షను గురించి చెప్పదలచుకున్నాను. మన పర్ కేపిటా కన్‌సంప్షన్ పరిశీలించినట్లయితే 1983 జనవరిలో 137 యూనిట్స్ మాత్రమే ఉన్నది. ప్రభుత్వ కృషి వలన, బోర్డు సామర్థ్యము వలన, ఆర్థిక స్తోమత వలన 160 యూనిట్స్‌కు తలసరి వినియోగం పెరిగింది. ఇది నిజంగా బోర్డు యొక్క సామర్థ్యమునకు, రాష్ట్ర ప్రభుత్వము యొక్క కృషికి గీటురాయి అని చెప్పక తప్పదు. ఆల్ ఇండియా లెవల్‌తో తలసరి వినియోగం 165 యూనిట్లుగా ఉన్నప్పుడు 1984-85 సంవత్సరములో 160 యూనిట్లు తలసరి వినియోగం జరుగుతూ ఉంటే దీనిని 165 యూనిట్లకు తెచ్చినట్లయితే మనం ఆల్ ఇండియా లెవల్‌కు వచ్చినట్లే అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యులు కొందరు క్రిందిస్థాయి సిబ్బందికి సంబంధించి చెబుతున్నారు కర్తవ్య నిర్వహణలో కొన్ని లోపాలకు తలపడుతున్నారని చెప్పినప్పటికి, మరి కొందరు బోర్డు సామర్థ్యమును, ప్రభుత్వ కృషిని పొగడడమే కాదు సమర్థించారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఒక స్వచ్ఛమైన పరిపాలనను అందచేస్తామని ప్రభుత్వం చెప్పింది కనుక అటువంటి అవకతవకలకు తావు లేని పరిస్థితులలో ఎలక్ట్రిసిటీ బోర్డు యంత్రాంగం ఏర్పాట్లు చెయాలి : ప్రక్షాళనా కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో మూడు సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగస్థులు ఎవరైనా ఉంటే క్రింది నుంచి పై వరకు స్థానచలనం కలిగించే కార్యక్రమానికి చేయూతనివ్వాలని బోర్డు అధ్యక్షులను కోరడమూ, ఆ ప్రకారం ఆదేశాలనివ్వడమూ, చాలా వరకూ అమలు కూడా జరిగింది. ఒక అడుగు ముందుకు వెళ్ళి మరొక కార్యక్రమం చేపట్టడం జరిగింది బోర్డు తరపు నుంచి, జిల్లా స్థాయితో ఈ కార్యక్రమం విద్యుచ్ఛక్తికి సంబంధించి ఎవరైతే నిర్వహిస్తున్నారో వారి నిర్వహణని, ఇప్పటికె అనేక మంది గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తంచేసిన విధంగా అగ్రికల్చరల్ కనెక్షన్లు ఇవ్వడం, ఇతరత్రా విద్యుచ్ఛక్తికి సంబంధించిన వ్యవహారాలను ప్లానింగ్ బోర్డుకి అప్పగించి సమీక్షించాలని ఆదేశాలివ్వడం జరిగింది. గౌరవ శాసన సభ్యుల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి గ్రేడ్ లైన్స్‌కి లోబడి, అగ్రికల్చరల్ కనెక్షన్లు ఇచ్చే కార్యక్రమం అమలు చేయాలని ఆదేశించాము. నిజంగా ఒక్క ఎలక్ట్రిసిటీ బోర్డులో మాత్రమే ఇటువంటివి ఉన్నాయి, అతిశయోక్తి అనడానికి వీలు లేదు. గౌరవ సభ్యులు కొందరు

ఇప్పటికీ ఇంకా పోల్స్ ఇవ్వడంలోను కనెక్షన్లు ఇవ్వడంలోను ఆందోళన వ్యక్తం చేశారు. అలవాటు ప్రకారంగా చాలా రోజులుగా ఉన్నది. చాల కాలంగా ఉన్న ఆ అలవాటుని వీలయినంత త్వరగా మానిపించడానికి అవసరమైన చర్యలు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రప్రథమంగా ప్రతిపక్ష గౌరవసభ్యులు మాట్లాడుతూ 7వ ప్రణాళికాంతానికి షార్టేజి వస్తుదని జోస్యం చెప్పారు. ఏదో జాగ్రత్త పడమన్నారు. ఇప్పుడు బోర్డు వారు మాకు ఇచ్చిన సమాచారం ప్రకారం వారి వద్ద గల కార్యక్రమాల ప్రకారం చూస్తే 1990 నాటికి డిమాండు 3598 మెగావాట్లకి ఉడుకుంటుంది. దానిని సక్రమంగా ఉపయోగించుకుంటే ....

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా, మంత్రిగారు చెప్పేటప్పుడు వారు ఇచ్చిన దానికి ఏదైనా ఎర్రర్ ఉంటే మార్పు చేయమని చెప్పండి 34 - 5వ పేరాలో

'The Southern Region as a whole and Andhra Pradesh in particular are expected to experience power and energy shortages before the end of the Seventh Five Year Plan."

వారు ఇచ్చినది, నేను చెప్పేది ఆదే. ఏ రకంగా రెక్టిఫై చేస్తారని. ఆ రకంగా రెక్టిఫై చేసుకుని చెప్పవలసిన బాధ్యత వారికి ఉంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులకు అనుమానం అవసరం లేదు. ఏడవ ప్రణాళికాంతానికి పొజిషన్ ఎలా ఉంటుందనే సందర్భంలో నాకు ఇచ్చిన సంఖ్యలు చెప్పాను. డిమాండు 3598 మెగావాట్లు. ఆ సంవత్సరంలో పెరుగుతుంది. మనకుండే జనరేటింగ్ శక్తి 4203 మెగావాట్లు. కేంద్ర ప్రాజెక్టుల నుంచి రావలసిన ... ...

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఈ తప్పు రెక్టిఫై చేయాలని నేను చెప్పేది.

శ్రీ పి. మహేంద్రనాథ్ : అధ్యక్షా, నేను మాట్లాడిన దానికి ఇంద్రసేనారెడ్డి గారి రెఫరెన్సుకి తేడా లేదు. కేంద్ర ప్రాజెక్టుల నుంచి మన వంతు మనకు వస్తే, మన డిమాండు కంటే అవసరం కంటే పెద్దఎత్తున ఉత్పత్తి పెరుగుతుంది. అందు

వల్ల ఈ జనరేటింగ్ పవర్‌ని పూర్తిగా ఉపయోగించుకోడానికి అవసరమైన కార్య క్రమం చేపడితే షార్టేజి ఉండడానికి వీలు లేదు. ఇంద్రసేనారెడ్డి గారు హెచ్చరిక చేసినట్లు నిద్ర పోవాలని కాదు. బోర్డు కాని ప్రభుత్వం కాని అతి జాగ్రత్తగా గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన అనుమానాలకు అవకాశం లేకుండా చేయడానికి చర్యలు తీసుకుంటాము. ఈ శక్తిని పూర్తి ఉత్పాదక శక్తిగా మార్చడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందని చెబుతున్నాను. అనేక మంది సభ్యులు చెప్పారు. ట్రాన్స్‌మిషన్ లైన్స్ సరిగా పనిచేయడంలేదని అవసరమైన చర్యలు, వోల్టేజి స్థితి గతులు అదుపులో లేవని, రైతులు, ప్రజలు బాధపడుతున్నారని అన్నారు, సక్రమంగా సంతృప్తికరంగా పని చేయడానికి, పెరుగుతున్న డిమాండును తట్టుకోడానికి అవసరమైన చర్యలు రాష్ట్రప్రభుత్వం, బోర్డు కూడా తీసుకుంటుంది. ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో 666 సబ్ స్టేషన్లు స్థాపించడం జరిగింది. ట్రాన్స్‌మిషన్ లైన్స్ 2 లక్షల, 72 వేల మీటర్లు దూరానికి తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. వ్యవసాయదారులకి కనెక్షన్లు ఇచ్చే విషయంలో గౌరవ సభ్యులు అన్ని పార్టీలకు చెందిన వారు తమకు తోచిన రీతిగా ప్రభుత్వ కృషిని సమర్థిస్తూ, మరికొందరు విమర్శించారు. ఏది ఏమైనా ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఒక విధాన నిర్ణయంగా తీసుకున్నదేమంటే వెనుకబడిన ప్రాంతాలను, క్రొత్త ప్రాంతాలను, గిరిజన ప్రాంతాలను, ఆయకట్టు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని అన్ని జిల్లాలకు, అన్ని ప్రాంతాలకు సమతుల్య పరిస్థితులు కల్పించే ఉద్దేశంతో ఒక క్రయిటీరియా నిర్ణయించి, రాష్ట్ర స్థాయిలో 78 వేల 352 అగ్రికల్చరల్ కనెక్షన్లు ఆ క్రయిటీరియా ప్రకారం గ్రామీణ ప్రాంతాలకు మంజూరు చేయవలసిందిగా ఆదేశాలివ్వడమైనది. కొన్ని ప్రాంతాల వారు, ముఖ్యంగా కృష్ణా జిల్లాకు చెందిన వారు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడైతే ఆయకట్టు ప్రాంతముందో అది తప్ప మిగతా మెట్ట ప్రాంతాన్ని మాత్రం లెక్కలోకి తీసుకుని ఈ కేటాయింపు జరిగింది. ఆక్కడ మెట్ట ప్రాంతాలకు ఎలక్ట్రిసిటీ కేటాయింపు జరిగింది. డిమాండు ఎక్కువ ఉంటే ఉండవచ్చును. మెట్ట ప్రాంతాలలో ఉండే వారికి నీటి అవసరం ఎక్కువ. ఈనాడు మన రాష్ట్రంలో 10 లక్షల 50 వేల బావుల నుండి 31-8-1985 వరకు 6 లక్షల 58 వేల బావులకి కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 78 వేల 358 పంపుసెట్లకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా బావులకి 7వ ప్రణాళికాంతంలోగా ఈ విద్యు

చ్ఛక్తి కనెక్షన్లు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మనవి చేస్తూ, తమరు సెలవు ఇస్తే వివరాలు చెప్పడానికి వీలుంటుందని, నేను ఇంతటితో సెలవు తీసుకుని మిగతా మంత్రులు తమ ఉపన్యాసాలు ప్రారంభించాలని కోరుతున్నాను.

11-00 P.M. శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, నేను నా ఉపన్యాసంలో రెండు విషయాలు అడిగాను. 1985-86, 1986-87 సంవత్సరాలకు ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం వున్నాయి, ఎన్ని ఆర్డర్స్ ఇచ్చాము, రాబోయే ఆయిదు సంవత్సరాలలో ఎంత డిమాండ్ వుంది, ఆ డిమాండును దృష్టిలో పెట్టుకుని ఆర్డర్ ఇచ్చే ఆలోచనకు బోర్డుకు వున్నదా అని అడిగాను. వాటికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్ : ది రిక్వైర్‌మెంట్ ఫర్ 1985-86 ఆఫ్ ఆల్ సైజెస్ ఆఫ్ ది డిస్ట్రిబ్యూటరి ట్రాన్స్‌ఫార్మర్స్.... మనకు 10298 అవసరం వుండగా 2735 ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లయి చేయడం జరిగింది. 4700 ట్రాన్స్‌ఫార్మర్స్ 31-3-86 లోగా లభిస్తాయని ఆశించడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : రాబోయే అయిదు సంవత్సరాలలో వున్న డిమాండును దృష్టిలో పెట్టుకుని ఇప్పుడే ఆర్డర్ ఇస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఎ టెండర్ ఫర్ 10300 ట్రాన్స్‌ఫార్మర్స్ ఈజ్ అండర్ ఫైనలేజేషన్. బోర్డువారు తమ కర్తవ్య నిర్వహణలో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించటానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని మొదటే మనవి చేశాను.

శ్రీ ఎ బాబూరావు : కృష్ణా జిల్లాలో సగం తాలూకాలు మెట్ట తాలూకాలుగా వున్నాయి. అక్కడ 73352 కనెక్షన్స్ టార్గెట్‌గా పెట్టుకుంటే 580 కనెక్షన్స్ మాత్రం ఎలాట్ చేశారు. వెస్ట్‌గోదావరి కంటె మా జిల్లాకు ఎందుకు తక్కువ ఇచ్చి అన్యాయం చేశారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : గైడ్ లైన్స్ సర్క్యులర్ చేయబడ్డాయి. గౌరవ సభ్యులకు కాపి అందచేస్తాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి : రాష్ట్రం మొత్తం మీద లక్షల కొలది అప్లికేషన్స్ పెండింగ్‌లో వున్నాయి. మా జిల్లాలోనే 30 వేలు పెండింగ్‌లో వున్నాయి. 1986

లో నైనా వ్యవసాయ బావులకు కనెక్షన్స్ ఎక్కువ ఇస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఏడవ ప్రణాళిక చివరి వరకూ రాష్ట్రంలోని అన్ని బావులకు కనెక్షన్ ఇవ్వటానికి అవసరమైన చర్యలు తీసుకుంటాము.

గౌరవ సభ్యుడు : తూర్పు గోదావరి జిల్లాలో అమలాపురం, మల్లేశ్వరములలో సబ్ స్టేషన్స్ పెట్టే ప్రపోజల్ విషయం తెలియచేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : సబ్ స్టేషన్స్ లిస్ట్ రేపు టేబుల్ మీద పెడతాను.

శ్రీ వి శ్రీరాములు : అప్పర్‌సీలేరుకు థర్డ్, ఫోర్త్ జనరేటర్స్ బి.హెచ్. ఇ.ఎల్. నుండి కొని రెండు సంవత్సరాలైనా ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదు. దాని వల్ల హెవీ లాస్ అయింది. 1981లో 17 లక్షలు పెట్టి సిమెంట్ పోల్స్ కొన్న వ్యవహారంలో కుంభకోణం జరిగింది. దానికి సంబంధించి ఒక ఆఫీసర్‌ను సస్పెండ్ చేశారు. ఇంకా అనేకమంది ఆఫీసర్స్ అందులో ఇన్వాల్వ్ అయివున్నారు. వారి మీద కూడ విచారణ జరుపుతారా?

శ్రీ పి. మహేంద్రనాధ్ : తప్పక విచారణ జరిపి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. ఎల్. నాయకర్ : చిన్నకారు, సన్నకారు రైతులు ఉపయోగించుకొనే పంప్‌సెట్స్‌పై టార్స్ ఎగ్జెమ్షన్ ఇస్తారా?

శ్రీ పి. మహేంద్రనాధ్ : గౌరవసభ్యులు ప్రణాళికా బోర్డులో వున్నారు. సభ్యులు ఇది జిల్లా స్థాయిలోనే నిర్ణయించుకోవచ్చు.

శ్రీ కె. సత్యనారాయణ (ఇబ్రహింపట్నం : రంగారెడ్డి జిల్లాలోని మెట్ట ప్రాంతాలలోని పంప్‌సెట్స్‌కు 2856 కనెక్షన్స్ ఇవ్వవలసివుండగా వేయి చిల్లరకు మాత్రమే ఇచ్చారు. ఏ క్రైటీరియా మీద ఇస్తున్నారు?

శ్రీ పి. మహేంద్రనాధ్ : రంగారెడ్డి జిల్లాకైనా, కొండారెడ్డి జిల్లాకైనా వున్న నిబంధనల ప్రకారం ఇవ్వడం జరుగుతున్నది.

చైర్మన్ : ఇప్పుడు కోపరేటివ్ మంత్రి శ్రీ రామకృష్ణుడు గారు సమాధానం చెబుతారు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు చాలామంది కోపరేటివ్ డిమాండ్ మీద మాట్లాడటం జరిగింది. వారు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది, కోపరేటివ్ వ్యవస్థ బాగు పరచాలనే ఉద్దేశ్యంతోనే, యాక్టులో వున్న లూప్ హోల్స్‌ను తొలగిస్తూ ఎమెండ్మెంట్స్ తీసుకురావడం జరిగింది. ఈ సంవత్సరం లోనింగ్ విషయం చూస్తే రబి, ఖరీఫ్‌లకు కలిపి రు. 225 కోట్లను టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది, ఖరీఫ్‌కు రు. 109 కోట్లు ఇవ్వడం జరిగింది. అక్టోబరు చివరి వరకూ ఈ టార్గెట్‌ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించటం జరిగింది.

అక్టోబరు లోపల రైతులకు స్వల్పకాలిక ఋణాలు ఇవ్వడం జరుగుతుంది. రబికి 50 కోట్ల వరకూ టార్గెట్ పెట్టుకొని దానిని ఎచీవ్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీర్ఘకాలిక ఋణాలు రు. 70 కోట్ల వరకూ ఇవ్వవలసింది ఇస్తామని మనవి చేస్తున్నాను. ఈనాడు క్రొత్తగా వరల్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు క్రింద దాదాపు 3 వేల గోడౌన్స్ నిర్మించటానికి ప్రభుత్వం తలపెట్టింది. 1985-86 సంవత్సరములో వీటిని పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. ఏడవ ప్రణాళికలో దాదాపు 58 వేల రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు సంబంధించి కోపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను........

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఇంత రాత్రిలో పదకొండు గంటల వరకూ సభ్యులు సభలో వున్నారంటే క్లారిఫికేషన్స్ అడగడానికే వున్నారు. తమరు వారికి అవకాశం ఇవ్వకుండా మంత్రిగారిని సమాధానం ఇవ్వవలసిందని ఆదేశించారు. ఇక మేము ఇప్పటి వరకూ ఇక్కడ వుండి ప్రయోజనం ఏమిటి ? ఇప్పటికైనా తమరు అవకాశం ఇవ్వండి.

చైర్మన్ : ఇప్పుడు అడగండి. ఒక ప్రశ్నకు మాత్రమే అవకాశం ఇస్తాను.

శ్రీ జె. వెంకయ్య : లో ఓల్టేజ్ వల్ల కాలిపోయిన మోటార్లు ఎన్ని ? అటువంటి వాటికి నష్టపరిహారం ఇస్తారా ?

శ్రీ పి మహేంద్రనాథ్ ; ఎగ్రిమెంటు వుంటుంది. అదుపు దాటి జరిగే వ్యవహారాలకు బోర్డు బాధ్యత వహించదని అగ్రిమెంటులో వుంది.

గౌ. సభ్యుడు : నైవేలి, కల్పాకం థర్మల్ పవర్ స్టేషన్స్‌నుండి మనకు రావలసిన వాటా రావడం లేదు. దానిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది ? టారిఫ్‌పై ఏమి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఈ విషయంలో తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మన ముఖ్య మంత్రిగారు ప్రధాన మంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. వీలైనంత తొందరలో సాధించటానికి కృషి జరుగుతుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి : అవినీతిని తొలగిస్తామని మంత్రులు పదే పదే చెబుతున్నారు లోయర్ సీలేరు నుండి రాజమండ్రి వరకు వేసిన హై టెన్షన్ లైన్‌లో కుంభకోణం జరిగింది. వాటిపై విచారణ కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టు టేబుల్ మీద వుంచుతారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : దీనికి సంబంధించి విచారణాధికారిని ప్రభుత్వం వేయలేదు. తనకు సంక్రమించిన శాసనపరమైన అధికారాలకు లోబడి బోర్డు వారే నియమించారు. వారు ఆ రిపోర్టును పరిశీలిస్తున్నారు. వారి తుది నిర్ణయం అయిన తరువాత ప్రభుత్వ స్థాయిలో అవసరమైతే పరిశీలిస్తామని ఉదయం మనవి చేశాను.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి : కన్స్యూమర్స్‌గాని, ఫ్యాక్టరీల వారు గాని ఎలక్ట్రిసిటీ వారికి ఎంత బకాయిలు చెల్లించవలసివుంది?

శ్రీ పి. మహేంద్రనాథ్ : డిపార్టుమెంటులు కాని, ఫ్యాక్టరీలు కాని, చుట్టు ప్రక్కల రాష్ట్రాలు కాని అన్నీ కలిపి దాదాపు 120 కోట్ల రూపాయల బకాయి వుంది. దాదాపు 50, 60 కోట్లకు సంబంధించి కోర్టులలో కేసులు నడుస్తున్నాయి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి : నర్సాపురం తాలూకా కౌడుపల్లిలో రెండు సంవత్సరాల క్రిందట 130 కె.వి. సబ్‌స్టేషన్ శాంక్షన్ అయింది. అది స్టార్ట్ చేయక పోవడానికి కారణం ఏమిటో చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ : మంజూరు అయింది. ఈ సంవత్సరంలోగా అమలులోకి వస్తుంది.

డా॥ ఎస్. చంద్రమౌళి : కండక్టర్స్ దొంగతనం కేసులలో ఎన్ని పట్టు కోవడం జరిగింది. ఇందులో డిపార్టుమెంటు వారి చేయి కూడ వున్నట్లు తెలుస్తోంది.

శ్రీ పి. మహేంద్రనాధ్ : ఇటీవల ఐ.జి.పి.తో, ఇతర పై అధికారులతో సంప్రదించడం జరిగింది. విజిలెన్స్ సెల్ అధికారులను వినియోగించాలనే నిర్ణయానికి రావడం జరిగింది. ఇక ఆలస్యం జరగదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : వరంగల్లు జిల్లాలో డి.సి.ఎమ్.ఎస్. మేనేజరు 90 వేల రూపాయల వరకూ కాజేశాడని ఫిర్యాదులు వచ్చాయి, దానిపై ఏమి చర్య తీసుకున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు : హౌస్ కమిటి వేయడం జరిగింది. ఆ విచారణలో వివరాలు తెలుస్తాయి.

శ్రీ జి. యాదగిరిరెడ్డి : మాజీ చైర్మన్‌లు బినామీ లోన్స్ తీసుకుని లక్షల డబ్బు తిన్నారు. వారిపై ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ వై. రామకృష్ణుడు : ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు సివిల్, క్రిమినల్ కేసులు పెట్టటం జరుగుతుంది, సభ్యులు ఏవైనా మా దృష్టికి తీసుకువస్తే తప్పక చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎ. ధర్మారావు : గతంలో జరిగిన దురాచారాలు అరికట్టటానికి, స్వేచ్ఛగా ఎన్నికలు జరిపించటానికి వీలు కల్పిస్తామని, చెప్పారు. ఆ బిల్లుపై పెట్టిన సంతకం తడి ఆరకముందే తెనాలి కోపరేటివ్ అర్బన్ బ్యాంకుకు అక్టోబరు 9వ తేదీన ఎన్నికలు జరుగుతాయని గుంటూరు జిల్లా కలెక్టరు నోటిఫికేషన్ జారి చేసి ఎన్నికల ఆఫీసరును ఎపాయింట్ చేశారు. ఇప్పుడు ఆ పార్టీకి మెజారిటి రాదని, మెంబర్స్‌ను చేర్పించటానికి వీలు కల్పిస్తూ ఎన్నికల తేదీని 16వ తేదీకి మారుస్తున్నారు, ఇది ఘోరమైన దురాగతం, ఒకసారి నోటిఫికేషన్ ఇచ్చి తరువాత మార్చటానికి అవకాశం వున్నదా?

శ్రీ వై. రామకృష్ణుడు : ఎన్నికలకు సంబంధించినంతవరకూ అనుకున్న ప్రకారం, ఆర్డినెన్స్‌లో వున్నదాని ప్రకారం జరుపుతాము. నిన్న సాయంత్రం నా

ఛాంబర్‌లో గౌరవసభ్యులు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. నేను కలెక్టరుకు ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ తెలుసుకొని గౌరవసభ్యులకు తెలియచేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : హైదరాబాద్ సిటీలో చాలా కోపరేటివ్ సొసైటీలు వున్నాయి. డ్రైనేజ్, వాటర్ ట్యాప్, లైట్ మొదలైన బేసిక్ ఎమినిటీస్ కల్పిస్తామని చెప్పి డబ్బు వసూలు చేసి తరువాత వాటిని ప్రొవైడ్ చేయలేదు. అటువంటి సొసైటీలపై చర్య తీసుకుంటారా? నేను రిప్రజెంటేషన్ ఇచ్చాను.

శ్రీ వై. రామకృష్ణుడు : జనరల్‌గా అడిగితే కష్టం. సభ్యులు ఇచ్చిన రిప్రజెంటేషన్ నా వద్దకు రాలేదు. నాకు అందచేస్తే సభ్యులకు న్యాయం కలగ చేస్తాను.

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి : థాంక్స్.

శ్రీ బి. వెంకటేశ్వరరావు : ఖమ్మం తాలూకా మార్కెటింగ్ సొసైటీలో గవర్నమెంటు సప్లయి చేసిన వందలకొలది కంట్రోల్ బట్టలు బయట అమ్ముకుంటూ తప్పుడు లెక్కలు వ్రాస్తున్నారు. షుమారు 4 లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగింది. నేను 329 క్రింద నోటీస్ ఇస్తే డిస్ ఎలో చేశారు. దానిపై ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ వై. రామకృష్ణుడు : నాకు తెలిసినంతవరకూ కొంత మిస్‌ఎప్రొప్రియేషన్ జరిగినట్లు వుంది. సివిల్, క్రిమినల్ యాక్షన్ ఇనిషియేట్ చేయబోతున్నాము. పూర్తి వివరాలు వచ్చిన తరువాత దానికి సంబంధించిన ఆఫిషియల్స్ మీద కాని, నాన్ ఆఫిషియల్స్ మీదగాని చర్య తీసుకుంటాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారి తరపున నేను పెట్టినటువంటి వ్యవసాయ, మత్స్య పరిశ్రమ, సేద్యపు నీటి వినియోగముపైన చాలా గౌరవనీయమైనటువంటి, ఉదాత్తమైనటువంటి చక్కని, చిక్కని, నిర్మాణాత్మకమైన సలహాలను యిచ్చారు. వాటి అన్నింటిలో ఆమోదయోగ్యమైనటువంటి వాటిని అమలుపరిచి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే వుద్దేశము యీ ప్రభుత్వానికి వుంది. గౌరవ సభ్యులు యిచ్చిన సూచనలను తప్పకుండా అంగీకరిస్తాము. వారిచ్చిన కట్ మోషన్సును విత్‌డ్రా చేసుకొని ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమా

లకు సంవత్సరము పొడుగునా సహకారం యిస్తూ యీ డిమాండ్సును పాసు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : ఆగ్రో యిండస్ట్రీస్ యం.డి. గారు ఆఫీసు నుంచి యింటికి ప్రతి రోజూ నీరు నష్టయి చేసుకుంటున్నారు. దానిమీద అధికార దుర్వినియోగం క్రింద ఎంక్వయిరీ అయింది. కొంత డబ్బును వారు కట్టారు. పూర్తి ఎంక్వయిరీ చేయించి యాక్షను తీసుకుంటారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఈ సంవత్సరము వర్షాలు పడలేదు. కాబట్టి చెరువుల వేలం పాడిన తరువాత గంగపుత్రులు చెరువుల వేలం పాటను క్యాన్సిల్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నారు. దానిని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఆలోచించి ఏమిటో చెప్పండి.

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ : రాష్ట్రములో మత్స్య పారిశ్రామికులకు ఏ విధంగాను కోఆపరేటివ్ బ్యాంక్స్ లోన్సు యివ్వడంలేదు. చాలా మంది రుణపడి పోయారు. నైలాన్ దారం, బోట్స్ కొరకు ఏవిధంగా సహకారం చేయడంలేదు. ఒక బుక్లెట్‌ను తయారు చేసి మీ ద్వారా మంత్రిగారికి సబ్మిట్ చేశాను. ఇతర రాష్ట్రాలలో 15 వేల వరకు ఎక్స్‌గ్రేషియో యిస్తున్నారు. గిరిజనుల కొరకు రాష్ట్రములో కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను వుంది, హరిజనుల కొరకు ఫైనాన్స్ కార్పొరేషను ఉంది. అలాగే మత్స్య పారిశ్రామికుల కొరకు, సెపరేట్‌గా ఆంధ్ర ప్రదేశ్ మత్స్య పారిశ్రామికుల కోఆపరేటివ్ బ్యాంకు అనే దానిని స్థాపించడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : గౌరవనభ్యులు శ్రీ నాయకర్ గారికి యీ విషయము మీద శ్రద్ధ ఎక్కువ. వారు ఉత్సాహం చూపెడుతూ ఉంటారు. వారు యిచ్చిన సూచనలను తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీమతి వై. సీతాదేవి : రాష్ట్రములో సీడ్స్ సర్టిఫికెట్సుకు సంబంధించి దొంగ సర్టిఫికెట్సు యివ్వడం జరుగుతున్నది. దాని గురించి చర్య తీసుకుంటారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఖచ్చితమైనటువంటి చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు : మంత్రిగారు తమ వాక్చాతుర్యముతో సభ్యుల నోళ్లు కట్టివేసే విధంగా, చాలా అమూల్యమైన, చక్కటి సూచనలు యిచ్చారని చెబుతున్నారు. సమయం చాలా తక్కువగా వుంది. మన వ్యవసాయ యూనివర్శిటీకి 16, 17 కోట్ల డిమాండు వుంది. 1974-75 వ సంవత్సరానికి సంబంధించి ఇంత వరకు ఆడిటు జరిగి రిపోర్టు శాసన సభ ముందుకు రాలేదు. దాని విషయంలో ఏమైనా చర్య తీసుకుంటారా? దానిలో కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లుగా బహిరంగంగా వెల్లడి అయింది.

శ్రీ వసంత నాగేశ్వరరావు : తప్పకుండా దాని విషయము యూనివర్శిటీ అథారిటీస్‌కు ఆదేశాలు యిచ్చి ఆడిటు రిపోర్టు తెప్పించే ఏర్పాటు చేస్తాము.

ఒక గౌరవ సభ్యులు : వ్యవసాయ కార్యక్రమాల కొరకు అగ్రికల్చరల్ ఆఫీసర్సును తీసుకున్నారు. కాని రైతులు వ్యవసాయమును పాత కాలపు పద్ధతిలోనే చేస్తున్నారు. కాని నవీన పద్ధతిలో చేయడం లేదు. అగ్రికల్చరల్ డిపార్టుమెంటులో వున్న ఎక్స్‌టెన్షన్ స్టాఫ్ యూనివర్సిటీ నుండి సమాచారం సేకరించి ప్రజలకు అందించడములో చాలా వరకు విఫలం, నిష్ప్రయోజనం అయిందని నా అభిప్రాయము. ఇప్పుడు టి అండ్ వి సిస్టం ఒకటి పెట్టారు. ఇది సక్రమంగా జరిగి సాంకేతిక విధానాన్ని రైతాంగానికి అందించడం లేదు. ఈ ఎక్స్‌టెన్షన్ స్టాఫ్ సక్రమంగా గ్రామాలను దర్శించడంలో గాని, రైతులకు సమాచారం అందించడములో గాని, మిగతా కార్యక్రమాలు చేపట్టడములో గాని చాలా వరకు విఫలం అయినారు. తగిన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం యోచిస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : గౌరవ సభ్యులు చెప్పినటువంటి అన్ని విషయాలు పరిశీలిస్తాము.

శ్రీ ఏ. ధర్మారావు : మన రాష్ట్రములో పండే, అరటి పంటకు, పసుపుకు రష్యాలో, యితర యూరోపియన్ దేశాలలో, గల్ఫ్ కంట్రీస్‌లో మంచి గిరాకి వుంది.

వాటిని ఎక్స్‌పోర్టు చేయడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని రైతులకు మేలు చేయడా డానికి ప్రయత్నిస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఎక్స్‌పోర్టు అనేది సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సమస్యకాదు. అయినా కేంద్ర ప్రభుత్వముతో దాని గురించి సంప్రదిస్తాము

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి : ఆలంపూర్‌లో పండించిన పొగాకును వి ఎస్ టి కంపెనీ కొంటున్నది. ఆ కంపెనీ చాలా అన్యాయం చేస్తున్నది తప్పుడు కొలతలను చేపట్టడం, ప్రైములో కొనకపోవడం లేకపోతే ఏదో రకంగా రిజక్టు చేయడం జరుగుతోంది. దానివల్ల రైతులు నష్టపోతున్నారు. దానికి బదులు వేరే కంపెనీ కొనే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద యోచన వుందా.

శ్రీ వసంత నాగేశ్వరరావు : రవీంద్రనాథ్ రెడ్డిగారిని ఆ వివరాలు అందజేయమనండి.

శ్రీ జి. యాదగిరిరెడ్డి : పైర్లకు కొత్త రకాల రోగాలు వస్తున్నాయి. వాటికి తగు మందులు స్ప్రే చేసుకోడానికి తాలూకా స్థాయిలో శిక్షణా శిబిరాలు పెట్టి రైతు కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు : ప్లాంట్ ప్రొటెక్షను స్కీం ద్వారా జాగ్రత్తగా సస్య రక్షణ చేయాలనే యోచన వుంది.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, అడవుల శాఖ మంత్రిగారి తరపున చెబుతున్నాను, ఈనాడు అడవుల అభివృద్ధి అనేది అత్యవసరమైనటువంటిది, చాలా ముఖ్యమైనటువంటిది. కాని సభ్యులు తగినటువంటి సూచనలు గాని సలహాలుగాని యీ శాఖ అభివృద్ధికి సంబంధించి యివ్వనందుకు నా విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. అతి ఉత్తమమైనటువంటి యీ శాఖను అశ్రద్ధ పరచడం అంటే—సభ్యులకు సమయం ఎక్కువ అయిపోయిందనే దృష్టితో, మరిచిపోయి వుంటారు. అయినా దాని గురించి గుర్తు చేయడం నా ధర్మంగా భావించి అయిదు నిమిషాలు చెబుతాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి: వారి శాఖ బాగుంది గాబట్టి ఎవరు మాట్లాడ లేదు. మేము క్లారిఫికేషన్స్ అడుగుతాము.

శ్రీ కె. జానారెడ్డి: నేడు ప్రపంచం యావత్తులో వృక్ష సంపద అత్యావసరం అనే విషయం గౌరవ సభ్యులందరికి తెలుసు. నిత్యావసర వస్తువులుగా ఉపయోగపడడానికీ గాని వర్షాలు పడడానికి గాని అడవులు మూలాధారమైనటువంటివి. వాతావరణ కాలుష్య నివారణకు ప్రజారోగ్యానికి అత్యావసరమైనటువంటిది వృక్ష సంపద. అందుకే ప్రభుత్వం దానిని చాలా అత్యావసరంగా భావించి అడవులు పెంపుదల కొరకు, తరిగిపోతున్న అడవులను అరికట్టడానికి, చాలా చర్యలు తీసుకుంటున్నదని మనవి చేస్తూ ఆరవ ప్రణాళికలో తీసుకున్న చర్యల గురించి గుర్తు చేస్తున్నాను.

ఈ అడవులు పెంపుదల చేయడానికి సుమారు 4 కోట్ల చిల్లర మొక్కలను మన రాష్ట్రంలో పంపిణీ చేసి 74,400 హెక్టార్సులో సోషల్ ఫారెస్ట్రీ ప్లాంటేషను చేయడం, 4,403 హెక్టార్సులో షెల్టరు బెల్టు ప్లాంటేషను, 2650 కిలో మీటర్లు ఎవెన్యూ ప్లాన్టేషను వేయడం జరిగింది. టీక్ 22,950 హెక్టార్సు, ఆర్.ఇ.పి. ప్రోగ్రాములో 7,310 టీక్ చెట్లను నాటడం జరిగింది. అదేవిధంగా ఇంకా ఎక్కువ వేసి వృక్ష సంపద అభివృద్ధి చేయడానికి 1985-86లో వివిధ పథకాల క్రింద అంటే కెనడా అంతర్జాతీయ అభివృద్ధి ఏజన్సీ, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద, కరువు ప్రాంతాల పథకం క్రింద, గ్రామీణ వంట చెరకు పథకం క్రింద ఈ శాఖ ప్రయత్నం చేస్తున్నది. ఈ సంవత్సరం 18, 180 హెక్టార్సులో ఈ ప్లాంటేషను వేయడానికి, 695 కిలోమీటర్ల దూరం ఎవిన్యూ ప్లాంటేషను వేయడానికి 1705 లక్షల మొక్కలు పంపిణీచేసి వృక్ష సంపద పెంపొందించడానికి ఈ శాఖ ప్రయత్నం చేస్తున్నదని మనవిచేస్తున్నాను. జరుగుతున్నటువంటి అవకతవకలను అరికట్టడానికి, స్మగ్లింగును అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. కడప, చిత్తూరు జిల్లాలలో మొబైల్ పార్టీలను, వైర్‌లెస్ సెట్లును ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఎక్విప్‌మెంటు రాలేదు. కరీంనగర్, ఖమ్మంలో కొంత భాగంలో వైర్‌లెస్ మెటీరియల్సును ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో కూడా ప్రవేశ పెట్టడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. వాటితోపాటు 22 స్క్వాడ్సును, 11-30 P.M.

విజిలెన్సును ఏర్పాటుచేసి స్మగ్లింగు జరుగకుండా, అవినీతి జరుగకుండా ప్రయత్నాలు చేస్తున్నాము. అయినప్పటికీ అధికారులు కుమ్మక్కయి అడవులను నాశనం చేస్తున్నారని కొంతమంది గౌరవసభ్యులు చెప్పారు. దొంగల ముఠాను అరెస్టు చేయడంతో కాని సర్వలైట్ల యొక్క అగడాలను అరికట్టడంతో కాని అధికారులు చూపిస్తున్నటువంటి శ్రద్ధ, జాగ్రత్త, ధైర్యాలను గౌరవసభ్యులు అభినందించాలి. నిజామాబాద్‌లో ఒక ఫారెస్టు గార్డు చనిపోయినటువంటి ఉదంతం కాని, నిన్న మహబూబ్ నగర్‌లో దొంగల ముఠాను ఎదిరించి దెబ్బలకు గురి అయిన పరిస్థితి గురించి కాని గౌరవసభ్యులు అభినందించాలి. అధికారులను సమాయత్తం చేసి జరుగుతున్నటువంటి అవకతవకలను అరికట్టుటకు, అవినీతికి పాల్పడుతున్నటువంటి అధికారుల మీద చర్యలు తీసుకోబడతాయని మనవిచేస్తున్నాను. కొంతమంది గౌరవసభ్యులు కొన్ని విషయాలు అడిగారు. శ్రీ శివాజీగారు మాట్లాడుతూ పేపరు మిల్సుకు ప్లాంటేషను వేయించే పథకం పెడితే బాగుంటుందని అన్నారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను. 17 లారీలు పట్టుకున్న ఉదంతం గురించి అడిగారు. ఆ లారీలను పట్టుకొని ఆ వెదురును స్వాధీనం చేసుకొని ప్రభుత్వం అమ్మివేయడం జరిగింది. దానిమీద సిబిసిఐడి ఎంక్వయిరీ జరిగింది. ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ఒక జీడి మామిడి తోటను - తోట ఆక్షనుద్వారా కాకుండా వాటి విత్తనాలను ఆక్షను వేస్తున్నారనే విషయం చెప్పారు. వారు సూచించిన ప్రకారంగా ఆ తోటను ఆక్షను చేయడానికి ఏర్పాటు చేస్తానని మనవిచేస్తున్నాను. చెట్లు కొట్టుకునే విషయంలో అక్కడున్నటువంటి రిస్ట్రిక్షన్సు గురించి అడిగారు. శ్రీకాకుళం జిల్లాలో మామిడి చెట్లు ఉండడంవల్ల ఆ ప్రాంతంలో చెట్లు నరికేవారు పర్మిట్సు తీసుకొని నరుక్కోవాలని చట్టం పెట్టడం జరిగింది. కాని 3 తాలూకాలలో-సాలూరు, పార్వతీపురం మొదలైన 3-తాలూకాలలో-రిస్ట్రిక్షను లేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అగ్ని ప్రమాదాలలో ఇళ్లు కాలిపోయినవారికి కన్‌సెషను రేటులో కలప ఇచ్చే ఏర్పాట్లు చేయాలని అడిగారు. ఇప్పటికే ఆ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కన్‌జర్వేటరుగారు రేటు ఫిక్సుచేసి ఇప్పించే ఏర్పాటు ఉంది ఎలుగుబంటిని చంపినందుకు కంపెన్‌సేషను ఏర్పాటు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. పోచంపాడు ప్రాంతంలో ఎఫ్.ఆర్ స్టేషను చేయాలని శ్రీపాదరావుగారు అడిగారు. ఏర్పాటు చేయడానికి వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని మనవిచేస్తున్నాను. శ్రీ వెంకటరావు

గారు మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో ఆ అధికారులకు ఒక కాలేజీ ఏర్పాటు చేయాలని అన్నారు. అది ఏడవ పంచవర్ష ప్రణాళికలోని ప్రతిపాదనలో ఉంది. ఇది సెంట్రల్ గవర్నమెంటువారి ద్వారా రావలసి ఉంది. నేను గౌరవసభ్యులందరం అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చినట్లు నేననుకొంటున్నాను వివిధ పథకాల క్రింద రాష్ట్ర ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకొని వృక్ష సంపదను పెంపొందించడానికి ప్రయత్నం చేస్తున్నదని మనవిచేస్తూ గౌరవసభ్యులు ఇచ్చిన కట్ మోషన్సు విత్ డ్రా చేసుకొని ఈ పద్దును ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : చెట్లు బాగా పెడుతున్నామని మంత్రిగారు చెప్పారు. మా దగ్గర ఉన్నటువంటి అడవిని కొట్టుకొని పోతున్నారు. రోడ్డుమీద బండి పెట్టుకొని చెట్లు కొట్టి దానిలో వేసుకొని పోతున్నారు. నల్గొండ జిల్లా మెహర్ నగర్ విలేజిలో వెయ్యి ఎకరాలు ఉంది. అక్కడ ప్రభుత్వం మెషినరిని ఎలర్టు చేస్తారా? సోషల్ ఆర్గనైజేషన్సు ఏవైనా ఫారెస్టును ప్రొటెక్ట చెయడానికి ముందుకు వస్తే ప్రొటెక్టు చేయడానికి వారికి అధికారాలు ఇస్తారా?

శ్రీ కె. జానారెడ్డి : మెషినరిని ఎలర్టు చేస్తారా అని అడుగుతున్నారు. ఫలానా చోట అని స్పెసిఫిక్‌గా సభ్యులు చెబితే చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : మెహర్‌నగర్ అనే గ్రామంలో వెయ్యి ఎకరాలు అడవి ఉంది. ఆ ప్రాంతాన్ని రక్షించడానికి కావలసిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. జానారెడ్డి : ఆ ప్రాంతాన్ని రక్షించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. సోషల్ ఆర్గనైజేషన్సు ద్వారా ప్రొటెక్టు చేయడానికి ముందుకు వచ్చినవారికి తగిన ఎవార్డు ఇవ్వడం జరుగుతుంది. ఏ సరుకును అయినా పట్టుకుంటే దాని వాల్యూలో 15% ఇవ్వడానికి 10 వేలకు మించకుండా ఇవ్వడానికి ప్రభుత్వం జి.ఓ ఇచ్చింది. అంతకన్నా ఎక్కువ ఎవార్డు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ : పుగాకు రైతులకు రామెటీరియల్‌గా ఇస్తున్నటువంటి ఫైర్‌ఉడ రేటు చాలా ఎక్కువగా ఉంది. బాంబూ పేపరు మిల్లుల వారికి, ఇతర పరిశ్రమలకు ఇచ్చే రేటు తక్కువగా ఉంది. ఆ వ్యత్యాసాన్ని

తగ్గించాలని గత 2 సంవత్సరాలనుంచి మీ దగ్గర చర్చ జరుగుతన్నది. దానిలో ఏవిషయమూ తేల్చలేదు. అది తేలుస్తారా?

శ్రీ కె. జానారెడ్డి : రైతులకు సహాయి పడాలనే ఉద్దేశంతో గతంలో సభ్యులు రిప్రజెంటు చేసినప్పుడు ఆ హద్దు నిర్ణయించిన రేటు కన్నా తగ్గించి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా పరిశీలనలోకి తీసుకుంటాము.

శ్రీ జక్కా వెంకయ్య : నెల్లూరు జిల్లాలో జీడి మామిడి తోటలకు ఎంత ఖర్చు పెట్టారు? ఇప్పుడు సాలీనా ఎంత ఆదాయం వస్తున్నది?

శ్రీ కె. జానారెడ్డి : వివరాలు నా దగ్గర లేవు. గౌరవ సభ్యులకు నేను అందచేస్తాను.

శ్రీ యు. నారాయణరావు : నల్గొండ జిల్లాలో రాచకొంత అడవిలో 16 వేల ఎకరాల ఫారెస్టు భూములు ఉన్నాయి. అది డిఫెన్సువారు తీసుకొంటున్నారు. దానికి ఫారెస్టు డిపార్టుమెంటువారు అనుమతి ఇచ్చారా? ఇస్తే వారు ఎన్ని ఎకరాల భూమి తీసుకొంటున్నారు. దానిలో ప్రజల పట్టా భూములు ఏమైనా పోతున్నాయా?

శ్రీ కె. జానారెడ్డి : పట్టా భూముల సంగతి నాకు తెలియదు కాని రాచకొండ అడవికి సంబంధించిన భూమి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడానికి ఒప్పుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇంచుమించుగా రాచకొండ ప్రాంతంలో ఉన్నటువంటి అడవి డిఫెన్సుకు పోయే పరిస్థితి ఉంది.

శ్రీ వి. శ్రీరాములు : మన రాష్ట్రంలో కొన్ని వేల వెదురు సంఘాలు ఉన్నాయి. వారికి చీల్చిన వెదురు సప్లయి చేస్తున్నారు. బొంగుగా సప్లయి చేస్తే వారికి కలిసి వస్తుంది. ఆవిధంగా సప్లయి చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? సా మిల్లు 20 వేల రూపాయిలతో పెట్టుకుంటారు. ఇదివరకు సా మిల్లు లైసెన్సుకు 25 రూపాయలు ఉండేది. ఈమధ్య దానిని 500 రూపాయలు చేసారు. వారి నుంచి 5 వేలు, 10 వేలు డిపాజిట్సు అడుగుతున్నారు. ఆ సా మిల్లులను మధ్య తరగతి కుటుంబాలవారు నడుపుకుంటారు కనుక ఆ డిపాజిట్‌గా తీసుకునే 5, 10 వేలు ఆపు చేయండి. సా మిల్లు లైసెన్సుకు తీసుకునే 25 రూపాయలను 100 రూపాయలు

చేయండి; లైసెన్సు ఫీజు 500 రూపాయలు అంటే వారికి చాలా కష్టం. అందువేత ఆ లైసెన్సు ఫీజును తగ్గిస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి : సొసైటీవారికి వెదురు చీల్చి ఇస్తున్న విషయంలో తిరిగి వారు మార్కెట్టులో అమ్ముకుంటారు-అందుకే చీల్చి ఇవ్వడం జరుగుతున్నది దూర దృష్టితో ఆలోచించి కొంత చీల్చి కొంత చీల్చకుండా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. డిపోలు ఎక్కువ చేయాలని అడుగుతున్న విషయంలో . డిపోలు ఎక్కువ కావాలనే విషయం అందరికీ తెలుసు. వారు కలప స్మగ్లింగ్ చేసి తెస్తున్నా తీసుకోడానికి అవకాశం ఉంటుంది. అయినా సభ్యులు సూచన దృష్టిలో పెట్టుకుంటాము.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా. ఎమ్.ఎన్ ఎస్. కామేశ్వరరావు) : అధ్యక్షా, మా డిమాండు ఇప్పటికి 11 రోజుల 11 గంటలు ఆలస్యంగా వచ్చింది-ఇప్పటికైనా వచ్చినందుకు సంతోషం. ఇవాళ చర్చలో కూడా మిత్రులు కొన్ని సూచనలు చేశారు. మా శాఖలో జరుగుతున్న వాటిని గురించి సంక్షిప్తంగా చెప్తాను. పోయిన సంవత్సరం రు. 119.5 కోట్లు మంజూరు అయితే ఈ సంవత్సరం రు. 34 కోట్లు అదనంగా వైద్య, ఆరోగ్య శాఖకు కేటాయించడం జరిగింది. ఇది కాక ఇండియన్ మెడిసన్, డ్రగ్ కంట్రోలుకు అదనంగా రు.2 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఆస్పత్రులలో పడకల సంఖ్య పెంచుకోవాలని డా. రవీంద్రగారు ప్రస్తావించారు. యార్డ్‌స్టిక్ ప్రకారం వెయ్యి మందికి ఒక పడక ఏర్పాటు చేయాలంటే ఖర్చు రు.315 కోట్లు అవుతుంది. మందులకు జీతాలకు భవనాలకు మొత్తం ఒక్కొక్క పడకకు 72 వేలు ఖర్చవుతుంది. ఈ లోటును ప్రయివేటు రంగంలో ఆసుపత్రులలో 20 వేల పడకల దాకా ఉన్నాయి-వారు భర్తీ చేస్తున్నారు. ఈ సంవత్సరం 970 పడకలు పెంచడానికి నిర్ణయం తీసుకోవడం జరిగినది. ప్రతి రెండు లక్షల మందికి ఒక ప్రయిమరీ హెల్త్ సెంటర్ ఉండేది. ఇప్పుడు 30 వేల లోపు జనాభా ఉన్న మండలానికి ఒక హెల్త్ సెంటర్, 30 వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉన్నవాటికి పి.హెచ్.సి. పెట్టి ఆరోగ్య సౌకర్యం కల్పించడం జరిగింది. 20 శాతం ప్రజలు ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తున్నారు పల్లెలకు కల్పించడం లేదు-అన్నారు. పల్లెలలో ఉన్న పేదవారికి ఎక్కువ

వైద్య సౌకర్యం కల్పించాలనే ప్రతి మండలానికి ఒక ఆసుపత్రిగానీ హెల్త్ సెంటర్ గానీ పెట్టడానికి నిర్ణయం తీసుకోడం జరిగింది. 252 ఆసుపత్రులు ఇండియన్ మెడిసన్ సిస్టంలో పెట్టడానికి నిర్ణయించాము. మొత్తం ఆరవ పంచవర్ష ప్రణాళికలో 100 పి.హెచ్.సీ.లు ఏర్పరిస్తే ఈ ఒక్క సంవత్సరంలోనే వంద ఏర్పాటు చేయడం జరిగింది. వీలైతే ఈ సంవత్సరం లేక ఏడవ ప్రణాళికా అంతానికి అన్నిచోట్ల పి.హెచ్.సి.లు ఏర్పాటు చెయడం జరుగుతుంది. మీ నియోజకవర్గాలలో ఉన్న మండలాలలో మీరు సహకరించి అక్కడ ఉన్న అధికారులకు సహకరించి డిస్పె న్సరీ గానీ పి.హెచ్.సి. గానీ ఏర్పాటు చేసే కృషిలో మీరు భాగస్వాములు కావాలని, మీరు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాను. ట్రయిబల్ ఏరియాలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోడం జరిగింది. ట్రయిబల్ ఏరియాలో 4 ఎడిషినల్ డైరక్టర్ల పోస్టులు మంజూరు చేయడం జరిగింది. ప్రతి మూడు వేల జనాభాకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తున్నారు. పి.ఎస్.సి. పరిధి నుంచి కాకుండా నేరుగా 100 మంది డాక్టర్లను నియామకం చేయడానికి నిర్ణయం జరిగింది. అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలలో భవనాలు నిర్మిస్తున్నాము. ఇమ్యూనైజేషను చిత్తూరు జిల్లాలో పూర్తయింది. అనంతపూర్, కడపలలో జరగవలసి ఉంది. ట్రయిబల్ ఏరియాలో 70 క్వార్టర్ల నిర్మాణం జరుగుతున్నది మొత్తం 367 రెసిడెన్షియల్ క్వార్టర్లు మెడికల్ ఆఫీసర్లకు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామాలలో పిల్లలకు అంధత్వం రాకుండా కాపాడాలని చెప్పారు. 1984-85లో లక్ష ఆపరేషన్లు జరిగితే-విటమిన్-ఏ డ్రాప్స్ గ్రామాలలో ఉన్న పిల్లలకు ఇవ్వడం జరుగుతున్నది. ఆస్పత్రులలో మందులు లేవని, ఎక్విప్‌మెంట్ రిపేర్లు లేకుండా ఉండని వైద్యులు కూడా తక్కువగా ఉన్నారని చెప్పారు. వైద్యుల విషయంలో 20-30 శాతం ప్రతి జిల్లాలో స్టాఫ్ తక్కువ ఉన్న మాట నిజం. ఖాళీలు భర్తీ చేయడానికి చర్య తీసు కున్నాం. పి.ఎస్.సి. నుంచి రిక్రూట్ చెయడం జరుగుతుంది. మందుల కొరతలేదు. పి.హెచ్.సి.లకు గతంలో రు.20 వేలు మందులకు ఇస్తే ఈ సంవత్సరం రు. 30 వేల వరకు ఇవ్వడం జరిగింది. టీచింగ్ ఆస్పత్రులకు జిల్లా హెడ్ -క్వార్టర్ల ఆస్పత్రులకు రు.20 వేల వరకు ఇవ్వడం జరిగింది. సబ్ స్టాండర్డ్ మందుల విషయంలో-జాయింట్ సెక్టారులో ఒక మందుల కర్మాగారం పెట్టడానికి నిర్ణయం జరిగింది. కుష్ఠు, మలేరియా, క్షయ అరికట్టడానికి చర్యలు శ్రద్ధ తీసుకుంటున్నాము.

క్యాన్సర్ ఆసుపత్రి విషయంలో చెప్పారు. కర్నూలు, తిరుపతులలో ఈ సంవత్సరం ఏర్పాటు జరుగుతున్నది. వచ్చే సంవత్సరం వరంగల్లు, గుంటూరులలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అదే విధంగా వరంగల్లులోను, విశాఖ పట్టణంలోను రీజనల్ ఐ హాస్పిటల్ నిర్మాణాలు జరుగుతూ ఉన్నాయి. మరి రానున్న కొద్ది కాలంలో యీ వైద్య రంగంలో ఉన్న లోపాలను సరిదిద్ది డాక్టర్ల కొరతను తీర్చి ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా బ్లడ్ బాంక్స్ గురించి అడిగిన దానికి, యీ సంవత్సరం క్రొత్తగా 5 క్రొత్త బ్లడ్ బాంక్స్ ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసికోవడం జరిగింది. అట్లాగే నేషనల్ హైవేస్‌లో వున్నటువంటి డిస్పెన్సరీస్‌లో 5 అంబులెన్సు ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం తీసికోవడం జరిగింది. దీనితోపాటుగా సూపర్ స్పెషలిస్టులతో క్రొత్తగా 34 యూనిట్స్ శాంక్షన్ చేయడం జరిగింది. ఇక్కడున్న నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌ను ఆల్ ఇండియా యిన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్టాండర్డ్సు తీసికొని రావడానికి ప్రయత్నం జరుగుతోంది. ఇప్పుడున్న వైద్యులకు ట్రయినింగ్ యిప్పించే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. రానున్న కొద్ది కాలంలోనే ఈ శాఖను తీర్చి దిద్దాలని నిర్ణయం తీసికోవడం జరిగింది. అదే విధంగా మండలి హాస్పిటల్స్ వస్తే 2,500 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయి. ఈ సంవత్సరం మన ఆసుపత్రులలో పనిచేసే క్లాస్ ఫోర్ ఉద్యోగస్తులు 24,000 మందికి దుస్తులు యిచ్చే కార్యక్రమం కూడా తీసికోవడం జరిగింది. ఈ శాఖలో అవసరమైన చర్యలు తీసికొన్నాం ఇంకా అవినీతికరమైన చర్యలు జరుగుతున్నాయని అంటున్నారు కనుక దీనిని నిరోధించడానికి నిర్ణయం తీసికోవడం జరిగింది. అట్లాగే మెడికల్ ఎడ్యుకేషన్‌కు యూనిఫారం స్టాండర్డ్సు మెయిన్‌టైన్ చేయాలని, రీసెర్చిలని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో మెడికల్ యూనివర్శిటీని ఒకటి ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసికొన్న సంగతి సభ్యులకు మనవిచేస్తూ, కట్ మోషన్స్ ఎక్కువ భాగం డాక్టర్ల కొరత గురించి వుంది. అట్లాగే హాస్పిటల్స్‌లో ఉన్న ఎక్విప్‌మెంట్ రిపేర్ గురించి కూడా ఉందని మనవి చేస్తున్నాను. దీనికి ప్రత్యేకమైన కేటాయింపు ఈ బడ్జెట్టులో చేసుకోవడం జరిగింది. ఈ డిశంబరు లోపల ఈ హాస్పిటల్స్‌లో ఉన్నటువంటి ఎక్విప్‌మెంట్‌ను రీప్లేస్ చేయడానికి లేక రిపేర్ చేయడానికి తగిన చర్యలు తీసికోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవనీయులైన శ్రీ విఠల్‌రెడ్డిగారు మిగిలిన మిత్రులు ప్రవేశ

పెట్టిన కట్ మోషన్స్ విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నారు. అసలే ఈ బడ్జెటు మనకు కరువుగా ఉన్న సమయంలో రూ. 100 లు తగ్గించాలని కోరినారు. మరి దీనికి బదులుగా అదనంగా ఇంకొక రూ. 100 కోట్లు యిచ్చినస్తే చాలా సంతోషించే వాణ్ని కనుక సభ్యులందరూ మా శాఖతో సహకరించి మండలి ఆస్పత్రులు విషయంలో కాని బడి పిల్లలకు ప్రవేశపెట్టే స్కూల్ హెల్త్ ప్రోగ్రాములో కాని అందరూ పాల్గొనాలని, రేపు అక్టోబరు 2వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా ప్రవేశ పెట్టబోయే యీ కార్యక్రమంతో మీరు విద్యాభ్యాసం చేసిన పాఠశాలల్లో పాల్గొని అందరూ యీ కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని, కోరుతున్నాను. ముఖ్య మంత్రిగారిని వారు చదువుకున్న స్కూలులో దీనిని ప్రవేశ పెట్టవలసిందిగా కోరడం జరిగింది. గౌరవ సభ్యులందరూ కూడా యీ కార్యక్రమంలో పాల్గొని దీనిని జయప్రదం చేయాలని కోరుతూ యీ పద్దును ఆమోదించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : ఇప్పుడు వారు ఈ పద్దులో బడి పిల్లల ఆరోగ్య పథకం క్రింద రూ. 3,70,46,000 లు కేటాయించినారు. దీని క్రింద ఖర్చులు ఏమి ఉన్నాయంటే ప్రింటింగ్ క్రింద రూ. 1 కోటి 27 లక్షలు, పెట్రోలుకు రూ. 30 లక్షలు, హెల్త్ ఎడ్యుకేషన్ ఎక్విప్‌మెంట్ కొనడానికి 80 లక్షలు, బడిపిల్లలకు హిస్టరీ షీట్, టేబుల్స్ మున్నగునవి కొనడానికి రూ. 2 లక్షలు, ఓరియంటేషన్ ట్రయినింగుకు రూ. 27 లక్షలు, మెడికల్ కిట్స్ కొనడానికి రూ. 12 లక్షలు మిగిలిన రూ. 30 లక్షలు 6 లక్షల మంది విద్యార్థులకు సంవత్సరానికి 50 పైసలు చొప్పున వారి ఆరోగ్యానికి ఖర్చు పెడితే యిదేమి పథకం? యిది వ్యాపారులను, అధికారులను బ్రతికించడానికా? అని అడుగుతున్నాను.

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు : కాదు. 5 సంవత్సరములనుంచి 11 సంవత్సరముల వయస్సులోపు పిల్లలకు అంతర్గతంగాఉన్న జబ్బులు కనుగొనడానికి సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షచేసే యీ కార్యక్రమము మన రాష్ట్రంలో 6 లక్షల మంది విద్యార్థులకు కాదు 60 లక్షల విద్యార్థులకు ఉపయోగపడుతుంది. ఇది 40 వేల పాఠశాలల్లో ప్రవేశపెట్టడం జరుగుతుంది. వీరి ఆరోగ్యం గురించి తెలిపే దానికి హిస్టరీ షీట్‌గా ఒక కార్డ్‌ను పెట్టడం జరిగింది. ఇది మామూలుగా వాడనుకొనే టటువంటి కార్డ్ కాదు. ఇది 5 సంవత్సరముల వరకు దీనిని కంప్యూటరైజ్ చేయడం కూడాజరిగింది. అందువల్ల దాని కాస్ట్ కూడా ఎక్కువ అయింది. ఇది మొత్తం స్కూల్

హెల్త్, రేపు అతని జీవితాంతం ఉపయోగపడేందుకు రికార్డ్ అవుతుంది. అయితే వారి మందులు విషయం చెప్పినారు. ఈ పిల్లలు 100 కి 85 మంది దాకా ఆరోగ్యకరమైన వారే ఉంటారు. మిగతావారికి మందులు అవసరం ఉన్నచోట కేవలం యీ బడ్జెట్టులో కాకుండా పెద్ద హాస్పిటల్స్‌లో కాని యింకా తాలూకా హాస్పిటల్స్‌లో కాని వారికి యిచ్చి వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ : అధ్యక్షా, రూ. 100 లు ఎక్స్‌ప్రెషన్‌లో తగ్గించమంటే యింకా దీనికి అదనంగా రూ. 100 కోట్లు యివ్వాలని అన్నారు. కాని వారి డిపార్టుమెంటులో 920 డి.ఓను అనుసరించి రూ. 60 కోట్లు రూ. 70 కోట్లు దాకా ఒక పెద్ద కుంభకోణం జరిగిందని యీనాడు ఆంధ్రదేశంలో మ్రోగిపోతోంది. ఇది చిన్న విషయం కాదు. ప్రతి జిల్లాకు రూ. 5 కోట్లు రూ. 6 కోట్లు మొత్తం రూ. 60 కోట్లు స్కేండిల్ జరిగిందని అంటున్నారు. దుర్వినియోగం జరిగిందని అంటున్నారు. ఇది యెంతవరకు కరక్టు అని అడుగుతున్నాను.

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : ఆ విషయంలో సమగ్రమైన రిపోర్టు తెప్పించి సభ ముందు పెట్టడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ : కాదు. మొత్తం ఆంధ్రదేశంలో రూ. 60 కోట్లు పెద్ద నష్టం జరిగింది.

శ్రీ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : నాకు పూర్తి వివరాలు తెలియవు. నిన్న ఉదయం నుంచి యీ హౌస్‌లోనే ఉన్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : మలక్‌పేటలో ఒక చిన్న ఆసుపత్రి ఉంది. దానిలో క్రొత్తగా ఒక వార్డు కట్టడానికి ఒక సోషల్ ఆర్గనైజేషన్ రు. 5 లక్షలతో ముందుకు వచ్చింది. అదేవిధంగా కులీకుతుబ్‌షా బోర్డు వారు కూడా దీనికి ఫండ్స్ ఎలాట్ చేస్తామన్నారు. స్టేట్ గవర్నమెంటు తరఫున దీనికి కొంత ఫండ్స్ ఎలాట్ చేసి దీనిని ఉపయోగించి ఫరదర్ డెవలప్‌మెంటు కొరకు చర్య తీసుకొంటారా?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : మలక్‌పేట హాస్పిటల్‌ను పెరిఫెరల్ హాస్పిటల్‌గా డెవలప్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. గౌరవ సభ్యుల సూచనమేరకు దీనికి తగిన సహాయం యివ్వడం జరుగుతుంది.

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ : కోనసీమలో మెడికల్ మొబైల్ యూనిట్‌కు ఉన్న లాంచి డిస్‌మాంటిల్ చేసినారు. దీనిని మంత్రిగారి నోటీసుకు తీసికొని వచ్చినాను. దీనిని యెంత కాలంలో ప్రొవైడ్ చేస్తారు?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : దీనిని గురించి అసెంబ్లీలో చర్చించడం జరిగింది. ఒక కంట్రీ లాంచ్‌ను ప్రొవైడ్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ బి.టి. పకీరప్ప : అనంతపురం జిల్లా కుందుర్తి మండలంలో పోయిన సంవత్సరం ప్రభుత్వం వారు ఒక హాస్పిటల్‌ను యిచ్చినారు. కాని దానికి యింత వరకు డాక్టరు లేరు. డాక్టరును యివ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. కనుక వెంటనే అక్కడ డాక్టరును వేయాలి.

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : తప్పకుండా పరిశీలించి అవసరమైన చర్యలు తీసికుంటాము.

శ్రీ కె. పి. నారాయణరావు : 6 బెడ్స్ హాస్పిటల్స్ కొన్ని ఉన్నాయి. కనీసం వాటిని 30 బెడ్స్ హాస్పిటల్స్‌గా మార్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : ఈనాడు మనకు పల్లె ప్రాంతాల హాస్పిటల్స్‌లో 40 పర్సెంట్ దాకా బెడ్స్ ఖాళీగా ఉంటున్నాయి. అందువల్ల అక్కడున్న ఔట్ పేషెంట్స్ డిమాండ్‌ను బట్టి పరిశీలించిన తర్వాత చర్యలు తీసికుంటాము.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి : తుంగతుర్తిలో 20 బెడెడ్ హాస్పిటల్ ప్రారంభం అయి 4 సంవత్సరములు అయింది. ప్రస్తుతం రెండు సంవత్సరముల నుంచి అక్కడున్న డాక్టరును ట్రాన్స్‌ఫర్ చేసి మరల దానిని కేన్సిల్ చేసినారు. ఒకసారి ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాత దానిని మరల యెందుకు కేన్సిల్ చేస్తున్నారు?

చైర్మన్ : విల్లింగ్‌నెస్ తీసికొనిరండి.

డా. యం. యస్. యస్. కోటేశ్వరరావు : పర్టిక్యులరు ఇన్సిడెంట్ గురించి సభ్యులు లేఖ వ్రాసి యిస్తే మంచిది. ప్రతి హాస్పిటల్ గురించి గుర్తుంచుకోవడం కూడా నాకు కష్టమే.

శ్రీ ఆర్. రవీంద్రనాధరెడ్డి : అధ్యక్షా, గ్రామములో పేద ప్రజలకు ఉచితంగా మందులు దొరుకుతున్నవి. ఇది ఇట్లా ఉండగా ప్రభుత్వము టాక్సు వేయాలని అను కుంటున్నారు. ఈ టాక్సు విధానము వలన ఇన్‌డైరెక్టుగా పేద ప్రజల మీద భారము పడుతుంది. కాబట్టి ప్రభుత్వము ఆ ఆలోచన విరమిస్తుందా? 12-00 Mid Night

డా యం. యస్. యస్. కోటేశ్వరరావు : ప్రయివేటు నర్సింగ్ హోమ్‌ల విషయములో రిజిస్ట్రేషను ఫీజు గురించి చర్చించడం జరిగింది. రిజిస్ట్రేషను వలన క్వాలిఫైడ్ డాక్టర్సు స్టాండర్డ్సు మెయిన్‌టెయిన్ చేయడానికి, నర్సింగ్ హోమ్సు నడిపే అన్‌క్వాలిఫైడ్ డాక్టర్సును ఎలిమినేట్ చెయడానికి ఉపయోగపడుతుంది. రిజిస్ట్రేషను ఫీజు వలన వారు వసూలు చేసేది ఏమీ ఘనంగా ఉండదు. నామ మాత్రంగా ఉంటుంది.

గౌరవ సభ్యులు : హాస్పిటల్స్‌లో క్లాసు 4 స్టాఫ్ 10, 15 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. వారికి ట్రాన్స్‌ఫర్సు లేవు. వారికి డిస్ట్రిక్ట్ వైజు ట్రాన్సు ఫర్సు చేస్తారా?

డా యం. యస్. యస్. కోటేశ్వరరావు : క్లాసు 4 స్టాఫ్‌కు డిస్ట్రిక్ట్ వైజ్, స్టేట్ వైజ్ ట్రాన్సుఫర్సు లేవు. చాలామంది ఫిర్యాదులు చేశారు. గౌరవసభ్యులు చేసిన సూచనలను పరిశీలించడం జరుగుతుంది.

లఘు పరిశ్రమల శాఖమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, అను భవజ్ఞులైన, విజ్ఞులైన గౌరవసభ్యులు ముఖ్యంగా వీరయ్యచౌదరిగారు, బాగారెడ్డిగారు, గోపాలకృష్ణగారు చాలా మంది పెద్దలు మాట్లాడినారు. కోళ్ళ పెంపకము, గొర్రెల పెంపకము, పశుపోషణ, మార్కెటింగు, పాలవెల్లువ, పందుల కార్యక్రమము మొదలైన కార్యక్రమాలు అమలు చేయడం ప్రభుత్వ విధానాలు, కేవలం రైతుకు సంబంధించిన శాఖలుగా ఇవి ఉంటున్నాయి. మీరు నాకు మాట్లాడడానికి ఆలస్యముగా అవకాశం యిచ్చినా నేను అయిదు నిముషాలలో ముగించడానికి ప్రయత్నం చేస్తాను. రాష్ట్రానికి, దేశానికి రైతు వెన్నుముక అన్నారు. శ్రమజీవి. లోకకళ్యాణానికి వారధి, సారధి మన అందరి పాలిట నిత్య అన్నదాత అయినటువంటి రైతు యొక్క పరిస్థితి మరి పరిస్థితుల ప్రాబల్యమో, లేక ప్రకృతి వైపరీత్యాల అట్టహాసాల పర్య

వసాన పరిణామాల ఫలితమో నాకు తెలియదు. భారీ వర్షాల విజృంభణ, విశృంఖల వలన అహర్నిశల జీవచ్ఛవమై నిర్జీవప్రతిమై, గత్యంతరంలేని నిస్సహాయ, దౌర్భాగ్య. హీన, దీన, దైన్య పరిస్థితులలో రైతు ఉన్నటువంటి సందర్భములో "కర్షక జాతిని కాల్చుకు తించే రాజ్యము కొన మొదలవుతుందా'' కార్మిక రక్తము త్రాగుతూ ఉంటే నోరు మెదిపే దిక్కు. ఉందా అనే వాస్తవ సిద్ధాంతాన్ని తీసుకుని....

శ్రీ మహ్మద్ రజబలీ : ఆయన కవిత్వం చెబుతున్నారు. ఆయినకు సన్మానం చేయాలి అధ్యక్షా.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : రైతు శ్రమను, కార్మిక శ్రమను నిర్వీర్యము చేయరాదని, అది నిరుపయోగము కారాదనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము అనేక రకాల కార్యక్రమాలు చేపడుతూంది. వీటి అన్నింటికి తోడు కొంతమంది ధనవంతులం, ధనబలాఢ్యులు, దళారీ వ్యాపారస్తులు కొంతమంది పరాన్నభుక్కులు, పాపాల భైరవులు అయినటువంటి వ్యక్తుల చేతులలో వాడి కోరలలో నలిగి అలిగి నశించి పోతున్నటువంటి రైతుల యొక్క పరిస్థితులను సవరించాలని, సంస్కరించాలని ఉద్దేశ్యంతో నేను చెప్పాలనుకున్న కార్యక్రమం సమిష్టిగా వున్నది అట్లాంటి వ్యక్తుల చేతుల్లో స్వార్ధ సమాజంలో కృంగి కృశించిపోతున్నారని పెత్తందార్ల చేతులలో సర్వ నాశనము చేసే సమాజంపై కొత్త సమాజాన్ని, నవ సమాజాన్ని స్థాపించడం కోసము అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. చాలా సంవత్సరాలుగా విపరీతమైన వడ్డీలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, నాణ్యత తెలుసుకో లేకుండా, సకాలంలో కావలసిన ఆర్థిక అమంగళం వేడి భరించలేని పరిస్థితితో కుమి లిపోతున్న రైతు యొక్క పరిస్థితిని మేలో్కల్పడంకోసము మార్కెటింగు శాఖ నాణ్యత గుర్తించడం కోసము గ్రేడింగు శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడకు వచ్చిన వాహనాలు ఆపు చేయడానికి ఏర్పాట్లు చేసినాము. మంచి అనుభవజ్ఞులైన వ్యక్తులతో తూనికల లైసెన్సులు యిచ్చే కార్యక్రమాలు చేసినది. ఆహర్నిశలు, నిర్విరామ, నిరంభ్యంతరం నిరాంటంకంగా కృషిచేస్తున్న రైతులు దోపిడిదార్ల దోపిడికి గురికాకుండా చేయడమే కాకుండా, బహిరంగంగా సరుకులు అమ్ముకోలేని పరిసితులలో మూడు నెలలు గిడ్డంగులలో వారు వారి సరుకు దాచుకునే పరిస్థితులు

ఏర్పరచినాము. వారి సరుకుపై రుణ సౌకర్యాలు కల్పించినాము. గిడ్డంగుల్లోసరుకు దాచిన మూడు నెలలలో మొదటి నెల ఇంట్రెస్ట్ లేకుండా, తరువాత రెండు నెలలు నామినల్ ఇంటరెస్టుతో ఆరు పర్సెంట్ వడ్డీతో రైతులకు సౌకర్యాలు ఏర్పాటు చేసినాము. రైతులకు విశ్రాంతిభవనాలు ఏర్పాటు చేయడం, రేడియో సౌకర్యము కల్పించడం, రైతు తెచ్చిన సరుకును నాణ్యతను బట్టి బహిరంగ వేలము వేయడము లాంటి సంక్షేమ కార్యక్రమాలు సన్నకారు రైతుల గురించి మార్కెటింగు శాఖ చేపట్టిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. మన రాష్ట్రములో 599 నోటిఫైడ్ మార్కెట్ యార్డ్సు, 128 వ్యవసాయ మార్కెటింగు సొసైటీస్ ఉన్నాయి. 50 కోట్ల రూపాయల ఆదాయంతో దినదినాభివృద్ధి చెందుతూ అద్వితీయమైన, అమోఘమైన, అద్భుతమైన ఈ కార్యక్రమము రైతు సంక్షేమం కోసము చేపట్టింది. వీరయ్య చౌదరిగారు పాల వెల్లువ గురించి చెప్పారు....

గౌరవ సభ్యులు : వారు లేరండి.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : మీరు మా ఓపికను పరీక్షించారు. మీరు కాస్త ఓపిక పట్టండి.

శ్రీ మహ్మద్ రజబలీ : మంత్రిగారికి సన్మానం చేయాలి.

శ్రీ యేస్. రామచంద్రారెడ్డి : నేను సాహిత్య సన్మానానికి రాలేదు. ఇది కేవలం క్షాత్ర ధర్మానికి, క్షత్రియ ధర్మానికి పోటీ. వారిది క్షాత్రీయ ధర్మమైతే, మాది క్షత్రియ ధర్మం. వారు వేసిన ప్రశ్నలకు జవాబు చెప్పవలసిన బాధ్యత మాపై ఉన్నది. వీరయ్య చౌదరిగారు చెప్పినట్లు పాల వెల్లువ 78 కోట్ల రూపాయల లాభాల-సహాయంతో భారీ వర్షాల విశృంఖలాల మూలముగా సస్యశ్యామలంగా ఉండవలసిన పల్లె సీమలు ఈ రోజున ఎడారిలాగ మారుతున్న సందర్భంలో అంతో, ఇంతో కొంతైనా తన వంతు తంతు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వము 78 కోట్ల రూపాయలతో—మొత్తం 20,000 కోట్ల రూపాయలు పాల వెల్లువ కార్యక్రమానికి ఖర్చు పెట్టడము అంటే సన్నకారు, చిన్నకారు రైతుల యొక్క ఆర్థిక పరిస్థితులను ఏదో రకంగా మెరుగు పరచాలనే ఉద్దేశ్యముతో, పాల ఉత్పత్తిదార్ల నుంచి పాలు ఖరీదు చేసి పట్టణ ప్రాంతాలలో నివసించే యావత్తు మానవాళికి మానవతా దృక్పథంతో

సోదర భావంతో మంచి చక్కటి, చిక్కటి పాలను సమకూర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇటు ఉత్పత్తిదార్లకు అటు వినిమయదార్లకు అనుసంధాన శాఖలాగ, వారధిలాగా, సారధిలాగ ప్రభుత్వం కృషి చేస్తున్నది. అదే విధంగా 5,100 గ్రామీణ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలనుకుంటే ఈ రోజుకు 2,686 ప్రాధమిక సంఘాలు ఏర్పాటు చేయబడగా యింకా 2026 సంఘాలు ఏర్పాటు చేయడానికి తాపత్రయంతో, తహ తహతో, దడ దడతో ఈ ప్రభుత్వము కృషి చేస్తున్నది. ఈ కార్యక్రమము డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషను ద్వారా జరుగుతున్నది. ఇందాక సభ్యులు అన్నారు. ప్రత్తి కొనుగోలు విషయంలో అన్నారు. అది వాస్తవం కాదు. వారి సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రత్తి విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటూ 150 మంది రైతులకు తమ మార్కెట్ యార్డు లోని సరుకు పైన రైతుకు 75 పర్సెంటు చొప్పున అంటే 10,000 రూపాయలు చొప్పున 15 లక్షల రూపాయలు యివ్వడం జరిగింది.

అదే విధంగా పశు శాఖకు సంబంధించి అనేక రకాలయిన అభివృద్ధి కార్యక్రమాలు యీ శాఖ చేస్తోంది. ఈనాడు 4,107 హాస్పిటల్స్ స్టార్ట్ చేయడం జరుగుతోంది. వెటర్నరీ హాస్పిటల్స్ యిన్నూట నలుబది ఆరు, లైవ్‌స్టాక్ యిన్స్‌పెక్టర్స్ సూపర్వైజర్స్ ఉండే యూనిట్స్ 1036, అట్లాగే రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్స్ 2,820 పాలిక్లినిక్స్ 5, మొబైల్ యూనిట్స్ 44, మొదట సభ్యులు జరుగుతున్నది గ్రామీణ ప్రాంతాలలో నివసించేటటువంటి పశు సంపదలో ఆరోగ్యకరమైన కృత్రిమ గర్భోత్పత్తిలోను, ప్రతి విషయంలోను శక్తివంచన లేకుండా కృషి చేస్తూ, పశు సంపదను పెంచడానికి కృషి జరుగుతున్నది. అట్లాగే చేపలు, గొర్రెలు పందులు మున్నగు వాటి సంపదను పెంచడానికి అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ మార్కెటింగు శాఖ అయినా, డెయిరీ డెవలప్‌మెంట్ అయినా యివన్నీ వెన్నెముక లాంటి, నిత్య అన్నదాత అయిన రైతు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచి, ఆయన జీవితంలో వెన్నెల చిన్నెల త్రొక్కాలని. నవోదయం, జ్ఞానోదయం కావాలనే ఉద్దేశ్యంతో యీ కార్యక్రమం ప్రారంభం చేస్తున్న సమయంలో చాలామంది గౌరవ సభ్యులు ప్రతిపాదించిన కట్ మోషన్స్‌ని విదమించుకోమని, రైతు సంక్షేమమే మా సంక్షేమంగా భావించి రైతు రాజ్యంగా మార్చాలనుకుంటున్న మాకు చేయూతనిచ్చి సహకరించవలసిందిగా కోరుతూ ఈ డిమాండ్స్‌ను అప్రూవ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు : ఎ. పి. డెయిరీ డెవలప్‌మెంట్‌లో 10,000 మంది కార్మికులు ఉన్నారు. ప్రస్తుతం ఇది గవర్నమెంటు కో ఆపరేటివ్ డిపార్టుమెంటు నుంచి కార్పొరేషన్ సెపరేట్ అయింది. విజయవాడలో, కృష్ణా జిల్లా యూనియన్ చైర్మన్‌గారు కార్ రిపేర్ కోసం గుడివాడలో గవర్నమెంటు గేరేజ్ ఉండగా కూడా ప్రయివేటు గేరేజ్‌కుపోయి, రూ, 20,000 లకు బిల్లులు పెట్టారు అంటే అసలు యీ కో ఆపరేటివ్ ఫెడరేషన్‌లో మోటార్లు ఉంటాయా? అమ్ముకుంటారా? అనే స్థితికి ఈ క్రిష్ణా జిల్లా యూనియన్ చైర్మన్‌గారు తెచ్చినారు. వీరు 600 సొసైటీస్ ప్రొడ్యూసర్స్‌కు సంబందించి ఉంటారు. కాని 170 సొసైటీలకు మాత్రమే యెన్నికలు పెట్టి యెన్నికయినారు. ఈ విధంగా దుర్వినియోగం అవుతున్నది. దీనిని సవరించాలి. యీ ఉద్యోగస్థులను స్టేట్ ఫెడరేషన్‌కు అనుబంధం చేయాలి. జిల్లా లెవెల్‌లో ఉన్నటువంటి కోఆపరేటివ్ సొసైటీస్‌కు అనుబంధం చేస్తే.వారు నానా యిబ్బందులకు గురి అవుతారు. తర్వాత స్టేట్ గవర్నమెంటు సిబ్బందికి యీక్వెల్‌గా అన్ని ప్రివిలేజస్, లాభాలు వారికి కల్గిస్తామని మంత్రిగారు అస్యూరెన్సు యివ్వాలి. రెండవది వరంగల్లు కూరగాయల మార్కెట్ విషయం శ్రీ జానారెడ్డిగారు వాగ్దానం చేసినారు. మొన్న యీ మినిస్టరుగారు కూడా వాగ్దానం చేసినారు. ఇది 20 సంవత్సరముల నుంచి పెండింగులో ఉంది. మరియు చేనేత కార్మికుల విషయంలో ఎక్స్‌పర్ట్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, నేను యిదివరలో చెప్పినాను. రు. 78 కోట్లలో 70 పర్సెంటు లోన్‌గాను, 30 పర్సెంటు గ్రాంటుగాను మనము సెంట్రల్ గవర్నమెంటు నుంచి తీసికొని వస్తున్నాము. ఇది సహకార సంఘంలో అంచెల కార్యక్రమం. ఈ పాలవెల్లువ కార్యక్రమము గ్రామీణ సహకార సంఘాలు, జిల్లా యూనియన్, ఫెడరేషన్ అనే యీ మూడు పద్ధతులలో జరుగుతున్నాయి. మనము అనుకున్న పద్ధతి ప్రకారం 2,686 సొసైటీస్ రిజిష్టరు చేయడం జరిగింది. ఈ పాలవెల్లువ కార్యక్రమానికి కేంద్ర సహాయం మనము తప్పనిసరిగా పొందాలనుకున్నప్పుడు అంచెల అంచెలగా యీ సహకార కార్యక్రమాన్ని ధృవీకరించవలసిన, స్థిరీకరించవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద ఉంది. ముఖ్యంగా జిల్లా యూనియన్ వారు ప్రొడక్షన్ దగ్గర నుంచి చట్ట రీత్యా సహకార పరిధికి లోబడి కేంద్రం ఆదేశానికి అనుగుణంగా వారికి సంక్రమించాలని, అప్పగించాలని గతంలో వ్యక్తం

చేయడంవల్ల వారికి ఈ కార్యక్రమాన్ని అప్పగించడం జరిగింది. వారు చెప్పిన ప్రత్యేకమైన పద్ధతులలో జిల్లా యూనియన్‌లో ఉన్న ఉద్యోగస్థులు కేవలం జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో, వార అధీనంలో ఉండాలనే నియమావళి ఉంది. అయినప్పటికీ వారి ఉద్యోగ భద్రతకు, వారి ప్రమోషన్‌కు మిగిలిన యాక్టివిటీస్‌కు యే రకమైన యిబ్బంది లేకుండా ఆ యూనియన్ లీడర్స్‌కు, కార్మిక సంఘాలకు మధ్య నేను ఆ శాఖను నిర్వహించేప్పుడు ఈ ఒడంబడిక జరిగింది. అదికాకుండా చట్టాన్ని ఉల్లంఘించినట్లు యేదైనా సభ్యుల దృష్టికి వచ్చినపుడు నాకు యిస్తే విచారణ జరపడానికి, వారికి కావలసిన సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడానికి ఆక్షేపణలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: హయత్‌నగర్‌లో సెకెండ్ యూనిట్ ఒకటి ప్రారంభం అయింది. దీని నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. అక్కడ ఉద్యోగాలు కల్పించేందుకు ఈ సంవత్సరం అయినా ఈ ప్రాజక్టును పూర్తి చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : గౌరవసభ్యుల ఆవేదన అర్థం అయింది. ఆందోళనతో ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : ఈ సంవత్సరం పూర్తి చెస్తారా?

చైర్మన్ : ఆందోళనతో పూర్తి చేస్తామన్నారు. కూర్చోండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి : ఇప్పటికే చాలా రాత్రి అయిపోయింది. మంత్రులు అస్యూరెన్స్‌లు విపరీతంగా యిస్తున్నారు. వీటికి అస్యూరెన్స్ కమిటీ ఉంటుంది. రాత్రి సమయం యెక్కువ అయినప్పుడు యెక్కువ అస్యూరెన్స్‌లు యివ్వకూడదు. మీరు ఆ బడ్జెటు చదివి అప్రూవల్‌కు తీసికోండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

చైర్మన్ : కట్‌మోషన్స్‌నీ విత్‌డ్రా చేసుకొంటారా?

Chairman : The Question is :

To reduce the allotment of Rs. 60, 34, 23,000/- for Minor irrigation by Rs. 100/-

a) for not removing silt in existing tanks and not maintaining properly resulting breaches.

b) for not taking up new Minor Irrigation tanks.

To reduce the allotment of Rs. 60, 34, 23,000/- for Minor Irrigation by Rs. 100/-

నెల్లూరు జిల్లాలో 1984 అక్టోబరులో వచ్చిన తుఫాన్ సందర్భంగా తెగిపోయిన దాదాపు 700 పి.డబ్ల్యు.డి. మరియు పంచాయతీరాజ్‌లకు చెందిన చెరువుల రిపేర్లలో వుద్యోగులు కంట్రాక్టర్లు కుమ్మక్కై సక్రమ మరమ్మతులు చేయక ప్రజాధన దుర్వినియోగం ప్రభుత్వ దృష్టికి తెచ్చిన నివారించుటకుగాను.

To reduce the allotment of Rs. 60, 34, 23,000/- for Minor Irrigation by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా షాబాదా గ్రామములో ఇరిగేషన్ టేంకు నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 60, 34,23,000/- for Minor Irrigation by Rs. 100/-

కరువు ప్రాంతాలలో లిఫ్టు ద్వారా నీరందించి పంటలు కాపాడుటలో విఫలత చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 60, 34, 23.000/- for Minor Irrigation by Rs. 100/-

హుస్నాబాద్ చెర్వుగండిని పూడ్చినచోట తిరిగి క్రుంగిపోయిన దానికి శనిగరం చెర్వువెనుక కాల్వలకు బాగుచేయుటములో విఫలత చెందినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 60, 34, 23,000/- for Minor Irrigation by Rs.100/-

శంగరయ్య ప్రాజెక్టు నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు పర్మిషన్‌కు పంపిన ఎస్టిమెటు తిరిగి ఆమోదము తెప్పించటములో నిర్మాణము ప్రారంభించటములో విఫలత చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 60,34,23.000/- for Minor Irrigation by Rs. 100/-

Failure of the Department to take up detailed investigation of new Minor Irrigation Schemes proposed by local Legislator in Kollapur Assembly Constituency.

Cut motions were negatived

Chairman : The Question is :

To reduce the allotment of Rs. 90,91,02,000/- for Multipurpose River Projects by Rs. 100/-

a) for not providing adequate funds to complete pending projects.

b) for not completing the channels to provide waters to the farmers.

To reduce the allotment of Rs. 90,91,02,000/- for Multipurpose River Projects by Rs. 100/-

ఎస్.ఎస్.పి. ఆయకట్టుని స్థిరీకరించడంలో జరిగిన అవకతవకలను సరి చేయుటలో శ్రద్ధచూపనందుకు, సాగర్ కాలవల నిర్మాణంలో జరిగిన అవకతవకల వల్ల గండ్లుపడడం తెగిపోవడం తరుచుగా జరుగుతున్ననూ తగు తక్షణ చర్యలు తీసుకోనందున రైతులు ఇబ్బంది పడుతున్నదానిని గమనించడంలో విఫలమవు తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 90,91,02 000/- for Multipurpose River Projects by Rs 100/-

ఖమ్మం జిల్లాలోని కలకోట మేజరు, దాములూరు మేజర్‌లను 1984 నేమర

మ్మతుచేస్తామని సి.ఇ యందు యస్.ఇ ఆఫీసుల నుండి లేఖలు వచ్చినప్పటికిని నేటివరకు మరమ్మత్తులు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 90,91,02,000/- for Multipurpose River Projects by Rs. 100/-

Medak District is drought-prone. Twin cities need drinking water. Despite that, the work on Singur Project is very slow. Not known when it will be completed.

Cut Motions were negatived

Chairman : The Question is :

To reduce the allotment of Rs. 442,44,69,000/- for Irrigation by Rs. 100/-

a) for not executing the works through department instread of contractors.
b) for not having proper check to improve the quality of work and to avoid misuse of funds.

To reduce the allotment of Rs. 442,44,69,000/- for Irrigation by Rs. 100/-

for not providing funds to Singur Project for Irrigation purpose and not implementing speedily.

To reduce the allotment of Rs. 442,44,69,000/- for Irrigation by Rs. 100/-

కృష్ణాజిల్లా, చల్లపల్లి, మండలం, లక్ష్మీపురంలో ఇరిగేషన్‌ఛానలు మరమ్మత్తులు సరిగ్గా చేయనందున, నారుమళ్లకు సక్రమంగా నీరు అందనందుకు రైతులు బాధపడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

To reduce the allotment of Rs. 442,44,69,000/- for Irrigation by Rs. 100/-

నాగార్జునసాగర్ కాలువ చివరి భూములకు నీరు అందించేందుకు ప్రత్యామ్నాయ స్కీములు గుంటూరు ప్రకాశం జిల్లా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము.

To reduce the allotment of Rs. 442.44.69,000/- for Irrigation by Rs. 100/-

Callous disregard of the Government to expedite execution of Jurala Project by allocation of adequate funds.

To reduce the allotment of Rs. 442,44.69,000/- for Irrigation by Rs. 100/-

Failure of the Government to include Bheema Lift Irrigation Scheme in 7th Plan.

To reduce the allotment of Rs. 442.44,69,000/- for Irrigation by Rs. 100/-

ఖమ్మం జిల్లా బొనకల్లు మండలంలోని రాపున్నపేట గ్రామహరిజనుల పొలాలకు నీరు సప్లయి చేయుటకు తలపెట్టిన కలకోట చెరువుకాలువను గత రెండు సంవత్సరములుగా మరమ్మత్తు చేయకుండా దాటవేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 442,44,69,000/- for Irrigation by Rs. 100/-

శాశ్వత కరువు ప్రాంతాల వ్యవసాయ పంటలకు నీరు అందించే కార్యక్రమం భూగర్భజలాలపైకి తీయుటలో 2. శ్రీ రాంసాగర్ కాకతీయ కాల్వకు రేదా ఎల్.ఎమ్.డి.లో లిఫ్టులు నిర్మించ లేనందుకు నిరసనగా.

Cut motions were negatived

Chairman ; The Question is

To reduce the allotment of Rs 77,45.42,000/- for Power Development by Rs. 100/-

a) for failure of APSEB in transmitting and maintaining the lines in complete order.

b) for not supplying required material to executing agencies.

c) for not giving connections to agricultural wells

d) for not creating a saparate board for transmission and maintenance.

To reduce the allotment of Rs. 77,45,42,000/- for Power Development by Rs. 100/-

కృష్ణాజిల్లా, నిడుమోలు నియోజకవర్గంలోని, ఘంటసాల గ్రామం సమైక్యతా నగర్‌కాలనీ వాసులకు విద్యుచ్ఛక్తి వసతి కలుగజేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 77,45,42,000/- for Power Development by Rs. 100/-

గూడూరు సిరామిక్ ఫ్యాక్టరీలో (నెల్లూరు జిల్లా) తయారు చేస్తున్న యిన్సు లేటరు పిన్స్, పాకిల్సును, ప్రభుత్వం జి.ఓ. యిచ్చి కొనమని ఆదేశించిన వుత్తరు వులను వుల్లంఘించుతూ, ఫ్యాక్టరీ మూతపడే పరిస్థితులకు నెడుతున్న విద్యుచ్ఛక్తి శాఖయొక్క నిరంకుశ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 77,45,42,000/- for Power Development by Rs. 100/-

పాతపట్టణంలోని కార్వాన్ నియోజక వర్గంలో లో ఓల్టేజి కారణంగా యున్న ప్రాంతము కొత్త ట్రాన్స్‌ఫార్మ్సులకు పెట్టలేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 77,45,42,000/- for Power Development by Rs. 100/-

Failure of the Government for electrification of Srisailam Project Villages in Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 77,45,42,000/- for Power Development by Rs. 100/-

Failure of the Government to give Agriculture connections to Irrigation wells in Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 77,45,42,000/- for Power Development by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గములో 1981/82లో మంజూరి అయ్యి వున్న ట్రాన్స్ పార్మర్‌లు యింతవరకు యివ్వకపోవడం 1978/79లో 100 మంజూరి అయిన చోట 63 కె.వి.ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టనందున తత్ఫలితముగా కరంటు మోటార్లు

కాలిపోవుచున్నందుకు మొత్తం ట్రాన్స్‌ఫార్మర్లను తొందరగా యివ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 77,45,42,000/- for Power Development by Rs. 100/-

కరీంనగరం జిల్లా 29000 అప్లికేషన్‌లు పెండింగ్‌లో వుండటము కొత్త అప్లికేషన్‌లు తీసుకొనక నిరాకరించినందుకు కరువు ప్రాంతాలలో కూడ కొత్త కనక్షన్లు విరివిగా యివ్వాలనే ఆర్డర్ ఇవ్వలేక పోయినందుకు నిరసనగా.

Cut Motions were lost.

Chairman : The Question is :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

a) For keeping large number of vacancies of Doctors in various hospitals causing inconvenience to the public.

b) For not running the hospitals for the betterment of the general public.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

ఆంధ్ర ప్రదేశ్ మొత్తంగా ఉన్న హాస్పటల్స్‌లో నూటికి 30 మంది డాక్టర్లు లేని స్థితికి నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

హాస్పిటల్స్‌లో ప్రమాదకర పరిస్థితులలో పేషంట్లను తీసుకువెళ్లుటకు అంబులెన్సు కూడా సప్లయి చేయని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లాలో వున్న పి.హెచ్.సి. డిస్పెన్సరీలు మరియు సివిల్ హాస్పటల్స్‌లో ఖాళీగా వున్న డాక్టరుల పోస్టులను నిలిపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81.66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ సివిల్ హాస్పటల్ భవనము 30 బెడ్స్‌కు తగిన విధంగా నిర్మాణమునకు ఇంత వరకు డబ్బు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని పాలహార, జన్నారము, చింతల చెరువులలో డాక్టరులను సిబ్బందిని నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ సివిల్ హాస్పటల్‌లో సరిపడు డాక్టర్లను నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా కౌడపల్లి, మరియు శివంపేట పి. హెచ్. సి. లలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను ఇంత వరకూ నింపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా కౌడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అప్ గ్రేడు చేసి 30 బెడ్స్ హాస్పటల్‌గా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

రాష్ట్రములో వున్న అన్ని ఆరోగ్య హాస్పిటల్స్‌లో డాక్టరుల పోస్టులను నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో లేడి డాక్టరు ప్రజల పట్ల చూపుతున్న దురుసు తనమునకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs 100/-

హైదరాబాదులోని ప్రతి నియోజక వర్గములో ప్రభుత్వ హాస్పిటల్స్ కనీసము ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66.400/-for Medical & Health Services by Rs 100/-

హైదరాబాదులోని అన్ని నియోజక వర్గములలో ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించి ఇంతవరకు ప్రజారోగ్యమును సకాలములో కాపాడలేకపోయి నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటిక్యాల మండల హెడ్ క్వార్టర్స్‌లో ప్రయిమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66, 400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Government to upgrade the P.H.C. at Weepagundla to thirty bedded hospital in Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Govt. to sanction a 2nd P.H.C. at Satapur in Kollapur Constituency inspite of long standing grievance.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Government to appoint or post an operator of X-Ray unit at Kollapur Civil Hospital.

To reduce the allotment of Rs. 242,81,66.400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Govt. to upgrade the Kollapur Civil Hospital to thirty Bedded Hospital.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rr. 100/-

బొమ్మన్నపల్లిలో మెటర్నిటీ హాస్పటల్ మంజూరు చేయబడలేనందుకు నిరసనగా మరియు వైద్య ఆరోగ్యముల డబ్బు తక్షణం కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

For the Cardiac unit of Osmania Hospital is almost shifted except Kidney treatment other specialities are not functioning properly, The Hospital is not neat and clean.

To reduce the allotment of Rs. 242.81.66,400/- for Medical & Health Services by Rs. 100/-

The Government District Hospital at Mahaboobnagar is improperly maintained. There is no speciality and the hygenic conditions are very bad.

Cut Motions were lost ;

Chairman : The Question is .

To reduce the allotment of Rs. 78,57,81,000 for Co-operation by Rs. 100/-

a) For not conducting elections to primary societies in time.

b) for appointing Special Officer instead of elected representative

To reduce the allotment of Rs 78 51 81,000 for Co-operation by Rs 100/-

మెదక్ జిల్లాలో తునికి, శిరుపొరము, మహమ్మదునగరము పోడప్లి, దౌల్తాబాదు. విశాలపరపతి సంఘాలలో వేలకువేలు అన్యాక్రాంతం ద్వారా పరపతి పొందుతున్నారు. పొందినా చర్యలు తీసుకొని దుర్వినియోగము అపుటముచే పిఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 78,51 81,000/- for Co-operation by Rs 100/-

సహకార సంస్థలకు సకాలంలో ఎన్నికలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 78,51,81,000 - for Co-operation by Rs 100/-

ఆంధ్రరాష్ట్రములోని కోఆపరేటివ్ సొసైటీలలోని పేద, మధ్య తరగతి రైతుల అప్పులను కరువు ప్రాంతాల వారికి మిత్తి అసలు మాఫీ చేయలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 78,51,81,000/- for Co-operation by Rs 100/-

ఖమ్మం కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ టి.ఎ.సి.ఎలో పెద్ద ఎత్తున ధన దుర్వినియోగం జరిగిన దానిపై జరిపిన విచారణ రిపోర్టు ననుసరించి చర్యతీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 138,46 95,600/- for Agriculture by Rs, 100/-

a) For not providing remunerative prices to producers.

b) For not supplying fertilizers on subsidy basis.

To reduce the allotment of Rs. 138,46,95. 600/- for Agriculture by Rs. 100/-

నెల్లూరు జిల్లా కృష్ణాపత్తిని, గుంటూరు, ప్రకాశం జిల్లాలో రైతుల వద్ద అమ్ముడు పోకుండా నిల్వవున్న ప్రత్తిని మద్దతు ధరలకు కొనుగోలు చేయకుండా తగు చర్యలు తీసుకోవడంలో విఫలమైన కారణంగా.

To reduce the allotment of Rs. 138, 46,95, 600/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రం, మొత్తంగాను, ప్రత్యేకించి, నెల్లూరు జిల్లా ఆలూరు నియోజకవర్గం మొత్తంగాను అపరిష్కృతంగావున్న దాదాపు 3600 వృద్ధాప్య పెన్షను ధరఖాస్తులను వ్యవసాయ కార్మికులకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 138,46,95,600/- for Agriculture by Rs. 100/-

గుంటూరులో పట్టుబడిన కల్తీ ఎరువుల వ్యాపారులపై తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 138,46,95,600/- for Agriculture by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ తాలూకా రాయచూర్ ఎక్స్ రోడ్డు దగ్గర మార్కెట్ యార్డ్ నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 138,46,95,600/- for Agriculture by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గము సబ్‌జి మండిని ఆధునికముగా నిర్మించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 138,46,95,600/- for Agriculture by Rs. 100/-

హైదరాబాదులోని మిరాలం మండి (కూరగాయల) ని నగర శివార్లలోనికి యింతవరకు మార్చినందు వలన నిరసనగా.

To reduce the allotment of Rs. 138 46,95,600/- for Agriculture by Rs 100/-

రైతులకు పతువు ప్రాంతాలవారికి విత్తనాలు సరియైన సమయములో సరఫరా చేయలేనందుకు, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే అవకాశము లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 138,46,95.600/- for Agriculture by Rs. 100/-

వ్యక్తిగతంగా రైతుకు పాస్‌బుక్ పద్దతి ద్వారా తక్కువ వడ్డీతో లోన్లు ఇప్పించగల అవకాశాన్ని కలిగించలేనందుకు నిరసనగా.

To reduce the alictment of Rs 27,54,80,CC0/- for Animal Husbandry by Rs. 100/-

For not opening sufficient vetarinaiy dispensaries in rural areas.

To reduce the allotment of Rs 27 54 80,000/- for Animal Husbandry by Rs. 100/-

ఆసుపత్రులలో తగినన్ని మందులు, తగినన్ని డాక్టర్ పోస్టులు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 27,54,80,000/- for Animal Husbandry by Rs. 100/-

ప్రతి 10 వేల పశువులకు ఒక సబ్ సెంటర్ యిదువరకు సబ్ సెంటర్స్ వున్నవాటిని డాక్టర్ నియామకం చేయకపోవడం. గతములో నియమించ బడిన సబ్ సెంటర్ల గురించి భవనాల నిర్మాణం చేయలేనందుకు నిరసనగా.

Cut motions were negatived

Chairman : The Question is :

To reduce the allotment of Rs. 6,91,85,000/- for Dairy Development by Rs. 100/-

a) For closing large number of milk chilling centres in the State ,

b) for not paying remunerative price to the producer.

To reduce the allotment of Rs. 6,91,85,000/- for Dairy Development by Rs 100/-

నెల్లూరు జిల్లా నెల్లూరు టౌన్‌లో నెలకొల్పివున్న మిల్లు ఫ్యాక్టరీలో వున్న మేనేజింగు డైరెక్టరుగారి మీద వచ్చిన ఆరోపణలను గూర్చి విజిలెన్సు సెల్ తరపున దర్యాప్తు జరిపివున్నప్పటికి, కనీసము బదలీచేయకుండా, చర్య తీసుకోకుండా జాప్యము జరుగుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,91,85,000/- for Dairy Development by Rs. 100/-

పాల వినిమయ దారులకు పాలరేటు పెంచుతూ ఉత్పత్తిదారులకు ఆమేరకు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,91,85,000/- for Dairy Development by Rs. 100/-

Failure of the Government to Commission Chilling Centre at Wanaparty, Achampet inspite of their completion since three years.

Cut motions were negatived

Chairman. The Question is ;

To reduce the allotment of Rs. 15,37,13,000/- for Fisheries by Rs. 100/-

a) For not exploiting fully the resources available in the State,

b) for not implementing the welfare schemes for fishermen.

To reduce the allotment of Rs. 15,37,13,000/- for Fisheries by Rs. 100/-

నెల్లూరు జిల్లా, అల్లూరు నియోజకవర్గంలోని సముద్ర తీర, మత్స్యకారులకు మరపడవల సమకూర్చు విషయంలో మెరీన్ ఫిషింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయమని, ప్రభుత్వాన్ని కోరిన విషయమై నిరాకరించిన ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు.

Cut motions were negatived

Chairman : The Question is :

To reduce the allotment of Rs. 39,63,53 000/- for Forests by Rs 100/-

a) For not protecting the forest wealth for political considerations.

b) For unsatisfactory progress of afforestation Schemes.

To reduce the allotment of Rs 39,63,53,000/- for Forests by Rs. 100/-

అటవీ ఉత్పత్తులను దొంగ వ్యాపారం చేస్తున్న వారిపై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 39,63,53,000/- for Forests by Rs. 100/-

The teak forest is grossly reduced while eucalyptus plantation over which heavy amount is spent has the effect of reduction of water table.

Cut motions were lost

Chairman : The Question is :

"That the Government be granted a sum not exceeding Rs. 60,34,23,000 under Demand No; XXXV-Minor Irrigation."

"That the Government be granted a sum not exceeding

Rs 77,45,42.000 under Demand No : XLVI - Power Development

"That the Government be granted a sum not exceeding Rs 90.91,02 000 under Demand No : XLIV - Multipurpose River Projects."

"That the Government be granted a sum not exceeding Rs. 442,44,,69 000 under Demand XLV - Irrigation"

(pause)

The Motions were adopted and Demands were granted.

Chairman : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 78,57,81,000 under Demand No: XXXIII - Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs. 138,46,95,000 Under Demand No : XXXIV - Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs. 27,54,80 000 Under Demand No : XXXVI - Animal Husbandry."

That the Government be granted a sum not exceeding Rs. 6 91,85,000 Under Demand No : XXXVII-Dairy Development."

"That the Government be granted a sum not exceeding Rs. 15,37,13 000 Under Demand No : XXXVIII - Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs. 39,63,53,000 Under Demand No : XXXIX - Forests."

"That the Government be granted a sum not exceeding Rs. 242,81,66,400 Under Demand No : XXI - Medl. & Health Services."

(Pause)

The Motions were adopted and Demands were granted.

Chairman ; Now the House is adjourned to meet again at 8-30 A.M., to-day.

(The House then adjourned at 00.20 hrs to meet again at 8-30 A.M., the same day i.e., Tuesday the 24th September 1985.)